UNIVERSAL
LIBRARY
OU_204156
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY
Call No. T891.21 VAGA
Accession No. T1328
Author వేంకటకృష్ణశాస్త్రి, లక్కవరపుల
Title ఆశ్చర్యరామాయణము సుందర కాండము - 1923
This book should be returned on or before the date last marked below.

శ్రీరామ శ్శరణం మమ.

# ఆశ్చర్య రామాయణము

## సుందర కాండము

( ఆంధ్ర తాత్పర్యసహితము )

Post Graduate Library
College of Arts & Commerce, O. U.

ఇత్యాది

శ్రీరామ కథావైచిత్ర్యములం దెలిసికొనం గోరువారల

కత్యంతోపయుక్త మగు నటుల

బెజవాడ హిందూ హైస్కూలులో

రిటైర్డు ప్రధానసంస్కృతాధ్యాపకులును

రామాయణ కేసరీత్యాది బిరుదాంకితులు నగు

బ్రహ్మశ్రీ లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రిచే

రచింపంబడి

పండితులచేం బరిష్కృతమై

ప్రకటింపబడినది.

---

పబ్లిషర్సు:

వెంకట్రామ అండ్ కో.

కాపీరైటు రిజిష్టర్డు] 1953. [వెల రు 3—0—0

విజయవాడ

గ్రామస్వరాజ్య ముద్రాక్షరశాలయందు

ముద్రింపబడియె.

౧౯౪౩

# కృతిసమర్పణము



శ్లో॥ శ్రీమద్భద్రగిరౌ నివాస మకరోత్ శ్రీరామచంద్రప్రభు
స్సీతాలక్ష్మణసంయుత శ్శ్రితజనా న్సంతారయ న్యోఽవనౌ
దాసోఽహంతు సమర్పయామి చరణద్వంద్వే శుభే తస్య చ
చ్ఛ్రీయస్కామనయా సుమాంజలినిభం గ్రంథం మదీయం త్విమమ్.

# విజ్ఞప్తిః

భోభోమహాశయాః మదీయా మిమాం విజ్ఞప్తి మవధార యంతు తత్రభవంతో మహాంతో భవంతః. ఇతఃపురా సంపుట షట్కం ముద్రాప్య ప్రకటిత మితి శ్రీమతాం విదితపూర్వ మేవ. సప్తమం సంపుటం చాచిర మేవ ప్రకాశ్యతాం నేష్యా మీతి ప్రచారితవా నహమ్ పత్రికాదౌర్లభ్యేన ద్రుత మిమం లోకలోచనసమక్షే విధాతు మశక్తోఽహ మిత్యహమేవ సాప త్రపోఽభూవమ్. మదీయపూర్వసంపుటపఠితవతా భక్తచయేన వరాకేస్మిన్ ప్రదర్శిత మాశాతిరిక్తప్రభూతగౌరవ మేవైత ద్భాగముద్రాపణాయ ప్రేరయామాస. దిష్ట్యా శ్రీరామ చంద్రానుకంపయా చ నిర్విఘ్నితేన మయా బహ్వపూర్వ విషయసమన్వితేయం పుస్తికా సప్తమీ ప్రకాశ మనాయి. నూన మపూర్వేయం రచనా సమ్యగ్భక్తజనేభ్యో భక్తి జ్ఞానవైరాగ్యాదిఫలాని ప్రాయశః ప్రత్యర్పయిష్యతీ త్యభి ప్రైమి. గ్రంథేస్మి న్ముద్రణప్రమాదో మత్ప్రమాదో వా యది దృశ్యేత క్షంతవ్య ఏవాయం సహృదయై రిత్యంజలిబంధ పూర్వికా మదీయాభ్యర్థనా. అవశిష్టోపి భాగ స్సమాదరే ణాస్తికానా మచిరాదేవ ముద్రాపితో భవిష్యతీతి విశ్వసిమి. గ్రంథేస్మిన్ పంచషా షడ్వా పరకీయాన్ శ్లోకాన్వినా సర్వేపి కవికృతా ఏవేతి వేద్యమ్. కించైతద్గ్రంథపోషకాణాం శ్రీరామ చంద్రానుగ్రహే ణాయురారోగ్యైశ్వర్యపుత్రపౌత్రాభివృద్ధి ర్భూయాదితి శ్రీరామచంద్రం సప్రణామ మభ్యర్థ్య విరమ్యతే గ్రంథకృతేతి.

ఇత్థం గ్రంథరచయితా,

లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రీ

# విజ్ఞప్తి

ఓ మహాశయులారా! నాచిన్న విన్నపమును పూజనీయులగు మీరాకర్ణించెదరు గాక! నే నింతకుఁ బూర్వము సంపుటముల నారిటిని ముద్రింపించి ప్రకటించినవిషయము మీకు విదితమైనదే. ఈ యేడవ సంపుటము కూడ శీఘ్రముగఁ బ్రకటించెదనని ప్రచురపరచితిని గాని కాగితము దుర్లభ మగుటచే దీనిని శీఘ్రముగా మీ సముఖమునకుఁ దీసికొని రాలేక పోతినని నేనే లజ్జించుచుంటిని. నా పూర్వసంపుటముల నారింటినిఁ జదివిన భక్తబృందము నాయందుఁ జూపిన యమితగౌరవమే నన్నీసంపుటమును ముద్రింపించుటకుఁ బ్రేరేపించెను. అదృష్టవిశేషముచేతను శ్రీరామచంద్ర ప్రసాదముచేతను నిర్విఘ్నముగ నే నపూర్వవిషయసమన్వితమగు నీ యేడవ పొత్తమును బ్రకటింపఁ జేయఁగలిగితిని. నిశ్చయముగ నేను దలచునదేమన నపూర్వమయిన యీ గ్రంథమును బఠించుటచే భక్తజనులకు భక్తిజ్ఞానవైరాగ్యాదిఫలములు గలుగఁగల వని యభిప్రాయపడుచుంటిని. ఈ గ్రంథమున ముద్రణప్రమాదముగాని నా పొరపాటుగాని కన్పడినచోఁ బండితులు దాని క్షమింప వేఁడుచున్నాను. మిగిలిన భాగ మొకటియును, ఆస్తిక మహాశయుల యాదరముచే నచిరకాలములో ముద్రింపింపఁ బడఁగలదని నమ్ముచుంటిని. ఈ గ్రంథమునం దే [illegible] శ్లోకములో తప్ప మిగిలిన శ్లోకము లన్నియును కవికృతములే యని తెలిసికొనఁదగును. మఱియు నీ గ్రంథపోషకులుగా నుండిన వారలకు శ్రీరామచంద్రమూర్తి యిత్తోధికముగ నాయురారోగ్యైశ్వర్య పుత్రపౌత్రాభివృద్ధుల నిచ్చి సర్వదా రక్షించుగాక యని శ్రీరామచంద్రమూర్తిని సప్రణామముగ నభ్యర్థించి విరమించుచుంటిని.

ఇట్లు గ్రంథరచయిత,

ఉంగా-వఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రి.

# పండితాశయము

శ్రీమన్మహామహోపాధ్యాయ, కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ, ఆంధ్ర
వ్యాస, అభినవశ్రీనాథ, వేదవిద్యావిశారదాది బిరుదాంకితులును,
ఆంధ్రభారతాది శతాధిక గ్రంథరచయితలు నగు
బ్రహ్మశ్రీ, కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి యభిప్రాయము

## ఆశ్చర్య రామాయణము

ఇది రామాయణకేసరి, రామాయణశిఖరేత్యాది బిరుద విరాజితులును, విజయవాడ హిందూహైస్కూల్ నందు ప్రధాన సంస్కృతపండితులు నగు బ్రహ్మశ్రీ లక్కావఝ్ఝల వేంకట కృష్ణశాస్త్రిగారిచే రచింపఁబడినది. ఇందు మొదటినుండి యైదు కాండము లిప్పటికి ముద్రింపఁబడినవి. లోకములో నిపు డనేక రామాయణము లుండ మఱియు నీ రామాయణ మేటి కని కొంద ఱనవచ్చునుగాని యట్లనుట సమంజసము కాదు. తొల్లి భవభూతి చెప్పినట్లు సమస్త సద్గుణములు నొక్క రాముని యందే సంక్రమించియుండెం గావున నుత్తమోత్తమ నాయకుని చరిత్రమే కవి యగువాఁడు స్వీకరింపవలయును గావున నెల్లరును రామాయణమునే వారు వారు నేర్చినట్లు వ్రాసి కృతకృత్యు లగుచుందురు. ఇది కవుల దోషము కాదనియు గుణముల దోషమనియు భవభూతి చెప్పియున్నాడు. ఇట్లే భోజాదులును జెప్పియున్నారు. అది యట్టిది గావున నీ కవియు రామాయణమునే సంగ్రహించె నని సమాధానము చెప్పుట సులభము. అదియునుం గాక యిది యాశ్చర్యరామాయణము. ఇందనేకాశ్చర్యములు నానాగ్రంథములనుండి, పరిశోధనమూలముగ స్వీకరించి

చేర్చఁబడియున్నవి. ఇది యిది పరమాశ్చర్యమని నేను నేఁ వేఁజ నిరూపించి చెప్పనక్కరలేదు. కవియే సర్వవిషయములందు సూచించి యున్నాడు. అంతకు నాంధ్రవ్యాఖ్యానము వ్రాయఁబడియున్నది. పాఠకులే సులభముగా సర్వమును గ్రహింపగలరని నాయభిప్రాయము. నేనీ సుందరకాండమునందసహమంత్రి మక్కడక్కడ కొన్ని కొన్ని శ్లోకములు వినియున్నాడను. ఇది సుందరకాండమే యని నిశ్చయించుకొంటిని. ఇందనేక క్రొత్త విషయము లాశ్చర్యజనకమ్ములు చెప్పింపఁబడి యున్నవి. వాల్మీకి రామాయణమందు సుందరకాండ మెట్లు సుందరముగా నుండునో, ఇందీ సుందరకాండము నంతె సుందరముగా నున్నదని చెప్పవచ్చును.

శ్రీ శాస్త్రిగారి కవిత్వము నాతికఠినమ్మృదుమధుర మని నేను జెప్పుట స్వభావోక్తియే. ఈ కాలములో సంస్కృతకవులు తక్కువగా నున్నారు. వారి పద్యములు హృద్యములే కాని సంస్కృత కవిత్వమందు లింగము కాలము పదులు యతులు మిక్కిలి బాధించుచుండును. వీరి కవిత్వమందు సర్వమును సమున్నతస్థితి పొందియున్నది. వీరి కవిత్వము ద్రాక్షాపాకము. శైలి మనోహరము. పద్యము చదువునంతనే యర్థావబోధకమై తెలుగువలె మనోహర మగుచుండు ననుట పొగడ్త గాదనియు నిశ్చయమనియుఁ బాఠకులు గ్రహింతురుగాక.

రాజమండ్రి, 
5—4—43.

శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి.

# సుందర కాండ విషయ సూచిక


| సర్గ | విషయము | పుట |
|---|---|---|
| ౧ | హనుమంతుడు గగనమార్గమున లంకకుఁ బయనమై పోవు చుండుట. దేవతలు హనుమంతుని బలమును పరీక్షించుటకై నాగమాతయగు సురసను బంపుట. హనుమంతుడు సురసకుఁ దనకౌశలమును జూపుట, హనుమంతుడు మైనాక పర్వతము ననుగ్రహించుట, హనుమంతుడు సింహిక యను రక్కసిని జంపుట. | 1-23 |
| ౨ | హనుమంతుడు పరలంకలోఁ బ్రవేశించి రావణసహోదరి యాగు క్రౌంచి యను రక్కసిని జంపుట, లంకాదేవి పరాభవము | 24-51 |
| ౩ | హనుమంతుడు లంకలోఁ బ్రతిరక్కసుని యింటిలో సీతను వెదకుట, ఎంత వెదకినను గానరాక హనుమద్విచారము, రావణాంతఃపురమున హనుమంతుడు సీతను వెదకుట | 52-81 |
| ౪ | హనుమంతుడు గయుడను రక్కసునిఁ జంపించుట - విభీషణ గృహవర్ణనము, హనుమద్విభీషణుల సంభాషణము. | 82-91 |
| ౫ | అశోకవనవర్ణనము అశోకవృక్షమూలమున గూర్చుండియున్న సీతను హనుమంతుడు చూచుట - సీతతో సంభాషింప నవసరమును నిరీక్షించుచు కొమ్మలలోను హనుమంతుడు సూక్ష్మరూపముతో నుండుట- రావణుడు అశోకవనమునకు వచ్చుట, సీతారావణుల సంభాషణము, త్రిజటాస్వప్న వృత్తాంతము. | 92-137 |
| ౬ | హనుమంతుడు శ్రీరామచంద్రమూర్తి చరిత్రను సంక్షిప్తముగా వర్ణించుట - సీతాప్రత్యక్షదర్శనము- సీతాహనుమంతుల సంభాషణము - సీతాసమాశ్వాసనము - సీతకు హనుమంతుడు ముద్రిక నిచ్చుట - ముద్రికా పూర్వవృత్తాంతము - ముద్రికా స్పర్శముచే శుకమునకు ముక్తి. | 138-171 |
| ౭ | సీత శిరోరత్నమును హనుమంతునకు గుర్తుగ నిచ్చుట - కాకవృత్తాంతము నానవాలుగా జెప్పుమని హనుమంతునితో జెప్పుట- రామలక్ష్మణులకు కుశలములను చెప్పుమని చెప్పుట. | 172-209 |

| సర్గ | విషయము | పుట |
| --- | --- | --- |
| ౮ | హనుమంతుడు అశోకవనభంగము చేయుట - నానా రాక్షస వధ - అక్షకుమారవధ | 210-235 |
| ౯ | ఇంద్రజిత్తు బ్రహ్మాస్త్రముచే హనుమంతుని బంధించి రావణుని సమీపమునకుఁ దీసికొని పోవుట. హనుమద్రావణుల సంభాషణము, హనుమంతుడు రావణునకు హితోపదేశము చేయుట, రావణుడు తన ప్రభావమును వర్ణించి చెప్పుట. దూతవధ కూడదని రావణునకు విభీషణుడు బోధించుట, హనుమంతుని తోకకు నిప్పంటించుట, రావణపరాభవము | 236-269 |
| ౧౦ | లంకాదహనము - రావణసభాదహనము, హనుమంతుడు తన తోకను సముద్రములోఁ జల్లార్చుట - సీతకుఁ బ్రమాదము కలిగినదేమో యని హనుమంతుని విచారము - సీత సుఖముగా నున్నదని యశరీరవాణి చెప్పుట. | 270-297 |
| ౧౧ | సీతను హనుమంతుడు తిరిగి సందర్శించుట, హనుమంతుడు సీతయనుజ్ఞ నొంది సముద్రతీరమునందున్న అరిష్టపర్వతమునకు గర్వితుడై వచ్చుట, రామచంద్రమూర్తి మునివేషముతో హనుమంతుని గర్వభంగము చేయుట - హనుమంతుడు జాంబవదంగదాదులను దిరిగి కలిసికొనుట - మధువనమున కేగుట, దధిముఖాదులను వానరులు కొట్టుట, దధిముఖుడు సుగ్రీవునితో వెళ్ళి చెప్పుట, సుగ్రీవాజ్ఞచే వానరులు ప్రస్రవణపర్వతమున కేగుట. | 298-309 |
| ౧౨ | హనుమంతుడు రామచంద్రమూర్తితో సీతను జూచితి నని చెప్పుట - సీత యొక్క స్థితిగతులను విస్తరించి చెప్పుట - తాను లంకలో జేసిన పనులను వివరించి హనుమంతుడు రామచంద్రమూర్తికిఁ జెప్పుట - రామచంద్రమూర్తి హనుమంతుడు చేసిన యుపకృతికిఁ బ్రత్యుపకారమునకై యాలింగన భాగ్యమును హనుమంతున కిచ్చుట. | 310-338 |


సమాప్తము.

## ఆశ్చర్యరామాయణ సుందరకాండపారాయణాంగా

### ధ్యాన శ్లోకాః

శ్లో. శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్
ప్రసన్నవదనం ధ్యాయేత్సర్వవిఘ్నోపశాంతయే
సంసారతాపయుక్తానాం జంతూనాం హితచేతసామ్
శ్రీమద్రామాయణాఖ్యానపీయూషం భేషజం స్మృతమ్.

మనోజవం మారుతతుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠం
వాతాత్మజం వానరయూథముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి.

శ్రీరాఘవం దశరథాత్మజమప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయరత్నదీపం
ఆజానుబాహుమరవిందదళాయతాక్షం
రామం నిశాచరవినాశకరం నమామి.

మాతా రామో మత్పితా రామభద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే.

శ్రీరామచంద్ర శ్రితపారిజాత
స్సమస్త కల్యాణగుణాభిరామః
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు.

# కృతజ్ఞత

## కృతిపోషక ప్రశంస

మ॥ రా॥ ఈదర వెంకట్రావుపంతులుగారు

వెంకట్రామ అండ్ కో ప్రొప్రయిటర్సు

కృతిపోషకులు - యేలూరు

పుణ్యపురుషుల చరిత్ర పఠనమే లోకమునకు సత్ప్రవర్తనముల నలవఱచునది కాన నిప్పుడొక పుణ్యపురుషుని గూర్చి ముఖ్యముగా నెఱుగదగు మాటలనైనను వ్రాసి ధన్యుడ నగుదునను తలంపుతో వ్రాయఁగోరితిని గాని మఱియొకటి కాదని విన్నవించి ఆరంభించుచుంటిని. పంతులుగారి ప్రపితామహుల నాటినుండియు వీరివంశ మాశ్రిత కల్పవృక్షమని చెప్పనొప్పును. వీరి పితామహులగు రామయమంత్రిగారు మహదైశ్వర్య సంపన్నులగు భగవద్భక్తులును నిరతాన్నదాతలునైయుండిరి. వారికి నలుగురు పుత్రులుద్భవించిరి. 1 పట్టాభిరామయ్యగారు 2 రామకృష్ణయ్యగారు 3 లక్ష్మీనారాయణప్పగారు 4 పట్టాభిరామయ్యగారు. నాలుగవ వారైన పట్టాభిరామయ్యగారును వారి సతీమణియగు నరసమాంబగారును జేసిన తపస్సుయొక్క ఫలమోయనునట్లా దంపతులకు వెంకట్రావుగారు జన్మించిరి. వీరి సోదరుడగు వెంకయ్యగారు గర్భస్థులయియుండ వీరి తండ్రిగారగు పట్టాభిరామయ్యగారు స్వర్గస్థులయిరి. పిదపఁ దల్లితోఁగూడ మాతామహగృహమునందుఁ గొంతకాలముండి 14 సంవత్సర ప్రాంతమున విద్యాభివృద్ధికై యేలూరు పురమునకువచ్చిరి. పురవాసులలోఁ గొందఱి యాదరమువలన మెట్రిక్కు పర్యంతము చదువగలిగిరి. పంతులుగారు మొదటనుండి స్వాతంత్ర్య ప్రియులగుటచే నుద్యోగాపేక్షను విడిచి పుస్తక వ్యాపారమును స్వల్పధనముతోఁ జేయ మొదలిడిరి. అదియే మొదటి బీజముగా నుండినను క్రమముగా శాఖోపశాఖలుగ నభివృద్ధిచెంది వీరి నింత యభివృద్ధిలోనికిఁ దీసికొనివచ్చెను. మొదట "రామా అండ్ కో" అను పేరుతో వ్యాపార సంస్థను నెలకొల్పినను విభాగసందర్భమున సోదరుడగు వెంకయ్యగారికి విడిచిపెట్టి విజయవాడలో "వెంకట్రామ అండ్ కో" అను పేరుతో వ్యాపార

మును ప్రారంభించి దేశదేశములం దను వ్యాపారశాఖలను బెంపొందించియు సర్వతోముఖమయిన కీర్తినిగడించిరి సుబ్బమాంబగారు గృహప్రవేశము చేసిన దాదిగలక్ష్మికూడ వారియింటం బ్రవేశించె ననుటలోగూడ నతిశయోక్తిలేదు వీరలు క్రమముగా వ్యాపారాభివృద్ధినిం జేసి లక్షలకొలది ధనమును సంపాదించి యింద్రభవనమువంటి భవనమును గట్టించి ముద్రణ యంత్రాలయాదులను గట్టించియు భూములను సంపాదించియు పలుతావులలో వ్యాపారమునకై యనేక భవనములను గొనియు విజయవాడలో ననేక సౌధములను గట్టించియు మహదైశ్వర్యముతో దులదూగుచుండిరి. వారి యైశ్వర్యము వారి యైహిక భోగములు వర్ణనాతీతములు వారలు సత్సంతానముల పూర్తికై కళత్ర సోదరీ పుత్రుని దత్తతచేసిరి వారుగూడ పట్టభద్రులయి సమస్త వ్యాపారములను స్వయముగం జేసి - సమర్థులయిరి ఇక పంతులుగారి యాముష్మిక విషయమునుగూర్చి యొకింత ప్రస్తావించెదను పంతులుగారు సుమారు 20 సంవత్సరములు మ్యునిసిపల్ కౌన్సిలర్‌గ నుండి పురవాసులకు మహోపకారములను జేసిరి తమ పేర నొక పేటనే యేర్పరిచిరి బాలురకు నుచితవిద్యను జెప్పించుటకై యొక హైస్కూల్ [illegible]డు పాఠశాలను నెలకొల్పిరి సుబ్బమాంబ గారి పేరుతో నొక హైస్కూలును స్థాపించిరి ప్రారంభవిద్య యను నొక పత్రికను నడుపుచుండిరి వారుచేసిన వివాహోపనయనములసంఖ్యాకములు వీరలుచేసిన గృహదానములు భూదానములు గణనాతీతములు వారి షష్టిపూర్తి మహోత్సవమును గూర్చి వ్రాయుటకు నా లేఖిని చాలదు వారలు కృతి నొందిన గ్రంథములపట్టిక యొక గ్రంథమంత యగును వారికి గోభక్తి, రామభక్తి, కవిపండితాదరము, భూతదయ, పరోపకారము మొదలగు సద్గుణములు వారి పుట్టుకతోడనే యొచ్చినవి యనినను స్వభావోక్తియే వీరలుశంకరమఠమును, ఆంజనేయస్వామి యాలయమును గట్టించిరి స్థిరవసతుల నేర్పరిచిరి. వీరి ధర్మములేని ధర్మసంస్థయే లేదని యొకమాట చెప్పినను స్వభావోక్తియే యగును వీరుచేయు దానధర్మములకు వీరి సతీమణియగు సుబ్బమాంబగారు కూడ ప్రోత్సాహకురాలుగ నుండుటవలనగూడ సువర్ణమునకు మణి సంబంధముచేం బ్రకాశ మధికమగునట్లు సతీమణి సంబంధముచేం గూడ వీరికీర్తికిం బ్రకాశ మధికమయ్యెనని చెప్పుట యతిశయోక్తి కానేరదు. ఈ దంపతులుభయులు శరణనిన వారలను రక్షించెడి స్వభావముగల వారలయినను రాముని వంటివారు పంతులుగారని సీతవంటిది సుబ్బమాంబగారనని రక్షణ విషయమున

భేదమును నా యనుభవమువలనఁ దెలిసికొన గలిగితిని వారి దత్తపుత్త్రులగు వెంకటరావు గారు కూడ తండ్రిగారి ఖ్యాతికి వన్నెదెచ్చు వారలయియుండిరి. వారి బంధువులును మంత్రిగారునగు పాలంకయ్యగారు కూడ ధర్మతత్పరు లగుటచే మఱింతగ ధర్మకార్యాభిరుచి పంతులుగారి కభివృద్ధి యగుచున్నదియని చెప్పిన నతిశయోక్తి కాదు

పంతులుగారు లోగడ నాకుఁ జేసిన మహోపకృతులే కాక నేను వారికి ఋణస్థుడనై యుండ, వడ్డీనంతను వీడివేసి మూలధనములోగూడ నొక భాగమును గోసివుచ్చి నన్ను ఋణవిముక్తునిజేసి గృహబాధలనుండి విమోచనము నాకు గలిగించిన దయామూర్తులు వారలు సుమారు 4000 పేజీలు గల తొమ్మిది సంపుటములుగల నా యాశ్చర్యరామాయణమును దమ యిష్ట దైవమగు శ్రీరామచంద్రమూర్తికిఁ గృతిసమర్పణమును జేయించిరి దానిఫలమే నా కీవిధమయిన సన్మానము చేయుటయను మనస్సునందు సంతోషించు చుంటిని

శ్లో॥ అపునర్దేహి శబ్దార్థమప్రిత్యక్కృతిక్షమం॥

అని కదా యార్యోక్తి (అనగా, ఎవరివలన గృతినొందిరో, వారలు మఱియొకచోటునకు దేహియని యడుగకుండ నుండునటుల గృతినొందిన వారలు కృతికర్తను సన్మానింపవలయునని పై శ్లోకార్థము) కావున పంతులు గారలుకూడ నవ్విధముగ జేయుచుండుటవలననే శ్రీరామచంద్రమూర్తి కూడ వారి కఖండసామ్రాజ్యమును గలుగజేయుచున్నాడని నా విశ్వాసము ప్రకృతమున పంతులుగారు నాకు విశేషముగ సహాయము చేయుటచే నేను నాబంధుమిత్రులే కాక రాజాధికారికులెందరు కీర్తించుచుండిరో నేను వర్ణింప జాలను ఇట్టి పుణ్యపురుషులును కృతిపోషకులునగు పంతులుగారికిని వారి దారపుత్త్రాదులకును వారి యాత్మీయకుటుంబములకును శ్రీరామచంద్రమూర్తి దీర్ఘాయురారోగ్యభాగ్యభోగముల నిత్యోధికముగఁ గలుగఁజేయుటయే కాక పౌత్త్రప్రపౌత్త్ర సందర్శన భాగ్యభోగమునుగూడ నచిరకాలములో గలుగజేయు గాత యని శ్రీరామచంద్రమూర్తిని బ్రార్థించుచు విరమించుచుంటిని

ఇట్లు, గ్రంథరచయిత.

# ఆశీస్సు

శ్లో॥ శ్రీ వేంకటార్యంచ తదీయజాయాం
తద్దత్తపుత్రిం సకళత్రి మార్యం
దత్వాయు రారోగ్య సుభాగ్య భోగా
నితోధికా నశ్రితు జానకీశః॥ ౧

శ్లో॥ వేంకటార్యసమాఖ్యోయం చిరంజీవి సుతాన్వితః
దుృత మస్తు సుదీర్ఘాయు రారోగ్యైశ్వర్యవాం స్తథా॥ ౨

శ్లో॥ శ్రీ వేంకటార్య స్సతు వృద్ధికామో
హ్యాభూ దయం మాంలధ నాభిలాం
గిరిస్థిత స్స్వయ మనన్తస్థోఽభూ
త్వద్యోగ్యనోఽశుం సుగణా బుధేభ్యః 3

శ్లో॥ సోయం వెంకటరాయభూసురవిభు ర్జ్ఞానం కళానాం తథా
సన్మార్గే గతిమాం స్తథాస్య విబుధానంద ప్రశోభా స్త్వలం
కింత్వేష స్వకలంకవృద్ధిసహితో నిష్పక్షపాతో ధ్రువం
నాన్యో సుగుణా జ్జడత్వరోగాత్ రాగాంజతే చావాం ౪

శ్లో॥ అర ర్మతిం విమం పథ్య మస్యం ధర్మతాం ప్రకేట్
సుప్రసన్నే వెంకటా ర్యే కుపతేన గిప్యా ముః॥ ౫

శ్లో॥ ప్రవం వెంకటార్య! త్వాం దానపాత్రం । భవా న్దాన శీలో
హ్యాయం దానకాలః । ఋతే త్వాదృశం న నాకుచ మార్యే త్వయ ౬
ప్రాశ్రితానాం గ్రవం కల్పభూజః॥

శ్లో॥ శ్రీమ ద్వేంకటరాయ! తేఽస్య వచనం ఋ ంగాత్మ్య ప్రగాఽలంకుని
బ్రహ్మసూత్రస్య శుకేప్ర చోగ శవచాత్య స్వభవే దేవమాం
త్వాం తావచ్ఛరణార్థినం ద్విజకులం వృద్ధం శ్రితం పండితం
త్వత్కీర్తిం సకలాసు దిక్షు విప్రాకుర్వంతి మేతం త్వవ ౭

శ్లో॥ ఘాలాంకార్య! తు శే తృతీయనయనం మాధ్య శ్యలం పండితే
మాస్తాన్యాలిత మాశ్రితావనపరత్వం తే వ్రతం మహ్యలం
కాలేస్మిన్నిహ దర్శయత్య మనునా మిత్రం శ్రితం పండితం
ముక్తిం గాం కురునా దుశ్శా త్త్వదపహో మనోన్మచలో నాస్తి క॥ ౮

శ్లో॥ శుభం తే వెంకటార్యాస్తు వెంకటార్య శుభం తవ॥
శ్రీరామచంద్ర కృపయా దీర్ఘాయు ర్భాగ్య సంపదః॥

ఇట్లు, గ్రంథరచయిత.

# ఆశ్చర్య రామాయణే

## సుందరకాండః

శ్రీరస్తు. శుభమస్తు అవిఘ్నమస్తు

# శ్రీ మదాశ్చర్య రామాయణే

## సుందరకాండ ప్రారంభః

*శ్రీభద్రాచలరామాయ సమీరణసుతాయచ
నమస్కృత్యోచ్యతే గ్రంథకృతైషా సుందరీకథా ౧

శ్రీమాన్వాయుసుతోఽథ సేవితతమే సిద్ధైస్తథా చారణై
ర్మార్గే గంతుమనా దశాననహృతాం సీతాం విచేతుం పునః
సంవర్ధ్యాశు తనుం శిలోచ్చయ సమాకారోఽద్రిశృంగే స్థితః
ప్రాహైవం వచనం ప్లవంగమవరాం స్తేషాం విధాతుం ముదమ్.

---

*పూర్వస్మిన్కాండే సర్వథా మిత్రరక్షణం కరణీయ మిత్యుక్తం. అస్మిన్కాండేతు దూతేన పతివ్రతయా చైవం వర్తితవ్య మిత్యర్థః ప్రతిపాద్యతే. చికీర్షితస్య గ్రంథస్య నిర్విఘ్న పరిసమాప్త్యర్థం స్వేష్టదేవతానమస్కారాత్మకం మంగళం శ్రీభద్రాచలేత్యాదినా క్రియతే, సుందరీకథేతి- సుందరకాండ స్థితకథాయాస్సుందరీత్వవర్ణన మభియుక్తైరపి కృతం.తథాహి. సుందరే సుందరో రామ స్సుందరే సుందరీకథా, సుందరే సుందరీ సీతా సుందరే కిం న సుందర మితి న న్వస్మిన్కాండే సంస్థిత సౌందర్యం కిమితిచే దుచ్యతే. అస్మిన్కాండే త్వద్రి

శ్రీరస్తు, శుభమస్తు, అవిఘ్నమస్తు

# ఆశ్చర్య రామాయణమునందు

## సుందరకాండ ప్రారంభము

౧ *శ్రీ భద్రాచల రామునకును, వాయుపుత్త్రుఁడగు హనుమంతునకును నమస్కరించి గ్రంథకర్త సుందరకాండకథను జెప్పుచుండెను

౨ అనంతరము దైవభక్తి రూపమగు నైశ్వర్యముతో నొప్పుచున్న హనుమంతుఁడు సీతాదేవిని వెదకుటకై సిద్ధ చారణులచే సేవింపబడు గగన మార్గమున లంకకుఁ బోఁ దలఁచి వెంటనే తన శరీరమును బెంచి పర్వతాకార మైన దేహము గలవాఁడై గిరి శృంగముననే యుండి వానరవీరులకు సంతోషమును గలుగఁ జేయుటకై వారలతో నిటులఁ బలికెను.

---

* పూర్వకాండమున సర్వవిధముల మిత్త్ర రక్షణము చేయదగినది యను ధర్మము చెప్పఁబడినది ఈ కాండమున దూతయగువా డివ్విధముగఁ బ్రవర్తింప వలయుననియు, పతివ్రత యివ్విధముగఁ బ్రవర్తింప వలయు ననియెడి విషయము చెప్పబడు చున్నది చేయఁబూనిన గ్రంథమునకు నిర్విఘ్నముగఁ బరిసమాప్తి గలుగుటకై యిష్ట దేవతా నమస్కారరూపమగు మంగళము 'శ్రీ భద్రాచల' యను శ్లోకమునఁ జెప్పఁబడు చున్నది

సుందరీకథ - ఈ కాండమునందలి కథ సుందర మని యభియుక్త వచనమే కన్పడుచున్నది. ఎట్లన, సుందరకాండమున రాముఁడు సుందరుఁడే యనియు, కథ సుందరమనియు, సీత సుందరి యనియు, సుందర కాండమున సుందరము గానిదే మున్న దనియెడి యభియుక్త వచనమును విచారించిన సుందరకాండ కథకు సుందరీకథ యని చెప్పుట సమంజసమే యగును. ఇతర కాండములయందు లేని సౌందర్య మీ కాండమం దేమి యున్న దని యాశంక కలుగవచ్చును.

భోభో వానరసత్తమా ద్రుత మహం సంప్రాప్య లంకాపురీం
సీతాం తత్ర విచిత్య వీక్ష్య చ పున స్త్వేష్యామ్యరం వోఽంతికమ్
నోచే త్తత్ర మహీసుతాఽహ మచిరా ద్గత్వా సురేంద్రాస్పదం
భూజాతాం విచినోమి తత్ర చ నచే దేష్యామి లంకాం పునః.

భూయోఽహం విచినోమి రావణపురే సీతాం విశిష్య ధ్రువం
నో దృష్టా యది సా తదాస్త్వహ మరం బద్ధ్వా దశాస్యం పునః
సాకం రాక్షససంచయేన భవతా మగ్రే సమానీయ తం
విన్యస్యేయ ముతాసురాధిపపురం సర్వం దహేయం ధ్రువమ్.౨

భోభో వానరసత్తమా ధ్రువ మహం ప్రాప్స్యార్థసిద్ధిం పున
శ్చోపైష్యామి నసంశయోఽద్య శుభదం మేఽభీ
ష్టమిత్థం ధ్రువమ్,
యూయం తిష్ఠత చాఽత్ర మే పునరిహాస్యాద్యావ దత్రాగతి
స్సర్వే మంగళ మాచరంతు విజయశ్రీప్రాగనార్థాయ మే. ౩

---

నగరనదీసముద్రా ద్యష్టాదశమహాకావ్య లక్షణవర్ణనసద్భావా దే
వైతత్కాండగతం సౌందర్య మితి కేచన వర్ణయంతి. అన్యేతు
వాల్మీకిరామాయణ సుందరకాండస్థిత సకలశ్లోక ప్రథమాక్ష
రాణాం బీజాక్షరసంపుటితత్వేన పఠతాం శ్రోతృణాంచ సకల
కార్యసిద్ధి ప్రదత్వా దేతదేవ కాండగతం సౌందర్య మితి
వదంతి వస్తుతస్తు కాండస్యాస్య కేవలభక్తచరిత్రాత్మకత్వేన
భగవచ్చరితా దపి భాగవతచరిత్రస్య పరమాత్మప్రేష్ఠతాంగీ
కారా త్ప్రథమభాగవత హనుమద్విజయ పరాక్రమాదివర్ణన
సద్భావా దేవైతత్కాండగతం సౌందర్య మితి జ్ఞేయమ్.

3 ఓ వానరోత్తములారా! నేను శీఘ్రముగ లంక కేగి యచ్చట సీతను వెదకి యామెను దర్శించి మీ సమీపమునకు వచ్చెదను. సీత యచ్చట నొక పక్షమున లేకపోయినచో, వెంటనే స్వర్గలోకమునకుఁ బోయి యచ్చట నేమైన నుంచబడినదేమో వెదకి యచ్చటను గన్పింపనిచోఁ దిరిగి లంకకు వచ్చెదను

౪ తిరిగి లంకలో విశేషించి వెదకెదను మరల విశేషించి వెదకినను గూడ సీత కన్పడనిచో రావణుని వాని యనుచరులతోఁ గూడ బంధించి మీ ముందుఁ దీసికొనివచ్చి యుంచెదను లేక రావణుని పురమునంతను దగ్ధము చేసి వచ్చెదను ఇది నిశ్చయము

౫ ఓ వానరోత్తములారా! నే నెవ్విధముగ నైనను నిశ్చయముగ గార్యసిద్ధిఁ బొందియే తిరిగి యిచటకు వచ్చెదను ఇందులకు సందియము లేదు ఇప్పుడు నా కొక శుభశకునముగూడ నిశ్చయముగ నయ్యెను. నేను దిరిగి యిచ్చటకు వచ్చెదను. మీర లిచ్చటనే యుండుడు. ఇక మీరలందరు నాకు విజయము చేకూరుటకును, శీఘ్రముగ మరలి వచ్చుటకును మంగళము జేయుదురు గాక!

---

* ఈ కాండమునందు గిరి వర్ణనము పుర వర్ణన సముద్ర వర్ణనలు మొదలగు పదునెనిమిది మహాకావ్య లక్షణము లుండుటచే నితరకాండముల యందు కంటె, నీ కాండమునందొక సౌందర్య మున్నదని కొందరు వర్ణించెదరు. మఱికొంద రీ విధముగఁ జెప్పెదరు, (ఏమన) వాల్మీకి రామాయణ సుందరకాండములోని ప్రతిశ్లోకము నందలి మొదటి యక్షరము బీజాక్షర సంపుటిత మగుటచేఁ బఠించువారలకును శ్రవణము చేయు వారలకును గార్యసిద్ధి ప్రదమగుటచే నిదియే యీ కాండము నందలి సౌందర్యమనియుఁ జెప్పెదరు. వాస్తవమున, ఈ కాండము కేవల భక్త చరిత్రరూప మగుటచే భగవచ్చరిత్రకంటెను భాగవత (భగవద్భక్త) చరిత్ర పరమోత్కృష్టమైన దని యందరు సంగీకరించుటవలనఁ బరమ భాగవతుడైన హనుమంతుని విజయ పరాక్రమాదుల వర్ణన మిచ్చట నుండుటచే నితరకాండములకంటె నీ కాండమునందలి సౌందర్య మిదియే యని తెలియదగును.

కథ మల్పోఽయ మంభోధి మపారంతు తరే దితి
శంకా భవద్భి శ్చిత్తేషు క్రియతాం నో కపీశ్వరాః. ౬

ప్రాణప్రయాణసమయే యస్యనామ సకృత్స్మరన్
పామరోఽపి భవాంభోధి మపారంతు తరిష్యతి
కింపున స్తస్యదూతోఽహం కించ తన్ముద్రికాయుతః. ౭॥

ఇత్యుక్త్వాఽథ రఘూత్తమార్కమరుతో ధ్యాత్వాతు
వృన్దావకా,
నాపృచ్ఛ్యోత్తమవానరై రభినుత స్సద్యోఽభివృద్ధింగతః,
కాలే పర్వణి వార్ధివ చ్చరణత స్సంపీడయామాస తం,
బాహుభ్యాం పవనాత్మజోఽచల మభూ త్తత్పీడి
తోఽద్రి శ్చలః ౮॥

యోగా త్ప్రాణసమీరణంతు నితరాం రుద్ధ్వా తతో మారుతి
స్సంస్తభ్యాత్మపదద్వయం త్వతిజవా త్ఖం తూత్పపాత క్షణే
తద్వేగోన్మథితా గిరౌతు తరవో బంధుం యథా బాంధవాః
గచ్ఛంతం త్వనువవ్రజుః కపివరం భూయో నివృత్తాశ్చ తే ౯॥

అద్రిః పుష్పమయోఽభవ త్తరుపతత్పుష్పోత్కరై రావృతః
కిం చోన్మత్తగజో యథా మదజలం సుస్రావ నీరం నగః
భిన్నోఽభూ ద్గిరి రిత్యలం సమిథునా మత్వాతు విద్యాధరా
స్తస్మా త్స్వీయజనై స్తు సాక మచిరా దుత్ప్లుత్య జగ్ముర్నభః.
౧౦॥

౬ ఇంత చిన్నకోతి యపారమైన సముద్రమును నెటుల దాటునని మీరు మనస్సులలో సందేహపడవలదు (ఏలనన)

౭॥ ప్రాణోత్క్రమణ సమయమున నెవ్వని నామము నొకపర్యాయము స్మరించిన పామరుడుకూడ నపారమైన సంసారసముద్రమును దాట గలుగుచుండెనో, అట్టి శ్రీరాముని దూతనైనకొక, యా రాముని ముద్రికనుకూడ వెంటఁ గొనిపోవు నేను సముద్రమును దాటుట కేమి సంశయ ముండును?

౮॥ ఈ ప్రకారము వానరులతోఁ జెప్పి పిదప తన యిష్టదైవమగు శ్రీరామ చంద్రుని, గురువగు సూర్యభగవానుని, తండ్రియగు వాయుదేవునిఁ దన మనమునందు ధ్యానించి యచ్చట నుండి దక్షిణ దిక్కున కేగుటకై ప్రయత్నించుచుఁ బర్వకాలము నందలి సముద్రునివలె నుప్పొంగి తన పాదముల చేతను బాహువుల చేతను పర్వతమును బీడింప నా పర్వత మూఁగసాగెను

౯॥ పిమ్మట హనుమంతుడు యోగముచేఁ బ్రాణవాయువును నిరోధించి తన పాదములను స్తభింపఁజేసి మిక్కిలి వేగముచేసి గగన మార్గ మున కెగిరెను ఆ వేగముచేఁ బర్వతమునందలి వృక్షము లన్నియు నెగుగొట్టబడి హనుమంతునివెంట కొంతదూర మేగి తమ యింటికి వచ్చిన బంధుగుని బంధువులు కొంతదూరము సాగనంపి తిరిగి మరలి నట్లు వృక్షములు మరలిన వయ్యెను

౧౦॥ ఆ చెట్లనుండి రాలుచున్న పూలచే నా పర్వత మావరింపబడి పుష్ప గిరియో యను నట్లుండెను. ఇదియునుం గాక, ఆ పర్వతము మదపు టేనుగు మదజలమును స్రవించినటుల నీరును స్రవించుచుండెను పర్వతము బ్రద్ద లయినదేమో యని తలఁచి యా కొండపైనున్న విద్యాధరులు తమ యిష్టజనములతోఁగూడ శీఘ్రముగ గగనమార్గ మున కెగిరిపోవుచుండిరి

శ్రీరామార్థచికీర్షయాఽఽశ్వ జం ధిం తర్తుం సముత్ప్లుత్య ఖం
సామీరి ర్వ్రజతీతి సిద్ధవచనా న్యాకర్ణ్య విద్యాధరాః
నిర్భీకా గగనే వ్రజంత మచలాకారం సమీరాత్మజం
దృష్ట్వా విస్మయభీకరాకృతి మలం ప్రాపుః పున స్తే భియమ్ ౧౧

మరుతస్సుతోరువేగోత్థ సమీరోద్ధూతసత్సుమైః
జలం సంగృశ్యతే వార్ధౌ నక్షత్రై ర్గగనం యథా. ౧౨

తదూరువేగప్రభవై ర్మహద్భిః సేనభ్రమారావజలోద్గమై స్తు
మూర్ఛాదిరోగీవ తదా సముద్ర స్సందృశ్యతే
చాంబరచారిభూతైః ౧౩

రామార్థే గగనే వ్రజంత మతులం వాతాత్మజం వీక్ష్య తం
దేవాస్తు వ్యకిర న్ప్రమోదసహితాః పుష్పాణి తస్యోపరి
గంధర్వాః ప్రజగుః ప్రసన్నహృదయా స్సిద్ధాశ్చ తం తుష్టువు
స్సాధ్యా శ్చాప్రతిమానవీర్యహనుమచ్ఛక్తిం స్తువంతిస్మ తే.
౧౪

తదీయవేగోద్ధతవార్ధి నీరం సముత్పత చ్చాంబరమాశ్రితం సత్
విరాజమానం శరదభ్రరీత్యా సందృశ్యతే భూతగణై స్తదానీమ్.
౧౫

౧౧ పిమ్మట భీతిచేఁ బాఱిపోవుచున్న విద్యాధరులతో సిద్ధులు మొదలగు వార లిటులఁ జెప్పిరి విద్యాధరులారా! రామకార్యమును జేయఁ బూని హనుమంతుడు సముద్రమును దాటుటకు నాకసమున కెగురు టకై మీరలు నివసించిన పర్వతమునుండి పైకెగిరి వెళ్ళుచున్నాడు. అతని వేగముచేఁ బర్వతము కదలినది కాని వేఱుకాదని చెప్ప విద్యా ధరులు భయరహితులై పైనఁ బెనుగొండవలెఁ బోవుచున్న హను మంతుని జూచి విస్మయమును, భయమునుగూడ గొల్పు నతని యాకారమును జూచి మఱింత భయపడిరి

౧౨ హనుమంతుని యూరువేగమువలన బయలుదేరిన గాలిచే నెగుర గొట్టబడిన పుష్పములు సముద్రమునఁ బడగా నప్పుడు సముద్రోద కము నక్షత్రములచే నాకాశము ప్రకాశించునటులఁ బ్రకాశించెను.

౧౩ ఆ హనుమంతుని యూరువేగమువలన బయలుదేరిన నురుగు బుడ గలు జలసారివము మొదలగువానిచే సముద్రుడు మూర్ఛరోగము గల వానివలె నంతరిక్షమున సంచరించువారలకుఁ గన్పడెను.

౧౪ గగనమార్గమున రామకార్యము నిమిత్తము పోవుచున్న యా హను మంతునిఁ జూచి దేవతలు సంతోషముచేఁ బుష్పవర్షమును వర్షించిరి. ఆనందముచే గంధర్వులు గానము చేయుచుండిరి. సిద్ధులు హను మంతునిఁ బొగడుచుండిరి. నిరుపమానమయిన బలపరాక్రమములు గల హనుమంతుని శక్తిని సాధ్యులు శ్లాఘించుచుండిరి.

౧౫ ఆ హనుమంతుని వేగముచే నెగురగొట్టబడిన సముద్రోదకము గగన మార్గమున కెగిరినపుడు శారదాభ్రమువలె గగనమున తెల్లగ నొప్పుచు గన్పట్టెను.

తస్మాన్నక్రఝషాదయో జలచరాశ్చైలాపకర్షే నృణా
మంగానీవ బహిః ప్రకాశితతమాస్సంవీక్ష్య తం పన్నగాః
వ్యోమస్థం కపిసత్తమం తు గరుడభ్రాంత్యా భియా వ్యాకులాః
విస్తీర్ణా దశయోజనైర్హనుమత శ్ఛాయా జలేఽస్పృశ్యత
౧౬

పశ్చాద్వాయుసుతోఽంబరే తు సుశుభే పశ్యన్నితోఽద్రిర్యథా
మార్గేఽభ్రస్య తు సంచరన్పవనజో జాతు ప్రకాశం గతః
గుప్తస్తత్రిషు జాతు చంద్రఇవ సందృష్టోఽభవత్ఖేచరై
రాశ్చర్యేణ భయేన సంభ్రమవశేనాస్వస్థచిత్తైస్తదా ౧౭

ఏవం తం పవనాత్మజం తు గగనే గచ్ఛంతమన్వీక్ష్య వై
పశ్చాద్వారిధిరప్యమన్యత హృదా త్వేవం తదా సాగరః
రామార్థేవ్రజతోఽస్య సాహ్యమధునా కార్యం యమామారుతే,
ప్రస్మాద్ధన్యతమో భవేయ మహమప్యత్యంతమాన్యశ్చ కౌ.
౧౮

ఇత్యాలోచ్య హిరణ్యనాభ మచలం స్వాంతర్జలే సంస్థితం
ప్రాహైవం జలధిర్గిరీంద్ర! హనుమాన్ శ్రీరామకార్యార్థ్యసౌ
గచ్ఛత్యద్య మరుత్పథేఽస్య మహత స్సాహ్యంతు కార్యం మయా
త్వం చైతావదిహాత్మరక్షణకృతే సాహ్యం మమైకం కురు. ౧౯

యద్వంశే సగరో మమోపచయకృత్సంభూతవాం స్తత్కులే
జాతా న్మాన్యతమాన్హి మేఽచలవర! త్వైత్వేకవ స్సర్వథా
త్వంతర్మే వసతే స్తవాపి సతతం పూజ్యాహి తద్వంశజా

౧౬। మనుష్యుల వస్త్రములు తొలగినపుడు వారి యవయవము లన్నియు బయటబడునట్లు హనుమంతుని వేగముచే సముద్రములోని నీరంతయు పైకె నెగిరిపోగా నందులోని జలజంతువు లన్నియు బయలుపడెను. గగనమార్గమునఁ బోవు హనుమంతునిఁజూచి సర్పములు గరుత్మంతుడని తలఁచి భయపడినవి ఆహనుమంతుని నీడ పదియామడ విస్తీర్ణము గలదియై నీటిలోఁ గన్పడెను

౧౭। పిమ్మట హనుమంతుడు గగనమార్గమునఁ బోవుచుండ రెక్కలతో గూడిన పర్వతమువలెఁ బ్రకాశించుచుండెను వాయుపుత్రుడు గగన మార్గమునఁ బోవునపు డొకప్పుడు కన్పడుచు నొకప్పుడు గుప్తముగ నుండుచు మబ్బులోని చంద్రునివలె నుండ ఖేచరులు చపల మనస్కులై మాటిమాటికి హనుమంతునిఁ జూడసాఁగిరి

౧౮। శ్రీవపహాచు నంతరిక్షమున నవ్విధముగఁ బోవుచున్న యా హనుమంతునిఁజూచి సాగరుఁడు (అనగా సముద్రుడు) మనస్సులో నిటుల తలంచెను సగరవంశీయుడగు రాముని కార్యార్థమై పోవుచున్న హనుమంతునకు నేనీ సమయమున సహాయము చేసినచో నేను ధన్యాత్ముడను లోకములో మాన్యుడనుగూడ నగుదును (అని తలఁచెను)

౧౯। ఇవ్విధముగ సముద్రుడాలోచించి తన నీటిలో దాగియున్న మైనాక పర్వతమును గూర్చి యివ్విధముగఁ బలికెను ఓ పర్వతోత్తమా! రామకార్యార్థమై హనుమంతుడు గగనమార్గమునఁ బోవుచుండెను ఈమహనీయునకు నేను సాహ్యము చేయఁదలచితిని నీ వింతదనుక నాలో దాగియుండి యాత్మరక్షణమును జేసికొంటివి. కాన నా కొక సహాయము నీవు చేయవలయును

౨౦। ఓ మైనాక పర్వతమా! ఏ యిక్ష్వాకువంశమునఁ బుట్టిన సగరుడు నా యభివృద్ధికిఁ గారణభూతుడయ్యెనో, ఆ యిక్ష్వాకు వంశమునందుఁ బుట్టినవారలు సర్వవిధముల నాకుఁ బూజనీయులు గదా! నాలో నీ వాత్మరక్షణము చేసికొనుచుండుటవలన నా యిక్ష్వాకు వంశస్థులు

స్తస్మా త్తత్కులజస్య రాఘవవిభోః కార్యం విధేయంహి నో. ౨౦॥

శ్రీరామార్థసుసాధనాయ గగనే యాత్యద్య వాతాత్మజ
స్త్వద్విశ్రాంతికృతే త్వమద్య సలిలా దుత్తిష్ఠ శీఘ్రం గిరే
ఇత్యుక్తో హిమవత్సుత స్తరులతాగుల్మావృతోఽరం జలా
దుత్థా యాత్మసువర్ణశృంగనిచయై నావృత్య ఖం సంస్థితః. ౨౧॥

పశ్చాదగ్రతలే స్థితం సుశిఖరం చాద్రిం సమీరాత్మజ
స్సంవీక్ష్యాత్మసముద్యమస్య సనుభూ న్మద్ధ్యేంతరాయ స్త్వితి
క్రోధా త్పాతయతిస్మ తం శిఖరిణం స్వీయోరసా వేగవా
న్పశ్చా ద్గోత్రవరో నరాకృతిధర శ్శృంగస్థితః ప్రాహ తమ్.

౨౨॥

భో వాతాత్మజ! విక్రమస్య భవత స్తుష్టో స్మ్యహం మద్వచ
శ్శ్రోతవ్యం భవతా పురా సగరజై స్సంవర్ధిత స్సాగరః
తద్వంశోద్భవరామగౌరవకృతే శ్రీరామకార్యవ్రజ
త్త్వద్విశ్రాంతికృతేఽద్య మాంశుభమతి స్సంప్రేషయామాససః.

౨౩॥

నీకును బూజ్యులై యుండిరి. అందువలన నిక్ష్వాకు వంశీయుడగు రామచంద్రుని కార్యము మన యిర్వురకు నవశ్య కర్తవ్యమై యున్నది.

౨౧౹ శ్రీరామకార్యమును సాధించుటకై యిప్పుడు హనుమంతుడు గగన మార్గమునఁ బోవుచుండెను అతని విశ్రాంతికై నీ విపుడు నీటిలోనుండి పైకి యెగురుము. (పూర్వము పర్వతములకుఁగూడ రెక్కలుండగా వానిని దేవేంద్రుడు వజ్రాయుధముచే విరుగఁగొట్టుచుండ మైనాక పర్వతము సముద్రములో వచ్చి దాగి యుండెను. దీనికి రెక్కలుండెను గానఁ బైకి నెగురు మని చెప్పెనని తెలియవలయును) ఇట్లు సముద్రుడు చెప్పుటతోడనే తరులతాగుల్మములచే నావరింపఁబడియున్న మైనాక పర్వతము వెంటనే నీటిలో నుండి పైకి నెగిరి తన సువర్ణశిఖరసముదాయముచే నాకాశము నావరించి యుండెను.

౨౨౹ అనంతరము సౌవర్ణశిఖరములతో నొప్పుచు గగనమార్గము నావరించి యడ్డముగనున్న మైనాక పర్వతమును హనుమంతుడు చూచి తన యుద్యమమునకు మధ్యలో విఘ్నము కలిగెనను కోపముకొంది వేగముతోఁ దన వక్షస్స్థలముతో నా పర్వతమును నొక త్రోపుత్రోసి పడవేసెను. పిమ్మట నా పర్వతము కొంతసేపటికిఁ దెప్పిరిల్లి నిజాకృతిని ధరించి తన శిఖరమునందు నిల్వఁబడి హనుమంతునితోఁ నీక్రింది విధముగఁ బలికెను. (పర్వతములకు సముద్రమునకుగూడ, అధిదేవత లుందురు గాన నచట పర్వతమున కధిదేవత పురుషరూపము ధరించి హనుమంతునితోఁ బలికెనని తెలియవలెను.)

౨౩౹ ఓ హనుమంతా! నీ బలపరాక్రమములకు నేను సంతసించితిని. నేను జెప్పఁబోవు వచనములను వినవలయును. పూర్వము సముద్రుడు సగరపుత్రులచే నభివృద్ధికిఁ దేఁబడియుండుటచే నా సగర వంశీయుడగు శ్రీరామచంద్రుని గౌరవార్థమై రామకార్యార్థియై లంకకుఁ బోవుచున్న నీకు విశ్రాంతి నిమిత్తమై యా సముద్రుడు నన్నుఁ బంపఁగా వచ్చితిని.

తస్మా న్మచ్ఛిఖరే క్షణంతు భగవ న్విశ్రమ్య భుక్త్వా భవా
న్స్వాదూ న్యత్ర ఫలాన్యథో వ్రజ తత స్సింధుస్తు తుష్టో భవేత్
కించ త్వజ్జనకా త్పురాఽవనజుషో మేఽత్యంతపూజ్యో భవా
న్కించాస్మా త్తవపూజనా త్తవ పితుః ప్రత్యర్పణం మే భవేత్.
౨౪।

పశ్చా ద్వాయుసుత స్సునాభ మవద త్ప్రీతో స్మ్యహం తేఽ
ర్చనా. త్కార్యం మాం త్వరయ త్యహం చ విరళం కించ
ప్రతిజ్ఞా మయా, నిష్క్రాంతౌ తు కృతాఽంతరే స్థితి
మహం కుర్యాం నచేతీరయ, న్సంస్పృశ్యాచల మేకవార
మచలాంభోధ్యర్పితోఽగా న్నభః. ౨౫।

తత్కర్మ ప్రశశంస నిర్జరచయ స్తుష్టాశ్చ సిద్ధా స్తతో,
దేవేంద్రోఽపి సునాభ మాహ శిఖరి న్యచ్ఛా మ్యహం తేఽ
భయమ్, యత్త్వం వాయుసుతస్య సాహ్య మకరో చ్ఛ్రీ
రామదూతస్య త, చ్ఛ్రిత్వా గోత్రివరోఽపి హార్ష
మతులం ప్రాప్యావస త్స్వేచ్ఛయా. ౨౬।

దేవా స్సిద్ధమహర్షయోఽథ నితరా మాలోచ్య సర్వే మిథః
ప్రాహు ర్వై సురసాంతు నాగజననీ మేతద్వచ స్సాదరమ్
అంబాయం పవనాత్మజోఽంబరతలే గచ్ఛత్యత స్త్వం గతా
తస్మై విఘ్న మరం సమాచర బలం జ్ఞాతుం హ్యశేషోఽస్త్రి నః

౨౬౪ ఓ మహాత్మా! ఆకారణమువలన నా శిఖరమున క్షణకాలము నీవు విశ్రమించి ఫలభక్షణముచేసి పిమ్మట వెళ్ళుము. ఇటులఁ జేసినచో సముద్రుడు సంతోషించును. ఇదియునుం గాక నీ తండ్రియగు వాయుదేవుడు దేవేంద్రుని భయముచే సముద్రములో దాగియుండుటకు నేను వచ్చుసమయమున నాకు సహాయము చేయ నాత్మరక్షణము చేసికొంటిని. అందువలన నాకును నీవు పూజ్యుడవై యుంటివి. ఇంతియేగాక నిన్ను నే నిపుడు పూజించుటవలన నీ తండ్రి యగు వాయుదేవుని తిరిగి గౌరవించినవాడనుగూడ నగుదును.

౨౭౪ అనంతరము హనుమంతు డీ క్రిందివిధముగ మైనాక పర్వతమును గూర్చి చెప్పెను. ఓ మైనాకమా! నీ గౌరవమునకు నేను సంతసించితిని. కార్యావసరము నన్ను త్వరపెట్టుచున్నది. మఱియు పొద్దు తక్కువగా నుండెను. ఇదియునుంగాక నేను బయలుదేరునపుడు మధ్యమార్గమున నెచ్చటను నిలువనని ప్రతినగూడఁ జేసియుంటిని. అని చెప్పుచు నొక పర్యాయము తన చేతితో మైనాక పర్వతమును గౌరవార్థమై స్పృశించి వానిచే గౌరవింపఁబడి గగనమార్గమున నెగిరిపోవుచుండెను.

౨౮౪ ఇట్లు హనుమంతుడు చేసిన పనికి దేవతలు సిద్ధులు మొదలగు వారలు సంతసించిరి. వెంటనే దేవేంద్రుడు మైనాక పర్వతమున కిటుల నభయ మిచ్చెను. మైనాకమా! నీ ఱెక్కలను నేను దెగఁ గొట్టుదునను భయముచే నీవింతదనుక సముద్రములో దాగియుంటివి. నీవు రామదూతయగు హనుమంతునకు సహాయము చేయ సమకట్టితివి. గాన నీ కభయ మొసంగుచున్నాను. నీ యిష్టము వచ్చినటుల స్వేచ్ఛగ నిఁక తిరుగుము. (అని యభయ మిచ్చెను.)

౨౯౪ పిమ్మట దేవతలు సిద్ధులు, మహర్షులు పరస్పరము బాగుగ నాలోచించి నాగమాతయగు సురసను గూర్చి యిటులఁ బలికిరి. తల్లీ! హనుమంతుడు రామకార్యార్థియై గగనమార్గమున లంకకుఁ బోవుచుండెను. అతని శక్తిని బరీక్షింపవలసియున్నది. గనుక నీవు వెళ్ళి యతనికి విఘ్నమును గల్పించి పరీక్షింపవలయును.

ఇత్యుక్త్వా సురసా ద్రుతంతు వికృతం రూపం శ్రితా భీషణం
గచ్ఛంతం గగనే సమీరణసుతం త్వావృశ్య చాహాథ తమ్
భక్ష్యత్వేన భవా న్ప్రకల్పితతమో దేవై రభూ న్మే తత
స్త్వం తావ ప్రవిశాఽఽననం మమ కపే త్వాం భక్షయిష్యా
మ్యహమ్. ౨౮

తచ్ఛ్రుత్వా హనుమా నథాహ సురసా మాలోచ్య కార్యం
హృది, భ్రాతా భూమిజయా సమం రఘుపతి స్సంప్రాప్తవా
న్కాననమ్, తజ్జాయాఽపహృతా దశాస్య హతకే నాభూ
త్తత స్తా మహం, ద్రష్టుం యామి దశాననస్య నగరీం
రామాజ్ఞయా సత్వరమ్. ౨౯

*మాత ర్లంకా ముపేత్య ద్రుత మవనిసుతాం వీక్ష్య తస్యాః
ప్రవృత్తిం, రామాయావేద్య పశ్చా త్త్వనికట మహం
త్వేత్య పశ్చా త్త్వదాస్యే, సంవేక్ష్యామి ధ్రువం తే వచన
మిద మహం సత్య మావేదయామి, ప్రోక్తం నో జాత్వ
సత్యం ధ్రువ మిద మధునా వచ్మ్యసత్యం న చాహమ్. ౩౦

---

*శ్లోకేస్మి న్హనుమతో బుద్ధిబలాదీని సువ్యక్తాపి భవంతి మాతేతి కథనేన బ్రహ్మచర్యవ్రతపాలన పరస్త్రీవిముఖత్వాది గుణావిష్కరణ మేవ కేవలం నహి తస్య ప్రకాశ్యతే. కింతు స్వస్మి న్కరుణారసం నిక్షిపేదితిచ మాతృశబ్దం ప్రయుజ్య బుద్ధిబల ముపయుక్తవాన్. సీతాపహృతేతి కథనేన, తస్యా అపి స్త్రీత్వాత్ తత్పక్ష మాశ్రిత్య వాత్మానం విమోక్ష్యతీ

౨౮॥ ఇట్లు దేవతలు చెప్పగా వెంటనే సురస భయంకరాకారమును దాల్చి గగనమార్గమునఁ బోవుచున్న హనుమంతుని కడ్డముగా నిలిచి యతనితో నిటులఁ బలికెను. ఓ హనుమంతా! దేవతలు నాకు నిన్నాహారముగాఁ గల్పించిరి గాన నీవు వెంటనే నా నోటిలోఁ బ్రవేశింపుము. భక్షించెద ననియెను.

౨౯॥ ఆ సురస పలికిన వచనములను హనుమంతుఁడు విని యామెతోఁ దగవు పెట్టుకొనిన తన కార్యము చెడునని తన కార్యగతి నాలోచించి సామవచనములతో నిటులఁ బలికెను. శ్రీరామచంద్రమూర్తి తన భార్యయగు సీతతోడను, సోదరుఁడగు లక్ష్మణునితోడను దండకారణ్యమునకుఁ గారణాంతరమున రాగా, ఆయనభార్యయగు సీతాదేవిని దుర్మార్గుడైన రావణుడు వారు లేకుండఁజూచి యపహరించెను. అందువలన రామాజ్ఞచే సీతజాడఁ దెలిసికొని వచ్చుటకు లంకకుఁ బోవుచుంటిని.

3౦॥ * తల్లీ! తొందరగ లంకకుఁబోయి సీతను జూచి యామె కుశలవార్తను రామచంద్రమూర్తికిఁ జెప్పి తిరిగి నీ యొద్దకు వచ్చి నీ కాహారము కాగలను. ఈ మాట ముమ్మాటికి నిజము. నేను బూర్వ మెన్నడు ననృతము చెప్పినవాఁడను గాను. ఇప్పుడు నసత్యము చెప్పుటలేదు. ఇదినిజము.

---

* ఇచ్చట తల్లీ యని సంబోధించుటచే కేవలము హనుమంతుని బ్రహ్మచర్యవ్రత పాలనము, పరస్త్రీ విముఖత్వము మొదలగునవి వ్యక్తమగుటయే కాక బుద్ధిబలము కూడ వ్యక్తమగు చుండెను. (ఎట్లన)తల్లీయని పిలుచుటతోడనే తనయందుఁ బుత్రభావ ముంచి తన కడ్డు తగలదని యూహించి యటుల సంబోధించెను. సీత నపహరించె ననుటచే నామెకూడ స్త్రీయే కాన స్త్రీపక్షము నాశ్రయించి యైనను దనను

త్రైలోక్యాధిపరామరాజ్యవసతే స్త్వం చాపి తస్య ధ్రువం
సాహ్యం త్వద్య విధాతు మర్హసి శివే దృష్ట్వాఽగవా జానకీమ్
వక్త్రం తే ప్రవిశేయ మంబ వచనం సత్యం బ్రవీమి ధ్రువం
తస్మా న్మాం విసృజాద్య సత్వర మహం గత్వా సమేష్యామ్యరమ్. ౩౧॥

ఇత్యుక్త్వా దశయోజనాయతతనుం ధృత్వా వ్రజంతం తు తం
దృష్ట్వా వింశతియోజనాయతముఖం వ్యాదాయ సాగ్రేస్థితా
త్రింశద్యోజనవిస్తృతోఽథ హనుమా న్నాభూ త్తతో ప్యుచ్ఛ్రితా
పంచాశన్మితయోజనాయతతను స్సామీరి రాసీ త్తతః. ౩౨॥

షష్టియోజనవక్త్రం సా వ్యాదాయాగ్రే స్థితా తతః
హనుమా నపి తాం దృష్ట్వా సోఽభూ త్సప్తతియోజనః ౩౩॥

అశీతియోజనాయామం చకార సురసా ముఖం
మరుత్సుతోపి తాం వీక్ష్య సోఽభూ న్నవతియోజనః. ౩౪॥

శతయోజనవక్త్రం సా చకార సురసా పునః
తద్దృష్ట్వా హనుమా న్ధీమా న్సుసంక్షి ప్యాత్మన స్తనుం
అంగుష్ఠమాత్ర స్త ద్వక్త్ర మావిశ్యాగా ద్బహిః పునః ౩౫॥

---

త్వర్థస్య సూచితత్వేన తదీయబుద్ధిబలం విజ్ఞాయతే. ప్రోక్తంనో జా త్వసత్య మిత్యాదినా స్వస్య సత్యశీలతా ప్రకటితా.

౩౧ మఱియు హనుమంతు డిటుల నామెతోఁ బలికెను. త్రిలోకములకుఁ బ్రభువైన రాముని రాజ్యములోనే నీవు నుండినదానవు గాన నిశ్చయముగ నీవుకూడ రామచంద్ర ప్రభువునకు సహాయము చేయ్య దగిన దానవు. ఓ మంగళప్రదురాలా! నీవు పైవిధముగ నగీకరింపవేని సీతజాడను దెలిసికొనివచ్చి నీ కాహారమగుదును. నామాట సత్యము. అందువలన నీ విప్పుడు నన్ను విడిచి పెట్టుము. శీఘ్రముగ వెళ్లి తిరిగి తొందరగనే వచ్చెదను.

౩౨ ఇవ్విధముగఁ జెప్పి దశయోజన విస్తృతమైన దేహము గలిగి పోవనుంకించుచున్న హనుమంతునిఁ జూచి యా సురస యిరువది యామడ వెడల్పు గల నోరు తెరచి హనుమంతున కడ్డముగ నిలువఁగా హనుమంతుఁడు నంతకంటె నెక్కువగ ముప్పది యామడ వెడలుపు గల శరీరమును బెంచగా సురసయు నలుబది యామడ వెడలుపుగల ముఖమును దెరవ హనుమంతుఁడు నేబది యామడ వెడలుపుగల శరీరమును బెంచెను.

౩౩ పిమ్మట సురస యరువది యామడల వెడల్పుగల ముఖమును దెరువగా హనుమంతు డామెను జూచి యంతకంటె నెక్కువగ డెబ్బది యామడల వెడలుపుగల శరీరమును బెంచెను.

౩౪ అనంతరము సురస యెనుబది యామడ వెడలుపు గల నోటిని దెరువగా హనుమంతు డామెను జూచి తన శరీరమును తొంబది యామడ వెడల్పు గలదిగా బెంచెను.

౩౫ పిమ్మట సురస నూరామడల వెడల్పుగల ముఖమును దెరువగా హనుమంతు డింక లాభములేదని యెంచి తన శరీరము నతిసంక్షిప్తము చేసి యంగుష్ఠమాత్ర ప్రమాణముగలవాడై యామె నోటిలోఁ బ్రవేశించి తిరిగి బయటికి వచ్చి నీ కోరిక ప్రకారము నీ ముఖములోఁ బ్రవేశించి వచ్చితినిగాన విడిచిపెట్టు మనియెను.

---

విడిచి పెట్టునని యటులఁ బలికినందుచేఁగూడ నతనిబుద్ధిబలము వ్యక్తమగుచుండెను.

విధుంతుదముఖా న్ముక్తం యథా చంద్రమసం స్థితం
హనూమంత ముువాచేదం సురసా నిజరూపిణీ. ౩౬॥

కార్యం సాధయ రాఘవస్య హనుమ న్నిర్గత్య గత్వా భవా
న్నిస్త్రంభూమిసుతాంతికం వ్రజన తేఽసాధ్యం త్రిలోక్యాం ధ్రువమ్,
త్వచ్ఛారీరబలం తథా మతిబలం విజ్ఞాతు మాగా మహం,
దేవై రేవ భవత్పరీక్షణకృతే సంప్రేషితాహం ధ్రువమ్. ౩౭॥

మయా పరీక్షితోఽపి త్వం భవాం స్తత్కార్యసాధనే
సమర్థోసీతి విజ్ఞాతం గచ్ఛ సౌమ్య యథాసుఖమ్. ౩౮॥

ఏవం తత్సురసాభినందితతమో వీర స్సమీరాత్మజో
భూత్తైరస్యథ సాధుసాధ్వితిపదై స్సంస్తూయమానశ్చ సః
సద్విద్యాధరసేవితేఽంబరతలే గచ్ఛంత మన్వీక్ష్య తం
వార్ధ్యంతస్స్థితసింహికాఽఽత్మహృదయే త్వేవం తదాఽచింత
యమ్. ౩౯॥

ఏతత్సత్త్వ మలం మహన్మమవశం భాగ్యా చ్చిరస్యాగతం
నూనం భుక్తవతీ భవేయ మధునా దీర్ఘస్య కాలస్యతు
ఇత్యాలోచ్యతు సా సమాక్షిప దరం ఛాయాంతు తస్యాభవ
త్తద్వార్ధౌ ప్రతికూలవాయువశగా నౌర్వా సమీరాత్మజః.
౪౦॥

పశ్చాదూర్ధ్వ మధశ్చ వీక్ష్య హనుమా న్వార్ధౌ స్థితం తన్మహ
త్సత్త్వంతు క్రిమశోఽన్వవేక్ష్య వికృతం ఛాయాగ్రహం తత్తతః

౩౬. రాహుముఖమునుండి విడువఁబడిన చంద్రునివలెనున్న హనుమంతునిఁ జూచి సురస నిజరూపమును ధరించి హనుమంతునితో నీ క్రింది విధముగఁ బలికెను.

౩౭. ఓ యాంజనేయా! నీ విచ్చటనుండి తొందరగ వెళ్ళి రామకార్యమును సాధింపుము. శీఘ్రముగ సీతాసమీపమునకుఁ బొమ్ము. ముల్లోకములలో నీకు సాధ్యముకాని దేదియు నుండదు. నీ శారీరకబలము, నీ బుద్ధిబలమునుగూడఁ దెలిసికొనుటకు నేను వచ్చితిని. దేవతలు నిన్ను బరీక్షించిరమ్మని నన్ను బంపఁగా వచ్చితిని.

౩౮. నేను నిన్ను జక్కఁగఁ బరీక్షించితిని. నీవు రామకార్యమును సాధించుటకు సమర్థుఁడ వని తెలిసికొంటిని. నీవు సుఖముగా వెళ్లుము.

౩౯. ఇవ్విధముగ సురసచేఁ గొనియాడఁబడుటయే కాక యంతరిక్షమున సంచరించు భూతములచేఁగూడ 'బాగుబాగు' అను సాధు వాదములచే స్తుతింపబడుచు హనుమంతుడు విద్యాధరులు మొదలగువారిచే సేవింపఁబడుచు గగనమార్గమున నతివేగముగఁ బోవుచుండ సముద్రము లోపలనున్న సింహికయను రక్కసి హనుమంతునిఁ జూచి యిటుల నాలోచించెను.

౪౦. ఈ జంతు వేదియోకాని మిక్కిలి గొప్పదిగా నున్నది. నా యదృష్ట విశేషముచే నాకు లభించినది ఇట్టి గొప్పజంతువును జిరకాలమునకు భుజించినదాన నగుచుంటిని. అని సంతసించుచు, వెంటనే హనుమంతుని ఛాయను (నీడను) లాగుచుండ హనుమంతుని స్థితి సముద్రములో నెగురుగాలికి లోనైన పడవవలె నుండెను. అనగా గమన వేగము తగ్గిపోవుచుండెను.

౪౧. అనంతరము తన గమనవేగమునకు విఘ్నము గలుగుటకుఁ గల కారణమును హనుమంతుడు తెలియఁజాలక పైన క్రిందునఁ జూచుటలో సముద్రము లోపలనున్న ఛాయాగ్రహము (పైనుండి పోవువారి నీడను లాగి యా భూతములను మ్రింగునట్టి రక్కసి) హనుమంతునకు

జ్ఞాత్వా ప్రావృషి మేఘవ ద్ద్రుతతరం సంవర్ధమాన స్తతో
గాఢం ర్యాతిదరీముఖేతు వివృతే ఖా న్నిష్పపాతాంభసి. ౪౧

పశ్చాత్తీర్త్వాయనక్రై స్తదీయహృదయం మర్మాణి చోత్కృత్యతాం
కృత్వాతు వ్యసుముత్పపాత మహతా వేగేన భూయోఽంబరమ్
తత్సామీరికృతం తతోఽంబరచరా దృష్ట్వా మహత్కర్మ తం
సామీరిం బహుతుష్టువుశ్చ సుగుణాం స్తస్య స్తువంతిస్మ తే. ౪౨

ప్రాప్యాబ్ధిపారోఽథ మరుత్సుతోఽబ్ధితీరే సమీక్ష్యోపవనాని చిత్తే
వ్యచింతయ త్కాయ మిదం మహన్మే దృష్ట్వాఽసురాశ్శంకిత
మానసా స్స్యుః. ౪౩

ఇత్యాలోచ్య మహత్స్వకాయ మతిసంక్షిప్య ప్రకృత్యాస్థితో
లంబాద్రే శ్శిఖరే త్వనేకవిటపిప్రచ్ఛన్న భాగేఽపతత్
తత్రత్యో మరుదాత్మజోఽమరపురీతుల్యాం తు లంకాపురీం
సౌవర్ణ ప్రతిమానసౌధసహితాం వీక్ష్యాప్తవా న్విస్మయమ్. ౪౪

ప్రథమస్సర్గ స్సమాప్తః.

గోచర మయ్యెను. దానివలననే తన వేగనిరోధము గలిగెనని తెలిసి
కొని వర్షాకాలమేఘమువలె విజృంభించి యా రక్కసినోటిలో
దుమికెను.

౪౨౹ పిమ్మట హనుమంతుడు తన గోళ్ళచే దాని గుండెలు బ్రద్దలు చేసి
మర్మస్థానములను భేదించి క్షణములో దానిని యమపురికిఁ బంపె.
పిదప గొప్ప వేగముతో నాకసమున కెగిరెను. ఆ హనుమంతుడు
చేసిన యా దుష్కరకార్యమును గగనమున సంచరించు వారలు
చూచి విస్మయపడి యాతని శౌర్యసాహసాది గుణములను బలు
విధముల స్తుతించిరి.

౪౩౹ హనుమంతుడు మహావేగమునఁ బోవుచు క్షణములో సముద్రపు
టావలి యొడ్డున జేరి తత్తీరమునందున్న తోటలనుజూచి యానం
దించి తన మనమున నిటుల నాలోచించుకొనెను ఇంత గొప్పయాకార
మునుజూచి రాక్షసులు సందేహపడుదురు గాన శరీరమును సంక్షిప్తము చేసికొనవలయు నని తలంచెను.

౪౪౹ ఇటుల నాలోచించి మహత్తరమైన తన శరీరమును వెంటనే సంక్షిప్తము చేసి స్వభావసిద్ధమయిన రూపముతో నుండి తరులతాగుల్మాదులచే నావరింప బడి యున్న లంబగిరి శిఖరమున గగనమునుండి
దిగెను. ఆ శిఖరముమీఁదనుండి బంగరుమేడలచే నొప్పుచున్న లంకా
పురిని హనుమంతుడు చూచి యాశ్చర్యపడెను.

సుందరకాండమున మొదటిసర్గము ముగిసెను.

## ద్వితీయస్సర్గః

అథ తస్యావిదూరేతు నానాభూరుహశోభితాం
నానాపుష్పలతాయుక్తాం పరలంకాం దదర్శ సః ౧

తత్ర గత్వా మరుత్సూనో ఫలాన్యత్తుం సముద్యతే
క్రౌంచీనామ దశాస్యస్య భగినీ తం రురోధ సా. ౨

పశ్చాత్తాం ముష్టినా హత్వా తతో మారుతనందనః
యథేష్టం తద్వనస్థాని ఫలాని బుభుజే ముదా. ౩

తతో దదర్శ నగరం త్రికూటాచలమూర్ధని *
ప్రాకారై ర్బహుభి ర్యుక్తం పరిఖాభిశ్చ మారుతిః
వీక్ష్య సోపి కథం లంకాం ప్రవేక్ష్యామీ త్యచింతయత్. ౪

---

* త్రికూటాచలమూర్ధనీతి. త్రికూటసమాఖ్యాగమన కారణ మానందరామాయణాది ష్వేవం ప్రతిపాదితం, "గజేంద్రమోక్షణా త్పశ్చాత్క్షుధితో గరుడో హరిః ప్రార్థయా మాస వైకుంఠో ప్యేవ మాహ ఖగాధిపం, మత్సముద్ధృతయో రద్య ద్వయోస్తు గజవక్రయోః, కళేబరే యథేష్టంవై భవా నత్త్వి త్యుదీర్య సః॥ యయౌ స్వధామ పక్షీంద్రః పదాభ్యాం

## రెండవ సర్గము

౧ అనంతరము లంబగిరి సమీపమున ననేకవిధములగు ఫల వృక్షములచే విరాజిల్లుచున్నదియుఁ బుష్పలతలచే వ్యాప్తమైనదియు నగు పరలంకను హనుమంతుడు జూచెను. (పరలంక యనఁ లంకకు దగ్గరగ నున్నదియును, రావణుని సోదరియగు క్రౌంచికి నివాసస్థలమగు నొక లంక యని తెలియదగును.)

౨ హనుమంతు డచ్చటకు వెళ్ళి ఫలములను భక్షించుట కుద్యమింపగా రావణసోదరి యగు క్రౌంచి యను నా రక్కసి హనుమంతుని నడ్డగించెను.

3 పిమ్మట హనుమంతు డా రక్కసిని నొక పిడికిలిపోటుతోనే హతమార్చి యవ్వనమందలి ఫలములను యథేష్టముగ భుజించెను.

౪ పిదప హనుమంతుడు సువర్ణప్రాకారములతోడను, అగాధములగు కందకములతోడను నలరారుచున్న లంకాపురమును * త్రికూట పర్వతమునందు గన్గొనెను.

---

* త్రికూటపర్వత మన మూడు శిఖరములుగల పర్వతమని యర్థము. ఇట్లు మూడు శిఖరములు గలిగి యప్పర్వత ముండుటకుగల కారణము ఆనందరామాయణాదులయం దీ క్రిందివిధముగ గన్పడుచున్నది. (ఎట్లన) గజేంద్రుడు పూర్వము మొసలిచేఁ బీడింపఁబడుచు నే మొసలితో వెయ్యి సంవత్సరములు పోరాడి డస్సి సహస్రసంవత్సరముల యనంతరము భగవంతుని శరణు పొంద నా శ్రీహరి గరుడవాహనారూఢుడై వచ్చి గజేంద్రుని మొసలి బారినుండి తప్పించి యతనికి ముక్తినిచ్చి పోవునెడ గరుత్మంతుడు భగవంతు నీ క్రింది విధముగఁ బ్రార్థించెను. స్వామీ! నా కాకలిబాధ మిక్కుటముగనున్నది. దేనినైన నా కాహారముగఁ జూపుమన, శ్రీహరియు నాలోచించి గజేంద్రుని కళేబరమును, మొసలి కళేబరమును భుజింపు మని చెప్పి చనియెను. పిదప గరుత్మంతుడు తన రెండు పాదముల వ్రేళ్ళసందున

మైనాకగిరి ముల్లంఘ్య సురసాంతు విజిత్యచ
సింహికా మపి సంహృత్య గోష్పదీకృత్య చాంబుధిమ్
లంకా ముపగతో౽హం తు ఫలం నాస్తీత్యచింతయత్. ౫౬

---

తత్కళేబరే. ధృత్వా౽తిశుద్ధదేశంతు భక్షణార్థం విచింతయన్॥ గత్వా క్షీరార్ణవం జాంబూనదవృక్షం సమీక్ష్య సః, సహస్రయోజనాయామ తచ్ఛాఖాయాంతు తద్యతః యావత్తిస్రో౽భవ చ్ఛాఖా వాలఖిల్యై రధోముఖైః, తపద్భి ష్షష్టిసాహస్రైశ్చిరకాలా త్సమాశ్రితా॥ తావదబ్బభంజ తాం స్తాంచ దృష్ట్వా తచ్ఛాపశంకితః, ధృత్వా స్వచంచునా శాఖాం కశ్యపాంతిక మాగతః॥ నివేద్య నిఖిలం తేన బోధితో విహగాధిపః, లంకాం క్షణేన గత్వా౽థ ప్రోచ్య యో స్స్వాయుపక్షయోః॥ శాఖాంతు తాం వినిక్షిప్య భక్షయామాస తే పునః॥ తత్త్యక్తై రస్థిభిస్తత్ర త్రీణి శృంగాణి చాభవన్, తేన త్రికూటనామాసా లంకాయాం గిరిరా డభూత్॥ తత స్తాంతు పునర్నీత్వా యథాస్థానే త్వనిక్షిపత్" ఇతి.

౫-౮ హనుమంతుడు లంకాపురమును గలయజూచి యీ క్రింది విధముగఁ విచారింప సాగెను. (ఏమన) మైనాక పర్వతము నుల్లంఘించి సురసను జయించి సింహికను సంహరించి సముద్రమును గోష్పదమునుగా దాటి లంకకైతే చేరితినిగాని ప్రయోజన మున్నట్లు కన్పడదని తలంచెను. (అనగా రాక్షసులచే నంతట గాపాడబడుచు మహోన్నత ప్రాకారాములచే జుట్టుకొన బడియున్న యీ లంకలోఁ బ్రవేశించుటయే కడు కష్టసాధ్యమని తలంచెనని భావము)

---

నా రెంటి కళేబరములను బట్టుకొని భుజించుటకుఁ దగిన పరిశుద్ధ ప్రదేశమును వెదకుచుఁ బోవుచుండ క్షీరసముద్ర సమీపమున నొక సువర్ణమయమైన జంబూమహావృక్షము గన్పడ, సహస్రయోజన పరిమితమగు నా వృక్షశాఖయందు నా కళేబరములను బెట్టుకొని భుజింపఁ గూర్చుండు నంతలో, నరువదివేల వాలఖిల్యమునులచే నాశ్రయింపఁబడిన యా వృక్షశాఖ విరుగగా నా మహర్షులు శపింతు రను భయముచే నా కొమ్మను దన ముక్కుతో బట్టుకొని తన తండ్రియయిన కశ్యపప్రజాపతి సమీపమున కేగి జరిగిన సమాచారమును జెప్పి భుజించుటకు దగిన పరిశుద్ధ ప్రదేశమును జెప్పుమని యడిగెను. ఆ కశ్యపుడు నాలోచించి తన కొమరుడగు గరుత్మంతునితో 'లంకకువెళ్ళి యచట భుజింపుమని చెప్ప నాగరుడుడును వేగముగ లంక కేగి యచ్చట నొక పర్వతమున గూర్చుండి విశాలములయిన తన తొడలమీద నా జాంబూనదవృక్షశాఖను మెల్లగఁ బెట్టికొని గజనక్రకళేబరముల నా కొమ్మమీద నుంచుకొని వానిని భుజించెను. ఆ గరుత్మంతుడు వదలిపెట్టిన గజనక్రముల బొమికల కూడికవలన నచ్చట మూడుగుట్ట లేర్పడ నవియే మూడు శిఖరములయ్యెననియు నందువలనవే ,యాపర్వతమునకుఁ ద్రికూటపర్వతమని పేరు కలిగినదనియుఁ దెలియఁ బడుచున్నది. గరుత్మంతు డా గజనక్రకళేబరములను భుజించిన పిదప ,నాశాఖను దిరిగి తీసికొని వెళ్ళి యథాస్థానమునఁ బ్రవేశ పెట్టెను అనియెడి పురాణగాథ యిచట ననుసంధేయము.

పశ్చాన్మారుతనందనో హ్యాది పున ర్ధైర్యం సమాశ్రిత్య వై
క్రీడోద్యానవనాని సోఽంతికతలే సంస్థా న్యపశ్య త్క్రమాత్
ఖర్జూరా న్కరవీరనీపసరళా నన్యా స్సహకా న్భూరుహాన్,
వాపీశ్చాపి లసత్సహస్రకమలోత్ఫుల్లోత్పలాభాసినీః. ౭
ఏవం తత్రితు తత్ర సంచరితవా న్భూయోఽద్రిశృంగం గతో*
లంకాం రావణపాలితాం సురుచిరప్రాసాదమాలావృతామ్
ప్రాకారైశ్చ హిరణ్మయై ర్ధ్వజశతై రట్టాలకై శ్శోభితాం
సౌవర్ణైశ్చ దదర్శ తోరణశతై స్సంశోభితాం మారుతిః. ౮

---

* లంకామితి: లంకానామకా? సా త్వాద్యతనకాలే కుత్ర స్థితే త్యస్మి న్విషయే కించి దత్ర విచార్యతే సింహళద్వీపఏవ పురాతనలంకే త్యధోలిఖితహేతుభి ర్వక్తుం శక్యతే. అద్యాపి సింహళే ఇంద్రజిద్ధోమస్థలభూతా నికుంభిలావర్తత ఇతి ప్రతీతేః; కించ సీతాశోకవనస్థలమితి కస్యచి త్ప్రదేశస్య తత్రత్యైస్సందర్శితత్వాచ్చ. అపిచసీతాపూజనస్యాపి తత్రాద్యాపి ప్రచలితత్వాచ్చ సైవాయ మితి వక్తుం నకోపి ద్వాపరః. నను సింహళస్యైవ లంకాత్వే సింహళస్య చాస్మద్దేశస్యచ పంచాశత్క్రోశదూరవత్త్వశ్రవణేన శతయోజనవిస్తీర్ణసముద్రలంఘనం హనుమతా కృత మితికథనం కథం సంగచ్ఛత ఇతిచే న్న. అద్యతనకాలీన వారాంనిధేః పంచాశత్క్రోశ పరిమితదూరవత్త్వేపి తత్కాలీన సముద్రస్య శతయోజనవిస్తీర్ణతయాస్థితత్వా దుపపద్యతే హనుమతా తల్లంఘన మితి వేద్యమ్. అనేన పురా మధురామార

౮ కొంతసేపిట్టుల నాలోచించి పిదప ధైర్యమూని బయలుదేరి యచ్చటకు సమీపమున నున్న రమ్యోద్యానవనములను నందున్న ఖర్జూర కరవీరకదంబాదివృక్షములను సహస్రపత్రకమలములతో నొప్పుచున్న దిగుడు బావులను గ్రమముగఁ జూచెను.

౯ ఇవ్విధముగ హనుమంతు డచ్చటచ్చట సంచరించి తిరిగి మొదట తాను విడిచిన లంబగిరి శిఖరమునకు వచ్చి యచ్చటు నుండి సువర్ణ ప్రాకారములు బురుజులు సౌవర్ణతోరణములు జెండాలు మొదలగు వానిచేఁ బ్రకాశించుచున్న యా లంకాపురమును దూరము నుండి చూచుచుండెను.

---

లంక యన నేది? అది యీ కాలమున నెచ్చట నే పేరుతో నున్నది? అను విషయమున గొంచెమిచ్చట విచారింపఁ బడుచున్నది. ఈక్రింది హేతువులవలన సింహళద్వీపమే పూర్వపులంక యని చెప్ప వీలగుచున్నది. (ఏలనన) సింహళమున నిప్పటికిని నింద్రజిత్తు హోమము చేసిన హోమస్థలమగు నికుంభిలయనునది యున్నదని ప్రతీతి కలదు. ఇదియునుంగాక సీత నివసించిన యశోకవన మిదియే యని యొక ప్రదేశ మచ్చట నున్న వారలచేఁ జూపింపబడుచున్నది. మరియు, నా యశోకవనమని చూపఁబడు స్థలమున సీతాదేవి విగ్రహ మొకటి బెట్టి యచ్చటివారిచేఁ బూజింపఁబడుచున్నది. కాన సింహళమే లంక యని చెప్ప నవకాశము గలుగుచున్నది. ఇందుపై నొక యాశంక గలుగుచున్నది. సింహళమునకును మనదేశమునకును నూరుమైళ్ళ దూరమునకుఁ దక్కువగానే యుండునని శ్రుతమగుచుండుటచే శతయోజన విస్తీర్ణమైన సముద్రమును హనుమంతుడు దాటునని చెప్పుట యెట్లు సంగతమగు నను నాశంకకు సమాధాన మేమనఁగా: ఈ కాలమున మన దక్షిణ సముద్రపు టివతలి యొడ్డునకును పూర్వపులంక యని చెప్పబడు సింహళమునకును నూరుమైళ్ళలోపల దూరమే యున్నను నా కాలమున సముద్రము శతయోజనముల దూరము వెడల్పు గలిగిన దనుటలో వ్యాఘాతములేదు. ఏలనన మధురనుండియే దక్షి

ఘోరై శ్శూలకరై ర్నిశాచరగణై ర్గుప్తం సదా యత్పురం
నాగై ర్దంష్ట్రిభి రావృతం బిలమివ ప్రాప్తుం త్వశక్యం పరైః
తల్లంకాపుర మాశరై స్తు బహుభి స్సంగుప్త మన్వీక్ష్య సోఽ-
ప్యాత్మన్యేవ మచింతయ ద్బహువిధం పశ్చా త్సమీరాత్మజః. ౯

నూనం దుష్కరమేవ లంఘన మకూపారస్య శాఖామృగై
రుల్లంఘ్యాపి సముద్ర మత్ర కపయ శ్శక్తాః ప్రవేష్టుం తు నో

---

ఖ్యైవ దక్షిణసముద్రః స్థిత ఇత్యవగమ్యతే. అతో రామనాథపురస్య దక్షిణభాగ స్సర్వోఽపి సముద్రమయ ఏవేతి చ వక్తుం శక్యతే. పశ్చా త్కాలక్రమా త్తద్భాగః స్థలమయోఽభూదితి వేద్యమ్; పురా భార్గవసంప్రార్థితో జలనిధి స్తస్మై కంచిద్భాగం దదావితి పురాణప్రసిద్ధిరపి తత స్సంగచ్ఛతే. రామాయణవర్ణితత్రికూట లంబగిర్యాదయోఽపి లంకాయా స్సమీపేఽవర్తంతేతి శ్రూయతే. అద్యాపి లంకో త్తరభాగస్య త్రికూటస్య పంచాశత్క్రోశ పరిమితదూరోవర్తతే. అతో విచారితే కస్యచిత్ప్రదేశస్యజలమయతా కస్యచిత్ప్రదేశస్య స్థలమయతాచ కాలాతిక్రమాత్సంబభూవేతి విజ్ఞాయత ఇత్యత స్సింహళఏవ లంకేతి నిర్ధారితా.

౯ పెద్దపెద్ద కోరలుగలిగిన సర్పములచే నావరింపఁబడిన బిలము ప్రవేశింప నితరులకు సాధ్యపడనటుల భయంకరరాక్షసులచేఁ జుట్టుకొనబడిన యీ లంకాపురముకూడ నితరులకుఁ బ్రవేశింప సాధ్యము కాదని హనుమంతు డాలోచించుచుండెను.

౧౦ మరియుఁ దన మనమునం దీ క్రిందివిధముగ హనుమంతుఁడు విచారింపఁదొడగెను. సముద్రమును దాటుటయే నిశ్చయముగ వానరులకు దుష్కరమైన కార్యము. ఒకపక్షమున వానరులు సముద్రమునుదాటి వచ్చినను లంకలోఁ బ్రవేశించుట వారికి బొత్తుగ నశక్యమైన పనియై

---

సముద్రము పూర్వ మున్నట్లు దీనిచేఁ దెలియఁబడు చున్నది. రామనాథ పురమునకు దక్షిణ భాగమంతయుఁ గూడ జలమయముగానే పూర్వమున్నట్లు దీనిచే నూహింపబడు చున్నది. ఇందుచేఁ దెలియఁబడుచున్న దేమనగా, సముద్రములోని కొంతభాగము మెట్టగాఁ బిమ్మట నయ్యెననియు, బూర్వము మెట్టగా నున్నది పిమ్మట జలమయముగా గొంత మారి యుండవచ్చుననియు, బూర్వము జలమయముగా నున్నది కాలక్రమముచే మెట్టగాగూడ గొంత యయ్యెననియుఁ దెలియఁబడుచున్నది. కావుననే, పరశురాముడు పూర్వము సముద్రునిఁ బ్రార్థింపగా సముద్రుడు పరశురామునకు గొంత ప్రదేశము తనలోనిది మెట్టగాఁజేసి యిచ్చినట్లు పురాణగాథకూడ నుపపన్న మగుచున్నది. రామాయణమున వర్ణింపబడిన త్రికూట పర్వతము మొదలగునవి కూడ సింహళమునకు నూరుమైళ్ళలో నున్నవని శ్రుత మగుచుండుటచేఁ బూర్వము కంటె సముద్రము కొంత స్థలమయ మయ్యెననియు నా కాలమున మాత్రము సముద్రము శతయోజన విస్తృతమే యనియు నా లంకయే యిపుడు సింహళమనియు నిర్ధారిత మగుచున్నది.

సంప్రాప్యాపి కపీశ్వరాః పురమిదం కింకుర్యు రేషాపురీ
దుర్భేద్యా కపిభి ర్భవే ద్ధ్రువ మియం గుప్తా యతో రాక్షసైః ౧౦

కించాభేద్య మహో న కేవల మిదం శాఖామృగై రేవ త
ద్రామేణాపి విచారితే పురమిదం భేత్తుం నశక్యం ధ్రువమ్.
దుర్గమ్యాం విబుధై రిమాం బహువిధై ర్గుప్తాం సదారాక్షసై
స్సంప్రాప్యాపి రఘూత్తమో ధ్రువమహో కింకర్తుమీశో భవేత్. ౧౧

ఆసురప్రకృతిత్వాన్నో సామ రక్షస్సు యుజ్యతే
నాపి దానావకాశోఽస్తి తేష్వర్థబహుళేషుచ
బలదర్పాతిరేకేషు తేషు భేదో న యుజ్యతే
నహి దండావకాశోఽస్తి తేషు శూరవరేషుచ. ౧.౨-౧౩

నైకేషు ప్లవగేషు సత్స్వపి పురం ప్రాప్తుం నతేఽలం ధ్రువం
సుగ్రీవస్య మమాంగదస్యచ పురప్రాప్తిస్తు సంభావ్యతే
ఇత్యాలోచ్య పునర్విచారసమయే నాయం త్వితి స్వాత్మని
ప్రాప్యాలం త్వనుతాప మాశుహృదయే త్వేవంవిదధ్యౌపునః

యున్నది. వానరు లొకపక్షమున లంకలోఁ బ్రవేశించినను నేమియు చేయఁజాలరు. రాక్షసులచే సర్వవిధముల రక్షింపఁబడుచున్న యీ పురము వానరులకు దుర్భేద్యము. నిశ్చయము.

౧౧ ఇదియునుంగాక యీ పురము కేవల వానర గుర్భేద్యమే కాక శ్రీరామచంద్రమూర్తికిని గుర్భేద్యమని తోఁచుచున్నది. దేవతలకుఁ గూడ నభేద్యముగా గన్పడుచు రాక్షససంగోపితమగు నీ పురమును జేరికూడ రామచంద్రమూర్తి యేమి చేయగలడు? అని తోచు చున్నది.

౧౨-౧౩ సామముచేఁ గార్యముఁ జక్కబెట్టుకొనిపోవుదుమనిన, మంచి మాటలతో సీత నీయుమని యడుగుదుమని తలఁచినను రాక్షసు లాసురప్రకృతి గలవారగుటచే సామము రాక్షసులవిషయమై పనికి రాదు. వీరలు పుష్కలముగ ధనముగలవారగుటచే దానమునకుగూడ వీరలు లొంగువారుకారు. భేదోపాయముచే వీరిలో వీరికిఁ గలహ ములు పెట్టుదమన్నను వీర లపరిచితు లగుటచే వీరితో మొదట మైత్రి జేసికొనుట యెట్లు? వీరిలోఁ బరస్పర భేదము కల్పించుట యెట్లు? కాన భేదమునకు నవకాశము కన్పడదు. వీరలు శూరులు గాన యుద్ధమునకును (దండోపాయమునకును) అవకాశము కన్పడదు.

౧౪ మన వానరులు కోట్లకొలది యున్నను బ్రయోజన మేమి? వార లందరు నీ పురమును బ్రవేశింపఁజాలరు. ఏకొలది వానరులో యీ క్రిందివారలు మాత్రము రాగలిగియుందురు. సుగ్రీవుడు, అంగ దుడు, నేను, మేము మువ్వురము మాత్రము పురములోఁ బ్రవేశింప సమర్ధులమని తలఁచెదను. అని యిట్లు చింతించి తిరిగి యిది విచార సమయముగాదని తనలోఁ బశ్చాత్తాపము నొంది యా విచారమును విడిచెను.

సీతా జీవతిచే న్నిరీక్ష్య మహిజాం తత్రైవ తస్మి న్నహం
కాలే త్వేవ విచింతయేయ మధునా సంచింతనేనేహ కిమ్
నో శక్యా మహతా పురీహి వపుషా ప్రాప్తుం పరైస్తు ధ్రువం
తత్సూక్ష్మాకృతిభిఃపరైఃపురమిదం యోగ్యం ప్రవేష్టుం భవేత్. ౧౫

కిమద్యాపరాహ్ణేఽథవా రాత్రికాలే
కిమేతేన రూపేణ గమ్యా పురీయమ్
ఉతాత్యంతసూక్ష్మేణ గమ్యా పురీవే
త్యలం మానసేఽచింతయ న్మారుతిస్తు. ౧౬

ద్రక్ష్యామ్యద్య కథం న్వహం దశముఖాదృష్టో మహీజాం పునః
కార్యంవై సఫలంభవే త్కథమిదం శ్రీరాఘవస్యాధునా
కించైకా మహ మేకఏవతు కథం ద్రక్ష్యామి రామప్రియాం
వశ్యే దర్కవినిర్గమే తమఇ వానాలోచ్య కార్యం కృతమ్. ౧౭

* కార్యం మమేదంతు కథం న నశ్యే
త్కథంను వైక్లబ్య మలం భవే న్నో
కథంను వారాంనిధిలంఘనం చ
వృథాభవే న్నో మమ లంఘితాబ్ధేః. ౧౮

---

* ఏవ మాలోచనేన హనుమతః ప్రశస్తదూతలక్షణాని
ప్రకటితాని భవంతి. తథాహి-అనురక్త శ్శుచిర్దక్ష స్స్మృతిమా

౧౫ తిరిగి తన మనమున నిట్లుఁ దలఁచుచుండెను. లంకను సాధించు నుపాయ మాలోచించి మాత్రము ప్రయోజన మేమి? సీత యిచ్చట జీవించి యున్నదో లేదో, ఆ సంగతిని ముందుఁ దెలిసికొని జీవించి యున్న పక్షమున నచ్చటనే యా సమయముననే యుపాయ మేది యైన నాలోచింప వచ్చును. ఇప్పుడు సీతాదేవిని వెదకుటకు లంకలోఁ బ్రవేశించు నుపాయమే యాలోచింపవలసి యున్నది. ఈ పురము నెవరు ప్రవేశింపఁ బూనుకొనినను రాక్షసులకు గోచరింపఁ గల గొప్ప యాకారముతోఁ బ్రవేశింప వీలు కలుగదు. వారు చూచిన కల హింతురు. ఇఁక నేమన సూక్ష్మరూపముతోఁ బ్రవేశింప వలసి యున్నది.

౧౬ ఈ పగటి వేళనే పురములోఁ బ్రవేశింతునా? లేక రాత్రివేళఁ బ్రవేశింతునా? ఈ రూపముతోనే ప్రవేశింతునా? లేక సూక్ష్మ రూపముతోఁ బ్రవేశింతునా? ఇట్లు పలువిధముల మనస్సులోఁ విచారించెను.

౧౭ హనుమంతుఁ డీ క్రింది విధమున మఱల విచారించుచుండెను. నేను రావణునకుఁ గన్పడకుండగ సీతను సందర్శించుట యెట్లు? శ్రీరామ చంద్రుని యీ కార్య మెట్లు సఫల మగును? ఇదియునుం గాక నే నితరులకుఁ గన్పడకుండ సీత నొకదాని నెట్లు చూడఁగలను? ఆలోచన లేకుండఁగఁ జేసినచోఁ గార్యము సూర్యోదయ మగుట తోడనే తమస్సు నశించునట్లు నశించును.

౧౮ * ఈ నా కార్య మెట్లు చెడకుండ నుండును? నాకు వైక్లబ్య మెట్లు కలుగకుండ నుండును? శ్రమపడి సముద్రమును దాటిన నాయొక్క సముద్రలంఘన మెట్లు వ్యర్థము కాకుండ నుండును? అని హనుమం తుడు విచారించెను.

---

* హనుమంతు డిట్లు చక్కఁగ నాలోచించుటచే నతని ప్రశస్త దూతలక్షణ ములు ప్రకటితము లగుచున్నవి. "అందరియందు ననురాగము గలిగి యుండుట, కాంతా కనకముల విషయమైన శుచిత్వము, స్మృతి,

దృష్టే రాత్రిచరై ర్మయి ధ్రువ మిదం కార్యంతు సీతాపతే
ర్వ్యర్థంస్యాత్త దయుక్తమేవ హి దివా పుర్యాం ప్రవేశో మమ,
కించాహం మహతా వృతో యది పురీం రూపేణ గచ్ఛామిచే
న్మానం నాశ ముపై మ్యహం రఘుపతే రర్థశ్చ నశ్యేద్ధ్రువమ్. ౧౯

తస్మాదాఖుభుజఃప్రమాణ ముపగ మ్యాహం క్షపాయాం పురీం,
సంప్రా ప్యాఖిలవేశ్మసంచయ మలం పశ్యం స్తతో భూమిజామ్,
ద్రక్ష్యామీతి విచింత్య మారుతసుత స్సూర్యాస్తమానంతదా,
కాంక్షం స్తద్గిరిసన్నిధౌ సమవస ద్దేశే వివిక్తే పునః. ౨౦

*ఆదిత్యేఽస్తమితేఽచలస్య శిఖరా దుత్ప్లుత్య వాయోస్సుతో
నిర్గత్యాశు బిడాలమాత్రకవపు ర్ధృత్వా పురం ప్రాప్య సః
సౌవర్ణై ర్మణిభూషితైశ్చ భవనై రభ్రంకషై శ్శోభితాం
లంకా మాశరరక్షి తాంతు బహుధా సంవీక్ష్య ఖేదంగతః. ౨౧

---

న్దేశకాలవిత్, వపుష్మాన్నీతిభి ర్వాగ్మీ రాజ్ఞో దూతః ప్రశస్యతే-
ఇతి.

* ఆదిత్యేఽస్తమిత ఇతి- నను "భోజనం మైథునం యాన మభ్యంగం హారిదర్శనం,అన్యాని శుభకార్యాణి ప్రదోషే నైవ కారయే" దిత్యాదినా ప్రదోషకాలే ప్రయాణనిషేధ దర్శనా త్కథ మత్ర హనుమతా తత్కాలే పురంప్రతి యానం

౧౯ ఇంక నిటుల హనుమంతుడు మనమునం దాలోచించెను. రాక్షసులకు నేను గన్పడినచో నీ రామకార్యము వ్యర్థమగును గానఁ బగటివేళ లంకలోఁ బ్రవేశింపఁబూనుట యుక్తము కాదు. మరియు భయంకరమైన గొప్పరూపముతోను లంకలోఁ బ్రవేశింపఁ జనఁ గూడదు. అట్లు పగటివేళ కాని గొప్ప యాకారముతో గాని ప్రవేశించినచో వారలకుఁ గన్పడకమానను. అందువలన నేను జెడిపోదును. రామకార్యము చెడును. కాన సూక్ష్మరూపముతో రాత్రివేళఁ బ్రవేశింపవలయును.

౨౦ కావున సూర్యుఁ డస్తమించుటతోడనే మార్జాలమంత దేహము గలవాడనై లంకలోఁ బ్రవేశించి రక్కసులయిండ్లను వెదకి సీతను గనుగొనియెద నని యాలోచించి సూర్యుఁ డెప్పు డస్తమించునాయని యెదురుచూచుచు నప్పర్వతమున నొక విజనప్రదేశమున నుండెను.

౨౧ పిదప *సూర్యుఁ డస్తమించుటతోడనే మార్జాలమంత పిల్లకోతి రూపముతోఁ బర్వతమునుండి యెగిరి గంతు వైచి పురద్వారమునకు వచ్చి, సువర్ణ మణిఖచితములైన, గగనము నొరయుచున్న మేడలుగలదియు, రాక్షసులచేఁ గాపాడఁబడుచున్నదియు నగు నా లంకాపురమును జూచి తిరిగి ఖేదము నొందినవాఁ డయ్యెను.

---

దేశకాల విభాగము, నిర్భయత్వము, వక్తృత్వము, నేర్పరితనము, మొదలగు నవి ప్రశస్తదూత లక్షణములుగ నభియుక్తులచేఁ జెప్పబడినవి. ఈ లక్షణములు హనుమంతునియందుఁ గలవనుటలో నా యా సందర్భములఁ జూడదగును.

*సూర్యుఁడస్తమించుటతోడనే, అని చెప్పుటచేఁ బ్రదోష కాలమున లంకలోఁ బ్రవేశించుటకుఁ బయన మయ్యెనని తెలియఁబడుచున్నది. ప్రదోషకాలమున భోజనము, మైథునము, ప్రయాణము, అభ్యంగము (తలంటు), హరిదర్శనము, ఇతర శుభకార్యములు చేయఁగూడ దను నిషేధముండగ హనుమంతుడు ప్రదోషసమయమున లంకనుగూర్చి ప్రయాణ

పశ్చా న్నిశీథసమయే సతు సూత్రధారః
ప్రాదుర్బభూవ విబుధావలితోషణాయ
రాత్రించరాధిపయశఃప్రతిసీరికాప
నోదం విధాయ పురమధ్యతలే ప్రవేష్టుమ్. ౨౨

అహోరాత్రప్రకాశస్య కృతౌ నౌ తుల్యయో రపి
స్వాత్మజా ద్రాఘవ స్యార్కే కారయిత్వా సహాయతాం
ఖ్యాతింగతే న యుక్తో మే తూష్ణీంభావో భవే దితి
విచింత్య శీతరశ్మిశ్చ రామసాహ్యచికీర్షయా
తదాప్రాదురభూ చ్చంద్రో రామదూతసహాయకృత్. ౨౩-౨౪

పశ్చా న్మారుతి రన్వవేక్ష్య నగరీం సోఽచింతయ న్మానసే
నైకై రాయుధపాణిభి స్సతతం గుప్తా పురీయం పునః
శక్యా ధర్షయితుం బలాదపి పరై ర్నో కింతు సూర్యాత్మజో
మైందోహం ద్వివిదశ్చ వాలితనయ శ్చైతాం విజేతుం క్షమాః
౨౫

జేతుం చాపి పురీ శక్యా లంకేయం రాఘవేణ చ
సౌమిత్రిణా తథైవేతి స్మృత్వా తౌ హర్ష మాప్తవాన్. ౨౬

---

కృత మితిచే న్న. "అర్చకా న్పరిచారాంశ్చ వైష్ణవా న్జ్ఞానినో యతీన్, దాసీదాసాదికాం శ్చైవ ప్రదోషో నతు బాధత" ఇత్యపవాదసద్భావేన హనుమతా తథా కృత మితి వేద్యమ్.

౨౨ రావణుని కీర్తియను తెరను దొలగించి లంకాపురమధ్యతల మను రంగస్థలమును బ్రవేశించుటకై విబుధులను సంతోషపెట్టుటకు హనుమంతుడు సూత్రధారుని వలె రాత్రి సమయమున నటఁ బ్రాదుర్భవించెను.

౨౩-౨౪ ఆ సమయమునఁ జంద్రోదయ మయ్యెనని చెప్పబడు చున్నది. అహోరాత్రములను బ్రకాశింపఁజేయుటలో సూర్యచంద్రుల మగు మే మిర్వురము సమానుల మైనను, సూర్యుడు తన కుమారుడైన సుగ్రీవునిద్వారా రామచంద్రమూర్తికి సహాయము చేసి కీర్తిని సంపాదింపగా, నే నూరక యుండుట మంచిదని కాదని యాలోచించినవలె చంద్రుడును రామునకు సహాయము చేసి కీర్తిని గడించవలెనని తలంపుగలిగిన వాడువలె రాముని దూత యగు హనుమంతునకు సహాయము చేయఁదలఁచి కాబోలు చంద్రు డుదయించెను.

౨౫ పిమ్మట హనుమంతుడు లంకాపురమును జూచి మనమునం దిటులఁ జింతించెను. ఆయుధధారులయిన కోట్లకొలఁది రక్కసులచే నిటుల్ల గాపాడఁబడుచున్న యీ లంకను బలిమిచేఁ గూడ నితరుడు ప్రవేశింపఁజాలడు. సుగ్రీవుడు మైందుడు ద్వివిదుడు అంగదుడు నేను ఈ నలుగురైదుగురము తప్ప నితరులు లంకను జయింప నసమర్థులు.

౨౬ మరియు, రామలక్ష్మణులుకూడ లంకను జయింప సమర్థులు- అని రామలక్ష్మణులను స్మరించుటచే వారల శౌర్యసాహసాది గుణములు స్మృతికి రాగా సంతోషము గలిగెను.

---

మెటులఁ జేసెనను నాశంక కలుగును. దానికి సమాధాన మిటులఁ దెలియఁదగినది. (ఏమన) అర్చకులను, బరిచారకులను, వైష్ణవులను జ్ఞానులను, యతులను, దాసీలను బ్రదోషము బాధింపదను నపవాద ముండుటచే హనుమంతుడు జ్ఞానియు వైష్ణవుడు నగుటచే స్వామికార్యమునఁ బ్రదోషబాధ హనుమంతునకు లేదని తెలియఁదగును.

అద్వారేణ పురీం ప్రవేష్టు మథ తం వాతాత్మజం తూన్యతం
దృష్ట్వా తత్పురపాలినీ బలవతీ లంకేశ్వరీ సాగ్రహా
తస్యాగ్రేతు సమేత్య ఘోరనినదం కృత్వాఽఽహ వాతాత్మజం
కస్త్వం కేనచ హేతునా త్విహ భవా నాయాతి తత్త్వం వద. ౨౭॥

నేయం రావణపాలితాతు నగరీ శక్యా ప్రవేష్టుం త్వయా
కించాహంతు దశాననస్య మహత స్త్వాజ్ఞాకరీమాం పురీన్
రక్షా మ్యద్య భవాన్ప్రవేష్టు మథ మాం ధిక్కృత్య శక్తస్తునో
మద్వాక్యం నకృతం త్వయా యది తదా ప్రాణైర్వియుక్తో భవేః. ౨౮॥

తస్యా స్తద్వచనం నిశమ్య హనుమాన్స్వాలోచితం ప్రాహ తాం
ద్రష్టుం రావణపాలితం పుర మిదం వాంఛా స్థితా మే చిరాత్
ప్రాప్తోఽహం త్విహ కాననా న్యుపవనా న్యావీక్ష్య రమ్యాం పురీం
గచ్ఛేయంచ యథాగతం ప్రత సుహం త్వంమాంవిముంచాధునా. ౨౯॥

నిశమ్య మారుతే ర్వాక్యం తదా లంకాధిదేవతా
సమీరణాత్మజం రుద్ధ్వా ప్రాహేదం వచనం క్రుధా. ౩౦॥
రేమూర్ఖ మత్ప్రభవ మేవ నూనం, న వేత్సి లంకాపురి మే
నిగూఢకమ్, ప్రవేష్టు మిచ్ఛంతి చ తే ధ్రువం మే, భక్ష్యా
భవేయు ర్మమ వృత్తి రేషా. ౩౧॥

ఇత్యుదీర్య సమాయాంతీం స్వస్యోపరి మరుత్సుతః
నారీతి మన్యమానోఽల్పముష్టి నోర స్యతాడయత్. ౩౨॥

౨౭ ఆద్వారమున (ద్వారముకాని ద్వారమున) లంకాపురములోఁ బ్రవేశించుట కుద్యమించుచున్న యా హనుమంతుని లంకాధిదేవతయగు లంకిణి చూచి యాగ్రహము గలదియై హనుమంతుని ముందుకు వచ్చి నిల్వఁబడి భయంకరమయిన సింహనాదమును జేయుచు "నీ వెవ్వడవు? నీ విచటి కేలవచ్చితివి? నిజము చెప్పుము" అని హనుమంతుని గూర్చి పలికెను. ఇంకను నిటుల నా లంకిణి పలికెను.

౨౮ ఓరీ! దశముఖునిచేఁ బరిపాలింపబడుచున్న యీ లంకాపురమున నీవు ప్రవేశింప నశక్తుడవు. ఇంతియేగాక, రావణుని యాజ్ఞను శిరసావహించుచు లంకను గాపాడుచుంటిని. ఇప్పుడు నన్ను నీవు ధిక్కరించి ప్రవేశింపలేవు నేను చెప్పినట్లు వినక నీవు ప్రవేశింపఁబూనితివో వెంటనే ప్రాణములను బాయుదువు (చచ్చిపోదువు) అని లంకిణి గర్జించి పలికెను.

౨౯ ఆ లంకేశ్వరి వచనములను హనుమంతుడు విని యా కాలమునకుఁ దగినటుల నామెనుగూర్చి యిటులఁ బలికెను. రావణునిచేఁ బరిపాలింపబడు నీ లంకను జూచుటకు నాకుఁ జిరకాలమునుండి కోరిక కలదు. అందువలన నే నిచటకు వచ్చితిని. ఇచ్చట నున్న కాననములను నుపవనములను సుందరమైన యీ పట్టణమును నే నొక పర్యాయము చూచి వచ్చిన త్రోవనే వెంటనే పోవుదును. ఇప్పుడు మాత్రము నన్ను నీవు నిర్బంధింపక విడిచి పెట్టుము.

౩౦ ఆ హనుమంతుడు చెప్పిన మాటలను లంకిణి విని వాయునందనున కడ్డముగ నిలిచి కోపముతో నిటులఁ బలికెను.

౩౧ ఓరిమూర్ఖా! నా సంగతిని నీవు గుర్తెరుగవు. లంకలోనికి నెవరు రహస్యముగఁ బ్రవేశింపఁ దలంతురో వారినెల్ల విరుచుకొని తినుటయే నా వృత్తియై యున్నది.

౩౨ ఇవ్విధముగఁ బలికి తనపైకి వచ్చుచున్న యా లంకిణిని స్త్రీయని తలంచి (అనగాఁ జంపవలెనని) యొకచిన్న పిడికిలి పోటుచే దాని వక్షఃస్థలమునఁ బొడిచెను.

6

సాచ లంకేశ్వరీ తస్య ప్రహారేణ విచేతనా
వమంతీ రుధిరం సద్యః పపాత భువి తత్క్షణే. ౩౩॥

భూయో౽థ కించిత్స్మృతి మాశ్రితా సా, స్వప్రశ్రయం తం
శరణం ప్రపన్నా, పురావిధిప్రోక్తవచ స్తదానీం, సంస్మృత్య
వాచం త మువాచ చైవమ్. ౩౪॥

అహో మమాసీ త్సుకృతం మహ ద్వై, యతో౽క్ష్ణో ర్మే
రఘురామదూతః, ప్రత్యక్షభూతో౽ద్య భవా నభూ న్మే
సత్సంగభాగ్యా దధికం కి మాప్యమ్. ౩౫॥

*సత్సంగతేః ప్రాప్త మిదం సుఖం మే, స్వర్గాపవర్గద్వితయాధి
కం హి, భవా న్పురే౽ంతః ప్రవిశే దరం తే, మా స్త్వంత
రాయః కురు రామకార్యమ్. ౩౬॥

---

*సత్సంగ తే రితి – సత్సంగతిమహాత్మ్యప్రతి కాచి త్పౌరాణికీ గాథా త్వేవం సందృశ్యతే. తథాహి: ఏకస్మి న్సమయే వసిష్ఠవిశ్వామిత్రా వుభావపి తపస్సత్సంగయో ర్మహిమాన మేవం వ్యవదతామ్, సత్సంగఏవ మహానితి వశిష్ఠః, తపఏవ మహదితి గాధేయశ్చ. తత స్తన్మహత్త్వనిర్ధారణాయ తా వుభావపి సహస్రశీర్షస్య ఫణిపతే రంతిక మాగతా, స్వోదంతం శ్రావయామాసతుః. తత స్సో౽పి తావేవ మవోచత్. యది యువయో ర్ద్వయో రేకః పృథ్వీ మిమాం మదుత్తమాంగస్థితాం క్షణం శిరసి ధారయే త్తదాహ ముత్తరం వదేయమితి. తదను గాధిజ స్స్వాత్మనా పురాకృతం నిఖిల మపి తపఃఫలం తత్కార్యనిర్వా

౩౩ ఆ పిడికిలిపోటుచేతనే యా లంకిణి చైతన్యము లేనిదియై రక్తమును గ్రక్కుచుఁ దత్క్షణముననే భూమియందుఁ బడెను.

౩౪ పిదప లంకిణి కొంతసేపటికి కొంచెము స్మృతి కలదియై చేతులు జోడించి హనుమంతుని శరణ మొంది పూర్వము తనకు బ్రహ్మ చెప్పిన వచనములు స్మృతికి రాగా నివ్విధముగ హనుమంతునితోఁ బలికెను.

౩౫ ఓహో! నా పుణ్యమేమని చెప్పుదు. సాక్షాద్రామదూత వగు నీవు నాకు దర్శన మిచ్చినందున ధన్య నైతిని. సత్సంగభాగ్యముకంటె నింక నాకుఁ గావలసిన దేమి?

౩౬ * సత్సాంగత్యమువలన నిపుడు నాకు లభించిన యానందము సుఖము స్వర్గాపవర్గములకంటెను గూడ గొప్పది గదా! నీవు వెంటనే పురములోఁ బ్రవేశించి రామకార్యమును జక్కబెట్టుము. నీ కిక నెట్టి విఘ్నములు కలుగవు.

---

* సత్సాంగత్య మహిమనుగూర్చి యొక పురాణగాథ యీ క్రింది విధముగఁ గన్పడుచున్నది. (ఎట్లన) ఒకానొక సమయమున వసిష్ఠ విశ్వామిత్రు లిర్వురును తపస్సత్సంగముల మహిమనుగూర్చి యీక్రింది విధముగ వివాదపడిరి.

సత్సంగమే (సజ్జన సాంగత్యమే) గొప్పదియని వసిష్ఠుడును, తపస్సే గొప్పదని విశ్వామిత్రుడును, వివాదపడి యా రెంటిలో నేది గొప్పదియో నిర్ధారణ చేయుటకు నాయిర్వురును సహస్ర శిరస్సులుగల యాదిశేషుని దగ్గరకుఁ బోయి తమ వివాద కారణమును నతనికి వినిపించిరి. పిదప నాదిశేషుడును వారలతో నీ క్రిందివిధముగఁ జెప్పెను, మీ యిరువురిలో నొక రెవరైనను నాశిరమునం దున్న భూమిని మీ శిరమునం దుంచుకొని క్షణకాలము మోసినయెడల నపుడు నేను మీ వివాదమును దీర్పగలను – అని శేషుడు చెప్పినంతలో, విశ్వామిత్రుడు తాను బూర్వము చేసిన తపస్సు నంతను భూమిని భరించుటకు సమ

కించోదంత మిమం పురాతన మహం వచ్మి శృణు త్వం విభో
బ్రహ్మాణం ప్రతి జాతు పంక్తివదనో నందీశశాపాహతః
ప్రాహైవం వచనం విధే మమ పున స్త్వేయాశరాణాం మృతిః
కస్మా త్స్యాద్వదతా ద్భవానితి తదా పృష్టోఽవద త్సోఽపి తమ్॥ ౩౫

శ్రీరామా త్తవరక్షసాంచ భవితా నాశో నగ ర్యాశ్చ తే
స్యాదేవంతు నిగద్యయాంతమవదం నత్వా హమబ్జోద్భవమ్
బ్రహ్మ న్మేవరమద్య దేహి, భగవన్నా శోయథాఽరంతు మే
నస్యా త్త్వం కురుతా త్తథేతిబహుధాసంప్రార్థితః ప్రాహమాం. ౩౬

లంకే త్వం విజితా భవిష్యసీ యదా శాఖామృగేణ ధ్రువమ్
పంక్త్యాస్యస్యచ తే తథాఽఽశరచయస్యాపి ధ్రువం స్యా న్మృతిః
ప్రోక్త్వైవం చతురాననోఽపి గతవా న్లోకం నిజం తద్వచ
స్సత్యంచాభవ దద్య రాక్షసవినాశోఽపి క్రమా త్సంభవేత్. ౩౭

---

హేయ సమర్థ్యాపి నిజో త్తమాంగే విశ్వంభరాం ధర్తు మశక్తోఽధఃపపాత. తతో వశిష్ఠ స్సత్సంగఫలప్రదానేన ఫణిపతి శిరఃస్థితాం భువ మవలీలయా స్వో త్తమాంగే దధార తతస్స పతిపోఽధోముఖశ్చ నిరు త్తరో యథాగతం కౌశికో జగామేతి కథాత్రానుసంధేయా.

౩౮। ఇదియునుగాక, హనుమంతా! యీ పూర్వ వృత్తాంతమును జెప్పెదను వినుము. రావణుడు నందికేశ్వర శాపగ్రస్తుడైన పిదప నొకప్పుడు బ్రహ్మనుగూర్చి యీ క్రిందివిధముగఁ బలికెను. ఓ చతురాననా! నాకును నా సంబంధికులగు రాక్షసులకును లంకకును వినాశమెప్పు డెవని వలన గలుగునో చెప్పు మని యడుగ బ్రహ్మయు విచారించి రావణునితో నిట్లు చెప్పెను.

౩౯। రావణా! రామచంద్రునివలన నీకును, రాక్షసులకును, నీ లంకకును వినాశము వాటిల్లగలదని చెప్పి తన లోకమునకు వెళ్ళిపోవుచున్న బ్రహ్మకుఁ జేతులు జోడించి నమస్కరించి యిటులఁ జెప్పితి. ఓ చతురాననా! రావణునకు నాకును గూడ వినాశము గలుగునని నీ విపుడు రావణునితోఁ జెప్పిన మాటలను నేను వింటిని. నాకు (అనగా లంకకు) వెంటనే వినాశము గలుగకుండఁ జేయుమని నేను బహువిధములఁ బ్రార్థింప బ్రహ్మయు నిటులఁ జెప్పెను.

౩౬। ఓ లంకిణీ! నిన్నెపుడు శాఖామృగము (అనగా కోతి) జయించునో అప్పుడు నిశ్చయముగ నీకును (అనగా లంకకును) రావణునకును రక్కసులకునుగూడఁ దప్పక వినాశము గలుగును. ఇట్లు చెప్పి బ్రహ్మ నిజలోకమున కేగెను. ఆ బ్రహ్మవచనము సత్యమయ్యెను. ఇంక రక్కసులకుఁ జేటు వాటిల్లును.

---

ర్పించి తన నెత్తిమీఁదను భూమినిఁ బెట్టుకొనఁగా మోయలేక తత్క్షణమునఁ గ్రిందఁ బడెను. పిమ్మట వసిష్ఠుడు సత్సాంగత్య ఫలమును నర్పించి శేషుని శిరమునందున్న యా భూమిని నవలీలగఁ దన శిరమున ధరింపఁ గలిగెను. పిదప విశ్వామిత్రుఁడు లజ్జించి నిరుత్తరుఁడై వచ్చిన త్రోవనే వెళ్ళిపోయెను అనియెడి కథ యిచ్చట నను సంధేయము.

శ్రీరామం హృదయే నివేశ్య సుజనో యోదుష్కరం కార్యము
ప్యాధాతుం యతతేహి తస్య విషమ ప్యార్యామ్యుగంగచ్ఛవేత్
శత్రు ర్మిత్ర మపారవారిధి రలం గోష్పాదతుల్యో భవే
దగ్ని శ్శీతలఏవ పూర్వవచసాం సాక్షీ భవా న్నాస్త్య ధ్రువమ్. ౪౦॥

* తస్మా ద్రామం సుసంస్థాప్య హృదయే సత్వరం గతః
సాధయాఽఖిలకార్యాణి నాంతరాయో భవే త్తవ. ౪౧॥

లంకాం తాం పవనాత్మజోఽమితబలో నిర్జిత్య చైవం తతోఽ
◆ ద్వారేణైవ మరుత్సుతోఽచలసమప్రాకార ముల్లంఘ్య సః

---

*అఖిలకార్యాణీతి 1 సీతా సంమేళనరూప సుగ్రీవ ప్రతిజ్ఞానిర్వహణం 2 రామకార్యం 3 సర్వవానర శ్రమసాఫల్యం 4 సీతావిరహత్యాగః 5 విభీషణ మనోరథ పూరణం 6 లంకా దహనకరణ ద్వారా లోకత్రయానంద దానం. ఏవమాదీని హృదధికరణక రఘునాథ స్థాపనకార్యాణీతి వేద్యమ్.

◆ అద్వారేణేతి:- అనేన రాక్షససంచారరహిత ప్రదేశా దేవ హనుమా న్లంకా ప్రవివేశేతి ద్యోత్యతే. తస్మా దేవ లంకాపరాజయో రాక్షసై ర్నజ్ఞాయత ఇతి వేద్యమ్. శత్రు స్థాన ముద్వారేణ ప్రవిశే దితి రాజనీతివశా త్తథా హనుమా న్ప్రవివేశ. నతుతద్భయేత్యవగంతవ్యమ్. తథాహి "గ్రామం వా నగరం వాపి పత్తనం వా పరస్యహి। విశేషా త్సుయే సౌమ్యః నద్వారేణ విశే త్పునః ఇతి. కించ భారతే ప్యేవమేవ

౪౦౫ ఓ హనుమంతా! శ్రీరామచంద్రమూర్తిని హృదయమునందు నిలిపిన నెంత దుష్కరమైన కార్యమయినను సుకరమగును. అట్టివానికి విష మమృతమగును. శత్రువు మిత్రమగును. అపారమైన సముద్రము గోష్పాదతుల్య మగును. అగ్ని శీతల మగును పై వచనములకు నీవే దృష్టాంత మగుదువు అని పలికెను.

౪౧౫ అందువలన శ్రీరాముని మనమునందు నిలిపి శీఘ్రముగ లంకలోనికి పొమ్ము. *సర్వకార్యములను జక్కపరపుము. నీ కెట్టి విఘ్నముఁ లేకుండ నుండుగాక అని లంకిణి పలికెను.

౪౨౫ అమితబలుడగు హనుమంతుడు పై విధముగా లంకిణిని జయించి ♦ అద్వారమున (ద్వారము కాని ద్వారమున) కోండవలె

---

సర్వకార్యములు 1 రామునితో సీతను జేకూర్చెదను. అనియెడి సుగ్రీవుని ప్రతిజ్ఞా నిర్వహణము. 2 రామకార్యము 3 వానరుల శ్రమకు సాఫల్యము. 4 సీత విరహమును వదలిపెట్టుట. 5 విభీషణుని కోరికను బూర్తిచేయుట, 6 లంకను గాల్చుటద్వారా ముల్లోకముల కానందము నొనగూర్చుట – ఈ మొదలగునవి రాముని హృదయమునందుంచుటవలన గలుగు కార్యములుగా గ్రహింపదగినది.

♦ అద్వారమున – ద్వారముకాని ద్వారమున హనుమంతుడు వెళ్ళెనని చెప్పుటచే రాక్షససంచార రహితమయిన ప్రదేశముననే హనుమంతుడు లంకను ప్రవేశించెనని తోచుచున్నది. అందువలననే లంకిణియొక్క పరాజయము రాక్షసులకుఁ దెలియదయ్యెను. శత్రుస్థానమును బ్రవేశించునపుడు, అద్వారముననే ప్రవేశింపవలయునని రాజనీతి యుండుటచేతనే హనుమంతు డటులఁ బ్రవేశించెను. కాని రాక్షసభయముచేతఁ గాదని తెలియదగును. “శత్రువుయొక్క గ్రామమునుగాని నగరమును గాని పట్టణమును గాని అద్వారముననే (ద్వారము కాని ద్వారముననే) ప్రవేశింపవలయు నను నభియుక్తవచనము గూడ గన్పడుచున్నది. మరియు

కృత్వా తత్పురి♦సవ్యపాద మతులాం చాశ్రిత్య రథ్యాంవ్రజ
న్మధ్యే నైకవిచిత్రగేహనిచయాం దృష్ట్వాఽగమ ద్విస్మయమ్॥ ౭౪

## ఆశ్చర్యరామాయణే సుందరకాండే
## ద్వితీయ స్సర్గ స్సమాప్తః

---

సందృశ్యతే, శ్రీకృష్ణ భీమార్జునాః జరాసంధంప్రతి యోద్ధుం గతా స్తే ప్యద్వారేణైవ తత్పురం ప్రవివిశు రితి.

♦సవ్యపాద మితి:_శత్రుదేశే సవ్యపాద నిక్షేపణం కార్య మితి సందృశ్యతే. తథాహి "ప్రయాణకాలేచ గృహప్రవేశే వివాహకాలేపిచ దక్షిణాంఘ్రిం, కృత్వాగ్రతః శత్రుపురప్రవేశే వామం నిదధ్యా చ్చరణం నృపాలః" ఇతి బృహస్పతివచనం. లంకాపరాజయస్య రాక్షసావిదితత్వే కారణ మిద మవధేయమ్. లంకానామ్న్యా శ్శక్తే ర్లంకాపురాధిదేవతాత్వేన ప్రాయశో గ్రామదేవతాలయానాం గ్రామాద్బహి రేవ సంస్థితత్వేన తద్గ్రామదేవతా స్స్వగ్రామవేలా మతిక్రమ్య గ్రామప్రవేశానర్హా గ్రామప్రవేష్టౄ న్నిరుధ్య గ్రామం రక్షేయుః. తస్మా ద్గ్రామా ద్బహిరేవ గ్రామదేవ్యా హనుమతశ్చ వివాదనినాదయోః ప్రవృత్తత్వేన తయో ర్నినాదస్తు పౌరనినాదే న శ్రుతః ఇత్యత్ర విస్మయో నాస్తి. కించ అద్వారేణైవ హనుమా న్లంకాం ప్రవిష్టవానితి కథనేన రాక్షససంచారరహితప్రదేశాదేవ హనుమతా లంకాపుర

నెత్తయిన యా ప్రాకారము నుల్లంఘించి యా పురములో * సవ్యపాదమును (ఎడమకాలును మొదటగఁ బెట్టి నిరుపమానమయిన యప్పుర వీథివెంట వెళ్ళుచు మధ్యమధ్య ననేక చిత్రవిచిత్రములైన రాక్షస భవనములను జూచి విస్మయ మొందెను.

ఆశ్చర్యరామాయణమున సుందరకాండమున
రెండవ సర్గము ముగిసెను.

---

భారతమునఁ గూడ నివ్విధముగనే కన్పడును. శ్రీకృష్ణభీమార్జునులు జరాసంధునిగూర్చి యుద్ధమును గోరి వెళ్ళినపుడు వారలు కూడ నద్వారముననే యా శత్రుపురమునఁ బ్రవేశించినటుల గన్పడు చున్నది.

* సవ్యపాదము నుంచెను. (ఎడమకాలు నుంచెను) శత్రుదేశమునఁ బాదము నుంచు నపుడు ఎడమకాలునే ముందుంచవలయు నని కన్పడు చున్నది. (ఎట్లన) "ప్రయాణ కాలమునను, గృహప్రవేశమునను, వివాహ కాలమునను కుడిపాద ముంచవలెననియు, శత్రుదేశములో నడుగు పెట్టునపుడు మాత్రము ఎడమకాలు నె ముందుఁ బెట్టవలయుననియు బృహస్పతి వచనము గన్పడు చున్నది. లంకిణి పరాజయము రాక్షసులకుఁ దెలియక పోవుటకుఁ గల కారణ మీ క్రింద విధముగ గమనింపఁ దగినది. లంకిణి యనగా లంకను గాపాడు గ్రామ దేవతయైయున్నది. గ్రామదేవతాలయములు గ్రామమునకు వెలుపలనే యుండును. ఆగ్రామదేవతలు తమ గ్రామపొలిమేరను దాటి గ్రామములోఁ బ్రవేశింపరాని వారలు ప్రవేశింపఁ బ్రయత్నించినచో వారలను నిరోధించి గ్రామమును గాపాడు చుందురు. లంకిణికూడ గ్రామ దేవతయె కానఁ దన పొలిమేరను దాటి గ్రామములోఁ బ్రవేశింప బోవుచున్న హనుమంతునితో వివాదపడుచు నినాదము చేసినను పౌరుల నినాదములో వీరి యిర్వురి కేకలు వీరివివాదము రాక్షసులకుఁ దెలియఁ బడక పోవుటలో నాశ్చర్యము లేదు. ఇదియునుం గాక హనుమంతుడు లంకలో అద్వారమున (సింహద్వారము కాని ద్వారమున) ప్రవేశించుటకుఁ బ్రయత్నించుట వలన నచట రాక్షస

ప్రవేశస్య కృతత్వేనచ రాక్షసైర్లంకాపరాధయో వజ్ఞాత ఇతి వేద్యం. నన్వత్రస్వీయచరితే హనుమతాఽనుకేపి కథం లంకా జ్ఞాతవత్యభూదితి చేదత్రోచ్యతే. అత్రస్వీయచరితస్యహనుమతాఽనుక్తత్వేపి బ్రహ్మవచసా హనుమానేవ సీతాన్వేషణాయ సమాగతోఽభూ దితి లంకా విదితవ త్యభూ దితి వేద్యమ్— వస్తుతస్తు హనుమా న్లంకాం విజితవా నిత్యనేన ముముక్షుయోగిచర్యా సూచితాభవతి. లంనామపృథివీతత్వం, లంకానామ పృథివీతత్వవద్దేహ ముచ్యతే. అన్యథాపి లంకా శబ్దస్య దేహార్థకత్వం సంభవతి. తథాహి: లంకాశబ్దస్యకులటార్థకత్వే నైఘంటిక వచనప్రామాణ్యదర్శనేన లంకానామకులటా తత్సాదృశ్యస్య దేహే విద్యమానత్వాల్లంకానామదేహమత్రోచ్యతే. నను కులటాసాదృశ్యం దేహే కథం వర్తత ఇతిచేదుచ్యతే. యథా కులటా త్వేక ముత్సృజ్యాన్య మనుసరేత్తథా దేహ మప్యేతద్దేహిన ముత్సృజ్య పరస్మిన్జన్మని పరం జీవ మనుసరేదితి కులటాసాదృశ్యం దేహే స్థిత మతోపిలంకా పదవ్యంగ్యం దేహం భవతి. ఆత్మోపలబ్ధికామస్య ముముక్షోర్నవద్వారిణ ద్దేహజయోఽవశ్యంకరణీయ ఇత్యనేన సూచితం. "సత్యేన లభ్యస్తపసా హ్యేష ఆత్మా" ఇత్యాదినా ఆత్మోపలబ్ధే స్సత్యతప సమ్యగ్జ్ఞాన బ్రహ్మచర్యాణాం సాధనత్వేనోపనిషత్సు కథితత్వాత్, తేషాం చతుర్ణాం హనుమతి సద్భావా దాత్మోపలబ్ధికామస్య దేహజయస్య ప్రథమకర్తవ్యత్వేన హనుమతా లంకాజయః కృత ఇత్యస్యముముక్షుణా దేహజయః కృత ఇత్యంతరార్థో వేదితవ్య ఇత్యలం విస్తరేణ.

సంచారము లేని కారణముచేఁ గూడ నీ యిరువుర వివాదము కాని, లంకా పరాజయము కాని రాక్షసులకుఁ దెలియఁబడలేదు. ఇక్కడ నొక యాశంక కలుగును. (ఏమన) హనుమంతుడు తన వృత్తాంతమును లంకిణితోఁ జెప్పినట్లు లేనపుడు, హనుమంతుఁడు సీతాన్వేషణమునకై లంకకు వచ్చినట్లు లంకిణి యెట్లు తెలిసికొనగలిగిన దనియెడి యాశంకకు సమాధాన మిట్లులఁ దెలిసికొన దగును. (ఎట్లన) హనుమంతుఁడు లంకకు సీతాన్వేషణమునకై రాగలడని పూర్వము బ్రహ్మ లంకిణికిఁ జెప్పియున్న హేతువుచే లంకిణి తెలిసికొనగలిగినది యని తెలియ దగినది. వాస్తవికార్థము విచారించినచో హనుమంతుఁడు లంకను జయించెననుటచే ముముక్షుయోగి చర్య సూచితమగుచున్నది. (ఎట్లన) (లం) అనగా పృథివీ తత్త్వము అని యర్థము. లంక యనఁగా పృథ్వీ తత్త్వముగల దేహమని యర్థము. లంకను జయించుట యన దేహమును జయించుట యని యర్థము. లంక యను పదమునకు దేహ మను నర్థము మరి యొక విధముగఁ గూడ నెచ్చును. లంకాపదమునకు కులట (వ్యభిచారిణి) అను నర్థము నిఘంటువున శ్రుత మగుచుండుటచే లంక యన వ్యభిచారిణియయిన స్త్రీయని అర్థము. దానిసాదృశ్యము దేహమునం దుండినందున సాదృశ్యార్థమును బట్టి లంక యనఁగా దేహ మర్థమగును. వ్యభిచారిణీ సాదృశ్యము దేహము నందు నెట్లుండు ననగా, వ్యభిచారిణి యొక పురుషుని విడిచి మరియొక పురుషుని ననుసరించునటుల దేహముకూడ నీ జీవుని విడచి మఱుజన్మమున నింకొక జీవుని ననుసరించును గాన కులటయొక్క (వ్యభిచారిణియొక్క) సాదృశ్యము దేహము నందుండుటవలన లంకా పదమున కర్థము దేహ మగును. లంకను జయించుట యన నంతారార్థమున దేహజయ మని యర్థము. ఆత్మసాక్షాత్కారము గోరు ముముక్షువునకు నవద్వారయుక్తమయిన దేహమును జయించుటయే ప్రథమకర్తవ్య మైనదని యిందుచే సూచింపఁబడెను. ఆత్మసాక్షాత్కారమునకు సత్యము, తపస్సు, సమ్యగ్ జ్ఞానము, బ్రహ్మచర్యము సాధనములుగా నుపనిషత్తులయందు జెప్పబడియుండుటచే నా నాలుగును హనుమంతునియం దుండుటచే నాత్మోపలబ్ధికామునకు దేహజయము ప్రథమ కర్తవ్య మగుటచే హనుమంతుఁడు లంకను జయించెనను దాని భావ మేమనగా ముముక్షువగు యోగి దేహమును జయించెనను నంతరార్థము తెలియఁ దగినది.

## తృతీయ స్సర్గః

పశ్చా ద్యానవిమానదంతితురగా నన్యాన్సృతాంగాం స్తథా
పత్తీ న్ఛత్రధరా న్బహూన్పురి తదాపశ్యన్స్త్రియా న్మారుతిః
రత్న స్తంభసహస్రశోభిసదన శ్రేణీష్వధోసంచర
న్నానారూపవిచిత్రరాక్షసజనా న్మధ్యేతు సందృష్టవాన్. ౧

వేదాధీతికృతో వికర్మకరణే దీక్షావహా న్మారుతి
ర్ముండా న్దర్భశయా ననిష్టపరిహారా యాగ్నికుండే ష్వలమ్
హోమా నాచరతో జటాజినధరా న్గోచర్మధృత్వా స్థితా
న్కృత్యోత్పాదనకారిణోరిపువధా యైతాదృశాన్దృష్టవాన్ ౨

వ్యాఘ్రచర్మధరా న్కాంశ్చి ద్వృషచర్మధరాం స్తథా
ఆభిచారిక మంత్రౌఘపఠతశ్చ నిశాచరాన్
దృష్ట్వా విస్మయ మాపన్నో బభూవ మరుతాత్మజః ౩
తత్ర తత్ర మరుత్సూను స్సంచర న్కుటిలాననాన్
ఏకాక్షా నేకకర్ణాంశ్చ వికర్ణా న్వికృతాననాన్
ధనుర్బాణధరా న్పాశహస్తా నాయుధధారిణః
శూలముద్గరహస్తాంశ్చ రాక్షసా న్సందదర్శ సః ౪-౫
భామాః పద్మముఖీ ర్వక్రపక్ష్మమంజులసద్దృశః
విచిత్రభూషా విలసత్తటిత్సమవరాంగనాః

## మూడవ సర్గము

౧ పిమ్మట హనుమంతుడు లంకలోని పలురకముల వాహనములను విమానములను దిగ్గజముల వంటి గజములను గుఱ్ఱములను రథములను కొల్బలమును జూచుచు సహస్ర స్తంభములచేఁ బ్రకాశించుచున్న పలురకముల మేడలలో దిరుగుచు మధ్యమధ్యను బలువిధములుగా నున్న రాక్షసులను జూచెను.

౨ ఆ రక్కసులలో వేదాధ్యయనము చేయువారలును, శాస్త్రవిరుద్ధమైన కర్మ నాచరించుటయందు దీక్ష వహించిన వారలును, బోడి తలలవారు (అనగా రాక్షససన్న్యాసులు), దర్భలను బిడికిళ్ళలో ధరించినవారును, (ఇంద్రునకుఁ జేతిలో వజ్రాయుధ మెట్టిదో బ్రాహ్మణులకుఁ జేతిలో దర్భ యట్టిదని శాస్త్రముండెను) అరిష్ట పరిహారమునకై అగ్నికుండములయందు హోమము చేయు వారలును జడలను ధరించిన వారలును, గోచర్మమును ధరించిన వారును, శత్రుసంహారమునకై ప్రయోగములు చేయువారలును గలరు. ఇట్టి రాక్షసులను హనుమంతుడు చూచెను.

౩ మఱియుఁ బులిచర్మములను ధరించినవారిని, ఎద్దుచర్మమును ధరించిన వారిని, శత్రుమారణము చేయు మంత్రములను బఠించువారిని గూడ హనుమంతుడు చూచి యాశ్చర్యపడెను.

౪-౫ ఇంక నచ్చటచ్చట హనుమంతుడు సంచరించుచు నొంటికన్ను నొంటిచెవి కలవారిని, చెవులు లేనివారిని, వికారముఖము గలవారిని ధనుర్బాణములను ధరించి యున్నవారిని, పాశాయుధములను జేతి యందు ధరించినవారిని శస్త్రపాణులను శూలములు మొదలగు నాయుధములను ధరించినవారిఁ గూడఁ జూచెను.

౬-౭ కమలములవలె నందమైన ముఖముగల స్త్రీలను, వంకరయైన రెప్పలచే నందమైన కనులు గలవారిని, విచిత్రమైన యాభరణములచే

రామా స్స్వజీవితేశా త్తపరిరంభముదన్వితాః
శ్యామాః కోమలగాత్రీశ్చ రామదూతో దదర్శసః, ౬_౭

కించ స్వర్ణసమానదేహలతికా స్సోఽనంగ కేళిక్షమాః
ప్రస్ఫన్నోన్నరుకుచాంశుకాశ్చ గతిసంపా ప్రశమా రాక్షసీః
సౌవర్ణోత్తమసౌధసంస్థితపవిత్రా స్త్వర్థగాత్రీ స్తథా
కామావేశయుతాశ్చ ధర్మనిరతాః కాశ్చిద్దదర్శక్రమాత్. ౮౫

ఏవం త్వాత్మపరీక్షితాసు యువతి ష్వేకాసి రాజాన్వయే
జాతా రూపవతీచ భర్తృవిరహే సద్ధర్మశీలా సతీ
నాయోన్యాద్భవభాక్చ తత్రయువతి ర్దృష్టా మరుత్సూనునా
సీతాచాపి నవీక్షితాహనుమతా సా మృగ్యమాణా క్వచిత్. ౯౫

ఏవం తత్ర నిశాచరోత్తమగృహే ష్వార్వ్యాం మహీజాం పున
స్సమ్యక్సోఽపివిచిత్య కుత్రచన తాం నాపశ్యదార్త స్తతః
భూయః కామచరోద్భవం ప్రథమతో ప్యుత్సాహవాన్భూమిజాం
ప్రారంభం కృతవాన్విచేతు మనఘ స్త్రీవాయుసూనుః
క్రమాత్. ౧౦౫

ధూమ్రాక్షస్య తథా ఘనస్య విఘసస్యాన్యత్ర మత్తాఖ్యయో
ర్వక్ర స్యాక్షకుమారకస్య వికటస్యాపి క్రమా ద్వేశ్మసు
సంపాతేః ప్రఘసస్య భీమశుకనాసేభాస్య గేహే వ్యధో
విద్యుజ్జిహ్వకరాళరోమశశత్రగ్రీవాలయేషు క్రమాత్. ౧౧౫
ఇంద్రజిహ్వస్య భవనే సద్మనీంద్రజిత స్తథా
మహీజాతాం విచిత్యాపి నాపశ్య ద్వాయునందనః. ౧౨౫

ప్రకాశించువారిని, మెఱుపు తీగవంటి దేహము గల స్త్రీలను, దమభర్తచేఁ గౌఁగిలింపఁబడి సంతసించు స్త్రీలను, నడి యౌవనమున నున్నవారిని రామదూత (హనుమంతుడు) చూచెను.

౮౪ మఱియు, బంగారు వన్నెగల దేహము గలవారిని, రతిక్రీడలయందు నిపుణులైనవారిని, జారిపోయిన పైటగలవారిని, కామ క్రీడల యందు శ్రమపడియున్న వారిని, బంగారుమేడల పైభాగమున శయనించియున్న భర్తలను గూడుకొనుటకుఁ బోవువారిని, సనాతన ధర్మములయం దాసక్తిగలవారిని, ఇట్టి పలురకముల స్త్రీలను హనుమంతుడు చూచెను.

౯౪ హనుమంతుడు చూచిన స్త్రీలలో రాజవంశములోఁ బుట్టినదిగాని, యొకపక్షమునఁ బుట్టినను సంతటి రూపవతి గాని, యొకవేళ నంతటి రూపవతి యైనను భర్త సమీపములో లేనపుడు పాతివ్రత్యము గలది కాని, పై లక్షణము లన్నియు నున్నను యోనిసంభూతురాలు కానిది కన్పింపకపోయెను. ఎంత వెదకినను సీత కన్పింపక పోయెను.

౧౦౪ ఈ ప్రకారము లంకలో రాక్షసభవనములలోఁ బూజ్యురాలగు సీతను వెదకి వేసారి యెచ్చటను గానక హనుమంతుడు దుఃఖితుఁడై పిదప ధైర్యమూని కామరూపుడై మునుపుకంటె నుత్సాహముతో రాక్షసోత్తములయిండ్లలోఁ దిరిగి సీతను వెదక నారంభించెను.

౧౧౪ ధూమ్రాక్షుడు ఘనుడు విఘనుడు యుగోన్మత్తుడు మత్తుడు వజ్రిడు అక్షకుమారుడు వికటుడు సంపాతి ప్రఘనుడు భీముడు శుకనాసుడు గజముఖుడు విద్యుజ్జిహ్వుడు కరాళుడు రోమశుడు శఠుడు సుగ్రీవుడు మొదలగు వారల యిండ్లలో హనుమంతుడు సీతను వెదకెను.

౧౨౪ ఇంద్రజిహ్వుడు, ఇంద్రజిత్తు మొదలగు రాక్షసోత్తములయిండ్లలో గూడ సీతను వెదకి హనుమంతుడు విఫలమనోరథు డయ్యెను.

ఏవం తత్ర నిశాచరోత్తమగృహే వ్యాఘ్రాననానాం భూభుజాం
సామీరి స్త్వవిరీక్ష్య రాక్షసపతేః సంప్రాప్తవా నాలయమ్
కైలాసాచలవ త్ప్రకాశసహితం సౌవర్ణరత్నాంచితం
రమ్యస్త్రీపరివేష్టితంచ వితతపారిసాదమాలావృతమ్. ౧౩

ప్రవిశ్య మారుతి స్తస్య భవనే సుందరీః పునః
నైకరూపా విశాలాక్షీ ర్దృష్ట్వా విస్మయ మాప్తవాన్. ౧౪

నిమీల్యాక్షిణీ స్వాపనా త్కాంచనార్యా, సపత్నీ ముఖంరావ
ణాస్య భ్రమేణ, చుచుంబ స్వభర్త్రా చుచుంబాస్యమేవం
భ్రమా త్సాపి భూయః పరాస్యం చుచుంబ. ౧౫

పీత్వా మద్యరసం స్వదేహ మవశా విస్మృత్య కాచి త్తదా
స్వీయాంగాని పరాంగనాంగ నిచయే నిక్షిప్య నిద్రాంగతా
అన్యా కాచన చాత్మపాణియుగళం త్వన్యాంగనోరస్స్థలే
నిక్షిప్యాత్మవ శేతరాఽతిబహుళం సుష్వాప నిశ్వాసముక్. ౧౬.

*స్వపంతీనాంతు నారీణాం విధానే పరివీక్షితే
ఇద మస్యా భవే దంగ మితి వక్తుం న శక్యతే. ౧౭

---

*స్వపంతీ నామితి— "రమయతి రమణీయం పద్మినీతుర్యయామే"; ఇత్యాది వచనవిచారణే త్రియామావధి పద్మినీనాం స్వభర్తృభిరసంబంధ శ్రవణేనచతుర్థయామఏవ తాసాం స్వభర్తృప్రీణనశ్రవణేనచ తత్రస్వపంత్య స్సర్వా అపి పద్మిన్య

౧౩ ఈవిధముగ లంకలో రాక్షసవీరులయిండ్లలో సీత కన్పింపని కారణమున హనుమంతు డటనుండి రావణునిభవనమునకు వెళ్ళెను. ఆరావణభవనము వెండికొండవలెఁ బ్రకాశించు చున్నదియై సువర్ణమయమై మధ్యలో రత్నములచే నలంకరింపఁబడి యందమైన స్త్రీలచే చుట్టు మేడలవరుసచే నొప్పుచుండెను.

౧౪ హనుమంతు డిట్లు రావణభవనమునఁ బ్రవేశించి యచ్చట నున్న పెద్దపెద్ద కన్నులుగలిగి యందముగ నున్న స్త్రీలను జూచి యాశ్చర్యపడసాఁగను.

౧౫ ఆ స్త్రీలలో నొకతె కనులుమూసికొని నిద్రించుచుఁ దన భర్తముఖమనుకొని సవతి ముఖమును ముద్దు వెట్టుకొనుచుండెను! పిదప నా స్త్రీయును తనభర్తయే తనను ముద్దు పెట్టుకొనుచుండెనని తలంచి తానును నిద్రలోఁ దెలియక యింకొక స్త్రీముఖమును ముద్దువెట్టుకొనుచుండెను.

౧౬ మఱియొకతె మద్యపదార్థమును ద్రావి యొడ లెరుగక నిద్రించుచు నిద్రలోఁ దనకాలు సేతులు మొదలగు నవయవముల నింకొక స్త్రీ యవయవములమీఁద నుంచెను. ఇంకొకతె తన చేతులను మఱి యొక స్త్రీ యొక్క వక్షఃస్థలమునం దుంచి తన దేహస్మృతి తనకుఁ దెలియక మిక్కిలి నిట్టూర్పును విడుచుచు నిద్రించుచుండెను.

౧౭ స్త్రీలచ్చట* నిద్రించుచున్న విధముచూడఁగా కాలు చెయ్యి వస్త్రము మొదలగువానినిగూర్చి ఇది దీనిది, అది దానిది యని వేరు వేరుగా జెప్ప నలవి కాకుండనుండెను.

---

* నిద్రించుచున్న విధము — పద్మినీజాతి స్త్రీలు నాల్గవ యామమునఁ దమభర్తతోఁ గలసి భర్తను సంతోష పెట్టుదు రను వచనమును విచారింపగాఁ బద్మినీజాతి స్త్రీలకుఁ దొలిమూఁడు జాములలోఁ దమ భర్తలతో సంబంధ ముండదనియు, నాల్గవ యామముననే భర్తతోఁ గలియుదురనియు శుశ్రీతమగు చుండుటచే నిద్రించుచున్న స్త్రీ లందరు

తద్గేహే న్యవస న్సురాదశమాఖానీతాస్సురూపాః స్త్రియో, రాజ్ఞాం దైత్యవరాంగనా మునివరారోహాః సురాణాం స్త్రియః, తస్మిన్కామవశా త్స్వయం హ్యుపగతానారోర్బలాదాహృతాః నిష్కామా అపి పూర్వ మాశరవిభా పశ్చాత్సకామాస్సి తాః.

---

ఏవై త్యూహ్యతే. కించ హనుమత స్తత్ర ప్రవేశ కాలస్య ద్వితీయయామత్వేన హ స్తినీ జాతీయనారీణా మేవ తదా జాగృతి రిత్యవగంతవ్యం.

(1) శ్లోకోఽస్మి న్ప్రతిపాదితయా రీత్యా దశాస్యక ర్తృక నృపదేవతాపసకన్యాపహరణస్య యాథార్థ్యే త్వెధోలిఖిత వచనా న్యేవ ప్రమాణభూతాని భవంతి తథాహి - యుద్ధ కాండే "హింసా పరస్వహరణే పరదారావమర్శనం, ఏతేదోషా మనుభ్రాతః" రితి పరస్వాదిహరణస్య పరదారావమర్శనస్యచ రావణవినాశే దోషత్వేన ఇంద్రజితంప్రతి విభీషణస్య కథనేన.

(2) "దేవాసురనృకన్యానా మాహర్తారం తత స్తతః" ఇతి దేవమానవకన్యాపహరణం రావణేన కృత మితి, తద్దోషా దేవ స్వభర్తా దశాననో మృతి మాప్తవా నితిచ, మండోదరీ విలాపవచనేన.

౧౮ * రావణునిచేఁ బూర్వ మపహరింపఁబడి తీసికొని రాబడిన రాజకన్యలును దైత్య స్త్రీలును దేవతా స్త్రీలును మునిపత్నులును నతనియందు గోరికతో స్వయముగ వచ్చియున్న స్త్రీలును నచట నుండిరి. పూర్వము బలాత్కారముగఁ దీసికొని రాబడినపుడు రావణుని యందుఁ బ్రేమ లేనివారలు కూడఁ బిమ్మట నతనియందుఁ బ్రేమ గలవారలై రావణభవనములో విధిలేక యుండిరి. వారి నెల్ల హనుమంతుడు క్రమముగఁ జూచెను.

---

బద్మినీజాతి స్త్రీలని తెలియఁ బడుచున్నది. (ఏలననగా) హనుమంతు డచ్చట సంచరించుకాలము రాత్రి రెండవ యామమగుటచే నప్పుడు మేల్కొనిఁ భర్తతోఁ జేరియున్న వారలు హస్తినీజాతిలోఁ జేరిన వారలు కాని పద్మినులు కారు కానఁ బద్మినీజాతివారలు నిద్రించు చున్నవారని దెలియదగును.

* ఇచ్చటఁ జెప్పఁబడిన విధముగ రావణుడు నృపదేవతాపస స్త్రీలను బలాత్కారముగఁ దీసికొని వచ్చిన విషయము యథార్థ మనుట కీ క్రింది వచనములే ప్రమాణము లగుచున్నవి. (ఎట్లన) వాల్మీకి రామాయణమున యుద్ధకాండమున విభీషణు డింద్రజిత్తుతో నిటులఁ జెప్పెను.

1. "రావణుడు నశించుటకును వాని యైశ్వర్యమంతయు నశించుటకును బరధన పరదారాపహరణము మొదలగువాని దోషములే కారణములుగాని నేను కా"దను విభీషణ వచన ప్రమాణము.

యుద్ధకాండమున నే

2. తనభర్తయగు రావణుడు దేవతల అసురుల మానవుల స్త్రీల నపహరించినవా డని మండోదరీ విలాపవచనము ప్రమాణము.

తాసు సర్వాసు నారీషు నిష్కామా తు దశాననే
విమృష్టాపి విశేషేణ నో దృష్టా కాచి దప్యహో. ౧౯

దశాననాంగనామధ్యే కురూపా నీచవంశజా
అసంతుష్టా దశాస్యస్య శ్రియా నైకాపి దృశ్యతే. ౨౦

బహ్వీః స్స్వర్ణమయీశ్చిత్రతహనుమాన్శయ్యాః సదా దృష్ట్వా
న్సవర్ణం చమత్కారం బహువిధా న్యాచ్ఛాని యానానిచ
క్రీడార్థాని సరాంసి పంజరలసద్వైడూర్యప్రత్యుత్కరం
నానావస్తువిరాజితాని భవనా న్యన్యాన్యపశ్యత్క్రమాత్. ౨౧

శరద్వ్యభ్రం యథా తారానికరేణ విరాజతే
తథా దశాస్యభవనం స్త్రీతారాభి ర్విరాజతే. ౨౨

ఆకాశచ్యుతనాకసన్నిభ మధోవర్గాబ్ధితుల్యాకృతి
స్వర్ణామూల్యమణిప్రకాశిత మతో నిస్తుల్యరూపం క్షితౌ
విద్యుత్సన్నిభయోషిదావృతతమం హంసోహ్యమానాత్మభూ
యానం వా స్థిత మాశరేశభవనేఽపశ్య ద్విమానంచ సః ౨౩

---

(3) "బహ్వీనాముత్తమ స్త్రీణామాహృతానామిత స్తతః, సర్వాసా మేవ భద్రం తే మమాగ్రమహిషీ భవేతి" రావణ వచనేనచ ఏవ మాదిబహువచనప్రామాణ్యాసద్భావేన రావణేన బహ్వ్యః పరస్త్రియ స్స్వాహృతా ఆనీతా శ్చేత్యవగమ్యతే.

౧౯ ఆ స్త్రీలలో రావణునియందుఁ బ్రేమ లేనిది వెదకినను మచ్చునకైన నొక్కతె గూడ గన్పడదు. (బలాత్కారముగఁ దేబడినను దమ బంధుగులను దిరిగి కలసికొనుట యసంభవమని తలఁచి పస్తులఁ జావ లేక రావణునకు వశ్యులయిరని తెలియఁ దగును.)

౨౦ రావణుని యంతఃపుర స్త్రీలలో వెదకిచూచినను కురూపిణికాని నీచవంశమున జన్మించినది కాని రావణుని యైశ్వర్యమునకు సంకోచింప నిదిగాని యొక్కతెగూడ మచ్చునకైన నచ్చటఁ గన్పడదయ్యెను.

౨౧ రావణుని గృహమున నెచ్చటఁ జూచిన బంగరుశయ్యలును సువర్ణ పానపాత్రలు మొదలయిన వస్తువులేగాక గొప్పవాహనములు పలు రకముల గుఱ్ఱములు క్రీడాసరోవరములు పంజరములలో వైడూర్య మణులచేఁ గల్పింపబడిన కృత్రిమపక్షులు మొదలగునవి గొప్ప చుట్టు భవనములలో నొప్పుచుండ హానిని హనుమంతుడు చూచెను.

౨౨ నక్షత్రసమూహముచే శరత్కాలమున గగనము ప్రకాశించునటుల స్త్రీ తారలచే రావణునిగృహము ప్రకాశించు చుండెను.

౨౩ పిదప హనుమంతుడు పుష్పకవిమానమును చూచెను. ఆ విమానము గగనమునుండి జారిపడిన స్వర్గమా యనునట్లుండెను. మఱియు వర్షాకాలపు మేఘము వంటి యాకారము గలదియై సువర్ణరత్న భూష ణములచే నలంకృతమైనది గనుకనే భూమియందు నిరుపమానమై యొప్పుచుండెను. మఱియు మెఱుపుతీగవంటి దేహముగల స్త్రీలచే నావరింపఁ బడియున్నదియు, హంసలచే మోసికొని పోఁబడు బ్రహ్మ విమానమువలె నున్నదియు నగు నా పుష్పకవిమానమును హనుమంతుడు చూచెను.

---

సుందరకాండమున

3. నాచేఁ దీసికొనిరాబడి నా భవనములో నుంచబడిన నా స్త్రీ లందరిలోను, బట్టమహిషివిగా నీ వుండమని సీతతో రావణుడు పలికిన వచనమే ప్రమాణము. ఈ మొదలగు ప్రమాణ వచనము లనేకము లుండుటచే రావణునిచే నపహరింపఁబడి తీసికొని రాబడిన స్త్రీ లనేకు లుండినట్లు తెలియఁబడుచున్నది.

పురా బ్రహ్మణే విశ్వకర్మా దదా యం, ద్విధాయాఽథసోఽదా
త్కుబేరాయ తుష్టః యదిచ్ఛావశా దిష్టదేశాప్తి శీలం
తదేత ద్విమానం దదర్శాంజనేయః. ౨౪

మరుద్వేగన త్స్వర్గతుల్యం సురమ్యం
శరత్కాల చంద్రామలం పుష్పరమ్యమ్
ప్రకామ్యం మహేశాదిభి శ్చాతిచిత్రం
విమానం నిరీక్ష్యాంజనేయోఽతిహృష్టః. ౨౫

అర్ధయోజనవిస్తీర్ణ మేకయోజన మాయతం
రాక్షసేంద్రస్య భవనం విమానాభ్యంతరే స్థితమ్. ౨౬

*తత్రేంద్రవై భవం శ్రీదసంపదం శ్రియమప్యసౌ
సర్వదిక్పాలకానాంచ దదర్శ హరిపుంగవః. ౨౭

---

*అనేన "రావణస్య గృహే సర్వా నిత్య మేవానపాయినీ' త్యభిధానాత్ సర్వదిక్పాలకానా మైశ్వర్య మేకస్మిన్ రావణభవనే సర్వదా వర్తత ఇత్యవగమ్యతే. అత్రేంద్ర వైశ్రవణయోః ప్రత్యేకగ్రహణమితరదిక్పాలవిలక్షణైశ్వర్యయుక్తత్వద్యోతనార్థమితి వేద్యమ్. కించ రావణభవన స్యేతరభవన వైలక్షణ్యంచ సూచితం భవతి. రావణపుత్రాదిగృహేషు ప్రత్యేకదిక్పాలైశ్వర్యస్య స్థితావపి సర్వదిక్పాలకైశ్వర్యస్యాత్ర సద్భావా త్తద్వైలక్షణ్యం వేద్యం.

౧౪ ఏ విమానమును పూర్వము విశ్వకర్మ నిర్మించి బ్రహ్మదేవున కీయగా నతడు కుబేరుని తపమునకు మెచ్చి పిదప నతని కిచ్చెనో, మఱియు, నే విమానము సంకల్పమాత్రమున నభీష్టదేశమునకుఁ బోఁగలదో ఆ యీ విమానమును రావణుడు కుబేరుని జయించి యపహరించి తెచ్చుకొని యింటిలోఁ బెట్టుకొనెను. దానిని హనుమంతుడు చూచెను.

౧౫ మఱియు నీ విమానము వాయువేగముగఁ బోవునదియు, స్వర్గతుల్యముగ నున్నదియును, మిక్కిలి యందమైనదియుఁ బరమేశ్వరుడు మొదలగు లోకపాలకులచేఁగూడఁ గోరదగినదియును, మిక్కిలి చిత్రవిచిత్రముగ నున్నదియునై యున్నది. అట్టి విమానమును జూచి దాని యందమునకు హనుమంతు డాశ్చర్య సంతోషములు బొందెను.

ఆ విమాన మధ్యమున నర్ధయోజనము (రెండుక్రోసులు) వెడల్పునొక యోజనము నిడుపుగల రావణునిభవన ముండెను.

౨౧ *ఆ రావణభవనములో మహేంద్రుని స్వర్గరాజ్యలక్ష్మియు, కుబేరుని యైశ్వర్యము, మఱియు తదితర దిక్పాలకుల యైశ్వర్యములు కూడఁ దులదూగుచుండెను.

---

* రావణుని యైశ్వర్యము "నిత్యానపాయి" యను వచనము ననుసరించి సర్వదిక్పాలకులకు నైశ్వర్యము రావణభవనము నందే యెల్లప్పుడు నుండుచున్నట్లు తెలియఁబడుచున్నది. ఇచ్చట నింద్రకుబేరులు కూడ దిక్పాలకవర్గములోఁ జేరినవారైనను బ్రత్యేకముగా వారిని జెప్పుటచే నితర దిక్పాలకుల యైశ్వర్యముకంటె నీ యిరువురి యైశ్వర్యము విలక్షణ మైనదని తెలియుటకు వేఱుగఁ జెప్పఁబడినదని తెలియఁ దగును. ఇంద్రజిత్తు మొదలగు రావణ పుత్రుల గృహములలో నొక్కొక దిక్పాలకుని యైశ్వర్యమే యుండియుండును కాన రావణుని భవనమున సర్వ దిక్పాలకుల యైశ్వర్య ముండుట వలన నితరభవనములకంటె నీ రావణభవనము విలక్షణమైన దనికూడఁ దెలియఁబడు చున్నది.

చతుర్దంతై స్త్రిదంతైశ్చ ద్విరదై శ్శస్త్రపాణిభిః
సంరక్షిత మసంబాధం రావణస్య నికేతనమ్. ౨౮

రావణాపహృతా సీతా రాజకన్యాస్సమంతతః
సమావృతా విరాజంతే రావణస్య గృహాంతరే. ౨౯

సువర్ణకలశోపేతం కృత్రిమై రావృతం మృగైః
మధ్యందినార్కసదృశం రాక్షసేంద్రనికేతనమ్. ౩౦

తతః ప్రవిశ్య హనుమాన్ శాలాం నారీభి రావృతాం
రమణీవేష్టితం తత్ర రావణంచ దదర్శ సః ౩౦

లోకో వాత్మభువోఽయ మింద్రనగరీ వేయం పురీ స్యాన్నచే
త్సిద్ధిర్వాపి పరా భవే దితి మరుత్సూను ర్హృదా చింతయన్
తుష్టస్సన్ శనైశ్చర న్యువతిభి స్సంవేష్టితం రావణం
దృష్ట్వా తద్విషయాం క్రుధం పునరసౌ సోఢుంతు శక్తో బలాత్.
౩౨

పానాసంతిరభావిభోగసమయే వ్యావృత్తభూషాస్రజో
రేజుః కాశ్చన నిద్రితా దశముఖాశ్లిష్టా స్థితాః కాశ్చన
కాశ్చి (త్స్రస్తహిరణ్మయాత్మరశనా విస్రస్తకేశస్రజో
విచ్ఛిన్నస్రజపవ కాశ్చిదవసన్నారీగృహాభ్యంతరే. ౩౩

౨౮ రెండుదంతములు గల యేనుఁగులు, మూఁడు దంతములుగల యేనుఁగులు, నాలుగు దంతములుగల యేనుఁగులు, శస్త్రపాణులగు రాక్షసులును దూర దూరమున నిల్వఁబడి యుండి యా భవనమును గాపాడుచుండిరి.

౨౯ రావణునిచే నపహరింపబడి తీసికొనిరాబడిన రాజకన్యలు మొదలగు వారలు వాని యంతఃపురమునందు విలసిల్లుచుండిరి.

౩౦ మఱియు, నా రావణునిభవనము సువర్ణకలశములచేతను కృత్రిమ మృగములచేతను నావృతమై మధ్యాహ్నకాలపు సూర్యునివలెఁ బ్రకాశమానమై యొప్పుచుండెను.

౩౧ అట్టి భవనమున నున్న స్త్రీశాలను (స్త్రీలుండెడి శాలను) హనుమంతుడు ప్రవేశించి యచ్చట స్త్రీజనముచేఁ జుట్టుకొనఁబడియున్న రావణునిఁ జూచెను.

౩౨ ఇది సత్యలోకమా లేక యింద్రుడు నివసించు నమరావతియా లేక వైకుంఠమా యని హనుమంతుడు తన మనమునఁ దలపోయుచు సంతోషపడుచు మెల్లఁగా వెళ్ళి స్త్రీ జనముచేఁ జుట్టుకొనఁబడియున్న రావణుని జూచి యతనియందుఁ దన కుండిన కోపమును బలవంతముగ నాపుకొనెను.

౩౩ ఆ స్త్రీలలో కొందరు మద్యము ద్రావి నృత్యము మొదలైనవిచేసి రతిక్రీడలుచేసిన సమయమున దలక్రిందయిన భూషణములు మాలికలు గలవారై బడలి నిద్రించుచుండిరి. మఱికొందరు రావణునిచే నాలింగితలై నిద్రపోవుచుండిరి. కొందఱు మెడలనుండి జారిపోయిన యొడ్డాణములు గలవారలై మఱికొందరు విడిపోయిన పుష్పమాలికలు గలవారలై, యింక మఱికొందరు తెగిపోయినపూదండలు గలవారలై స్త్రీ శాలలో నుండిరి.

సూత్రే సంగ్రథితా మాలా యథా స్త్రీమాలికాచ సా
అన్యోన్యభుజసంశ్లిష్టా ప్రసుప్తా శుశుభే తదా. ౩౪

కాశ్చి ద్రాత్రించరేశేన స్వోత్సంగే తూపవేశనాత్
కాశ్చనాలింగనాదిభ్యో లాలితాః ప్రచకాశిరే. ౩౫

వీణా మాలింగ్య సుష్వాప కాచి త్కుక్షిస్థయా తయా
మడ్డుకేన ప్రసుప్తాఽన్యా సుప్తాఽఽలంబ్య విపంచికామ్
కాచి ద్ధృత్వా మృదంగంచ ప్రసుప్తాఽన్యాచ డిండిమం
పరిపీడ్య ప్రసుప్తాఽన్యా శిశు మేవోపగూహ్యచ
ప్రసుప్తాఽభూ న్నిశాకాలే రావణాంతఃపురే తదా. ౩౬-౩౭

విచిత్య తత్ర హనుమా నదృష్ట్వా జానకీం తతః
వినిర్గత్య గత స్తత్ర తత్ర సంచార్య మారుతిః
పానశాలా మగా త్తూర్ణ మన్వేష్టుం జనకాత్మజామ్. ౩౮-౩౯

ఆసవా స్తత్ర సందృష్టా నైకరూపా హనూమతా
మకరందైః కృతాః కేచి త్కృతాః ఫలరసైః పరే
మైరేయాని తథాన్యాని మాధ్వీకానిచ కానిచిత్
మార్ద్వీకాని తథాన్యాని తథై వేక్షురసైః కృతాః
ఏవంబహువిధా స్తత్ర పానశాలాస్థితాశ్చ తే. ౪౦-౪౧

౩౪ సూత్రమున (దారమునందు) గ్రుచ్చఁబడిన పుష్పమాలికవలెఁ బరస్పర భుజాలింగనముచేఁ బెనవేసికొని నిద్రించుచున్న స్త్రీ మాలికగూడ నటులఁ బ్రకాశించుచుండెను.

౩౫ రావణుఁడు తనకుఁ బ్రేమాస్పదలుగా నుండిన స్త్రీలను గొందఱికి తన తొడయందుఁ గూర్చుండఁ బెట్టుకొని లాలించుచుండెను. మఱి కొందఱిని నాలింగనాదులచే సంతోషపెట్టుచుండెను.

౩౬–౩౭½ ఒకతె వీణవాయించి దానిని జంకయందే యిడుకొని నిదురించుచుండెను. ఇంకొకతె చుద్దుకమను వాద్యమును వాయించి దానితోనే నిద్రించుచుండెను. మరియొకతె విపంచికను వాయించి దానితోనే నిదురించెను. ఇంకొకతె మద్దెల వాయించి బడలి దానిఁ జేతియందే యుంచుకొని బరుండెను. మఱియొకతె ఢక్కను బట్టుకొని నిద్రించుచుండెను. ఇంకొకతె తన చిన్నబిడ్డను దగ్గర పెట్టుకొని నిద్రించుచుండెను. ఇట్లు రావణాంతఃపురమున రాత్రికాలమున స్త్రీ లుండగా వారి నందఱిని హనుమంతుఁడు క్రమముగఁ జూచుచుండెను.

౩౮–౩౯ హనుమంతుఁ డచ్చట వెదకి వెదకి సీత కన్పడనందున నచటనుండి బయలుదేరి యచ్చటచ్చటఁ దిరుగుచు సీతాన్వేషణమునకై పానశాల కేగెను.

౪౦–౪౧½ ఆ పానశాలలో బహురకముల యాసవములను (మద్యములను) హనుమంతుఁడు చూచెను. ఆ యాసవములలోఁ బుష్పమకరందముచేఁ జేయబడినవియు, ఫలరసములచే సిద్ధము చేయఁబడినవియు, నారికేళోదకముచేఁ గల్పింపఁబడినవియు, తేనెతో జేయబడినవియు, ద్రాక్షతో దయారు కాబడినవియు, నిట్లు పానశాలలో బహువిధములయిన యాసవము లుండెను.

సౌవర్ణాని తు భాజనాని బహుళా న్యర్ధావశేషాణి వై
పీతాన్యేవచ సర్వశః కతిచ నాపీతాని సందృష్టవాన్
భక్ష్యాం శ్చాపి మరుత్సుతోఽపిచ ఫలస్రక్చందనాదీ న్యలం
తజ్జన్యామితగంధసేవనవశా త్సమ్మూర్ఛితోఽభూత్క్షణమ్
౪౨

తత్ర దృష్ట్వా విశేషేణ హనుమాన్కామరూపధృత్
సురాణా మసురాణాంచ గంధర్వాణాం తథాంగనాః
అదర్శనేన జానక్యా శ్చింతాం ప్రాప్యాపిధైర్యభాక్
భూయో విచేతు మారేభే పానశాలాస్థిత స్తదా ౪౩-౪౪

ఏవం విచిన్వ న్నాసమీరి స్తత్రతత్ర మహీసుతాం
క్రమా దంతఃపురస్త్రీణా మీశ్వరీం కనకప్రభాం
భవనం భూషయంతీంచ శ్రియా మండోదరీం శుభామ్
శయానాం తత్ర సంవీక్ష్య హర్ష సాగరమగ్నహృత్
రూపయౌవనమాత్రైకదర్శనేన ముదాఽన్వితః
అనాలోచ్య తదౌచిత్యం సీతేతి భ్రాంతిమా నభూత్.
౪౫-౪౬-౪౭

పుచ్ఛ మాస్ఫోటయామాస చుచుంబచ ననర్త సః
జగౌ ననంద హనుమా న్పతితోఽభూ న్మహీతలే
ఏవం స్వకీయప్రకృతిం దర్శయామాస మారుతిః. ౪౮-౪౯

౪౨ ఆ పానశాలలోఁ గొన్ని పాత్రలయందలి యాసవము (సారాయి) సగము త్రాగబడియు, మరికొన్ని పాత్రలలోని యాసవము పూర్ణముగ ద్రాగబడి యుండెను కొన్ని పాత్రలలోని దేమియుఁ ద్రాగబడక నిండియుండెను ఇట్టి పాత్రలను హనుమంతుఁడు చూచుటయే కాక నటటయు నచ్చటనున్న భక్ష్యభోజ్యాదులను ననేక విధములగు పుష్పమాలికలను సుగంధపు ద్రవ్యములను మొదలగువానినిఁ గూడఁ జూచెను కాని యచ్చటనున్న మద్యపదార్థములలోనుండి పుట్టిన యా మద్యగంధమును హనుమంతుఁ డాఘ్రాణించినందున క్షణకాలము మూర్ఛితుఁడై సట్లయ్యెను.

౪౩-౪౪ ఆ పానశాలలో హనుమంతుఁడు కామరూపియై యచ్చటనున్న దేవదానవ గంధర్వ స్త్రీలను జూచినను ప్రధానురాలయిన సీత కన్పడనందున విచారము నొంది తిరిగి కొంత ధైర్యమూని యా పానశాలలోనే తిరిగి వెదక నారంభించెను;

౪౫-౪౬-౪౭ ఇవ్విధముగా హనుమంతుఁ డచ్చటచ్చట సీతను వెదకుచుఁ గ్రమముగ బంగారువంటి పచ్చరంగుగలిగి తన దేహకాంతిచే నా భవనము నంతను బ్రకాశింపఁ జేయు మండోదరిని నామె యౌచిత్యమును విచారింపక యామె సౌందర్యమును బాహ్యమును మాత్రము చూచి సీత యని భ్రమించి సీత కన్పడెనని యానంద పడుచుండెను.

౪౮-౪౯ ఆ సంతోషముతోఁ దన తోఁకను దట్టుచు ముద్దుపెట్టుకొనుచు గంతులు వేయుచు సంతోషించుచుఁ బాడుచు స్తంభము లెక్కి క్రింద నేలమీదను బడుచు నివ్విధముగ వానరచేష్టలను జూపుచుండెను.

పశ్చాత్తా-పేయవిషయాం మతి ముత్సృజ్య మారుతిః
ప్రతిష్ఠిత స్స్వభావేనైతు మతి మన్యాం చకార సః. ౪౦

శ్రీరామేణ వియోగవత్యవనిజా స్వప్తుంచ భోక్తుంచ వా
పాతుం వా పరపూరుషాంతికతలే స్థాతుంచ వా నేచ్ఛతి
అస్యేయం త్వితి నిశ్చయం పునరసౌ లబ్ధ్వాగతో నిర్గతో
భూయోన్వేషణ మాచర న్నవనజోఽపత్పానశాలాంగతః ౪౧

అథాద్రిక్రీడయా శ్చాన్యే గీతే నాన్యాశ్చ కాశ్చన
రతిశ్రమేణ చ క్లాంతాః పానమత్తాశ్చ నిద్రితాః ౪౨

వృషో యథా గవాం మధ్యే స్త్రీణాం మధ్యే దశాననః
శుశుభే తత్పరివృతః కరేణుభి రివ ద్విపః ౪౩

పశ్యం స్తత్ర వివాససో దశముఖశ్లిష్టాశ్చ నారీ స్సదా
ధర్మాతిక్రమశంకితో విగలహృత్స్వామి రేవం పునః
చింతాం ప్రాప మమేద మద్య భవితా సద్ధర్మలోపాయ వై
పాపం మే భవితాఽచిరేణ నిరయో హ్యన్యాంగనావీక్షణాత్
౪౪

*అత్ర పానభూమౌ స్త్రీణాం రావణస్యచ దర్శనాభిధానా త్క్షణ మన్యత్రాన్విష్య విశేషేణ మార్గితుం పునః పానభూమిం గతవా నిత్యవగమ్యతే.

౫౦ పిదప హనుమంతుడు తన మనమునఁ గొంత వితర్కించుకొని మొదటి కపి స్వభావమును మార్చుకొని స్థిరప్రకృతి గలవాడై యిట్లు చింతించెను.

౫౧ సీత పతివ్రతకదా! అట్టి యామె తన భర్తయయిన శ్రీరామచంద్రమూర్తితో నెడబాటు నొంది యిట్లు సుఖముగ నిద్రించునా? ఆహారము తీసికొన నిశ్చయించునా? మంచి నీరయినను త్రావునా? మఱియు, నామె రామచంద్రమూర్తిఁ దప్పఁ బరపురుషు నైనను సమీపించునా? కాన నీమె సీతకాదు. ఇంకొకతె యని నిశ్చయించి యచటనుండి బయలుదేరి తిరిగి తిరిగి యా పానశాలను గూర్చియే వెళ్ళెను.

౫౨ ఆ పానశాలలోఁ బాచికలు మొదలగు వానితో నాటలాడి బడలి నిద్రించు వారలు కొందరును, సంగీతము పాడుటచేతను రతి శ్రమ చేంతను బడలి నిద్రించువారలు మఱికొందరును నచట నుండిరి.

౫౩ *ఆవుల మందలో నెద్దువలెను, ఆడయేనుఁగులలో మగయేనుఁగు వలెను స్త్రీ జనములలో రావణుడు ప్రకాశించుచుండెను.

౫౪ ఆ పానశాలలో నిద్రించుచున్న స్త్రీలలోఁ గొందరు పైటలు దొలగి చీరెలు దొలగి యున్నవారలును, మఱికొందరు విగతచేలలు నై యుండిరి. మఱికొందరు రావణునిచే నాలింగితలై యుండిరి. ఇట్టి స్త్రీలనెల్ల హనుమంతుడు చూచి తనకు ధర్మలోపము కలిగెనని సందేహపడి వికలమనస్కుడై యీ క్రింది విధముగ విచారింపఁ దొడగెను. నే నెంతటి ధర్మవిరుద్ధమైన పని చేసితిని? పర స్త్రీలను పరీక్షాపూర్వకముగఁ జూచుటచేఁ బాపము దుర్గతియు గలుగును గదా!

* స్త్రీలును రావణుడును హనుమంతునిచే జూడఁబడినట్లు నిచ్చటఁ జెప్పుటచే హనుమంతు డచ్చటచ్చటఁ దిరిగి వెదకి వెదకి విశేషించి వెదకుటకుఁ బానశాలకుఁ దిరిగి వచ్చినటులఁ దెలియనగును.

కింపునః పరభార్యాణాం నివస్త్రాణాం తు దర్శనాత్
అపసారితచేలానా మాయుః క్షీణం భవే దితి. ౫౫

పశ్చాత్తాపిను రభూ త్ప్రకృష్టమనసో బుద్ధిః పరా మారుతే
స్స్వాత్మార్థావగమాన్వితస్య నితరాం క ర్తవ్యనిర్ణాయికీ
సంవీక్ష్యాపి దశాననస్య పరమా నారీ ర్వివస్త్రాశ్చ మే
తాసాం దర్శనతోఽద్య కామవికృతి ర్నాల్పాపి జాతా హృది. ౫౬

*సర్వేంద్రియాణాం మనఏవ హేతుః ప్రవర్తనే త న్మమ సుస్థి
తంహి, స్త్రీష్వేవ దృష్ట్వా జనకాత్మజా స్యా దన్వేషణీయా
చ మయాఽంగనాసు. ౫౭

---

* తస్యాయ మాశయః. "నేక్షేతార్కం న నగ్నాం స్త్రీ"మితిసామాన్యవచన మనుసృత్య వివసనానాం నిద్రాపరవశానాం పరస్త్రీణా మవలోకనేన మహాపాపం సమభూ దితి ధర్మలోపసందేహస్య హనూమతః పశ్చా దుదితవిశేష విజ్ఞానేన బాధితత్వ మవగంతవ్యమ్. విశేషవిజ్ఞానంచ - అపసారిత చేలాంతఃపుర స్త్రీజనసందర్శనేనాపి నకాపి మే క్షతిః. యతో నహి మదీయం మన స్తద్దర్శనేన చలిత మభూత్. పాపకార్య ముత పుణ్యకార్యంవా సాధయిత్రు మనఏవ. నహి దర్శన మాత్రేణ సుకృతదుష్కృతే సంభవతః, సాక్షాద్దర్శనేవా మనః పాపాభిలాషి యదిభవే త్తదా పాపం భవేత్. తదేవ

౪౪ అందునను బయటలు దొంగినను జీరెలు దొలంగియు నిద్రించు పర స్త్రీలను జూచుటవలన నరకముమాట నటుండనిచ్చి యాయుఃక్షీణము గూడ గలుగునని చెప్పవదేమి? (అని విచారించెను)

౪౫ ఇట్లు విచారించిన పిదప సుమనస్కుఁడును, గొప్ప ధర్మ సూక్ష్మములను బాగుగఁ దెలిసినవాఁడు నగు హనుమంతునకుఁ గార్య నిశ్చాయక మగు మఱియొక బుద్ధి యుదయించెను. (అది యెట్టిదన) విగతచేల లగు రావణాంతఃపుర స్త్రీలను నేను బలిష్ఠాపూర్వకముగాఁ జూచినను గొంచెమైనను నాకుఁ గామవికారము గలుగలేదు. అందువలన నాకు దోషము లే దనుకొనెను.

౪౬ * మఱియు నిటులఁ దలంచెను. సర్వేంద్రియముల ప్రవృత్తికి మనమనస్సే కారణమై యున్నది. అట్టి మనస్సు నాకు స్థిరముగాఁ (కామాభిలాష లేనిదిగా) నున్నది. స్త్రీజాతిలోఁ జేరిన సీతను స్త్రీల గుంపులోనే వెదకవలయును. అచ్చటనే చూడవలసియున్నది.

* పైభావ మిట్లు గ్రహింపదగినది. "నగ్నురాలుగా నున్న (చీర తొలఁగి యున్న స్త్రీని, సూర్యునిఁ జూడగూడదు" అను సామాన్య శాస్త్రము ననుసరించి నిద్రాపరవశలై చీరలు దొలఁగియున్న రావణాంతః పుర స్త్రీలను జూచుట మహాపాపహేతు వయ్యెనని మొదట హనుమంతుఁడు పశ్చాత్తాపముకలవాఁడైనను, పిదప హనుమంతునకు గార్య నిశ్చాయకమైన విశేషబుద్ధి యుదయించుటచే మొదటి ధర్మలోప సంశయము పోగొట్టబడినదని తెలియదగును. (విశేషబుద్ధి యెట్టిదన) చీరెలు దొలఁగియున్న రాజాంతఃపుర స్త్రీజనమును నేను జూచినను నా మనస్సు వారిని జూచుటచేఁ జలింపలేదు గాన నా కేమియు హాని లేదనుకొనెను. మఱియు నిట్లు తలంచెను. పుణ్య కార్యమును గాని లేక పాపకార్యమును గాని సాధించునది మనస్సై యున్నది.

ప్రత్యక్షముగఁ జూచినను జూడకపోయినను మనస్సు పాపాభిలాషి యయ్యెనేని పాపము తప్పక సంభవించును. అటులనే

నోశక్యా ప్రియదా మృగీషు సుతరాం సంమార్గితుం మానవై
స్తస్మాన్మార్గిత మత్ప్రియ పుద్ధమనసా తస్మా న్న దోషో మమ
దృష్టా నాగవరాంగనా స్సురతయో దృష్టా స్సురాణాం తథా
సందృష్టాశ్చ నృపాంగనాశ్చ న మయా దృష్టా మహీంజాపునః.

౫౮

---

మనో యదాపుణ్యాభిలాషి తదాపుణ్యం భవేదితి శ్రూయతే. తథాహి "మనఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయో రితి." అత స్సర్వేంద్రియవ్యాపారప్రవర్తనే మనఏవ ప్రధానం భవతి, తన్మమేదం మనస్తు నహి కించి దప్యచల దతో మమ నకాపిక్షతిః. కించ నహిమయా కామపూర్వమ వేక్షితాః స్త్రియః,యద్యజ్జాతీయం. త త్తజ్జాతీయేష్వే వాన్వేష్టవ్యం,నత్వన్య జాతీయేషు. తతః కార్య మవశ్యక ర్తవ్యం కర్తవ్యమేవ. నతు తూష్ణీం భవితవ్యం. పరంతు నిష్కామనయా కర్తవ్యం. నహి తదా తదకార్యమపి పాపహేతు ర్భవే దితి తదీయాశయ ఇతి వేద్యమ్. అనేన కార్య మకార్యం వా కర్తవ్యావసరే కరణీయ మేవేతి, పరంతు నిష్కామనయా తత్కుర్యాదితి, నతు కర్మణ స్స్వరూపత్యాగ ఇత్యవగమ్యతే: ఏతదేవ పురా భగవతాఽర్జునా యోపదిష్టమపీతి సంభావనీయ మిత్యలమ్.

౪౫ స్త్రీని స్త్రీల గుంపులోనే వెదకవలయును గాని లేళ్ళ గుంపులో వెదకి లాభములేదు. కాన నేను సీతను వెదకుట తప్పుకాదు. ఇంక నేమన మనస్సునందు కామవికారముండిన దోషమగును. నేను బరిశుద్ధమనస్సుతో రావణాంతఃపుర స్త్రీజనమును వెదకితిని గాన నాకు దోషములేదు. ఇచ్చట నాగకన్యలు, దేవతాస్త్రీలు, రాజకన్యలు మొదలగువా రెందరో నాచే జూడఁబడిరి. కాని సీత మాత్రము నాచేఁ జూడఁబడక పోయెను గదా.

---

మనస్సు పుణ్యాభిలాషి యయ్యెనేని పుణ్యము సంభవించును. అటులనే శ్రుతమగుచున్నది. "మనస్సే మనుష్యుల బంధమోక్షములకుఁ గార్య కారణమైనదని" ఇందువలనఁ దెలియుచున దేమనఁగా సర్వేంద్రియముల వ్యాపారము జరుగుటకు మనస్సే ప్రధానమైనది. అట్టి మనస్సు నాకేమియుఁ గొంచెమైనను జలింపని కారణమున నాకుఁ గలిగెడి హాని యేమియు లేదు. నేను స్త్రీలను కామపూర్వకముగాఁ జూచి యుండనైతిని. ఏ వస్తువు ఏ జాతికిఁ జేరినచో, ఆ వస్తువు నా జాతిలోనే చూడవలయును గాని మఱియొక జాతిలోఁ జూడ నలవికాదు. అందువలన నవశ్యకర్తవ్యమైయున్న సీతాన్వేషణరూపమైన కార్యము చేయఁదగియున్నది. కాని యూరకయుండఁదగినది కాదు. కాని నిష్కామనచేఁ జేయవలయును. అట్లు చేసినచో నది కూడని పనియైనను బాపహేతువు కాకేరదు. అని హనుమంతుడు నిశ్చయించెను. (ఇదియే విశేష విజ్ఞానము). దీనిచే మనము తెలిసికొనవలసిన ధర్మ మేమనఁ జేయఁదగినది పనియైనను జేయఁదగని పనియైనను నవసరము కలిగినపుడు చేయఁదగినదియే యనియు, గాని నిష్కామనచే మాత్రము దానినిఁ జేయవలయుననియు, నంతియేకాని కర్మయొక్క స్వరూపత్యాగము మాత్రము పనికిరాదనియు (అనగాఁ జేయవలసియున్న పనిని విడువకూడదనియు) దెలియఁబడుచున్నది. కృష్ణభగవాను డర్జునుని కుపదేశించిన విషయముకూడ నిదియేయని యూహింపఁదగును. మఱియు హనుమంతుఁ డిటులఁ జింతించెను.

ఇతి సంచింతయం స్త్యక్త్వా పానభూమింతు మారుతిః
నిశాగృహం శ్చిత్రగృహా న్మార్గమాణో లతాగృహాన్
అపశ్య జ్జానకీం తత్ర చింతాం సంప్రాప్తవా న్పునః. ౫౯।

యస్మి న్విచిన్వతో నాద్య సీతా దృష్టిపథం గతా
శీలరక్షాపరా సీతా హతా స్యా ద్దుష్టకర్మణా
అహోస్వి దేతా స్సంవీక్ష్య విరూపాశ్చ భయంకరీః
రాక్షస్త్రీ ర్మహిజా పూర్వం వినష్టావా భవే త్స్వయమ్. ౬౦-౬౧।

అదృష్ట్వాఽత్ర సీతా మసంప్రాప్య సిద్ధిం, వృథా వానరై
ర్యాపయిత్వాచ కాలం, గతి ర్మే న యుక్తా కపీశాంతికం
వా, కపీశ స్సుతీక్ష్ణో బలీ హ్యుగ్రదండః ౬౨।

గచ్ఛేయం యది వానరాంతిక మహం పృచ్ఛేయు రేవంతు తే
కార్యం కింభవతా కృతం గతవతా బ్రూహీతి పృష్ట స్త్వహం
కిం వక్ష్యా మ్యవిరీక్షితాం జనకజాం శాఖామృగాణాం పునః
వ్యర్థం మే సమభూచ్ఛ్రమాయ మధునాధి జ్యాంముధాకారిణం ౬౩।

నో దృష్టా జనకాత్మజేతి కథితే నక్ష్యంతి తే వానరాః
వృద్ధో ఋక్షపతి శ్చ మాంప్రతి తదా కిం వా వదే దంగదః
కించాహం యది రాఘవం ప్రతి గతోఽదృష్ట్వా మహీజేత్యదో
దుర్వాక్యం త్వవిచార్య వచ్మ్యవశతాం గత్వా త్యజే త్సోఽ-
ప్యసూన్. ౬౪।

౫౯। అని మనమునందు హనుమంతుఁడు కొంత విచారపడి యా పానశాలను విడచి లతాగృహములను (తీఁగలచే నల్లబడిన గృహములను) చిత్రగృహములను నిశాగృహములను వెదకి వేసారి సీత కన్పడనందునఁ దిరిగి యివ్విధముగ విచారింపఁ దొడఁగెను.

౬౦ ౬౧। ఎన్నివిధముల సీతను నేను వెదకుచుండినను సీత కానరానందున తన శీలమును గాపాడుకొన దలంపుగల యామెను రావణు డేమైన జంపియుండునేమో, లేక వికార రూపముగల భయంకర రాక్షసులను జూచినంత మాత్రముననే గుండె బ్రద్దలై స్వయముగనే మృతిఁ బొందెనో తెలియకుండ నున్నది.

౬౨। ఇచ్చట సీతను సందర్శింపక కార్యసిద్ధిఁ బొందక సుగ్రీవుఁడు పెట్టిన గడువు కాలమును వానరులతో వ్యర్థముగ గడపి యిపుడు సుగ్రీవుని సమీపమునకు వెళ్ళుట మంచిపని కాదు.

౬౩। నేను వానరుల సమీపమునకుఁ బోయినచో, హనుమంతా! నీవు లంకకుఁ బోయిన పని యేమయినదో చెప్పుమని వానరు లడిగిన, సీతను దర్శింపని నేను వానరులతో నేమని జెప్పుదును? నేను పడిన శ్రమ యంతయు నిష్ఫలమైనది. సీ. సీ. నేను వ్యర్థుడను.

౬౪। సీతను నేను జూడలేదని చెప్పినయెడల వానరులు మృతినొందుట నిశ్చయము. (సుగ్రీవుఁడు పెట్టిన గడువు దాటిపోయి నందున కిష్కింధకు వెళ్ళినచో సుగ్రీవు డెటులనో తమకు మరణదండన విధించునని వానరులు స్వయముగనే మరణింతురని భావము) సీతను నేను జూడలేదని జెప్పినచో నన్ను గొప్పగాఁ బొగడి పంపించిన జాంబవంతుఁడును నంగదుఁడును నన్ను ఛీ యనరా! ఇదియునుంగాక సీత కన్పడలేదని రామునితో నేను జెప్పితినేని వెంటనే రామచంద్రమూర్తి ప్రాణములను విడుచుట నిక్కువము.

తస్మి న్పంచత్వ మాపన్నే న భవిష్యతి లక్ష్మణః
నిశమ్య భ్రాతరా నష్టౌ భగతోఽపి మరిష్యతి
తత స్తదనుసారీతు శత్రుఘ్నోఽపి మరిష్యతి
తత స్తదనుసారీతు శత్రుఘ్నోఽపి మృతో భవేత్
పుత్రా నేవంవిధా న్దృష్ట్వా నశ్యేయు ర్మాతరోఽపిచ
శ్రీరామలగ్నమనస స్తద్వియోగాసహాః ప్రజాః
క్రమా ద్వినాశ మేష్యంతి మన్మూలా త్సర్వనాశనం
భవే దపిచ సుగ్రీవో హ్యదృష్ట్వా రాఘవం క్షణం
జీవితుం నోత్సహేత్తైవ తస్మాత్సోఽపి మృతో భవేత
౬౫ ౬౬-౬౭-౬౮

భర్తృశోకవశా త్తారా రుమాచాపి మరిష్యతః
మాత్రా పిత్రా విహీనోఽర మంగదోఽపి త్యజే దసూన్
ప్రభువ్యసనతో నూనం వానరా స్సత్వరం మృతిం
ప్రాప్స్యంతి నాత్ర సందేహో గతే మయి*కులద్వయం
వినష్టం భవితా తస్మాన్నప్రజేయ మితః పురీమ్. ౬౯-౭౦-౭౧

---

* కులద్వయం వినష్టమితి – అనేన పూర్వోక్త కుల ద్వయనాశరూప స్సర్వో వ్యయ మనర్థ స్సీతానవేక్షణ వచన శ్రవణజన్యరామజీవిత సంశయమూలక ఏవే త్యుక్తం భవతి. నను శపథపూర్వక సీతాకృత భూగర్భప్రవేశానంతరం శాశ్వతికస్య సీతావియోగస్య నిర్విచారేణైవ రామచంద్రేణ భోక్ష్యమాణత్వేన "సీతా మయా న దృష్టేతి స్వ వచనశ్రవణ మాత్రేణ రాఘవోఽసూ న్హాస్యతీత్యాది హనుమదూహ పరంపరా సత్యదూరభూతేతిచే న్న. తస్య స్వబుద్ధి పూర్వక

౬౫-౬౬-౬౭-౬౮ రామచంద్రమూర్తి మరణించెనేని సోదరప్రేమ గల లక్ష్మణుడు వెంటనే మృతినొందును. ఇంతటితోఁ బోదు. రామలక్ష్మణులు మృతినొందిరని వినుటతోడనే భరతుడును తదనుసారియగు శత్రుఘ్నుడును మరణమొందుదురు. పుత్రుల మరణము వినుటతోడనే తల్లులు (కౌసల్యా సుమిత్రా కైకేయులు) మృతినొందెదరు. ఇంతియేగాక తమ ప్రభువగు రామునియందు నిండుమనముగల కోసల దేశపు ప్రజలు ప్రభువ్యసనతప్తులై వారలును మృతినొందుదురు. ఇవ్విధముగ నచ్చట సర్వనాశము కలుగుటయే గాక, రామచంద్రుడు తనకుఁ జేసిన మేలును మరువని సుగ్రీవుడు మిత్రవ్యసనతప్తుడై మృతినొందును.

౬౯-౭౦-౭౧ పిదపఁ దారయు రుమయు భర్తృమరణ దుఃఖితలై మరణించెదరు. తలిదండ్రుల మరణము విని యంగదుడు చచ్చును. తమ రాజు చచ్చెనను దుఃఖముచే వానరులు మృతినొందెదరు. నేను గిష్కింధకుఁ బోతినేని నివ్విధముగ నిక్ష్వాకుల కులనాశనము వానర వంశనాశమును * కులద్వయ నాశనముకూడ దప్పక కలుగుగాన నేను గిష్కింధకుఁ బోకుండుటయే మేలని తలంచెను.

---

* కులద్వయ నాశము — కులద్వయ నాశ రూపమయిన యీ యనర్థమంతయు సీత కన్పడలేదని హనుమంతుడు చెప్పిన వాక్యమును వినుటవలన గలిగిన శ్రీరామ జీవితసంశయముమీద నాధారపడినట్లు స్పష్టమగుచున్నది. ఇందుపై నొక యాశంక కలుగుచున్నది. (ఏమన) శపథపూర్వకముగా సీతాదేవి భూగర్భములోఁ బ్రవేశించిన పిదప గూడ శాశ్వతమైన సీతావియోగము నిర్విచారముగనే రామచంద్రమూర్తి సహింపఁ బోవునట్లు ముందు గన్పడుచుండ, సీతను నేను జూడలేదని హనుమంతుడు తాను చెప్పిన మాటను వినిన మాత్రముననే రాముడు ప్రాణములను విడువ గలడను మొదలగు హనుమంతుని యూహాపరంపర సత్యదూరమైనది యను నా శంకకు సమాధానమేమనగా, సీత భూగర్భప్రవేశము చేసిన విషయము రామ

సుగ్రీవస్య ముఖం నూనం కథం ద్రక్ష్యామ్యహం పునః
నచేదహం వ్రజామ్యద్య రాఘవా త్త్వాశయా చిరం
జీవేయు ర్భ్రాతరి సందేహా స్తతోఽయుక్తా గతిర్మమ. ౨౨౪

సాగరానూపదేశేఽహం చితిం కృత్వా హుతాశనం
ప్రవేక్ష్యామ్యథవా కుర్యాం వ్రతం వాఽంగాని మే పునః
అత్స్యంతి శ్వాపదా న్యాను నోచే ద్వార్ధిజలే త్వహం
నిపత్యాసూ న్వియోక్ష్యామి న గచ్ఛేయ మహం పురీమ్.
౨౩-౨౮౪

ఇతి సంచింత్య హానుమా న్సంపాతే ర్వ్యచనం తతః
సంస్మృత్య మరణే దోషా న్బహూ నాలోచ్య జీవతః
శుభప్రాప్తిం విచార్యాపి జీవితాశాం చకార సః ౨౫-౨౬

---

కృతత్వేన న తత్ర శోకావశాశో రాఘవస్యేతి వేద్యమ్.
నహి తథాలోకే బుద్ధిపూర్వక సన్యస్తవతో భార్యావియోగ
దుఃఖం దరీదృశ్యతే యథామృతభార్యకస్యే త్యనుభవస్సార్వ
జనీన ఏవేత్యలమ్.

౨౨ ఇదియునుంగాక పూర్వ మటులఁ బౌరుషవాక్యములు పలికిన నేను సుగ్రీవుని ముఖము నెటులఁ జూడఁగలను? నే నిప్పుడు వెళ్ళక పోయినచోఁ గొంతకాలము రామలక్ష్మణు లింక నేను వత్తునను నాశతో జీవించియుందురు. కాన నేను వెళ్ళకపోవుటయే మంచిదని నిశ్చయించుకొనెను.

౨౩-౨౪ పిదప హనుమంతుడు చేయఁదగిన కార్యమేమని యాలోచించి యీ క్రిందివిధముగ నిశ్చయించెను సముద్ర సమీపప్రదేశమున నొక చితిజేసి యగ్నిప్రవేశమునైనను జేసెదను. లేక ప్రాయోపవేశ వ్రతమునైనను బూనెదను (ప్రాయోపవేశ మన దర్భలయందుఁ గూర్చుండి నిరాహారదీక్షతో శరీరమును గృశింపఁజేసికొని మృతి నొందుట) అప్పుడు నా శరీరమును ఘాతుకమృగములు భక్షింప గలవు. లేక సముద్రజలములోఁ బడియైనను ప్రాణము విడిచెదను. కాని కిష్కింధకుమాత్రము పోవునదిలేదు.

౨౫-౨౬ ఇట్లు చింతించి పిదప హనుమంతుడు లంకలో సీత యుండెనని చెప్పిన సంపాతియొక్క వచనము స్మృతికి రాగా "బ్రతికియుండిన శుభములఁ బడయవచ్చు" నను వాక్యము ననుసరించియు, మృతి బొందిన దోష బాహుళ్యమును విచారించియుఁ బ్రాణములు విడువ రాదని నిశ్చయించి తిరిగి జీవితాశగలవా డయ్యెను.

---

చంద్రుని బుద్ధి పూర్వకమైనది గాన దాని విషయమై రాముడు శోకింప నవకాశ ముండదు. లోకములో భార్య మృతిపొందిన వాని కుండెడి దుఃఖము సన్యసించి బుద్ధిపూర్వకముగా దారను (భార్యను) విడిచిన వానికి నుండుట లేదనియెడి యనుభవము సార్వజనీనమే యని తెలియఁ దగును.

యావద్గత్వామి వైదేహీం విచినోమి పురీంపునః
సామదానే న యుక్తేఽత్ర భేదోదండో్ఽత్రయుజ్యతే
పరస్పరం రావణస్య రాక్షసానా మహం రహః
భేదోపాయం కరిష్యామీ త్యాలోచ్య మనసి స్థితః ౨౨-౨౮

ఆశ్చర్యరామాయణే సుందరకాండే
తృతీయస్సర్గస్సమాప్తః

---

## చతుర్థస్సర్గః

తతో మరుత్సుతః కర్మ కుర్వ న్కౌతూహాలం మహత్
రావణాంతఃపురే దీపా న్వాయురూపి వ్యలోపయత్. ౧

కించ తత్ర స్థితా న్సర్వా న్దశాస్యప్రభృతీం స్తదా
అపసారితచేలాంస్తు చకార మరుతస్సుతః. ౨

తత్ర స్థితాః స్త్రియః కాశ్చి త్తదా వాయువశా త్పునః
అపసారితచేలాశ్చ నగ్నాః కాశ్చన సంస్థితాః. 3

ఏవం కౌతూహాలం కర్మ కృత్వా మారుతనందనః
భేదోపాయం విచిన్వానో రక్షసాంతు పరస్పరమ్.
మయబంధోర్గయ స్త్యాగా ద్గృహం స్వర్ణమయం తతః ౪

బ్రిహ్మదత్తవర శ్శ్రీమాన్గయో నామ మహాబలః
గృహే వినిద్రితో రాత్రౌ స్థితోఽజానంశ్చ కించన. ౫

౬౭-౭౫ హనుమంతుడు పిమ్మట నిశ్చయించెను. సీతను జూచుదనుక నిచ్చటనే యుండి పుర మంతటను దిరిగి వెదకెను. రాక్షసుల విషయమై సామదానము లుపయోగపడవు. ఇక భేదోపాయము దండోపాయము నుపయోగించి గూడ జూడవలయు. మొదట రాక్షసులలో రాక్షసులకు భేదమును గల్పింపవలయును. పిదప సమ యానుసారము రాక్షసులకు భేదమును గల్పింపవలయును. పిదప సమ యానుసారముగ రాక్షసులను దండింపవలయు నని యాలోచించు కొనెను.

ఆశ్చర్య రామాయణమున సుందరకాండమున
మూడవసర్గము ముగిసెను.

---

## నాల్గవ సర్గము

౧ పిమ్మట హనుమంతుడు కుతూహలకరమగు పని చేయదలఁచి వాయు రూపమును ధరించి (గాలి వీచి) రావణుని యంతఃపురములోని దీపముల నన్నింటి నార్పివేసెను.

౨ ఇదియునుం గాక యచట నున్న రావణుడు మొదలగు వారలను వివస్త్రులనుగా (తొలఁగిన కట్టుబట్టలు కలవారినిగా) జేసెను.

౩ అచ్చట నున్న స్త్రీలలోఁ గొందరు గాలిచే నెగురగొట్టబడి తొలఁగిన కట్టుచీరెలు గలవారలుగా నుండిరి. మఱికొందరు నగ్న లుగా (బొత్తుగా శరీరమునందు చీరె లేనివార లయి) నుండిరి.

౪౫ ఇవ్విధముగ హనుమంతుడు కుతూహలకర్మను (విలాసార్థమైన పనిని) జేసి పిదప రాక్షసులలో రాక్షసులకు భేదమును గల్పింప నెంచి మయునకు బంధువగు గయుని గృహమునుగూర్చి వెళ్ళెను.

౫౬ ఆ గయుడు పూర్వము బ్రహ్మవరమును బొందియుండుటచే గొప్ప బలవంతుడై యుండెను. అట్టి గయుడు తనయింటికి హనుమంతుడు వచ్చిన సంగతి నెరుగక లోపల నిద్రించుచుండెను.

దశాస్యమూలతో మృత్యుర్భవితేతి విధే ర్వచ.
పురాఽఽత్మనా శ్రుతం స్మృత్వా సామీరి స్తద్గృహం గతః
గయస్య నిద్రిత స్యాథ స్వమోదాయో త్తరీయకం
దశాననాంతికం గత్వా తత్పర్యంకే హిరణ్మయే
వినిక్షిప్యాగ్రజ తోఽపి సీతా మన్వేషితుం పునః ౬-౭

తతో దశాననశ్చాపి బుద్ధ్వా స్వస్యతు మంచకే
గయో త్తరీయం సంవీక్ష్య సంప్రాప్య క్రుధ మప్యలం
మండోదరీం గయస్పృష్టాం మత్వా తాం హంతు మాద్యతః
౮-౯

అయథార్థవిదం శూర మసిపాణిం దశాననం
న్యవారయం స్తదా నార్యో తమూచు శ్చైవ మంగనాః
తస్యాం దోషలవో నాస్తి స్త్రీవధా ద్విర మాధునా
ఏవం తం సాంత్వయిత్వా తాం రరక్షు శ్చాంగనాః పునః
౧౦-౧౧

చంద్రహాస ముపాదయ తతో గయగృహం గతః
అవధీ న్నిద్రితం వీర మసినా తం దశాననః
ఏవం గయం నిహత్యాశు సోప్యగా త్స్వనికేతనమ్. ౧.౨౪

తత్ర ద్రాక్షసముఖ్యవేశ్మసు పురాఽగ్రశ్రేష్ఠేషు వాతాత్మజో
భూజాతాం తు విచిత్య నిష్ఫల సముద్యోగోపి ధైర్యా చ్చరన్
దుత్తారేషు తు కల్పభూరుహ మివ ప్రోల్లాసి రాత్రించరా
గారాభ్యంతర సద్విభీషణగృహం సందృష్టవా న్స్వ క్రమాత్.
౧౩౪

౬-౭ రావణునివలన గయునకు మరణము గలుగునని పూర్వమొకప్పుడు బ్రహ్మ చెప్పిన సంగతిని హనుమంతుడు విని యున్నవాడగుటచే నప్పుడా సంగతి జ్ఞప్తికి రాగా హనుమంతు డెట్లు గయుని గృహమున కేగి యింటిలో నిద్రించుచున్న గయుని పైయుత్తరీయమును దీసికొని వచ్చి రావణుని పక్కమీద నడవేసి తాను సీతాన్వేషణమునకై బయలుదేరి వెళ్ళిపోయెను.

౮-౯ పిమ్మట రావణుడును మేల్కొని తన శయ్యమీఁద నున్న గయుని యుత్తరీయమును జూచి మిక్కిలి యాగ్రహము నొంది గయునకును మండోదరికిని సంబంధమేదియో యుండుటను బట్టి యా యుత్తరీయ మీపక్కమీఁద నున్నదని తలఁచి మండోదరిని జంప నుంకించెను.

౧౦-౧౧ యనార్థము తెలియని రావణుడు వెంటనే కత్తిని చేతఁ బట్టుకొని మండోదరిపైకి వచ్చుచుండఁగా నా రావణాసురుని నచ్చట నున్న స్త్రీలు నివారించుచు నిట్లుఁ బలికిరి, నాథా! మండోదరి యందు దోషము లేశమైనను లేదు. నిష్కారణముగా నీవు స్త్రీహత్య నుండి విరమింపుము. ఇట్లు చెప్పి రావణుని శాంతపరచి మండోదరిని వాని బారినుండి తప్పించి రక్షించిరి.

౧౨౪ పిదప రావణుఁడు తన కోపము పట్టజాలక చంద్రహాస మను కత్తిని దీసికొని బయలుదేరి గయుని గృహమున కేగి యింటిలో నిద్రించుచున్న గయుని దన చంద్రహాసముచేఁ దుత్తునియలుగా నరికివేసెను. ఇవ్విధముగ గయుని జంపి రావణుడు వెంటనే తన గృహమున కేగెను

౧౩౪ హనుమంతుడును పూర్వము తాను జూడని యా యా రాక్షస గృహములలో సీతను వెదకి వేసారి నిష్ఫల ప్రయత్నము గలవాడైనను ధైర్యము నవలంబించి తిరుగుచు నుద్యానములలో గల్పవృక్షమునుజూచినట్లు రాక్షస గృహములలోఁ బరమభాగవతోత్తముడగు విభీషణుని గృహమును జూచెను.

యద్వేశ్మాఖిల మప్యశోభత లసచ్ఛ్రీరామనామాంకితం
యస్యాగ్రే తు విరాజతేచ తులసీబృందావనం స్థాపితమ్,
యద్వేశ్మాభిముఖం సువర్ణఖచితం రామాలయం శోభతే,
దృష్ట్వా తద్భవనం సువిస్మితమనా స్వాంతే చింతయ న్మానసే. ౧౨॥

శ్రీరామాలయ మత్ర తిష్ఠతి కథం రక్షోగృహాభ్యంతరే.
స్వప్నే వాఽయమహో న చేన్మమపునశ్చిత్త భ్రమో వాథ వేత్,
యద్వా రాత్రిచరేషు సజ్జనవరాః కేచి త్స్థితా వాత్ర కిం;
కస్యై తద్భవనం భవే త్కథ మయం దృష్టో భవే న్మే గృహే. ౧౩॥

ఇత్యేవం పవనాత్మజేతు బహుధా సంచింతయ త్యాత్మని,
స్వప్నే కంచన రామదూత మనఘం సంప్రేక్ష్య చోత్థాయ సః
గేహాభ్యంతరత స్స మేత్య చ బహిశ్శ్రీరామనామోచ్చర
న్నాగత్యాభిముఖే స్థితంతు మరుతస్సూనుం దదర్శ క్రమాత్. ౧౪॥

తతో నమస్కృత్య విభీషణ స్తం, ద్విజాకృతిం మారుతి మేవ మాహ, శ్రీరామభక్తేషు భవాన్యథైక స్సందృశ్యతే దర్శనమాత్రత స్తే ౧౫॥

భవద్దర్శన మారభ్య ప్రీతి ర్మే జాయతే హృది,
దీనోపరిదయాయుక్తో యథా త్వం లక్ష్యసే మయా. ౧౬॥

అహో త్వం మందభాగ్యం మా ముద్ధర్తుం కిమిహాగతః,
ఇత్యుదీరిత మాకర్ణ్య హనుమా నేవ మాహ తమ్. ౧౭॥

౧౪ ఎవని గృహము శ్రీరామనామముచే నలంకృతమయి యుండెనో, ఏ మహాత్ముని గృహమునకు ముందు తులసీ బృందావనము స్థాపింపబడియుండెనో, ఎవ్వాని గృహమున కెదురుగ బంగారపు రామమందిరము విలసిల్లుచుండెనో, అట్టి విభీషణుని దివ్యభవనమును హనుమంతుడు చూచి యాశ్చర్యపడి మనమునం దిటుల నాలోచించెను.

౧౫ రాక్షస గృహముల మధ్య రామమందిర మెట్లుండును? ఇది స్వప్నమా? లేక చిత్తవిభ్రమమా? లేక రాక్షసులలోఁ గూడ గొందరు సజ్జను లుందురా? ఈ భవన మెవనిదై యుండును? ఈ గృహ యజమాని నా కెట్లు కన్పడును?

౧౬ ఇవ్విధముగ హనుమంతుడు తన మనమునందుఁ బరిపరి విధముల నాలోచించుచుండ నా సమయముననే విభీషణుడు స్వప్నములో రామభక్తుడు తన గృహమునకు వచ్చినట్లు కల గనుటచే గృహములో నుండి బయటికి రామనామము చేసికొనుచు వచ్చి యభిముఖముగా గన్పడుచున్న హనుమంతునిఁ గ్రిమముగఁ జూచెను.

౧౭ పిమ్మట విభీషణుడు బ్రాహ్మణ వేషముతో నున్న యా హనుమంతుని జూచి నమస్కరించి యివ్విధముగఁ బలికెను. ఓ మహాత్మా! నీవు రామభక్తుడవుగా నాకుఁ గన్పడుచుంటివి.

౧౮ నిన్ను దర్శించినప్పటినుండి నామనమునం దొక విధమయిన ప్రీతి కలుగుచున్నది. నీవు దీనులయందు దయగలవాడవుగా నాకుఁ గన్పించుచుంటివి.

౧౯ ఓహో! దురదృష్టవంతుడ నగు నన్నుద్ధరించుటకే నీవు వచ్చినవాడవని తలచెదను. ఇట్లు హనుమంతునితో విభీషణుడు పలుకగా హనుమంతుడు పిదప విభీషణునితో నిటులఁ బలికెను.

ప్రాహ రామకథాం తస్మై పశ్చా దాత్మకథా మపి,
తదా కథయత శ్చాపి శృణ్వతశ్చ ద్వయోరపి,
ఏకవార మభూత్తాంచ శరీరే పుంకాంచితే. ౨౦-౨౧

శ్రీరామచంద్ర చరిత్రశ్రవణేన విభీషణః,
ఆనందవారిధౌ మగ్నః ప్రాహైనం మారుతిం ప్రతి. ౨౨

జాత్యాఽహం రాక్షసోఽభూవం న స్వభావేన మారుతే,
రావణానుజతా దోష స్త్వేక ఏవ మయి స్థితః. ౨౩

దంతపంక్తి ద్వయాంతస్థ రసనా స్థితి వన్మమ,
పరిస్థితి ర్వర్తతేఽత్ర రక్షోమధ్యస్థితస్య హా. ౨౪

కృచ్ఛ్రాత్ కాలం నయామ్యత్ర ప్రమాణం తే పదద్వయమ్
ఇత్యుక్త్వా తత్పద ద్వంద్వం పస్పర్శచ విభీషణః. ౨౫

హే తాత మాం దీన మనాథభూతం, విజ్ఞాయ రామో రఘు
వంశనాథః, కృపావిధాతా భవితా నవా మే, బ్రూహి
త్వ మార్యస్య విదంస్తు తత్త్వమ్. ౨౬

శరీరం మే తామసంచ రహితం సాధనై ర్ధ్రువం
నిశ్చలా ప్రీతి రప్యస్తి నహి తత్పదకంజయోః
తతస్సందేహ మాప్నోమి తథాప్యాశాపి జాయతే
యత స్త్వద్భక్త సంబంధో మమ నిర్హేతుకం త్వభూత్. ౨౭-౨౮

౨౦-౨౧ హనుమంతుడు మొదట శ్రీరామచంద్రుని వృత్తాంత మంతయు విభీషణునకుఁ జెప్పి పిదపఁ దన వృత్తాంతమునుగూడఁ జెప్పెను. అవ్విధముగఁ జెప్పుచున్న హనుమంతునకును వినుచున్న విభీషణునకును నిర్వురకుగూడ నొకేపర్యాయము శరీరములు గగుర్పాటు చెందెను.

౨౨ శ్రీరామచంద్రుని చరిత్రను వినుటచే విభీషణు డానందసముద్రములో మునిగి తేలుచు హనుమంతునితో నిటులఁ బలికెను.

౨౩ ఓ హనుమంతా! నేను జాతిచే రాక్షసుడనే కాని స్వభావముచే రాక్షసుడను గాను.

౨౪ ఓ యాంజనేయా! రెండుపలువరుసల మధ్య నాలుక యున్నటుల నే నీరాక్షసులమధ్య నుంటిని. నా పరిస్థితి యిచ్చట బహుక్లిష్టముగా నున్నది.

౨౫ ఇచ్చట నతికష్టముగఁ గాలము గడపుచుంటిని. ఇందుకు నీ పాదారవిందయుగళమే ప్రమాణ మని చెప్పుచు విభీషణుడు హనుమంతుని పాదములను బట్టుకొనెను.

౨౬ పిమ్మట హనుమంతునితో విభీషణు డిటులఁ బలికెను. ఓ వాయునందనా! రఘువంశమున కలంకార మగు రామచంద్రమూర్తి, దీనుడను, దిక్కులేనివాడ నగు నా యందు దయను జూపునా? రామతత్త్వము నీకు బాగుగ దెలియును గాన యథార్థమును నాకుఁ జెప్పుము.

౨౭-౨౮ ఓయాంజనేయా! నా దేహమా తామసదేహము. సాధనరహితమైనది. శ్రీరామపాదారవిందములయందు నిశ్చలమయిన ప్రీతియా నాకు లేకపోయెను. అందువలన నన్ను శ్రీరామచంద్రమూర్తి యనుగ్రహించునా? అనుగ్రహింపడా యని సందేహించు చుంటిని. కాని నాకొక యాశకూడ గలుగుచున్నది. ఎందువలన ననగా శ్రీరామభక్తుడ నయిన నీ సాంగత్యము నాకు నిర్హేతుకముగా (శ్రీరామానుగ్రహము లేకుండగ) నెట్లు గలుగును? అందువలన గొంచె మాశకూడ గలదు.

రాఘవో నిక్షిపే న్న్యూనం మయి పూర్ణదయాం యది
నీత్వామాం రాఘవాయ త్వం ప్రదర్శయ నమోఽస్తు తే. ౨౯

తచ్ఛ్రుత్వాఽఽహ సమీరసూను రపి తం త్వేవం శృణుత్వం సఖే
తత్ప్రీతిం కిము వచ్మి సేవకజనే సోఽతిప్రియ స్సర్వదా
త్వంత్వాం తామస మీరయ స్వాహమహో నోఽహం కులీనః కిము
జాత్యాఽహం ప్లవగశ్చలశ్చ నితరాం హీనోఽభవం సర్వధా. 30

కించ మత్కపినామాపి జనో యస్సంస్మరిష్యతి
కుత్రాపి భోజనం నాపి తద్దినే తస్య సంభవేత్. 3౧

ఏతాదృక్షచభూతేపి మయి శాఖామృగే పునః
కృపాళు ర్వర్తతే రామః కిం పున స్త్వయి సజ్జనే. 3౨

ఇత్యుక్త్వా రామసుగుణస్మరణా న్మారుతిః పునః
ఆనందబాష్పయుక్తాక్షో బభూవ పులకాంచితః. 33

పునః ప్రోవాచ సామీరి ర్విభీషణ మిదం వచః
ఏతాదృశదయాసింధుం పరిపూర్ణంచ సద్గుణైః
నాశ్రయే ద్యదియో మూఢో భవితా దుఃఖభాగ్ధ్రువమ్. 3౪

తతః ప్రాహ మరుత్సూను మేవం సచ విభీషణః
జనకస్య గృహే పుత్రీ యథా సీతాత్ర సంస్థితా
తచ్ఛ్రుత్వా ప్రాహ సామీరి ర్విభీషణ మిదం వచః. 3౫-3౬

౨౯ శ్రీరామచంద్రమూర్తి నాయందు బూర్ణదయ గనపరచెడి పక్షమున నన్నుఁ దీసికొనివెళ్ళి శ్రీరామచంద్రునకుఁ జూపింపుము. నీకు నమస్కారమని విభీషణుడు పలికెను

౩౦ ఆ విభీషణుని వచనములనువిని హనుమంతుడు తిరిగి విభీషణునితో నిట్టుల బలికెను. ఓ మిత్రమా శ్రీరామచంద్రమూర్తికి ఆశ్రితుల మీదనుండెడి ప్రేమనుగూర్చి నేనేమి వర్ణించగలను? ఆ ప్రేమ నిరుపమానమైనది. సేవకులయందు సర్వదా మిక్కిలి ప్రేమగలవాడు. నిన్నుగూర్చి నీవు తామసునిగా జెప్పుచున్నావు కాని నేనేమి గొప్పవాడను? జాతిచే నేను క్రోతిని. చపలస్వభావము గలవాడను. సర్వవిధముల హీనుఁడను.

౩౧ ఇదియునుంగాక ప్రొద్దున లేచి కోతిపేరు తలచినవారికి భోజనము కూడ నా దినమున దొరకదని చెప్పుదురే. అట్టి నీచజాతికిఁ జెందినవాడను నేనై యుంటిని.

౩౨ ఇట్టి శాఖామృగమునైనను (కోతినైనను) రామచంద్రమూర్తి నాయందు కృపాళుడుగా నుండునుగదా? సజ్జనుడనగు నీ విషయమున రామచంద్రమూర్తి కృపాళుడుగా నుండునని చెప్పున దేమి?

౩౩ ఇట్లు హనుమంతుడు విభీషణునితోఁ జెప్పి రామచంద్రమూర్తి గుణగణమును స్మరించుటచే నానంద బాష్పములతో గూడిన నేత్రములు గలవాడై గగుర్పాటు చెందిన శరీరము గలవాడయ్యెను.

౩౪ తిరిగి హనుమంతుడు విభీషణునితో నిటుల బలికెను. ఇట్టి దయాసముద్రుడును సద్గుణపరిపూర్ణుడు నగు శ్రీరామచంద్రమూర్తిని భూమిలో నెవ డాశ్రయింపకుండ నుండునో యతడు నిశ్చయముగ దుఃఖముల పాలగును.

౩౫-౩౬ పిదప హనుమంతునితో విభీషణు డిటులఁ బలికెను. పితృగృహములో (పుట్టినింట) కన్య యుండినటుల సీతయు నిచట నటులున్నది - అని చెప్పగా విని హనుమంతుడు విభీషణునితో నిటుల, బలికెను.

సఖేఽద్య మాతృభూతాయా స్సీతాయా దర్శనం త్వహం
కర్తు మిచ్ఛామి సా సీతా వర్తతే కుత్ర మే వద. ౩౭

ఇతి తే నామయుక్త స్స న్మారుతిం ప్రాహ సోఽస్యథ
అశోకవనికామధ్యే సంస్థితా జనకాత్మజా
ఇత్యుక్తో హనుమాం స్తస్మై నత్వాఽశోకవనం ప్రతి
వినిర్గత్య క్షణేనైవ జగా మాశోకవాటికామ్. ౩౮-౩౯

ఆశ్చర్యరామాయణే సుందరకాండే
చతుర్థ స్సర్గ స్సమాప్తః.

---

## పంచమ స్సర్గః

పశ్చాన్నందనసన్నిభాం చ తరుభి స్సంతానముఖ్యై ర్యుతామ్
చిత్రావాంతరకాననాం ఫలభరానమ్రా మ్రసాలాన్వితామ్
స్వర్ణానోకహశోభితాం బహువిధై స్సంకూజితాం పక్షిభి
ర్వీక్ష్యాశోకవనీం తదా పవనజ స్సోఽచింతయ న్మానసే. ౧

*యేషాం పల్లవ మంశుకాని కుసుమం ముక్తాఃఫలం విద్రుమా
వైడూర్యం దలమంకురో మరకతం హైమాశ్చ శాఖాశ్శతమ్
ఏతే కే జగతీరుహా వనజుషా స్త్వజ్ఞాతపూర్వా మయా
ప్రాయ స్సార మమీ దివో విటపినః కింత్వై ర్తమాఽన్యోభరః. ౨

---

*అన్యదీయ మిమం శ్లోకం విహాయ గ్రంథా ద్యేతత్సర్గ పరిసమాప్తి పర్యంతం సర్వేపి కవికృతా ఏవ శ్లోకా ఇతి వేద్యమ్.

౩౪ మిత్రమా! [1]మాతృభూతురాలగు సీతను సందర్శించుటకు నేను కుతూహల పడుచున్నాను. కావున సీత యెచ్చట నున్నదో నాకుఁ జెప్పవలయు ననియెను.

౩౫-౩౬ ఇట్లు హనుమంతు డడుగగా విభీషణుడు వాయునందనునితో నిటులఁ బలికెను. హనుమంతా! సీత యశోకవన మధ్యభాగమున నుండెను. నీవు సందర్శింపు మన హనుమంతుడు విభీషణునకు నమస్కరించి యశోకవనమునుగూర్చి బయలుదేరి క్షణములో నా యశోక వనమున కేగెను.

ఆశ్చర్య రామాయణమున సుందర కాండమున

నాల్గవ సర్గము సమాప్తము

---

## అయిదవ సర్గము

౧ పిమ్మట నందనవనములో సమానమైనదియు కల్పవృక్షము మొదలగు దేవతావృక్షములతోఁ గూడినదియును, మధ్య మధ్య విచిత్రము లయిన యుపవనములు గలదియును, ఫలములచే వంగిన మామిడి చెట్లతోఁ గూడినదియును, సువర్ణ వృక్షములచే శోభిల్లుచున్నదియును పలువిధము లయిన పక్షులు గూయుచున్నదియు నగు నశోక వనమును హనుమంతుడు చూచి తన మనస్సునం దిటులఁ జింతించెను.

౨ ఓహో! యీ వృక్షము లేవై యుండును? ఈ వృక్షముల చిగుళ్ళు అంశుకములు, ఫలములు పగడములు. ఆకులు వైడూర్యమణులు. కొమ్మలా బంగారువవి. ఈ వృక్షము లేవై యుండును? వనములలో నెల్లపుడు సంచరించు నాకుగూడ నీ వృక్షము లేవియో తెలియబడకుండ నుండినవి. తరుచుగ నిట్టి వృక్షములు స్వర్గములో నుండును. ఈ వృక్షము లేవియైన నేమి? నాకు వేరుగ కార్యభారముండెను. వీనితోఁ బ్రయోజన మేమియని తుదకు హనుమంతుడు తలంచెను.

---

1 ఈ యితిర శ్లోక మొక్కటి దప్ప గ్రంథాదిగ నీసర్గసమాప్తి పర్యంత ముగల శ్లోకము లన్నియు కవికృతము లని తెలియదగును.

తన్మధ్యే స దదర్శ శోభితతమం ప్రాసాద మత్యున్నతం
చైత్యాభిఖ్య మనుత్తమం మణిమయ స్తంభై స్సహస్రై ర్యుతమ్
కైలాసాచలభాసమాన మమలం సౌవర్ణ వేద్యన్వితం
నానాఽమూల్యమణిప్రవాళవిలసత్సోపానమాలావృతమ్. ౩

ఏవం తద్వనసంపదం పవనజః పశ్య న్ముదం విస్మయం
సంప్రాప్యాత్మని తత్రతత్ర విచర న్సీతాం విచిన్వం శ్చ సః
ఏకాశోకమహీరుహస్య విమలే మూలే స్థితా మైక్షత
ప్రాయో భోజనపానవర్జనవశా దత్యంతకార్శ్యాన్వితామ్. ౪

రాకాచంద్రసమాననాం వితిమిరా స్సర్వా దిశ స్స్వశ్రియా
కుర్వంతీం రతిసన్నిభాం చ మలినాం ధూమేన వాగ్నేశ్శిఖామ్
విద్ధాం కీర్తి మివాపవాదవశత స్సంస్కారహీనాం యథా
వాచం తాంజనకాత్మజే త్యవిశయం వాతాత్మజోఽమన్యత ౫

వైదేహ్యంగగతాని వై రఘుపతి ర్యద్భూషణా న్యుక్తవాం
స్తాన్యేవాద్య మరుత్సుతోఽత్ర మహిజాదేహేతు సందృష్టవాన్
యద్రూపం వసనం చ యచ్చ కథితం రామేణ యల్లక్షణమ్
తత్తత్సర్వ మపి ధ్రువం పవనజో దృష్ట్వే త్యథాఽమన్యత. ౬

రామోఽబ్ధ్యంతమహీం మహీజనికృతేలోకా న్సమస్తాంశ్చ సః
కుర్యాచ్చే దధరోత్తరా న్యది భవే ద్వ్యక్తం చ మన్యామహే
సీతా వా మహతీ భవే దుత భవే ద్రాజ్యం మహ ద్వైశాల్యం
బుద్ధ్యా సూక్ష్మ విచారితేఽవనిసుతా లేశం చ నాప్నోత్యదః, ౭

౩ పిదప నా యశోకవన మధ్యమునందుఁ బ్రకాశించుచు నత్యున్నతమై సర్వోత్తమమై కైలాసపర్వతమువలెఁ దెల్లగ నొప్పుచున్నదియు, బంగారపుటరుగులచే విలసిల్లుచున్నదియును, అమూల్యములైన మణుల చేతను పగడములచేతను గట్టఁబడిన మెట్లచే నావరింపబడినదియు నగు చైత్యప్రాసాద మను నొక మేడను హనుమంతుఁడు చూచెను.

౪ ఇవ్విధముగ హనుమంతుఁ డా యశోకవనసంపదను జూచి మనస్సులో సంతోషాశ్చర్యముల నొంది యచ్చటచ్చట సంచరించుచు సీతను వెదకుచు నొక యశోకవృక్షము మొదట గూర్చుండి యున్నదియును, పానభోజనములు లేని కారణముచేఁ గృశించి యున్నదియు నగు సీతాదేవిని హనుమంతుఁడు చూచెను.

౫ పూర్ణచంద్రునితో సమానమైన ముఖము గలదియును, తన దేహ కాంతిచే దిక్కులన్నిటిని బ్రకాశింపఁజేయునదియును, రతీదేవితో సమానురాలును, పొగచే మలినమయిన యగ్నిశిఖవలె నున్నదియును, అపవాదవశముచేఁ గొట్టబడిన కీర్తివలె నున్నదియును, వ్యాకరణ సంస్కారములేని వాక్కువలె నున్నదియును నగు నామెను జూచి హనుమంతుఁడు నిస్సంశయముగ సీతయే యని తలంచెను.

౬ ఇదియునుంగాక పూర్వము రామచంద్రమూర్తి సీతయొక్క దేహము నందే యే యాభరణము లున్నటులఁ జెప్పెనో, ఆ యాభరణములనే హనుమంతుఁడు సీత దేహమునందుఁ జూచెను. మఱియు సీత కెట్టి రూపము, ఎట్టి వస్త్రము, ఏలక్షణము రామచంద్రమూర్తి చెప్పెనో ఆ సమస్తమును సీతయొక్క దేహమునం దున్నట్లు హనుమంతుఁడు చూచి పిదప నిటుల నాలోచించెను.

౭ రామచంద్రమూర్తి సీత నిమిత్తమయి చతుస్సముద్రపర్యంత మయిన భూమినిగాని లేక స్వర్లోకమునుగాని తలక్రిందు చేసినను గూడ యుక్తమని తలంచెను. సీత లభించుట గొప్పదియా? లేక త్రైలోక్యరాజ్యము లభించుట గొప్పదియా? అని యాలోచించినచో త్రైలోక్య రాజ్యమంతయు గలసి కూడ సీతయొక్క లేశమునకుగూడ సరిపోదని తలంచెను.

కామై రిష్టజనేన భూమితనయా త్యక్తాపి పత్యా తథా
భూయ స్తస్య సమాగమోఽపి భవితే త్యాశావశా దేవ సా
దేహం ధారయతి ధ్రువం మహిసుతా రామైకహృద్భూరుహా
న్నో పశ్యత్యపి చాంతికస్థితవతీ ర్నాపి ధ్రువం రాక్షసీః. ౮

స్త్రీణా మాత్మపతి ర్విభూషణ మలం భూషాచయా దన్యత
స్తస్మా ద్భూషణసంయుతాపి మహిజా రామేణ హీనాఽధునా
నూనం నైవ చకా స్తి భూమితనయా లబ్ధ్వా స్వభర్తుః పునః
ప్రీతిం ప్రాప్స్యతి రాఘవోఽపి మహిజాలాభే భవేద్ధృష్టవాన్. ౯

భూయః ప్రాప్య పయు క్తధర్మసహితాం సంవీక్ష్య తాం జానకీం
హృష్టాత్మా మరుతస్సుతో రఘుపతిం తుష్టావ భాగ్యోత్తరమ్
కించైవం హనుమా నమన్యత తదా సీతావియోగాన్విత
శ్రీరామస్య తు భూమిజాం ప్రతి శుగప్యర్హైవ నూనం భవేత్.
౧౦

సంశ్లాఘ్యావనిజా ప్రశస్తసుగుణా న్విశ్వా న్మరున్నందన
స్తస్యా దుఃస్థితి మన్వవేక్ష్య బహుధా సంచింత్య చాత్మన్యలమ్
దుఃఖార్తో విలలాప యద్రఘుపతే శ్లోకత్రయా ధీశితు

౮ సమస్త భోగములతోడను, ఇష్టజనముతోడను, తన భర్తతోడను గూడ నెడబాటు గలిగినను దిరిగి యెన్నటికైనను దన భర్త మొదలగు వారితో సమావేశము గలుగు ననియెడి యాశచేతనే సీత దేహధారిణియై యున్నది. సీత రామచంద్రమూర్తియందే లగ్నమైన హృదయము గలదియై యుండుటచేతనే సమీపములోనున్న పూల చెట్లనుగాని, ప్రక్కనున్న రక్కసుల వంకగాని చూచుటలేదని యనుకొనెను (రాక్షసులవంకఁ జూడలేదనుటచే వారలు పెట్టు బాధలను లక్ష్యము చేయుటలేదని కూడఁ దెలియ నగును.)

౯ మఱియు హనుమంతు డిట్లు తలంచెను. స్త్రీల కితర భూషణము లన్నిటికంటెను దనపతియే విశేష భూషణముగాన నితర భూషణము లెన్నియున్నను తన భర్తయగు రామచంద్రమూర్తి యను భూషణము లేని కారణముచే సీత మిక్కిలి ప్రకాశించుటలేదు, తన భర్త తిరిగి లభించినచో సీత మిక్కిలి సంతోషించును.

౧౦ మఱియు నిటుల హనుమంతుడు మనస్సులోఁ జింతించెను. తిరిగి శ్రీరామచంద్రమూర్తిని గలుసుకొనుటకు నుపయోగమగు పాతివ్రత్యాది ధర్మములు గలిగి సీతయుండిన హేతువుచే హనుమంతు డామెను జూచి సంతోషించినవాడై యిట్టి సుగుణవతియగు సీతను భార్యనుగా బొందిన శ్రీరామచంద్రుడు యెంత ధన్యాత్ముడో కదా యని రాముని గొనియాడెను. ఇదియునుంగాక మఱియు నిట్లుకూడఁ దలంచెను. ఇట్టి దివ్యసుందరియును, పతివ్రతయు నగు సీతను గూర్చి రామచంద్రమూర్తి విలపించుచుండుట యుక్తమే యని గూడఁ దలంచెను.

౧౧ ఇట్లు హనుమంతుడు సీతయొక్క పాతివ్రత్యాది ప్రశస్త గుణములను గొనియాడి, పిదప నామెయొక్క దురవస్థజూచి యనేక విధములుగ దన మనమునందుఁ దలపోయుటయే కాక తాను గూడ నామెయొక్క కష్టమునుజూడలేక యిట్లు విలపింపసాగెను. ముల్లోకములకుఁ బ్రభువగు శ్రీరామచంద్రమూర్తి యొక్క భార్యయగు

ర్జాయాయాం అపి కష్ట మిహాదృశ మభూ* త్కాలో బలీ సర్వతః ౧౧

♦ నూనం సౌభాగ్యవయస్సుశీలసహితాం తుల్యాభిజాత్యాం తథా, రామోర్హ త్యపి తేజసాం జనకజాం తం చార్హతీ త్యంధురీనమ్, సీతాం ధ్రునిహారో బలీంద్రియేణాపరో రామేణ గత్వాంపి చ, ప్రాప్తం నానరివాద్య మార్కతనయో నాస్త్రశ్రీమేణ ధురీనమ్. ౧౨

* కాలో బలీ సర్వతః ఇతి— ఏవ మేవ వాల్మీకిరామాయణేఽపి బహుషుస్థలేషు "కాలో హి దురతిక్రమః" ఇతివర్ణితమ్. అత స్స్వోఽపి కాలాధీన ఇతి విధాయి గోకి మోహాదయా ర్వర్తితాం నేయాం జన ఇతి ధర్మ స్సూచితః. కించ జగద్రక్షణార్థ స్వీ తాయా నాన్యస్త్రశ్రీయాసాక్ష ఏవాపి-యోగ్యజాయా ఏవ మాహాత్మ్యం పరిశీలయా త్రి[illegible]తాదృశం కష్ట మభూత్. ఏవంస్థితే కింపున గోప్యానాం [illegible]స్వాదృశాం పామరాణా మిత్యనుసంధాయ మనసి తత్ప్రసంగేన నహి కదాపి ధీమాన్భ్రష్టం కలుష తాం ప్రాప్నయా జన ఇతిసూచిత మితి వేద్యమ్.

♦ సౌభాగ్యవయస్సుశీలసహితాం తామితి:--తత్ర సౌభాగ్యవయః రామచంద్రస్య వివాహం కాలే ద్వాదశాబ్దాః, సీతా తదగవత్స రవ తత్రత్ర స్త్రీణాం రోగ్యస్య మేవ వయః తత్రైవ స్మర్యతే. "వస్త్రై రేకగుణాం భార్యా ముద్వహేంత్రిగుణో వరః, ద్వాదశ

సీతాదేవికూడ నిట్టి కష్టములపాలగుట చూడ * కాల మన్నిటి
కంటెను బలవత్తరమయిన దని తలంచెను.

౧౨ ♦ పిదప హనుమంతు డివ్విధముగ దలంచెను. శ్రీరామచంద్రమూర్తి
కి కాటుకవలె నల్లని కన్నులుగల యా సీతయును ఈ సీతకు
రాముడును వయస్సునందును శీలమునందునను, అభిజాత్యము
నందునను (సద్వంశము నందునను) బరస్పరము తగియుండిరి.
రామచంద్రమూర్తి వాలిని నొక్కకోలచే జంపుటకూడ సీత
నిమిత్తమే కదా! మఱియు, విరాధుడు మొదలగు రక్కసులను
రామచంద్రమూర్తి హతము చేయుటకూడ నిమిత్తమే కదా! ఇంతయేల?
దుర్లభమైన వానరరాజ్య వైభవము సుగ్రీవునకు నానాయాసముగ లభించు
టకు కూడ సీతయే నిమిత్తమై యుండెనని హనుమంతుడు తలచెను.

కాల మన్నిటికంటెను బలవత్తర మనుటకు:- ఇవ్విధముగ నే వాల్మీకి రామా
యణమునం దనేక స్థలములలో 'కాల మతిక్రమింప శక్యము
కానిది" యని వర్ణింపబడెను. ఇందుచే సమస్తము కాలాధీన మని
తెలిసికొని జనులు శోక హర్షములకు వశ్యులు కారాదను ధర్మము
సూచిత మయ్యెను. మఱియు జగద్రక్షకురాలును, సాక్షాల్లక్ష్మీ
స్వరూపిణియు నయోనిజురాలు నగు నీ భూమిజయందు బ్రవేశించిన
మాత్రముననే యిట్టి కష్టములపాలు కాగా యోనిసంభూతులును,
పామరులును నగు జనుల విషయమై చెప్పవలసిన దేమున్నది యాలోచించు
కొని మనస్సు పరితాప పడుచున్నను ధైర్యముగలవారు శోకవ్యాధిని
తమ బుద్ధిని కలుషిత నొందింప గూడదని సూచితమగు చున్నది:

♦ వయస్సునందున-రామచంద్రమూర్తికి వివాహకాలమునకు బండ్రెండు
సంవత్సరములు. సీతకు రామునియేండ్లలో సగము కాన దగిన వయస్సే
యైయున్నది. ధర్మశాస్త్రమునందుగూడ నటులనే కన్పడు
చున్నది. కన్యకంటె యునిమిడి యుండ్లు వయస్సు గలదిగా యుండవలెనని
మరియు పన్నెండేండ్లగు వయస్సుగలవాడు కాగి యువతిగా నేండ్ల

వర్షోఽష్టవర్షాం వా వయోమాత్రావరా చ యా” ఇతి విష్ణు స్మృతివచనపరిశీలనే యోగ్య మేవ తద్వయ ఇతి. నహి యోగ్య వయసోఽభావే కేవల రసాభాసమాత్ర మపితు శాస్త్రవిరోధ శ్చేతి వేద్యం యోగ్యశీల మితి- వధార్హేపి కాకాసురే కృపాం సందర్శితవా న్రామభద్రః, వధార్హాస్వపి స్వాపరాధినీ ష్వపి నిశాచరీషు దోషశంకా మకృతవతీ సీతా. తత స్తయో శ్శీల మపి తుల్యమేవ. తుల్యాభిజాత్యా మితి- సూర్యవంశప్రసిద్ధస్య దశరథస్య కుమారో రామచంద్రః- సోమవంశప్రసిద్ధస్య జనకస్య కుమారీ సీతా; తతస్తుల్య మేవాభిజాత్యం- అసితేక్షణా మితి:- తయో ర్ద్వయోః కులశీలాదిభి స్తుల్యయో రపి శ్రీరామచంద్ర నేత్రసౌందర్యాద ప్యసితేక్షణాయాః నయనసౌందర్య మతీవ మోహజనక మితి నయనసౌందర్యే విశేషోఽస్తీతి ద్యోత నాయై వాసితేక్షణా మిత్యుక్త మత్రేతి వేద్యం - తంచార్హా తీయ మితి:—ఏవం విధత్వా ద్రాఘవో వైదేహీ మర్హతి; వైదేహీ చ రాఘవ మర్హతి; లోకే సౌందర్యాదిమత స్సౌంద ర్యాదిసగ్వసహితా న లభ్యతే. సౌందర్యాదిమత్యా న సౌంద ర్యాదిసర్వ్వా, ననయో స్సర్వం సంపన్న మితిభావః. అత్రేద మనుసంధేయమ్.

“అయోధ్యాధిపనేతారం మిథిలాపుర నాయకీమ్
రాఘవాణా మలంకారం వైదేహానా మలంక్రియామ్
రఘూణాం కులదీపం చ నిమీనాం కులదీపికామ్
సూర్యవంశసముద్భూతం సోమవంశ సముద్భవామ్

వాడైకాని యుండవలయును" అను విష్ణుస్మృతివచనమును బరిశీలించిన, వారల వయస్సు తగినదియై యున్నది. శీలమునందునను— సీతారాములు వయస్సునం దెట్లుతగియుండిరో శీలమునందునను నటులనే తగియుండిరి. (ఎట్లన) వధార్హుడయిన కాకాసురుని యందు శ్రీరామచంద్రమూర్తి కృపను జూపి విడిచిపెట్టెను. సీతయో, తన కపరాధముచేసిన రాక్షస స్త్రీలయందు దోషమే లేదని చెప్పి హనుమంతుని బారినుండి రాక్షసస్త్రీలను విడిపించి రక్షించెను. కావున నిర్వురి శీలముగూడ దగియున్నది. ఆభిజాత్యమునందునను— రామచంద్రమూర్తి సూర్యవంశమునఁ బ్రసిద్ధికెక్కిన దశరథమహారాజునకుఁ బుత్రుడు. సీతయో చంద్రవంశమునఁ బ్రసిద్ధిగన్న జనకమహారాజునకుఁ బుత్రిక. కాన నిర్వురి వంశము తగియున్నది. కాటుకవలె నల్లని కన్నులు గల సీత... సీతారాము లిర్వురును గుణశీలాదులలో సమానులయినను రూపములో శ్రీరామచంద్రుని నేత్రసౌందర్యముకంటె సీతయొక్క నేత్రసౌందర్యము మిక్కిలి మోహజనకమయిన దని సూచించుటకుఁ గాటుకవలె నల్లని కనులుగల సీత యని యిచ్చటఁ జెప్పబడినది యని తెలియదగును. పరస్పరము తగియుండిరి. ఇట్టివారలు గనుకనే యాయనకీమెయు, నీమె కాయనయు దగియుండిరని భావము. లోకములో సౌందర్యాదిసర్వము గలవానికి సౌందర్యాదిగుణము లన్నియు గలది దొరకుట దుర్లభము. ఆటులనే సౌందర్యాదిగుణములన్నియు గలదానికి సౌందర్యాదిగుణములన్నియు గలవాడు దొరకుట దుర్లభము. వీరిర్వురకును సర్వము తగియున్నదని తెలియదగును. ఈ క్రింది విషయ మిచ్చట గమనింపదగియున్నది. "రామచంద్రమూర్తి యయోధ్యాధిపతి, సీతయో మిథిలాపురనాయకురాలు, రాముడు రఘువంశస్థుల కలంకారమైనవాడు. సీత విదేహవంశమువారల కలంకారమయినది. రాముఁడు రఘువంశమునకు దీపమయినవాఁడు. సీత నిమివంశమునకు దీపికయైనది. రాముఁడు దశరథమహారాజునకుఁ బుత్రుడు. సీత జనకమహారాజునకు బుత్రిక. రాముడు సూర్యవంశసముద్భూతుడు. సీత చంద్రవంశ

పూర్వం యా జనకాత్మజాఽనుజయత శ్రీరామసంరక్షితా
సేయం భీకరరాక్షసీభి రధునా సంరక్ష్యతే హేతి సః
సంవీక్ష్యావనిజాం * హిమాహతగత శ్రీపద్మినీసన్నిభాం
దుఃఖార్తో హనుమా నమన్యత పునస్స్వాంతే త థైవంనిజే. ౧౩

♦యత్సీతార్థ మలం చతుర్భిరనఘో రామః పరం తప్యతే,
సైషా నో విమతోఽస్తి తస్య హృదయం త్వస్యాం యథా
సంస్థితం, ఏతస్యా హృదయం ప్రతిష్ఠిత మహాత్మస్మిం
స్తతో జీవతో, ద్వా వేతౌ ధ్రువ మద్యనో యది కథం
జీవిష్యతి స్తావిమా. ౧౪

పుత్రిం దశరథ స్యాపి పుత్రీం జనకభూపతేః
అన్యోన్యసదృశా వేతౌ త్రైలోక్యగృహదంపతీ.''
ఇతి హనుమద్విరచిత శ్రీరామ స్తవోఽనుసంధేయః

*హిమాహతిగత శ్రీపద్మినీసన్నిభా మితి;— హిమాహతేతి విశేషణేన పద్మిన్యాః పురాబహుకాలశోభితత్వంసిద్ధమ్. తద్వన్నష్టశోభా. ద్వాదశవర్షం నిష్ప్రతిబంధం భోగా న్భుంజానాయా ఆగంతుకో హి విశ్లేషః తేననష్టశోభేత్యుక్తం. హిమాహతేతి విశేషణేన హేమంతశిశిర ర్త్వపగమే సమాగతే చ వసంతే యథాపూర్వం పద్మినీకాంతియుక్తాచ భవే త్తథేయమపి శీఘ్రమేవ దుఃఖవిముక్తా కాంతియుక్తా చ భవేదితి వ్యజ్యతే.

♦చతుర్భిరితి:— ఆపత్కాలే స్త్రియో రక్షణీయాః, తన్నకృతమితి కారుణ్యేన తస్యాశ్రితరక్షకస్వభావత్వేన స్వేనా

౧౩ ఏ సీత పూర్వము శ్రీరామలక్ష్మణులు తనను రక్షింపుచుండ సుఖపడినదో ఆ సీత నేడు భయంకరమయిన రాక్షసస్త్రీలచే భయపెట్టబడుచు నొక చెట్టుమొదట వారలచే గాపాడబడుచుండెను గదా యని హనుమంతుడు చింతించి *మంచుసోకుటచే గాంతిపోయిన పద్మమువలెఁ గాంతిహీనురాలయిన సీతనుజూచి దుఃఖపడి పిదపఁ దన మనమునం దిటులఁ జింతించెను.

౧౪ ఏ సీతనిమిత్తము శ్రీరామచంద్రమూర్తి * నాల్గిటిచే బాధపడుచుండెనో ఆ సీత యీమెయే, సందియములేదు. ఆ రాముని హృదయ మీమెయం దెటుల లగ్నమై యుండెనో ఈమె హృదయముకూడ నాయనయందు లగ్నమైయుండును. కావుననే వీరలిద్దరును నిశ్చయముగ జీవింపగలిగిరి. లేకపోయినచో నెట్లు వీరలు బ్రతుకగలరని హనుమంతుడు తలంచెను.

---

సముద్భూతురాలు. ఇట్లు జగజ్జననీజనకు లగు సీతారాము లిద్దరును బరస్పరము తగియుండి రనియెడి హనుమత్కృత సీతారామస్తవము లోని విషయ మిచ్చట ననుసంధేయము.

* మంచుచేఁ గప్పబడి కాంతిపోయిన కమలమువలె నున్న దనుటచే పూర్వము పద్మము చాలకాలము శోభాయమానముగ నున్నదనుట సిద్ధమయినది. దానివలె సీత యున్నదని చెప్పుటచే సీతకూడ పూర్వము 12 సంవత్సరములు నిష్ప్రతిబంధకముగ సర్వభోగములను అనుభవించిన దనియు నిప్పు డాగంతుకముగా విశ్లేషము గలిగె ననియు వ్యంగ్య మగుచుండెను. మఱియు మంచుచే గప్పబడినదను విశేషణ స్వారస్యముచే శిశిరఋతువుపోయి వసంతఋతువు రాగానే పద్మము ప్రకాశించినటు లీమెయు దిరిగి శీఘ్రములోనే శోక విముక్తురాలయి శోభాయమానముగా నుండగలదని వ్యంగ్య మగుచుండెను.

నాల్గిటిచే—1 ఆపత్కాలమున స్త్రీలు రక్షణీయలు, ఆరక్షణమును నేను జేయలేక పోతిని గదా యను కారణముచేతను, 2 శ్రీరామచంద్రమూర్తి యాశ్రిత రక్షక స్వభావము గలవాడు గాన

భూజాతాం తు వియుజ్య రాఘవవిభు ర్దేహం దధా రేతి య
న్నో శక్యం తదలం భువో రఘుపతి ర్జానాతి సంరక్షణమ్.
నో ప్రేమాతిశయం తు వేత్తి మహిజాప్రేమప్రవాహే పున
స్సోఽర్థం వా న బుభోజ తద్రఘుపతి ర్ధీరోఽశ్మహృద్వా భవేత్ ౧౫

* ఉల్లంఘితాబ్ధి రహ మేవ సుదుష్కరం వై కర్మాచరం త్వితి
సుగర్వయుతోఽహ మాసమ్, మత్తోఽప్యనేకగుణదుష్కర
కర్మనూనం, రామ శ్చకార మహిజారహితోఽపి సాసుః ౧౬

---

శ్రితా న రక్షితేతి పరితప్యతే 3 " అర్థో వా ఏష - ఆత్మనో
యత్పత్నీత్యుక్తరీత్యా ఆత్మార్ధభూతా పత్నీ నష్టేతి శోకేన
పరితప్యతే ప్రియా నష్టేతి మదనేన పరితప్యత ఇతి భావః.

* దుష్కరకర్మ నూనం రామ శ్చకారేతి:—

సీతయా వినా దేహం ధృత్వాఽవస్థిత ఇతి యత్తద
త్యంత మశక్యమ్. తేనాయ మర్థో లభ్యతే- సీతాశరీరస్య పర
తంత్రతయా తత్త్యక్తు మశక్యం, నతు స్వాధీనశరీరస్య ధారణం
యుక్తమితి భావః. నను భార్యావియోగమాత్రేణ దేహ
ధారణం దుష్కర మితి చేల్లోకే భార్యారహితా స్తద్వియో
గినో వా కియంతో న సంతి, తేచ సర్వేపి దుష్కరకర్మకృత
వంత ఏవ వేతి చేన్న - "అనన్యా హి మయా సీతా భాస్క

౧౫ హనుమంతుడు మనసులో నిట్లు దలచెను. ఇట్టి త్రిలోకసుందరి యగు సీతను రామచంద్రమూర్తి విడిచి యింకను బ్రతికి యుండె నను సంగతి చూడ నీపని యితరులకు సాధ్యమైనది కాదు. రామచంద్రమూర్తి భూపతి గాన భూపరిపాలన విషయమునే గుర్తెరుంగును గాని ప్రేమ విషయము నెఱుంగడు. సీతయొక్క ప్రేమ ప్రవాహములో శ్రీరామచంద్రుడు సగమునైన ననుభవించియుండ లేడే. ఇట్టి స్థితిలో రామచంద్రుడు సీతనువిడిచి జీవించియుండుట జూడ నతడు కడు ధీరుడైన గావలయును. లేక రాతిగుండె కలవాడయిన కావలయునని తలంచెను.

౧౬ వానరులెవ్వరును దాటలేని సముద్రము దాటిన నేనే గొప్ప దుష్కరమైన పనిచేసితినని గర్వముతో నుంటిని. శ్రీరామచంద్రుడు యిట్టిసీతను విడిచి ప్రాణముతో నుండుటచూడ నాకంటె గూడ దుష్కరమైన కార్యమును రామచంద్రమూర్తియే చేసెను. (అని హనుంతుడు తలచెను.)

---

దన్నాశ్రయించిన యొక స్త్రీని రక్షింపలేక పోతినిగదా యను నానృశంస్యముచేతను, 3 భార్య తన యర్ధశరీరమే యను శ్రుతి ననుసరించి తన యర్ధశరీరమగు పత్ని నష్టమయ్యెనను శోకము చేతను, 4 తన ప్రియురాలు లేకుండ బోయెనని కామము చేతఁ బై నాల్గింటి చేతను రాముడు పరితాప పడుచుండెనని భావము.

నాకంటెఁగూడ దుష్కరమైన కార్యమును రామచంద్రమూర్తియే చేసెను. — సీతను విడిచి రామచంద్రమూర్తి దేహమును ధరించి యుండుట మిక్కిలి యశక్యమైన పని యగుటచే సీతయొక్క శరీరము పరతంత్రమగుటచే సీత తన శరీరమును విడిచి పెట్టలేక పోయినను స్వాధీనదేహుడయిన శ్రీరామచంద్రుడు సీతనువిడిచి యింకను దేహమును ధరించి యుండుట మాత్రము యుక్తముగా లేదను నర్థమవగత మగుచుండెను. ఇందుపై నొక యాశంక గలుగును. (ఏమన) భార్యా విరహమాత్రముచే జీవించియుండుట దుష్కరమైన పనియైన పక్షమున లోకములో భార్యలేనివారు కాని, భార్యా విశ్లే

ఏవం భూమిరుహే స్థితః పవనజ స్సంచితయ న్నంతికే
సీతాయాః పరిత స్థ్సితా బహువిధా రాత్రించరీ ర్వీక్ష్య సః
ప్రా పాత్యంతవిషాదవిస్మయభయావేశాం స్తదానీ మలం
తాభి ర్భ్యామిసుతావృతా శ్వభి రతివ్యాప్తామృగీవ స్థితా. ౧౭
ఏకాక్షీ మతిలంబితోదరకుచాం లంబోష్ఠకర్ణాం తథా
లంబాస్యాం వికృతాననాంచ వికటాం కుబ్జాం తథావామనామ్
దీర్ఘా ముష్ట్రపదా మిభాననయుతాం గోహస్తి పాదాన్వితాం
గోకర్ణాం గజకర్ణికాంచ మరుతసూ్నను ర్దదర్శ క్రమాత్. ౧౮

---

రేణ ప్రభా యథేతి "వచనపరిశీలనే సీతాం విసృజ్య రామః తథా రామం వినా సీతా వా పృథక్ న స్థాస్యతీతి వేద్యతే. యథా హి లోకే ప్రభయావినా సూర్యోవా విహాయ తం ప్రభా వా నహి పృథక్స్థితా సందృశ్యతే. అనేన ప్రభాం విహాయ సూర్యస్య స్థితిరివ సీతాంవిహాయ రామస్య స్థితి రపి దుష్కరేత్యత్ర న కోపి విస్మయః, ప్రభయా విహీన సూర్యో నహి లోకే సంపూజ్యతే, ప్రభావశా దేవ తం సర్వే పూజయంతీతి సార్వజనీనోఽయ మనుభవః తథైవ సీతయారహితో రామ స్తేజోవిహీన ఏవ, కేవలం న భవతి కింత్వపూజ్యోపి భవిష్యతి. తస్మా త్సీతయా వినా రామేణ దేహధారణం కృత మితి యత్తదేవ దుష్కర మేవేతి హనుమదాశయస్సమీచీనఏవేతి వేద్యమ్.

౧౭ అశోకవృక్షమున దాగియున్న యా హనుమంతు డివ్విధముగ నాలోచించుచు సీతను జుట్టుకొని యున్న యా రాక్షసస్త్రీలను జూచి విస్మయమును భయమును విషాదమును గూడ నొందెను. ఆరాక్షసస్త్రీలచే జుట్టుకొనబడిన సీత వేటకుక్కలచే జుట్టుకొనబడిన యాడలేడివలె నుండెను.

౧౮ ఆరాక్షసస్త్రీలలో నొంటికన్ను గలదియు, వ్రేలాడు నుదరముగలవారును, వ్రేలాడు వక్షోజములు గలవారును, వ్రేలాడు మొగము గలదియును, వికారముఖము గలదియును, వికట శరీరముగలదియును, గజముఖియును, గూనివారలును, పొట్టివారును, పొడుగువారును, ఒంటికాలువంటి కాలు గలవారును, గోపాదమువంటి పాదము గలవారును, మరియు నేనుగుకాలువంటి కాలుగలవారును, గోవు చెవివంటి చెవిగలవారును, ఏనుగుచెవివంటి చెవిగలవారు నుండిరి. ఇట్టి రాక్షస స్త్రీలను సీతాసమీపమున హనుమంతుడు చూచెను.

---

షము (ఎడబాటు) గలవారు కాని యెందరు లేరు? అట్టి వారందరును జీవించియుండుట లేదా? అనియెడి యా శంకకు సమాధానమేమనగా "సూర్యుని విడిచి ప్రభ (కాంతి) వేరుగ నుండనట్లు సీత నన్నెడబాసి యుండ"దను రాముని వచనమును బరిశీలించినచో సీతను విడచి రాముడు కాని, రాముని విడచి సీతకాని పృథక్కుగ నుండరని తెలియబడుచున్నది. (ఎట్లన) లోకములో, ప్రభను (కాంతిని) విడచి సూర్యునియునికివలె, సీతను విడచి రామునియునికి కూడ దుష్కరమయిన దనుటలో నాశ్చర్యమేమియు లేదు. ప్రభావిహీనుడగు సూర్యుడు పూజ్యుడు కానటుల సీతావిహీనుడగు రాముడు కూడ తేజోవిహీను డగుటయే కాక పూజ్యుడుకూడ గాడు. కాన సీతను విడచి రామచంద్రమూర్తి సజీవుడైయుండుట దుష్కరమైన పనియే యనియెడి హనుంతుని యూహా సమంజసముయినదని తెలియబడుచున్నది.

ఏతాభిః పరివేష్టితాం పవనజో రాత్రించరీభి స్తదా
సీతాంసగ్రహరోహిణీ మివ యథాపుష్పై ర్విహీనాం లతామ్
సంస్థాం వీక్ష్య ముమోచ బాష్పనిచయం శోకేన ధైర్యాన్వితః
పశ్చాద్భూతనయా సుదర్శనవశాదానంద మప్యాప్తవాన్. ౧౯

తదానందవశో నత్వా (శ్రీ)రామాయ మరుత్సుతః
సౌమిత్రయే కపీశాయ తయా సంభాషితుం పునః
అవకాశం విచిన్వాన స్తస్థౌ తత్ర విలీనవత్. ౨౦॥

ఏతస్మిన్ సమయే తు కించిదవస చ్ఛిష్టా నిశా సా తదా
స్వప్నే కంచన వానరం మహీసుతాన్వేషాయ నారీవనం
సంవీక్ష్య గత ... శు రాక్షసవిభుస్తత్రాయ చాలంకృతో
నిష్క్రాంతోఽవనిజాంతికం వికలహృద్రాత్రించరీవేష్టితః ౨౧॥

అత్రైయ పరుషోక్తి స్తు శ్రుత్వా తద్వానరో గతః
ఆవేదయతు రామా యేత్యాశయా సోఽవనిజద్వసం. ౨౨॥

దృష్ట్వా మారుతనందనో దశముఖం తత్రాగతం తత్ర రా
లీవః పత్రితతౌ స్థితోఽసురపతిం సంవీక్ష్య సా భూమిజా
పరిచ్ఛాద్యోదర మాశు బాహులతయా గళే నాచ్ఛాద్య చోరఃస్థలం
గీత్యాఽకంపత చ ప్రవాత కదళీవ త్తస్య సందర్శనాత్. ౨౩॥

సర్వాభూతమహాపవాదనిహతాం కీర్తిం యథా సంస్థితాం
సద్వంశే జని మేత్య దుష్కులభవం త్వాశ్రిత్య సంస్థాం యథా

౧౯ ఇట్టి రాక్షస స్త్రీలచేఁ జుట్టుకొనబడియున్న సీత దుష్టగ్రహములచే నావరింపబడిన రోహిణివలెఁ బుష్పరహితమయిన లతవలెఁ బ్రకాశము లేనిదైయుండ, నామెను హనుమంతుడు చూచి కొంత తడవు దుఃఖపడి తిరిగి ధైర్యముకలవాడయి సీత కనపడినందులకు మిక్కిలి యానందముతో నుండెను.

౨౦ సీతా సందర్శనమువలని యానందముచేఁ బరవశుడైన హనుమంతుడు పిదప రామలక్ష్మణ సుగ్రీవులకు మానసికముగఁ బ్రణమిల్లి పిదప సీతతో సంభాషింప నవకాశమును వెదకుచు, బత్రముల చాటున విలీనుడయి యుండెను.

౨౧ ఈ సమయమున రాత్రి కొంచెము మాత్రమే మిగిలియుండెను. (అనగా నాలుగవయామము గడచుచుండెను.) అట్టి సమయమున సీతాన్వేషణమునకై యొక వానరుడు లంకకువచ్చి యశోకవనము నందున్నటుల రావణుడు కలగని వెంటనేలేచి యలంకృతుడయి, రాక్షసస్త్రీలను వెంటబెట్టుకొని సీతాసమీపమునకు వచ్చెను.

౨౨ ఆ యశోకవనమునకు రావణుడు వచ్చిన కారణమేమన, సీతాన్వేషణమునకై వానరు డశోకవనమునకు వచ్చినకల నిజమేయైన పక్షమున తాను సీతను గూర్చి మాట్లాడు పరుషవాక్యముల నా వానరుడు శ్రీరామచంద్రునకు దెలియ జేయవలయు నని యెడి కోరికతో రావణుడు వెళ్ళెను.

౨౩ రావణు డా యశోకవనమునకు వచ్చినట్లు హనుమంతుడు తెలిసికొని పత్రషండమున విలీనుడైయుండెను. సీతాదేవి యా రావణుని జూచి తన యుదరము నురస్థలమును గూడ బాహువులచేఁ గప్పుకొని వానినిచూచుటవలన గలిగిన భయముచే నరటిచెట్టు గాలిచేఁ గంపించినట్లు కంపించుచుండెను.

౨౪ లేనిపోని యపవాదముచేఁ జెడిన కీర్తి వలెను, సద్వంశమున జన్మించియు నీచవంశీకుడగు పురుషుని నాశ్రయించిన స్త్రీవలెను, చెడి

కిం చాశాం నిహతా మివ స్థితవతీం క్షీణాపగాసన్నిభాం
దీనా మశ్రుముఖీం చ భూమితనయా మేవం దశాస్యోఽవదత్
॥ ౨౪ ॥

త్వద్భృత్యాస్మదలం భయం తవ శివే త్వాం కామయే సర్వథా
తస్మాన్మాం బహుమన్యతాం చ భవతే ధర్మో హ్యయం రక్షసామ్
వేణ్యేకా మలినాంబరం తవ పరధ్యానం చ శయ్యాఽవనా
వేత త్సర్వ మయుక్త మీదృశమహాసౌందర్యవత్యా స్తు తే.
॥ ౨౫ ॥

దివ్యా న్యాభరణాంబరాని మహిజే సౌవర్ణశయ్యా స్తథా
రత్నానాం నిచయం మదీయసకలా న్భోగ్యా న్పదార్థానపి
ప్రాప్నోష్యాశు సుచందనాగరుముఖా న్యన్యాన్యలం సర్వదా
భూజాతే భవతీం మదగ్రమహిషీ త్వాం పూజయే త్సర్వథా
॥ ౨౬ ॥

భూయో నాఽవ్రజతి వ్యతీతమబలే ! తేద్యస్థితంయావనం
భోగా న్భుంక్ష్వమమాయుర ప్యవితథం కర్తుంత్వమర్హాస్యలమ్
మత్సేవాం జనకాత్మజేఽద్య కృపయా త్వంగీకురు త్వంశివే
నాఽకామాం భవతీం కదాప్యవనిజే స్ప్రక్ష్యామహం చ
ధ్రువమ్. ॥ ౨౭ ॥

రూపేణైవ సమా త్వయాఽస్తి భువనే నాప్యన్వయే వాసమా
దృష్ట్వా త్వాంభువి కస్యచి త్త మనఘే క్షుభ్యేచ్ఛనోత్వంవద
భార్యా మే భవతా ద్భవ త్యవనిజే సర్వాంగనానాంతు మే
త్వం తావ ద్భవతా చ్ఛపట్టమహిషీ స్త్రీభిస్సదాపూజితా ॥ ౨౮ ॥

పోయినే యౌవనలేను వెండి కాలములోని నదివలె నున్నదియును, దీనురాలును, గన్నీరు గార్చుచున్నదియు నగు సీతనుగూర్చి రావణు డివ్విధముగఁ బలికెను.

౨౫ ఓ జానకీ! నీ దాసుడ నగు నా వలని భయమును విడిచిపెట్టుము. (అనగా నన్నుఁ జంపునేమోయని నీవు భయపడవలదు) నిన్ను సర్వ విధములఁ గామించుచుంటిని. అందువలన నీవుకూడ నన్నునుగ్రహ దృష్టితో గౌరవింపుము. పరభార్యలను గోరుట పాపమని తలచెద వేమో వినుము. పరభార్యలను బొందుట మా రాక్షసులకు స్వధర్మము ఒంటిజడ, మాసినగుడ్డ, పరధ్యానము, గొడ్డునేల బరుం డుట మొదలగున వన్నియు నీవంటి సుందరికి తగినవిగావు.

౨౬ ఓ దేవి! నీ విట్లుండదగదు. వెలగల దివ్యాభరణములును, బంగరు శయ్యలును, రత్నరాసులును, దివ్యసుగ్రక్చందనాదిభోగములును, అగరు మొదలగు సౌగంధికద్రవ్యములును, ఈ మొదలగువానినెల్ల నావలన నీవు గ్రహింపుము. ఓ జానకి! నా భార్యవలని భయము పెట్టుకొన కుము. నా పట్టమహిషి యగు మండోదరికూడ నిన్ను సర్వవిధముల పూజించును.

౨౭ ఓ కోమలి! యిప్పుడున్న నీ యౌవనము గడచిపోయినచో నది మరల రాదు. కాన నీవు సమస్తభోగములను జక్కఁగ ననుభవింపుము. నా జీవితమునుగూడ సఫలమును జేయుము. నా సేవను నీవు దయతో నంగీకరింపుము. నాయందు నీకుఁ గామము గలుగు వరకు నిన్ను నిశ్చ యముగ స్పృశింప దలచలేదు.

౨౮ లోకములో సౌందర్యమున నీతో సమానురాలు లేకపోవుటయే గాక, వంశమునగూడ నీతో సమానురాలు మఱియొకతె లేదు. ఓ పుణ్యాత్మురాలా! నిన్ను జూచినచో నెవనిమనస్సు కలతనొంద కుండనుండును? ఓ భూపుత్రి! నీవు నాకు భార్యవగుము. అట్లయిన నీవు నాకుండిన సమస్తస్త్రీలచేఁ బూజితురాలవయి పట్టమహిషివై

లంకారాజ్య మిదం సర్వం పరివారో వ్యయం శివే
ఇమా స్త్రియో వ్యహం సర్వ మేతచ్చావేహి తావకమ్. ౨౯॥

లోకే నాస్తి మహీసుతే ప్రతిబలో మే విద్ధి వీర్యం మహ
ద్భగ్నా శ్చాసకృదాహవేషు దివిజాదైత్యాశ్చ నూనం మయా
త్వం తావత్ప్రతికర్మ చోత్తమతమం దేహే కురుష్వ ద్రుతం
భూషాభూషితతావకాంగ మధునా ద్రష్టుంసమీహా స్తి మే. ౩౦॥

భూజాతేఽద్య యథేష్ట మిష్టజనతా ముద్దిశ్య రత్నాని వా
దేహి త్వం త్వథవా మహీంచ ధన రాశీన్వా ప్రయచ్ఛేచ్ఛయా
మా మాజ్ఞాపయ మత్ప్రసాదవశత స్సర్వే మదీయాః పున
స్త్వద్భృత్యాశ్చ భవేయు రన్యసులభా నో శ్రీరియం మే ధ్రువమ్.
౩౧॥

భూజే చీరధృతా వనస్థితవతా సత్త్రావసే నేదృశా
రామేణాద్య గతశ్రియా వ్రతజుషా కిం త్వం కరిష్యస్యహో !
మద్ధస్తాత్ప్రభవేన్న లబ్ధు మబలే త్వాం రాఘవస్తు ధ్రువమ్
దృష్ట్వా త్వామనలంకృతా మపి రతిం నేచ్ఛామి దారేష్వహమ్.
౩౨॥

యుండగలవు (భార్య యనుచోట భా + ఆర్యా అని పదము విడదీసిన కాంతిచేఁ బూజ్యురాలవు అనియెడి యర్థము వచ్చును.)

౨౯॥ ఇంతియేకాక, నా లంకారాజ్య మంతయు నీ సొత్తే యగును. నేను నా పరివారము నంతయుగూడ నీ సొత్తే యగును.

౩౦॥ ఓ సీతా! లోకములో నా ధాటికి సహింపగల ప్రతివీరు డెవ్వడును లేడు. నా శౌర్యము మిక్కిలి గొప్పది యని తెలుసుకొనుము. యుద్ధములలో పలుమారులు దేవతలను దానవులనుగూడ నే నోడించితిని. నీ వీ ప్రకారముగా నుండక వెంటనే యుత్తమమైన యలంకారముల నలంకరించుకొనుము. రత్నాభరణాదులచే నలంకృతమైన నీ శరీరము నొకమారు చూడవలెనని కుతూహలముగా నుండెను.

౩౧॥ ఓ జానకీ! నీ యిష్టజనమున కెవ్వరికైనను రత్నరాసులనుగాని లేక ధనరాసులనుగాని లేక రాజ్యమునుగాని నీయిష్టము వచ్చిన ట్లిచ్చుకొనుము. ఈపని నిటుల జేయుము మని నన్ను నీవాజ్ఞాపింపుము. నీయందు నా కనుగ్రహము గలుగుటచేత నా సంబంధీకు లందరును నీకు సేవచేయువార లగుదురు. నాయైశ్వర్యము మొదలగునవి యితర దుర్లభములని నీకుఁ దెలియదు.

౩౨॥ ఓ సీతా! నాయైశ్వర్యమును జూడుము. నీ మగని స్థితిని జూడుము. నీ మగడో యిల్లు వాకిలి లేక యడవులయందు దిరుగుచుఁ గట్టుకొన గుడ్డయైన లేక నారబట్టలను గట్టుకొని తాపసునివలె జడదారియై యకించనుడై (దరిద్రుడై) స్థండిలశయనాదివ్రతపరుడై (అనగా) పండుకొనుటకు మంచమైన లేక నేలపరుండుచు నున్నవాడు. అట్టి దరిద్రనారాయణునితో నీవేమి సుఖపడెదవు? రాము డింతదనుక నొకపక్షమున బ్రతికియుండినను నిచ్చటకు వచ్చి నా చేతిలోనుండి నిన్ను విడిపించుకొని వెళ్ళుటకు సమర్థుడు కాడు. ఆభరణములు మొదలయినవి ధరింపకుండ విచారముతో నున్న నిన్ను జూచి నాభార్యల యందు గూడ గ్రీడింపలేకయున్నాను. (అనగా సీత యింత విచారముతో నుండ నాకేమి సుఖమని భార్యలమీద మనస్సు పోవుట లేదని భావము.)

భూజా తే ! శుశ్రూ తే పతిర్న తవసాతుల్యో మయాహిద్ధుష్షవమ్
విశాన్తౌ చ ధనేఽధవా యశసి వా తుల్యో మయానాపి సః
త్యక్త్వా తద్భ్రమ మాశు భీరు! విహర త్వం త్వద్భీతిరే మయా
రమ్యేషూపవనేషు పుష్పితలతాకుంజేషు యాదృచ్ఛికమ్. 33

శ్రుత్వా తద్వచనం నిశాచరపతే రార్తా మహీజా తదా
కృత్వా * చాంతరత స్తృణంతు నితరాం సంవేపమానా శనైః
ప్రాహేదం వచనంతు నీచ ! భవతా స్వీయే జనే స్థాప్యతామ్
శామో మత్తు మనోనివర్తయమయాఽకార్యంక్రియే తాద్యనో.
34

* అంతరత స్తృణమితి—

1. దశముఖ! త్వం విశేషతః ప్రలపసి చేదేత త్తృణ మి వావలీలయా తవ శిరచ్ఛేదయేయ మిత్యనేన సూచ్యతే.
2. యద్వాదశముఖ! భవాన్మమాగ్రహం జనయతి చేదగ్నౌ తృణ మివ మత్క్రోధాగ్నౌ త్వమపి భస్మీభవిష్యసీతివా.
3. అథవా ఆసనం చాన్న ముదకం దద్యా దతిధయే నర ఇతి స్మరణేన స్వలభ్యతృణమేవ దదా వితి,

33। సీతా! నేను జెప్పుదానిని వినుము. తపస్సులోఁగాని పరాక్రమములో గాని, ధనములోగాని మంచి కీర్తిలోగాని నీభర్త నాతో సమానుడు గాడు. కావున ఓ భీరు! పిచ్చిభ్రమ వదలి నాతోఁగూడ సముద్ర తీరమునందలి యుపవనములలోఁ బుష్పించిన పొదరిండ్లలో యథే ష్టముగ విహారింపుము. (ఇచ్చట, భీరు - భయపడు దానా) అని సంబోధించుటచే వాని భావ మేమనగా నేను నిన్ను వరించిన చో నీ భార్యలకు నామీద వైరముండు నేమో యని భయపడుచున్నావు, అనియు, వార లట్టివారలు కారు కాన నా భ్రమను వదలు మనియు సూచిత మగుచున్నది.

34। ఆ రావణుని దుర్వాక్యములను సీత విని కొంతతడవు దుఃఖపడినదై పిదప నొక ♦ తృణమును తన కడ్డముగ నుంచి యిటుల రావణునితో బలికెను. ఓరి నీచుడా! నీవు నన్నెంత వేడినను బ్రయోజనములేదు. నామీద నుంచిన కామమును నీ భార్యలయం దుంపుము. నామీద నుంచిన మనస్సునుగూడ మరల్పుము. పతివ్రతయగు నేను కూడని పనిని జేయనని తెలిసికొనుము. (సీత దుఃఖపడినది యనియెడి పై దాని భావ మేమనగా తనను రావణు డేమియు జేయలేడని తెలిసిన దయ్యు దుఃఖపడుటకు గారణ మేమనఁ దనమూలకముగా రావణుడు సమూలముగా నశించిపోవుచున్నాడని దుఃఖపడినది యని తెలిసికొన వలయును.)

---

♦ తృణమును దన కడ్డముగ వేసి—

1. గడ్డిపోచను దన కడ్డముగ వేసె ననుదాని భావ మేమనగా రావణా! నీ వెక్కువగ వదరెదవేని యీ తృణమున నేను దుంచినటుల నీ తల దుంచెద నను భావము సూచింపబడుచున్నది.
2. రావణా! నీవు నాకుఁ గోపము వచ్చునటులఁ జేసితివేని నా కోపా గ్నిలో ద్రుణమువలె మండిపోదువుసుమా యను భావము సూచితము. దమయంతియొక్క కోపదృష్టిచే నెఱుకులవాడు భస్మ మయ్యెను.
3. తన సమీపమునకు వచ్చిన యతిథికి ఆసనము, భోజనము నిడవలయును నని శాస్త్రమున్నది గాన దనకు లభ్యమైన తృణమును భుజింపుమని రావణున కిచ్చెనను భావము సూచిత మగుచున్నది.

4. యద్వా దశానన! యది మా మకారణం భవాన్బాధయతి తర్హి పురా నారసింహః స్తంభా దవతీర్ణో హిరణ్యకశిపు మివ తృణా దేవా స్మా దధునైవ జనిత్వా రాఘవస్త్వాం నిహనిష్య తీత్యాశయ స్సూచ్యతే.

5. రేరే దశానన! తావకీనాం దృష్టిం మత్తో యది భవా న్న నివర్తయతి తదా పురా వామన స్తృణేన శుక్రనేత్రమివ తృణే నానే నైవ త్వదక్షి భేత్స్యామితి వానేన సూచ్యతే.

6. అథవా రే నీచ! యది భవా న్మాం బలా త్స్ప్రశతి తర్హి పురా మాం స్పృష్టవతి కాకాసురే రామేణ ప్రయుక్త స్తృణో బ్రహ్మాస్త్రీభూతో యథా త మనుససార తృణ మపీదం మయా ప్రయుక్తం బ్రహ్మాస్త్రీభవత్త్వా మనుసరే దితి వా.

7. యద్వా యేన కాకాసురే ప్రయుక్తం తృణమ ప్యుపసంహర్తు మాత్మభూముఖ్యా అప్యశక్తా అభూవం స్తం రాఘవం భవా న్కిం కరిష్యతీతి వా.

8. యద్వా తృణచ్ఛేదనస్య పరిమాణసూచకత్వేన రామ స్త్వాం భస్మసాత్కరిష్యతీతి విధాయ శపథం వదామీ తి వా.

9. యద్వాజ్ఞానేన హీనః పశుభి స్సమాన ఇతి స్మరణేన పశు ప్రాయస్య తే భోగ్యం తృణమేవ నత్వహ మితి వా.

10. దశాస్య! భవదీయ మైశ్వర్య మఖిలమపి మహ్యం దదా మీ త్యవదః, భవదీయ మైశ్వర్య మఖిల మపి మే తృణ ప్రాయ మితి వా.

4. రావణా! నన్ను నీవు బాధించితేని నృసింహస్వామి పూర్వము స్తంభములో నుండి పుట్టుకొని వచ్చి హిరణ్యకశిపుని సంహరించినటుల రామచంద్రమూర్తి కూడ నీ తృణములో నుండియే యిపుడే యవతరించి నిన్ను సంహరించును సుమా యను భావము సూచిత మగుచున్నది.

5. లేక రావణా! నీ దృష్టిని నానుండి మరల్చక పోతివేని వామనుడు శుక్రాచార్యుని కంటిని దృణముతోఁ బొడిచినట్లు నీకన్ను నీ గడ్డి పోచతోఁ బొడిచివేయుదు ననియెడి భావము సూచితము.

6. లేక రావణా! నీవు నన్ను స్పృశించెడి పక్షమున, పూర్వము నన్ను స్పృశించిన కాకాసురునిమీద రామచంద్రమూర్తి తృణమును త్రుంచివేయ నా తృణము బ్రహ్మాస్త్రమయి కాకాసురుని వెంబడించినటుల ఈ తృణముగూడ బ్రహ్మాస్త్రమయి నిన్ను వెంబడించును సుమా యను భావము సూచితమగుచున్నది.

7 లేక రావణా! నీవు రాముని గూర్చి ప్రేలితివి. రామచంద్రమూర్తి విడిచిపెట్టిన తృణరూపమయిన బ్రహ్మాస్త్రమును బ్రహ్మాదులుగూడ మరలింప లేకపోయిరే. అట్టి రాముని నీ వేమి గెలుతువురా యను భావము సూచితము.

8. లేక తృణమును విరిచివేయుట ప్రమాణమును తెలియజేయును. గాన రావణా! రాముడు తప్పక నిన్ను భస్మము చేయునని నేను ప్రమాణము చేసి చెప్పుచున్నాను అను భావము సూచితము.

9. జ్ఞానము లేని జనుడు పశువుతో సమాను డని శాస్త్రమున్నది. గాన రావణా! పశుప్రాయుడవగు నీకు భుజింప దగినది యీ గడ్డిపోచ కాని నేను కాదనుభావము సూచితము.

10. రావణా! నీ యైశ్వర్యమును నా కిచ్చెదనని ప్రేలితివి. నీ యైశ్వర్యమంతయుగూడ నా కీ తృణప్రాయము సుమాయను భావము సూచితము.

పశ్చాత్ప్రభృతఏవ తం దశముఖం కృత్వాఽఽహంభూయోఽపి సా భార్యా తేతు యథా తథాఽన్యదయితారక్ష్యాత్వయా సర్వదా ఆత్మాసనం హ్ర్యుపమాం విధాయ రమతాం దారే ష్వభీష్టం భవాన్, సంతుష్ట్యా రహిత స్వ్వకీయ వనితామూలా త్వరా భూయతే. 3%4

దేశేస్మి న్నుజనా న సంతి కిముత త్వం తావదత్రి స్థితా
న్నాధూ న్నాష్యనువర్తసే కిముత భో లంకేశ తత్పాదయోః

---

11. రే గళవదన! త్వామహం తృణ మివ మన్యే తత స్తృణో, యథా న కిమపి మాం కరిష్యతి తథా తృణప్రాయో భవానపి న కిమపి కరిష్యతీతి వా.

12. కతుత్రిర ప్యాత్మనో ముఖే తృణం నిక్షిప్య గత స్తదా పీకోపితం ముంచతీతి నీత్వా దశాస్యః యది భవా న్జీవితు మిచ్ఛతి తృణమేత దాస్యే విన్యస్య రామాంతికం గత వంతం భవంతం రాఘవో న హనిష్యతీతి వా.

13. యద్వా, పతివ్రతాయాః పరముఖనిరీక్షణతత్సంభాషణాది నిషేధ సద్భావేన తన్నివారణాయ తృణ మంతరత శ్చకారేతి వా.

14. స్తంభేన సలిలేన వా వజ్ర-భేదోఽభిజాయతఇతి శ్రవణేన స్వసమీపస్థిత దశాస్యస్య వజ్ర-భేదనివారణాయ తృణం నిక్షిప్తవతీతివా - ఇత్యలం పల్లవితేన.

౩౫౪ పిదప సీతాదేవి రావణునకు పృష్ఠము పెట్టి (పెడముఖము పెట్టి) యివ్విధముగఁ బలికెను. ఓ రావణా! నీభార్యల పాతివ్రత్యమును నీవెట్లు రక్షింతువో, యితరుల భార్యల పాతివ్రత్యమును గూడ నీ వటులనే రక్షింపవలయును. కావున నీవు నిన్నే యుపమానముగ దీసికొని (అనగా నే నితరుల భార్యల నాశించినచో నా భార్యల నితరు లాసించిన దోషమేమి? యని యనుకొని) న న్నాశింపక నీ భార్యలతోఁ గ్రీడింపుము.

౩౬౪ ఓ రావణా! నీవు చేయఁగూడని పని జేయునపుడు నీమేలు గోరి యిది నీకుఁ దగదని చెప్పెడి వారలే యీ పట్టణమున లేరా? లేక అట్టివార లున్నను నీ వెప్పుడును వారలయొద్దకు వెళ్ళవా? ఒక పక్షమున నీవు వెళ్ళినను సాధులయెడ జూపవలసిన వినయ విధేయ

---

11. రావణా! నిన్ను తృణముతో సమానముగా జూచుచున్నాను. కాన తృణము నన్నేమియు చేయజాలనట్లు నీవుకూడ నన్నేమియు చేయ జాల వనియెడి భావము సూచితము.

12. లేక ఎంతటి శత్రువైనను గడ్డి నోట కరచుకొన్నచో వీరులైనవారు వారిని జంప రను నీతియుండుట వలనను ఈతృణమును నీవు నోట గరచికొని రాముని సమీపమునకుఁ బోయినచో నిన్ను రక్షింపగల డనియెడి భావము సూచితము.

13. లేక పతివ్రతయగు స్త్రీ పరపురుషునితో బ్రత్యక్షముగ మాట్లాడ గూడదను నియమ ముండుటవలనను సీత ప్రత్యక్షసంభాషణమును నివారింప తృణమును గ్రుంచి యడ్డము వేసె ననియెడి భావము సూచితము.

14. రావణుడు తన సహాపఙ్క్తిని గూర్చుండ పఙ్క్తిభేదమును గల్పింప నొక తృణము నడ్డముగ వేసె ననియెడి భావమును సూచించును.

నో జాతుపరిణాశోసి వా కథ మిదం జ్ఞాతం మయా చేచ్ఛ్రిణు
త్వం తావ ద్విపరీతబుద్ధిసహిత శ్చాచారహీనో హ్యథూః. ౩౬౪

త్వాదృఙ్నీతివివర్జితం తు నృపతిం సంప్రాప్య రాష్ట్రం కులం
లంకేయం చ వినాశ మేష్యతి తవైకస్యాపరాధా ద్ధ్రువమ్
నాశే పాపకృతో౽భినందతి జన స్సర్వో౽పి కించావనే
ష్ఠాస్య త్యేవ తవాయశో౽పి సతతం తస్మా దధర్మం త్యజ. ౩౭౪

కించాహం వసుధేశితూ రఘుపతే ర్దేవో౽పయుక్తాధ్రువం
లోకేశస్య తు యస్య దక్షిణభుజం కృత్వో౽వధానం పురా
సంశ్లాఘ్యా హ మభూవ మద్య తు కథం తేఽనామకస్యాశర
త్ఛుద్ర స్యాసురనాథ! బాహుయుగళం స్ప్రక్ష్యామి సంత్యజ్య
తమ్. ౩౮౪

చోరేణాపి శనైః పదంతు పురత స్సంవీక్ష్య చౌర్యం తతః
కార్యం తేపి యదీష్టమేత దనఘం సత్థాన మార్యం భజ
త్వం నో ఘోరవధం యదీచ్ఛసి తదా దత్వాఽశు రామా
య మాం, తన్మైత్రీం కురుతా ద్భవా న్ధ్రిత మలం
స్వస్త్యస్తు తస్మాత్తు తే. ౩౯౪

తలను జూపి వారి పాదములకుఁ బ్రణమిల్లి ధర్మ మూపదేశింపు మని యడుగవా ? నీ కిదంతయు నెట్లు తెలిసెనని యనియెదవేమో, నీ విపరీతబుద్ధివలనను నీ దుష్ప్రవర్తనమును నేను దెలిసికొంటిని.

౩౭౪ రావణా ! నీ దుష్ప్రవర్తనమున నీ వొక్కడవే నశించిపోవుట కాక నీ యొక్కని యపరాధమువలన నీ రాజ్యము, నీ వంశము, నీ లంకయు నంతయు గూడ నశింపగలదు. ఇట్టిపాపివైన నీవు చచ్చినను సంతోషించు వారలేకాని యేడ్చువారలుగూడ నుండరు. ఇదియునుంగాక, నీకు శాశ్వతమయిన యపకీర్తి స్థిరముగ భూమియందు నిలిచియుండును. (అపకీర్తి యెంతదనుక భూమియందుండునో, అంతదనుక నరకము ననుభవింప వలయునని యుండెనుగాన నపకీర్తి పాలుగాకు మని బోధించెనని తెలియదగును.)

౩౮౪ ఇదియునుం గాక నేను శ్రీరామచంద్రప్రభువునకు ఉపయోగపడు దానినిగాని, నీ కుపయుక్తమయినదానిని కాను. అనగా సూర్యునకు బ్రభ (ఎండ) యెట్టిదో నేను రామునకట్టి యనన్యను. అనగా సూర్యుని నుండి యెండను వేరుపరుప జాలనట్లు రామునినుండి నన్ను వేరుపరుపజాల వని ముందుఁ జెప్పబడుచున్నది. సర్వలోకేశ్వరుడైన యెవ్వని బాహువులకు దలదిండుగా బెట్టికొని శ్లాఘింపబడితినో, అట్టి శ్రీరాముని పట్టమహిషి నగు నేను పేరు ప్రతిష్ఠలులేని యనామకుడవగు నిన్ను చేతితోనైన దాకుదునా ?

౩౯౪ రావణా ! దొంగతనము చేయువాడు గూడ ముందుగ నడుగుబెట్టి మంచి స్థానమును జూచికొనియే దొంగతనమును చేయును. కాన నీవుకూడ మంచిస్థానమును చూచుకొనుట మంచిది. కావున మంచి స్థానమైన రామచంద్రమూర్తిని భజించుము. అట్లు నీవు రాముని సేవింపకపోయిన రామబాణములు నిన్ను చిత్రవధ చేయును. కాన తత్పూర్వమే రామునకు నన్ను సమర్పించి యాయనతో మైత్రిని చేసుకొనుము. అప్పుడు నీకు మేలు గలుగును. కాని వేఱు విధముగ మేలు నీకు గలుగదు.

(16)

ధర్మజ్ఞ శ్శరణాగతావనపర శ్రీరామచంద్రప్రభు
స్త్వం తావద్యది జీవితుం మనసి చే దిచ్ఛాం కరోషి ధ్రువమ్
సీత్వా మాం త్వధునా సమర్ప్య మహతే రామాయ తత్పా
దయో, ర్ధ్యానం త్వం ప్రణాశోసి చే ద్రఘుపతే స్స్వస్త్వస్తి తే
నాన్యథా. ౮౦౪

మద్వాక్యం భవతా శ్రుతం యది నచేద్భావ్యం వదేయం శృణు
శ్రీరామస్య ధనుర్భవం రనమరం శ్రోష్య స్యసూద్భేదకమ్
సౌమిత్రేశ్చ తథా రఘూత్తమవిభోర్గంధం సమాఘ్రాయవా
తస్యాగ్రే ప్యథవా నిశాచరపతే! స్థాతుం నశక్యం త్వయా, ౮౧౪

సీతాయా వచనం నిశమ్య దనుజాధీశోఽబ్రవీ ద్విప్రియం
స్త్రీణాం సాంత్వన మేవ నోచిత మలం తాదృక్ప్రరాభాయతే
యస్యాం ప్రేమ నిబధ్యతే మహితలే తస్యాం కృపాజాయతే
తద్వధ్యా మపి నూన మద్య భవతీం నో ఘాతయామ్యాశ్వహమ్.
౮౨౪

భూజాతే భవదీయవిప్రియవచ శ్శ్రుత్వాపి మాసద్వయం
కారుణ్యా దవధిః కృతో ద్యతు మయా పశ్చా దపి త్వంతు
మామ్, నోచే త్కామయసే తదా పున రలం మత్ప్రాత
రాశాయనై, నూనం త్వం భవితాసి చేతి వచనం శ్రుత్వా
హాతం సా పున. ౮౩౪

౨౦౫ రావణా ! శ్రీరామచంద్రుడు ధర్మజ్ఞుడును, శరణాగత రక్షకుడును గాన నీవు వెళ్ళి యొక నమస్కారము చేసినను రక్షించును గాన నీవు కొంతకాలము బ్రతుకదలచితేని రాముని పాదములను బట్టినచో నీకు శుభమే చేకూరును గాని మరియొక విధముగ నీకు శుభము చేకూర దనెను.

౨౧౫ రావణా ! నామాట వినకపోయితివేని ముందు జరగనున్నది చెప్పెదను వినుము. రామచంద్రమూర్తి ధనుస్సునుండి బయలుదేరెడి ప్రాణహారకమైన బాణముల ధ్వనిని కొలది కాలములో నీవు వినగలవు. (అది యెంత ప్రాణము దీయునదియో మారీచుడు శూర్పణఖ మొదలయినవారికి దెలియును గాని, నీకు దెలియదని గూడ వ్యంగ్యము.) ఆ రామ లక్ష్మణుల వాసన నీకు తగిలినచో వారి యెదుట నీ వుండలేవనుట నిశ్చయము.

౨౨౫ సీత పై విధముగఁ గఠినముగ బలుకగా రావణుడు విని పరుషవచనములతో నిటుల సీతనుగూర్చి పలికెను. ఓ జానకీ ! నీది తప్పు కాదు. పురుషుడు స్త్రీలను నెంతెంతగా బతిమాలునో, యంతంత పరిభవింపబడును కాన స్త్రీలను బతిమాలుట తగని పని. ఎవ్వతె యందుఁ బురుషునకుఁ బ్రేమ యెక్కువ యుండునో యామె యందు దయయుండును గాన నీ పరుషవచనములచే నీవు వధ్యురాల వయినను వెంటనే చంపక విడిచిపెట్టుచుంటి ననియెను.

౨౩౫ ఓ జానకీ ! నీ పరుషవచనములను వినికూడ కృపతో నీకు నింకను రెండుమాసములవరకు గడువిచ్చితిని. పిదప నీవు నన్ను గామింపక పోయినచో నప్పుడు ప్రాతఃకాలభోజనముకు నీవు కాగలవు. అని రావణుడు పలుకగా సీత తిరిగి వానితో నిటులఁ బలికెను.

ఇష్టప్రాప్తికరోఽథవా తవ పరం శ్రేయస్కరో వా జన
శ్చాహోస్విత్త్వదనిష్టవారణకరో వా వ్యక్తి నో దృశ్యతే
రామో నామ గజో భవాంస్తు శశక స్తద్ధర్మపత్నీం తు మాం
త్యక్త్వా త్వాం భువి చార్థయే స్మనసి వా కో నామ మూర్ఖ!.
(ధ్రువమ్, ౨౨॥

శ్రీరామస్య సతీ త్వహం న భవతా శక్యాపహర్తుం ధ్రువమ్
నూనం తే విహితో విధిః పునరహం త్వన్మృత్యు హేతుస్త్వితి
పూర్వం రామ మహోహ్యా తత్రభవతా తద్దారచౌర్యం కృతం
నో చేత్తత్తు పురైవ రాఘవశరాఘాతేన మృత్యుర్భవేత్. ౨౩॥

శేశే నీచ! దశాశ్య! మే రఘుపతే రాదేశశూన్యత్వతో
నూనం మే తపసోఽనుపాలనవశా త్త్వాం నాశయామ్యద్య నో
శ్రీరామాక్షిపథంగతో యది పురా సద్యస్తదా త్వం ధ్రువమ్
భస్మీ భావగతో న కిం దశముఖ! త్వం లజ్జసే నో కథమ్. ౨౪॥

తచ్ఛ్రుత్వా వచనం తతో దశముఖః క్రుద్ధో భుజంగో యథా
నిశ్వాసం బహుశో విముచ్య చ తతః ప్రాహాథ సక్తంచరీః

౪౪ రావణా! నీ కిష్టము చేయువాడు గాని, లేక నీ శ్రేయస్సును గోరినవాఁడు కాని, లేక నీకు రాబోయెడి యనిష్టమును బరిహరించువాఁడు కాని యెవ్వఁడు పట్టణమున నున్నట్లు గన్పడదు. (ఎవ్వఁడయిన నుండినచో నీవిటులఁ జేసిలవని భావము) రాముని సంగతి నీకుఁ దెలియదు. రాముఁడనగా నొక మదపుటేనుగు. నీవు చెవుల పిల్లివి. (అనగా నట్టి మదపుటేనుగుతోఁ జెవులపిల్లి పోరాడుటకు బ్రయత్నించినట్లు నీవు రామునితో గలహించుటగూడ నుండును.) అట్టి రాముని సతినయిన నన్ను మూఢుఁడవయిన నీవు తప్ప వేఱొక డెవ్వఁడు కోరును?

౪౫ రావణా! శ్రీరాముని సతినగు నన్నపహరించి నీవు జీర్ణము చేసికొనుటకు శక్తుఁడవు గావు. ఇది నిశ్చయము. ఇట్లు చేయుట నీవు చచ్చుటకే విధి విహితమయి యున్నది. నీవు మోసముచే రాముని దూరముగ బోవజేసి నన్ను దొంగిలించి తెచ్చితివి. లేకపోయినచో రామబాణములచే నింతకు బూర్వమే చచ్చువాఁడవు.

౪౬ ఓరి నీచుఁడా! నిన్నుఁ జంపుటకు రామచంద్రమూర్తి రావలయునా? నేను భస్మము చేయలేనా? నీ కంతశక్తి యుండిన నేల చేయరాదందువా? చెప్పెదను, వినుము. రావణా! నేను పరతంత్రురాలను (అనగా భర్తయొక్క అధీనురాలను) కాన నా భర్త యనుమతి లేనిదే నిన్ను జంపుటకు నాకు స్వతంత్రత లేదు. అట్లు స్వతంత్రించి నేను జేసినచో నా పాతివ్రత్యమునకు హాని కలుగును. ఇదియును గాక నా తపస్సును బరిపాలించుట వలనను నాభర్త యనుమతి లేకపోవుట వలననే నిన్ను భస్మము చేయకుండ వదలిపెట్టితిని. శ్రీరామచంద్రునకు నీవు కన్పడినచో నింతకు పూర్వమే భస్మమగుదువు. ఇట్టి నీచపుపని జేసికూడ నీవేల సిగ్గు పడవు?

౪౭ సీత నైవిధముగఁ బలుకగా రావణుఁడు క్రుద్ధుడై త్రాచుపామువలె బుస్సుకొట్టుచు, పిమ్మట రాక్షసస్త్రీలతో నిటులఁ బలికెను.

ఏషా మద్వశగా యథాభవతి నైవ సామాద్యుపాయై స్తథా
యూయంతత్కురుతద్రుతంత్వితిసమాదిశ్యాగ్రజాద్రావణః ॥౪౭॥

ఏవం పఙ్క్తిముఖే గతే సతి తదాజ్ఞప్తాశ్చ భీమాస్తతో
రాక్షస్యో వికృతాననా శ్చ మహిజా మావృత్య చాహుర్వచః
సీతే త్వం బహుమన్యసే నచ కుత స్త్వేతం దశాస్యం విభుమ్
యో నప్తాత్మభువస్సు రేశ మజయ ద్యో జీజయ ద్యసురాన్
॥౪౮॥

కాచిత్ప్రాహ మహీసుతాం ప్రతి తదా యస్మా ద్భృగూ
ఊ్భరుహాః, వర్షంతిస్మ సుమాని యస్యతు భయా న్మేఘాశ్చ
వర్షంత్యహో. ముగ్ధే తస్య దశాననస్య విజిత త్రైలోక్య
రాజ్యస్యవై, భార్యాత్వే కిమహో కరోషి మహిజే ముగ్ధా
విలంబం పునః ॥౪౯॥

అన్యా కాచన తా మువాచ మహిజే త్రైలోక్య సంపద్భుజం
ప్రాప్యైతం దశకంధరం తు విహరాభీష్టంతు భోగాన్వితా
రాజ్యాద్భ్రష్ట మవిక్రమం తు మనుజం కిన్న్వీహసే రాఘవం
తస్మాత్త్వంతు మనో నివర్తయ పున స్త్వంనో తదీయాభవేః ౫౦

త్వచ్ఛ్రుత్వా జనకాత్మజాఽశ్రువదనా తాః ప్రత్యువాచాసురీ
ర్లోకద్విష్ట మిదం వచః కథయితుం స్త్రీణాం నయుక్తం హి వః

ఓ రాక్షస స్త్రీలారా! మీరు నాకు సీత వశపడునట్లు సామాద్యుపాయములచేఁ బ్రయత్నింపుడు. అని రక్కసుల కాజ్ఞాపించి రావణుడు తన గృహమున కేగెను.

౪౭ పై విధముగ రాక్షసస్త్రీలు రావణునిచే నాజ్ఞాపింపబడి వికార రూపములచే భయంకరులైయున్న యా రాక్షసస్త్రీలు సీతను జుట్టుకొని యిట్లుల జెప్పనారంభించిరి. ఓ జానకీ! రాక్షస ప్రభువగు రావణు డంతవాడు స్వయముగ నిన్నింతగఁ బ్రార్థించుచుండ నీవేల యతనిని గౌరవింపకుండ నుంటివో తెలియకున్నది. రావణుడన నీవు కులమున సామాన్యుగాఁ దలంచుచుంటివా? అతడు బ్రహ్మదేవునకు మునిమనుమడు. పరాక్రమమున దేవతలనేకాక దేవేంద్రునంతవానిని జయించినవాడు సుమా!

౪౯ ఆ రక్కసులలో నొక్కతె సీతనుగూర్చి యిటులఁ బలికెను. ఓ జానకీ! ఏ రావణప్రభువుయొక్క భయముచేఁ దమ్మకిందికి రావణుడు వచ్చినపుడెల్ల చెట్లు పూలవాన గురియుచుండునో, యెవ్వనివలన భయముచే నతడు కోరినపుడెల్ల మేఘములు వర్షించునో, అట్టిత్రిలోక విజయుడగు రావణుఁ డెంతో యాశపడి కోరుచుండ నీ వెందులకై యాలస్యము చేయుచుంటి వనెను

౫౦ మఱియొక రాక్షసి సీతనుగూర్చి యీ క్రిందివిధముగఁ బలికెను. ఓ సీతా! ముల్లోకములలోని యైశ్వర్యము నంతను ననుభవించుచున్న రావణుని వరించి సర్వభోగముల ననుభవించుచు యథేష్టముగా విహరించుటకు నీ కేమి భారముగా నున్నదియా? నీవు మనుష్య స్త్రీవి యగుటచే మనుష్యునకే యిల్లాలగుట గొప్పదిగా చూచుచున్నావు కాబోలు. ఓసి పిచ్చిదానా! రాజ్యభ్రష్టుడై నిర్వీర్యుడైన రాముని నింక నేల ప్రేమించెదవు? అతనినుండి మనస్సును మరలింపుము. ఇంకెక్కడి రాముడే! రాముని దానవు నీవిక కాబోవు.

౫౧ తన నీ ప్రకారము కఠినముగ మాటాడుచున్న రాక్షసస్త్రీలనుగూర్చి సీత దుఃఖించుచు నిటుల బలికెను. రాక్షస స్త్రీలారా! మీరు చెప్పినట్టి మాటలు లోకము మెచ్చునవి కాకపోవుటయే గాక

నో మాను ష్యసురస్య దారపదవీం ప్రాప్తుం కదాప్యర్హతి
ప్రాణైః కంఠగతైరపి ధ్రువమియం నాకార్య కర్త్రీత్యహం
॥౧౪

♦రాజ్య భ్రంశ ముపాగతోపి నితరాం దీనోపి భర్తా గురు
స్సూర్యం సాచ సువర్చలేవ నితరాం చంద్రం యథారోహిణీ
శక్రం తద్దయితా శచీవ సుతరాం రామాను రక్తాత్వహం
నిత్యం రామమనోవ్రతా ధ్రువమిదం వాచ్యం నచాప్యన్యథా.
॥౨౪

తచ్ఛ్రుత్వా మహిజావచః పునరలం సంమూర్ఛితాస్త్రాః క్రుధా
భూజా తాం పరుషైర్వచోభి రనఘాం సంతర్జయంతిస్మహో

♦రాజ్యభ్రంశ ముపాగత ఇతి– అస్మిన్ విషయే విష్ణు పురాణ వచనా న్యనుసంధేయాని తథాహి. కురూపోవా కువృత్తోవా దుస్స్వభావోథవా పతిః రోగాన్వితః పిశాచోవా, మద్యపః క్రోధనోపివా, వృద్ధోవాథ విదగ్ధోవా మూకో౽ంధో బధిరోపివా, రౌద్రోవాథ దరిద్రోవా కదర్యః కుత్సితోపివా కాతరః కితవోవాపి లలనాలంపటోపివా, సతతం దేవవత్పూజ్య స్సాధ్వ్యా వాక్కాయ కర్మభిః, అహంకారం విహాయాథ కామ క్రోధౌ చ సర్వదా, మనసో రంజనం పత్యుః కార్య మన్యస్య వర్జన మితి.

మహాపాపకరములు గాన మీరిట్లు పలుకుట తగదు. ఎచ్చటనైనను మనుష్యస్త్రీ రాక్షసునకు భార్య కాగలదా? నాకు ప్రాణములు కంఠగతము లయినను (అనగా మీరు నన్ను జంపినను జంపుదురుగాని) నే నెప్పుడు నకార్యమును మాత్రము చేయను.

౫౨౪ రాక్షసస్త్రీలారా! ♦ రాజ్యభ్రష్టుడు కాని దరిద్రుడు కాని మఱి యెట్టివాడయినను నాభర్త నాకుగొప్ప. సూర్యుడు తన వేడిమిచే తపింపజేయుచున్నను నతనిని విడిచి సువర్చల యున్నదా? అటులను చంద్రుని రోహిణి యనుసరించి యుండినటులను, శచీదేవి యింద్రుని ననుసరించి యున్నటులను, శ్రీరామునియందు ననురక్తి గలిగి పతివ్రతనయి యున్న నేనుగూడ నెల్లప్పుడు శ్రీరాముని ననుసరించి యుండుదాననేకాని వేఱుగాదు. ఇది నిశ్చయము, కాన మీరు మఱియొక విధముగఁ జెప్పఁగూడదు. (అని సీత పలికెను.)

౫౩౪ సీత చెప్పిన మాటలను విని యారక్కసు లందరును క్రుద్ధులయి పరుష వచనములతో సీతను బహువిధముల భయపెట్ట నారంభించిరి. ఆ రక్కసులలో నొక్కతె వారలతో నిటులఁ బలికెను. ఓ రక్కసు

---

♦ రాజ్యభ్రష్టుడుగాని దరిద్రుడుగాని ఈసందర్భమున - విష్ణుపురాణ వచనముల యర్థము స్మరణీయమయి యున్నది. భర్త కురూపియైనను, దుర్వృత్తిగలవాడైనను, త్రాగుబోతైనను, చెడు స్వభావము గలవాడైనను, రోగియైనను, దయ్యము పట్టినవాడైనను, కోపిష్ఠుడయినను, ముసలివాడైనను, మోసగాడైనను, మూగవాడైనను, గ్రుడ్డివాడయినను, చెవిటివాడైనను, క్రూరుడయినను, దరిద్రుడైనను, లోభియైనను కుత్సితుడయినను, పిరికివాడైనను, జూదరియైనను, పరస్త్రీకాముకుడైనను మరియెట్టివాడయినను భర్తను పతివ్రతయగు స్త్రీ దేవుని వలె నెల్లపుడు మనోవాక్కాయములచేఁ బూజింపవలయును. భర్తవిషయమై యహంకారము, దుష్కామము, క్రోధము విడువవలయును. భర్తమనస్సును సంతోష పెట్టవలయును. భర్త సంతోషింపని పనులను వదలవలయును. (అను విష్ణుపురాణ వచనములనుసంధేయములు.)

కాచిత్ప్రిహా నిశాచరీ దుశ్చరితమిమాం సంప్రాప్య తాన్ప్రేలుకా
చాస్వాద్యా௨థ నికుంభిలాభువి పరం నృత్యామ సర్వావయమ్.
౨౩॥

ఏతస్మిం త్రిజటా సమాగతవతీ కాలే తు వృద్ధా௨సురీ
ప్రాహైవం తు నిశాచరీ రవనిజా నో దూషణీయా తతః
రామోనామ పరాత్పరో జనకజా సాక్షాద్రమాహి ధ్రువమ్
దృష్టో௨ద్యైన మయా సుదారుణతమ స్వప్నో௨పి తం వచ్మ్యహమ్. ౨౪॥

స్వప్నే ధూతనయా శుభాంబరధరా చాలంకృతా సుస్మితా
శ్రీరామేణ శుచిస్మితేన సహితా హంసోహ్యమానే శుభే
ఏకస్మిన్నృభగే చ వాహానతలే దృష్టా వ్రజంతీ మయా
సర్వాస్త్వజ్జనకాత్మజాం పునరిమాం యాచం త్వభీత్యైదుఃతమ్. ౨౫॥

♦రామోలక్ష్మణసంయుతో ద్విరద మప్యారుహ్య సీతాన్వితో
గచ్ఛన్నేవ మయా త్వదృశ్యత తతో௨ప్యస్యా శ్శుభం సంభవేత్
కించాయం దశకంధరో௨నుజయుత స్తైలాను లిప్తాంగకో
నూనం యామ్యదిశం వ్రజ న్నివ మయా స్వప్నే త్వసందృశ్యత.
౨౬॥

---

♦ స్వప్నాధ్యాయే బృహస్పతివచన మేవం సందృశ్యతే.
తథాహి– ''ఆరోహణం గోవృషకుంజరాణాం ప్రాసాదశైలాగ్ర
వనస్పతీనాం, విష్ఠానులేపో రుదితం మృతం చ స్వప్నే ష్వగ
మ్యాగమనం చ ధన్యమ్'' ఇత్యాది నాగజారోహణస్య శుభ

లారా ! ఇంక సీతను దయదలచిన ప్రయోజనములేదు. ఈమెను జంపి మాంసమును ముక్కలుగా జేసి మన మందరము మానుషీ మాంసపుముక్కలను కల్లులో నద్దుకొని తిని యానందముతో నికుంభిలలో గంతులు వేయుదమని పలికెను.

౫౪ ఈ సమయమున త్రిజట యను రక్కసి యచ్చటకు వచ్చి యారాక్షస స్త్రీలతో నిటులఁ బలికెను. ఓరక్కసులారా ! మీరు సీతను బాధింపకుడు. రాముడనగా సామాన్య మానవుడని తలపకుడు. సాక్షాత్పరాత్పరుడు. సీత యన సాక్షాల్లక్ష్మియే యని తెలిసికొనుడు. ఇప్పుడు నా కొక స్వప్నముకూడ వచ్చెను. ఆస్వప్నము మహా దారుణమైనది. ఆ స్వప్నవృత్తాంతము జెప్పెదను వినుడు.

౫౫ ఓ రక్కసులారా ! సీత సర్వాలంకారశోభితయై దివ్యవస్త్రధారిణియై మందహాసము చేయుచు రామచంద్రమూర్తితోఁ గలసి హంసలచే మోయబడుచున్న యొక దివ్యవాహనమునఁ గూర్చుండి వెళ్ళుచున్నట్లు కలలో నాకుఁ గన్పడెను. అందువలన మీర లందరును సీతను నిందింపక యభయదానమును సీతను బ్రార్థింపుడు.

౫౬ ఓరక్కసులారా ! ఇంకను జెప్పెదను వినుడు. రామలక్ష్మణులం సీతాసమేతులై * భద్రగజము నెక్కి వెళ్ళుచున్నట్లు గూడఁ గల గంటిని. తప్పక సీతకు శుభము చేకూరును. ఇక రావణ విషయమై యేమి కలగంటినో చెప్పెదను వినుడు. రావణుడు కుంభకర్ణాదులతోగూడ నూనె రాచుకొనిన శరీరముగలవాడై దక్షిణ దిక్కుగా బయనమై వెళ్ళుచున్నట్లు కలలోఁ గన్పడెను. ( ఈ కల రావణున కనిష్టసూచక మయినది)

* స్వప్నాధ్యాయమున బృహస్పతివచన మిట్లు కనబడుచున్నది. (ఏమన ) "గోవుమీదను, వృషభముమీదను, ఏనుగుమీదను, మేడమీదను, పర్వతముమీదను, చెట్టుమీదను ఎక్కినట్లును, పురీషము పూసికొనినట్లును, తా నేడ్చినట్లును, తాను మృతినొందినటును, పొందగూడని స్త్రీని బొందినట్లును కల వచ్చిన శుభము కలుగును."

సేవధ్వం మహిజాం దుహితం రఘుపతే రాయాతి ఘోరం భయం
సీతేయం భవతీ ష్వనుగ్రహ మలం కుర్యా ద్యదీమాస్తు వః
త్రాతుం♦ రామభయా దలంభవతి తద్యాచధ్వ మే వాభయమ్
రాక్షస్యోద్య నిమత్త మేతదపి వో వచ్మ్యద్య సంత్రాయతాం
॥౭౪

---

సూచకత్వం ప్రతిపాదిత మితి విజ్ఞాయతే. తథా దక్షిణదిశి తైలాను లిప్త శరీరస్య గమనం సద్యోమరణ సూచకమితి వేద్యమ్. కేచి చ్ఛూన్యవాదిన స్స్వప్న స్యాయథార్థతాం వదంతి తత్తోఽవిచార పేశల ఏవైతి ద్వాదః, యతోఽయం వాద శ్రుతిస్మృతీతిహాసపురాణాదీనా మనుభవస్య చ విరుద్ధోఽభూత్. కించ, అస్మిన్నేవ రామాయణే దశరథ స్వప్న భరతస్వప్న త్రిజటా స్వప్నానా మనుభవేన యథార్థతా సంబభూవ. పరంతు ధాతువైషమ్యావశేన సమాగత స్వప్నా నా మేవాసత్యతా వక్తవ్యా. నత్వన్యదీయానామన్యథా స్వప్న ఫలశాస్త్ర స్యాస్యత్ర విలాపతా సంభవిష్యతి. కించ స్వప్న తత్ఫల వివరణం బృహదారణ్యకే 4-3-9 పరిపాఠకే ద్రష్టవ్య మిత్యలం విస్తరేణ.

♦రామచంద్ర స్సీతాసంతర్జనాదికృతవతీ ర్నిశాచరీ ర్వధిష్యతీత్యనేన భగవా న్స్వభక్తావమానకృతో జనాన్ దండయే దితి సూచ్యతే. కించ తేషా మపరాధబలీయస్త్వే వంశనాశ మపి కురుత ఇతి వేద్యమ్. యథా ద్రౌపదీకేశపాశా కర్షణ కిల్బిషకృతాం కౌరవాణాం వంశమపి భగవాన్నిర్మూ

౨౭౪ ఓ రాక్షసాంగనలారా! మీరు సేవింపుడు (సేవించుట యెందు కనగా, రామచంద్రమూర్తి సీతను దీసుకొని పోవుటకు వచ్చినపుడు తన భార్యను బాధించిన మిమ్ములను, రాముడు ♦ చిత్రవధ చేయును గాన రామునివలన భయములేకుండ చేయును. కాన నీమెను భజింపుడని భావము.) సీతను బ్రిసన్నురాలినిగా మీరు చేసికొనిరేని రాముని భయమునుండి మిమ్ములను నామె రక్షించును. కాన నామెను నభయము నీయుమని ప్రార్థింపుడు. మరియు మీరు ప్రార్థించిన నిదివరకు మీ రామె విషయమై చేసిన పాపమునకు ప్రాయశ్చిత్త మగును.

---

ఈ మొదలయిన వచనములను విచారించినచో గజారోహణము శుభసూచక మని తెలియబడు చున్నది. అట్లే నూనె పూసికొని దక్షిణదిక్కును గూర్చి వెళ్ళినట్లు కలగనుట సద్యోమరణసూచక మని తెలియదగును. కొందరు శూన్యవాదులు స్వప్నమే యసత్య మని వాదించెదరు. ఆ వాదము విచారణ చేయకుండ చెప్పినదియే యగును. (ఏలనన) స్వప్నమసత్య మనువాదము శ్రుతి స్మృతిపురాణాదులకును, అనుభవమునకుగూడ విరుద్ధమయినది. ఈ రామాయణముననే దశరథస్వప్నము, భరతునకు వచ్చిన స్వప్నము, త్రిజటకు వచ్చిన స్వప్నము, సత్యము లయినందునను పైవాదమునకు ఆధారము లేదు. కాని ధాతువైషమ్యముచేత వచ్చిన స్వప్నములు గాని, పగటి స్వప్నములు గాని యథార్థము కాకపోవచ్చును గాని యితరస్వప్నములు మాత్రము అయథార్థములు కావు. లేకపోయినచో స్వప్నశాస్త్రము ఉన్మత్తప్రలాపము వంటిది కావలసి వచ్చును. స్వప్న విషయమయిన వివరణము చూడవలయుననిన బృహదారణ్యకోపనిషత్తు నందు 4-3-9 ప్రపాఠకమున జూడదగును.

♦ చిత్రవధ చేయును. దీనివలనఁ దెలియున దేమనగా తన యాశ్రితుల నవమానించినవారిని బాధించినవారిని భగవంతుడు దండించునను ధర్మము సూచితము. వారివారి దోషములకొలది వంశనాశనముగూడ జేయును. ఎట్లనగా ద్రౌపది నవమానించిన కౌరవుల వంశనాశనమే

అస్యా శ్చక్షు రతీవ సంస్ఫురతి తద్బాహుశ్చ కంపేఽధునా
శాఖాసంస్థితనీడ మేత్య విహగ స్తుష్టస్తు సుస్వాగతాం
వాచం భూతనయాం వదన్నివ యథా సంచోదయ న్సంస్థిత
స్తస్మాన్నూన మియంభవిష్యతి శుభోదర్కా-ద్రుతం భూమిజా
౫౮॥

సమీపే వర్తతే రాత్రిచరాణాం రాఘవాద్భయం
రావణస్సర్వనాశాయ సీతా మానీతవా న్ధ్రువం ౫౯॥

ఇతి తస్యా వచశ్శ్రుత్వా రాక్షస్యో భయవిహ్వలాః
అపసృత్య ద్రుతం దూరం సుషుప్తాః క్రమాద్వనే ౬౦॥
పశ్చాత్సా జనకాత్మజా రఘుపతిం సంస్మృత్య దుఃఖాన్వితా
స్వాంతేఽమన్యత కీదృశం కృత మహో పూర్వం మయా
దుష్కృతమ్, యేనేదం బహుదుఃఖ మాప్త మధునా ధిగ్జన్మా
మనార్యాంతు మామ్, ధిఙ్మస్యా త్పరవశ్యతా మహ మసూ
నద్య త్యజేయం ధ్రువమ్. ౬౧॥

---

లితవానభూత్. తత్రైవ సీతాపరాధకృతం రావణం సబంధు మిత్రం శ్రీరామో వినాశయతిస్మే త్యేవమాది దృష్టాంతైః పతివ్రతావమానకృతాం మహత్కష్టం భవిష్యతీతి తేషాం వంశోఽపి నశ్యతీతి వేద్యమ్.

౫౮౹ ఓరక్కసులారా! నామాట యసత్యమేమో ప్రత్యక్షముగా నామెకు గలుగుచున్న శుభశకునములను జూడుడు. సీతయొక్క యెడమ నేత్రము ఉండియుండి యెట్లదురుచున్నదో చూడుడు. మరియు నామెయొక్క యెడమభుజముకూడ నదరుచుండెను. ఇది యామెకు శుభసూచకము. ఇంకను బహిరంగమయిన శుభసూచకములను జెప్పెదను జూడుడు. ఏ వృక్షము క్రిందను సీత కూర్చొని యుండెనో, ఆ చెట్టుకొమ్మయం దుండిన గూటిలోని పక్షులు సీతను గూర్చి స్వాగత వచనములను (నీభర్త శీఘ్రముగ వచ్చును. నీవు దుఃఖింపవలసిన కాలము కాదను మాటలను) జెప్పుచున్నవి వలెను, ముందు కాలమున నీకు శుభము కలుగునని ప్రేరేపించుచున్నవి వలెఁ గూయుచుండెను. కాన నీమెకు శుభము తప్పక చేకూరును.

౫౯౹ ఓ రక్కసులారా! ఎప్పుడో రాక్షసులకు భయ మున్నదని తలంపకుడు. కడు సమీపములోనే రాక్షసులకు భయోత్పాతము గలుగనున్నది. రావణుడీ సీతను దెచ్చి లంకలో నుంచుట సర్వనాశనమునకే యని తెలిసికొనుడు.

౬౦౹ ఈ ప్రకారముగా త్రిజట చెప్పగా విని రక్కసు లందరును భయపడి తొలగి యచ్చటచ్చట చెట్లక్రింద బండుకొని క్రమముగ నిద్రించిరి.

౬౧౹ పిమ్మట సీత రామచంద్రమూర్తిని స్మరించి తన కష్టములనుగూర్చి దుఃఖపడుచు నిట్లు తన మనస్సున తలంచెను. నేను రాక్షసులవలన నిట్టి కష్టముల ననుభవించుటకుఁ బూర్వమునం దెట్టి దుష్కృత్యమును (పాపమును) జేసితినో గదా! ఇట్టి దౌర్భాగ్యవతినగు నేను బ్రతికిననేమి చచ్చిననేమి? ఇట్లు పరాధీనురాలనయి యుండుటకంటె ప్రాణములను వదలి పెట్టుటయె మేలని తలంచెను.

చేసెను. సీతాదేవిని బాధించిన రావణునకు వంశనాశన మయ్యెను. దీనివలన పతివ్రతల నవమానించు వారలు బాధించు వారలు వంశనాశ మగుదు రని సూచిత మయినది.

నూనం మే హృదయం దురశ్మసదృశంయద్వాఽఽయసం వా
భవేన్నో చేద్భర్తృవియోగజాధివశతః కిం నావశీర్ణం భవేత్
శ్రేయ స్స్యా న్మమ జీవితాదపి మృతి స్సంత్యాజ్య రామం స్థితే
స్తస్మాదద్య మృతా భవేయ మహ మాశూద్బంధనం కుర్వతీ ౬౨

ఇత్యాలోచ్య తు భూమిజాత్మమరణే త్వన్వేషమాణా తతః
కించిత్సాధన మాశు భూరుహవసచ్ఛాఖాం సమాలంబ్య సా
కర్తుంచాయత తాశయావిరహితా చోద్బంధనం వై యదా
♦తస్యా వామభుజోఽస్ఫురత్పున రసౌ సంచింత్యతత్యాజ తత్. ౬౩

---

♦ స్త్రీణాం వామనేత్ర వామభుజస్పందనస్య శుభసూచకత్వస్మరణేన స్వీయమరణోద్యమా త్సీతావిరరామేతి వేద్యమ్. కించ పున స్సంచిం త్యేత్యనేన స్వీయమరణోద్యమస్య శాస్త్రవిరుద్ధతా మాలోచ్య బలవన్మరణోద్యమా త్సా విరరామేతి చ వేద్యం. తథాహి-"అతిమానా దతిక్రోధాత్ స్నేహాద్వా యదివా భయాత్, ఉద్బధ్నీయా త్స్త్రీపుమాన్వా గతిరేషా విధీయతే, పూయశోణితసంపూర్ణే త్వంధే తమసి మజ్జతి, షష్టి ర్వర్ష సహస్రాణి నరకం ప్రతిపద్యతే, నాశౌచం నోదకం నాగ్నిం నాశ్రుపాతం చ కారయేత్-" ఇతి. కించ సంచింత్యే త్యనేన మహాత్మనో జనకస్య పుత్రీసత్యహ ముద్బంధనం నీచ కర్మ కథం కుర్యామితి వా తస్మా ద్విరరామ; యద్వా రామ లక్ష్మణౌ మాం నేతుకామౌ ప్రయతంతౌ యది మన్మరణే

౬౨ నిశ్చయముగ నా గుండె రాతిగుండే కావచ్చును. లేక యినుముతో చేయబడిన దయినదై యుండవలెను. లేకపోయినచో నాభర్తయొక్క యెడబాటువలన గలిగిన మనోవ్యథచే నింతకుఁ బూర్వము నా గుండె బ్రద్దలు కాకపోవునా? కాన నా భర్తను విడిచి ప్రాణములతో నుండుటకంటె మృతినొందుటయే మంచిది. కాన నిప్పుడే యురిపోసుకొని చచ్చెదనని (సీత తలంచెను.)

౬౩ ఇవ్విధముగ సీత యాలోచించి చచ్చుట కేదయిన సాధనమున్నదేమో యని వెదకుచు తాను నివసించిన చెట్టుకొమ్మను బట్టుకొని నిరాశ చేసికొని యురిబోసికొనుటకు యత్నించుచుండగా నామెయొక్క యెడమభుజము వెంట వెంట నదరగా సీత * తిరిగి కొంత యాలో

*స్త్రీల కెడమభుజ మదురుట యెడమకన్ను దురుటయు శుభసూచకములు గావ వెంటనే తన యుద్యమమును విరమించెను. మఱియు తిరిగి యాలోచించినది యనుటచే, తన యుద్బంధనోద్యమము శాస్త్ర విరుద్ధమైనదని గ్రహించి బలవన్మరణోద్యమమునుండి విరమించెనని తెలియదగును. శాస్త్రముకూడ నవ్విధముగనే చెప్పుచున్నది. (ఎట్లన) "అవమానములవలనగాని, అతికోపముచేతగాని, స్నేహముచేగాని, భయముచేగాని పురుషుడుగాని, స్త్రీగాని, బలవన్మరణమును బొందినయెడల నఱువదివేల సంవత్సరములు దుర్గంధభూయిష్ఠమైన యంధతామిస్ర నరకమునందు బడియుండవలెననియు, అట్టి బలవన్మరణమును బొందినవారికి సూతకముగూడ పట్టనక్కర లేదనియు దర్పణములు విడువ నక్కర లేదనియు, అగ్ని సంస్కారము చేయనక్కరలేదనియు, కన్నీరుకూడ విడువగూడదనియు నుండెను. లేక జనకునివంటి మహాత్మునకు కూతునై యిట్టి నీచపుపని యెట్లు చేయుదునా యనియు లేక రామలక్ష్మణు లేమైన నన్ను గొనిపోవఁ బ్రయత్నించుచుండిరేమో, నేను చచ్చినచో నాడుదానిని రక్షింపలేక

త్యక్త్వోద్బంధనయత్నం తు నిమిత్తస్య శుభస్య వై
ఫలం కిమితి చిత్తే సా చింతయంతీ స్థితా తదా. ౬౪

ఆశ్చర్యరామాయణే సుందరకాండే
పంచమస్సర్గ స్సమాప్తః.

---

## షష్ఠ స్సర్గః.

పశ్చాత్తత్ర మరుత్సుతో వనసుతా నక్తంచరీభాషణం
శ్రుత్వా త త్రిజటావచోపి మహిజాం దేవీం యథానందనే
దృష్ట్వా చింతయ దేవ మాత్మని మయాదృష్టా పురీయం పున
ర్లంకేశస్య తు వైభవం చ కిమత స్సీతా మనాశ్వాస్య మే. ౧

రామో మాం యది భూమిజాస్థితిగతీ పృచ్ఛేత్తదాహం పునః
కింబ్రూయా మహ మద్య భూమితనయా మాశ్వాస్య
యామి ద్రుతమ్, కిం త్వేనా మహ మద్య మానుషగిరా
సంభాషయేయం యది, ప్రాయో మాం కపిరూపధృద్దశ
ముఖం మత్వా న మాం భాషతే. ౨

---

''స్వాశ్రితారక్షణాశక్తా తావితి'' తయోరపకీర్తి స్సమేష్యతీతి
వా సంచింత్య తస్మా ద్వీరరామేతి వా వేద్యమ్.

చించి తనకు గలిగిన శుభశకునములవలనఁ దన యుద్యమమును విరమించెను.

ఆశ్చర్య రామాయణమున సుందరకాండమున
అయిదవ సర్గము ముగిసెను.

---

## ఆఱవ సర్గము

౧ అనంతరము హనుమంతుడు సీతకును రాక్షస స్త్రీలకును జరిగిన సంభాషణమును, త్రిజటయొక్క స్వప్నవృత్తాంతమును విన్న పిదప నందన వనముతో సమాననుగు నా యశోకవనమునందున్న సీతను జూచి తన మనమునం దిటుల నాలోచించెను. రావణుని పురమును వాని యైశ్వర్యమును గూడ జూచితిని. ఇక సీతాదేవికి భర్తయొక్క యోగక్షేమములను దెలియజేయుట యిపుడు చేయదగిన కార్యమయియుండెను. (అని యాలోచించెను.)

౨ ఈమెతో సంభాషింపకుండగ రామచంద్రమూర్తి సమీపమునకు నేను బోయినచో హనుమంతా! సీతను జూచితివా! ఆమె స్థితి గతు లెట్లున్నవి? ఏమి చెప్పినది? అని నన్ను రామచంద్రమూర్తి యడిగినచో నే నేమి చెప్పుదును? చూచినాను గాని మాట్లాడి రాలేదని చెప్పినచో వెంటనే భస్మము చేయును గాన మాట్లాడియే పోవలయును. ఈమె మానుషి కాన మనుష్యభావతోనే మాట్లాడవలయును. అప్పుడును బాధయే కన్పడుచున్నది. క్రోతి మనుష్యభావతో మాట్లాడుచున్నది రావణుడే యీ క్రొత్తివేషముతో వచ్చెనేమో యని సీత సందేహపడవచ్చునని తలంచెను.

---

చావవిడిచిరను నపకీర్తి రామలక్ష్మణులకు వచ్చునేమో యని కాని యాలోచించిగూడ మరణోద్యమమును విరమించెనని తెలియవలెను.

కిం కుర్యాం మహా మేతయా పునరసంభాష్యైవ యాయాంయది
ప్రాణత్యాగ మియం కరిష్యతి మహా న్దోషో భవే న్మే ధ్రువమ్
ఇత్యాలోచ్య మరుత్సుతస్తు మతిమా న్రామప్రవృత్తిం క్రమా
ద్వక్తుం ప్రాక్రమతైవ మాశు విటపప్రచ్ఛన్న దేహ స్తతః. 3

రాజా పూర్వ మువాసనై దశరథ స్సత్పుణ్యశీలో గుణీ
పుత్రోఽస్య ప్రథమో విశేషగుణవా న్ధానుష్కచర్య స్తథా
ధర్మస్య స్వజనస్య చాపి సతతం సంరక్షితా రాఘవః
పిత్రాజ్ఞావశతస్తు దండక మగా జ్జాయానుజాభ్యాం యుతః ౪

తద్రామేణ ఖరాదిరాక్షసచయోఽనాయాసతోఽహాన్యత
శ్రుత్వా రాక్షససంహృతిం దశముఖోఽమర్షాత్పరం మాయయా
శ్రీరామం సమపోహ్య చాపహృతవా న్రామప్రియాం రాఘవః
పశ్చాదాత్మకళత్రమార్గణకృతే సౌమిత్రిణా నిర్గతః. ౫

సుగ్రీవేణ చకార రాఘవవిభు ర్మైత్రీం తతో వాలినం
హత్వా వానరరాజ్య మాశు నిఖిలం తస్మై దదౌ రాఘవః
పశ్చాత్తత్కపినాయకేన సహసాఽఽదిష్టా స్తతో వానరా
స్సర్వత్రాపి విచేతు మాగు రహ మ ప్యాగాం తదర్థం ధ్రువమ్. ౬

సంపాతే ర్వచనా త్సముద్రతరణం కృత్వా సమాగామహం
యాదృగ్లక్షణసంయుతా జనకజా రామేణ సంవర్ణితా

౩ ఇదియునుంగాక నేను మాటాడకుండఁ బోయితినేని యీమె తప్పక ప్రాణత్యాగము చేసికొనును. నాకు మహాదోషము సంభవించును. ఇట్లు బుద్ధిమంతుడగు హనుమంతుడు దూరాలోచనము చేసి యామెతో మాటలాడి వెళ్ళుటయే మంచిదని నిశ్చయించుకొని యామెకుఁ బ్రత్యక్షముగ గనబడకుండఁ జెట్టుకొమ్మల చాటుననుండియే యామెకు నమ్మకము గలుగునట్లు శ్రీరాముని సమాచారమును మొదలునుండి యీ క్రింది విధముగఁ జెప్ప నారంభించెను.

౪ పూర్వము దశరథుడను మహారాజు పుణ్యశీలుడును సద్గుణ సంపత్తి గలవాడు నొక డుండెను. ఆ దశరథునకుఁ బెద్దకొడు కొకఁడు గలడు. ఆయన పేరు రాముడు. ఆయన సర్వజ్ఞత్వ సర్వశక్తిమత్త్వాది విశేష గుణములు గలవాడును, ధనుర్ధరులలో శ్రేష్ఠుడును, ధర్మమును, స్వజనమును రక్షించువాడు నయియుండెను. అట్టి రామచంద్రమూర్తి తండ్రి యాజ్ఞా ప్రకారము తన తమ్మునితోడను, భార్యతోడను గూడ దండకారణ్యమును బొందెను.

౫. ఆ రామచంద్రమూర్తి యరణ్యమునందున్నపుడు ఖరదూషణాదుల ననాయాసమునఁ జంపెను. ఇట్లు ఖరదూషణాదులను జంపిన వార్తను బిదప రావణుడు విని సహింపలేక మాయలేడి నెపమున రాముని మోసగించి దూరముగఁ జేసి రామచంద్రమూర్తి యొక్క భార్య యయిన సీతను రావణు డపహరించిన పిదప రామచంద్రమూర్తి తన తమ్మునితోగూడ సీతను వెదకుచు బయలుదేరెను.

౬ పిమ్మట రామచంద్రమూర్తి క్రమముగ సుగ్రీవునితో మైత్రిని జేసెను. ఆ సుగ్రీవుని నిమిత్తమై వాలిని రామచంద్రమూర్తి చంపి వానర రాజ్యమున సుగ్రీవుని నభిషిక్తునిఁ జేసెను. పిమ్మట సుగ్రీవుడు వెంటనే తన వానరుల నందరును సీతను వెదకుటకై నలుదిక్కులకు బంపెను. అట్లు సుగ్రీవునిచేఁ బంపబడి నలుదిక్కులకు వానరులు వచ్చిరి. నేనుగూడ సీతాన్వేషణమునకై వచ్చినవాడను.

౭ ఇట్లు సీతాన్వేషణమునకై వచ్చిన నేను జటాయువు యొక్క సహోదరుడైన సంపాతి చెప్పిన మాటను (అనగా సీత లంకలో నశోక

తాదృగ్లక్షణసంయుతా త్రితు మయా దృష్టాంగనానిశ్చయా
త్త్వైవేయం త్వితి నిశ్చినోమి నితరాంధన్యో భవంచాధునా .౭.

ఇత్యుక్త్వా విరరామ మారుతసుత శ్శ్రుత్వా వచో మారుతే
ర్భూజాతా త్వథ విస్మయం గతవతీ వృక్షం పరీక్ష్యాభితః
తిర్యగూర్ధ్వ మధశ్చ వీక్ష్య మహీజా శాఖాంతరే సంస్థితం
తేజఃపుంజవిభాసమాన మతులం వాతాత్మజం త్వైక్షత. ౮
దృష్ట్వాభూమిసుతా కపిం హృది తత స్సంచింతయామాస సా
స్వప్నో వాయమహో తథాసతి కపే స్సందర్శనం మే పున
స్స్వప్నే శాస్త్రనిషిద్ధమేవ భవతా త్తదా రఘువాభ్యాం శుభమ్
స్వప్నో నాయమహో యతో మమపున ర్నిద్రైవ శోకేన నో ౯

సంచింత్యైవ మనేకథా జనకజా నైశ్యానరాయాత్మభూ
శ్శక్రాభ్యాంచ నమోవిధాయ నితరా ముద్దిశ్య తాన్ప్రాహ సా
భో దేవాః కపినాద్య మేఽగ్రతఇదం యత్ప్రోక్త మేతత్పున
స్సత్యం చాస్తు నచాన్యథాతు భవతాద్యుష్మత్ప్రసాదా
ద్ధ్రువమ్. ౧౦

వనమునం దున్నది యని దూరదృష్టిగల సంపాతి చెప్పినమాటను) బట్టి శతయోజన విస్తీర్ణ మయిన సముద్రమును దాటి యిచటకు వచ్చితిని. సీత యెట్టి లక్షణములు గలదిగా నుండునని రామచంద్రమూర్తి నాకుఁ జెప్పి పంపెనో, అట్టి లక్షణములు గల స్త్రీని నేనిచ్చటను జూచితిని. ఆమెయే యీమె యని తప్పక నిశ్చయించుచుంటిని. మహాపతివ్రత యయిన సీతయొక్క దర్శనముచే నే నిపుడు ధన్యుడ నైతిని.

౮ ఇట్లు చెప్పి హనుమంతు డూరకుండగా, నా వాక్యములను విని సీత యాశ్చర్యపడి, యెవ రీ మాటలు చెప్పినవార లని క్రిందను మీదను చెట్టుపైనను తేరి పారజూచి క్రమముగఁ జెట్టుకొమ్మల చాటు నందున్న సూర్యతేజస్సుతో సమానమైన తేజస్సుచే నొప్పుచున్న హనుమంతునిఁ జూచెను.

౯ ఇట్లు హనుమంతుని సీత చూచి తన మనమునం దిటుల నాలోచించెను. ఇది యేమయిన కలయా? కలయైన పక్షమునఁ గలలోఁ గోతినిఁ జూచుట కీడని శాస్త్రము చెప్పుచున్నది. కావున కీ డేదియో నాకుఁ గలుగనున్నది. రామలక్ష్మణులకు మేలు గలుగుగాక యని తలంచుచుఁ బిదపఁ నిట్లు నిశ్చయించెను. ఇది కలయైయుండదు. ఎందువలన ననగా, దుఃఖముచే బాధపడుచుండిన నాకు నిద్ర యెట్లు వచ్చును? నిద్రవచ్చిన కదా కల వచ్చుట. ఇది కలగాదని స్థిరపరచుకొనెను.

౧౦ ఇంక ననేకవిధములుగ నాలోచన జేసి (నిజముగ రామదూతయే యితడయిన పక్షమున నింత సముద్రమును చిన్నక్రోతి యెట్లు దాటుననియు, నొక పక్షమున సముద్రమును దాటినను నిర్భయముగ లంకలో బ్రవేశించుట గూడ నమ్మరాని విషయమనియు నిటుల ననేకవిధములుగ నాలోచించి) పిదప నింద్రాగ్నులకును బ్రహ్మకును నమస్కరించి యామె యాదేవతల నిట్లు ప్రార్థించెను. ఓ దేవతలారా! ఇప్పు డీ కోతి నాయెదుటఁ జెప్పిన మాటలన్నియు మీ యనుగ్రహముచే సత్యములే యగుగాక, దానికి భిన్నముగాఁ గాకుండు గాక (యని ప్రార్థించెను.)

పశ్చా న్మారుతనందనోఽపి సహసా తస్మాద్ద్రుమాద్విద్రుమా
భాస్యోయం క్రమశోఽవతీర్య మహిజాం నత్వాంజలింమూర్ధ్ని సః
కృత్వా ప్రాహ శివేఽబ్జనేత్రయుగళా దుఃఖోద్భవం, వార్యలం
పౌనఃపున్యతఏవ కిం స్రవతి భో మాత ర్మమేదం వద. ౧౧

కా త్వం దేవి సురాంగనా కిమథవా కిం నాగకన్యాథవా
త్యక్త్వా చంద్రమసం మహీతలగతా కిం రోహిణీ వాఽథవా
సిద్ధానాం పునరంగనా కిమథవా త్యక్త్వా వసిష్ఠం క్రుధా
చాయాతా కి మరుంధతీ త్వమితి మే భాతి ధ్రువం బ్రూహి మే ౧౨

దృష్టే వ్యంజనలక్షణాదినిచయే త్వం రాజపత్నీతి మే
భాతి త్వం ధ్రువ మాశరాధిపతినా పూర్వం జనస్థానతః
పంక్త్యాస్యేన బలాద్ధృతా యది మహిజాతాసి చే త్తేనమో
మహ్యం బ్రూహి యథార్థ మాశు విశయో దేవ్యద్య మాం
బాధతే. ౧౩

వశ్చా న్మారుతికీర్తితా ద్రఘుపతే ర్నామానుసంకీర్తనా
ద్దృష్ట్వా భూతనయా జగాద వచనం మందం మరున్నందనమ్
త్రైలోక్యప్రథితస్య వై దశరథస్యాహం స్నుషా భూపతే
ర్వైదేహస్య సుతాఽభవం రఘుపతే ర్జాయాతథాహం పునః. ౧౪

వాక్యాత్స్వీయపితుర్మయా ద సహిత స్సౌమిత్రిణా రాఘవో
గత్వా దండకకాననంతు సుచిరం కాలం పున ర్నీతవాన్

౧౧ ఇంతమాత్రము తనయందు విశ్వాసము గలదయ్యెను గదా యని సంతసించి పగడపుకాంతి గల ముఖము గలిగిన యా హనుమంతుడు క్రమముగఁ జెట్టుపైనుండి దిగి వినయపూర్వకముగ సీతకు నమస్కరించి చేతులు జోడించి శిరమునం దుంచుకొని యిటులఁ బలికెను. ఓ మంగళప్రదురాలా? ఓ తల్లీ! నిన్ను బ్రార్థనాపూర్వకముగా నడుగుచుంటిని. తామరరేకులనుండి పడు నీళ్ళవలె నేల కన్నుల నుండి నీరు గారుచుండెను? నాయం దనుగ్రహించి చెప్పుము.

౧౨ ఓ దేవి! నీ వెవ్వతెవు? నీవు దేవతా స్త్రీవా? నాగకన్యకవా? లేక చంద్రుని విడిచి భూమిమీదకు వచ్చిన రోహిణివా? లేక సిద్ధాంగనవా? లేక కోపముచే వసిష్ఠుని విడిచి వచ్చిన యరుంధతివి కావుగదా? నీ శుభలక్షణములను జూచిన నీవు మానవస్త్రీవి గావని తోచుచున్నది.

౧౩ అమ్మా! రాజస్త్రీల కుండవలసిన లక్షణములు నీయం దుండుటవలన నీవు రాజపత్నివి యని తోచుచున్నది. ఇదియునుం గాక నీయందము జూచినచో రావణునిచే నపహరింపబడిన రామపత్ని వేమో యని కూడ నాకుఁ దోచుచున్నది. ఇదియే నిజమైనచో నీకు నమస్కారము. సంశయము నన్ను బాధించుచుండుటవలన యథార్థము చెప్పి సంశయమును బాపుము.

౧౪ హనుమంతు డిట్లు రాముని గుణములను గొనియాడుటవలన సీత సంతుష్టాంతరంగయై తన వృత్తాంతమును మెల్లగ నిటు చెప్పదొడగెను. నేను త్రిలోకములలోఁ బ్రసిద్ధి వహించిన దశరథమహారాజునకుఁ గోడలను. జనక మహారాజునకుఁ బుత్రికను, రామచంద్రమూర్తికి సహధర్మచారిణి యయిన సీతను.

౧౫ దశరథునకుఁ బ్రియభార్య యయిన కైక రాముని నడవులకు బంపవలసినదిగా భర్తను గోరగా బూర్వ మామె కిచ్చిన వరమును బట్టి యామె కేమియుఁ జెప్పజాలక తన పెద్దకొడుకైన రాముని నడవు

పశ్చాద్రామ మపోహ్యా రాక్షసపతిర్మాం చాపహృత్యాశు మా
మానీయాత్ర నిశాచరీ ర్నిహితవాన్మద్రక్షణాయైవ సః. ౧౫

మాసద్వయావధి ర్దత్తో రావణేనాధునా మమ
తతఃపరం జీవితాంతో భవితా మే న సంశయః ౧౬

ఆగచ్ఛంత మలం సమీప మథ తం వాతాత్మజం వీక్ష్య సా
భీతా రాక్షసనాయకభ్రమవశాద్భూయోఽవదత్తం పునః
మాయావీ దశకంధరో యది భవాన్భూయోపి మాం తాపయే
న్మానం రాఘువదూత ఏవచ భవాంస్తే భద్రమస్తు ధ్రువమ్.
౧౭

ఏవంచేత్కథయాద్య రాఘవగుణాన్ప్రీత్యానహం న్మే పున
ర్నద్యాః కూల మహీప్రణాహరయువ త్వంమే హారస్యద్యహృత్
ఇత్యుక్త్వా విరరామ సా జనకజా తచ్చింతితం మారుతి
ర్బుద్ధ్వా శ్రోత్రమనోహరైస్తు వచనై ర్భూయోఽవదత్తాం
పునః ౧౮

దేవి! త్వంశృణు! రామలక్ష్మణగుణాన్వచ్మ్యనుపూర్వ్యాదహం
రామోనామ రవి ర్యథామితమహాతేజా శ్శశాంకో యథా
లోకాహ్లాదకరోఽబ్జనాథ ఇవ సోప్యత్యంత శౌర్యాన్వితః
కించాయంప్రియవాగ్బృహస్పతిరివాభాతి ధ్రువం శాస్త్రవిత్
౧౯

లకుఁ బోవలసినదిగాఁ జెప్పగాఁ తండ్రిమాటను నెరవేర్ప సాభర్తృ తన తమ్మునితోడను, నాతోడను గలసి దండకారణ్యమును బొంది యచ్చటఁ జాలకాలము గడపెను. పిమ్మట రావణుఁడు రాముని మోసగించి దూరముగ మాయలేడి నెపమున దొలగించి రామపత్ని యగు నన్నపహరించి యిచ్చటకుఁ దెచ్చి యుంచి రక్కసులను గాపలాగా పెట్టెను.

౧౬ దురాత్ముడగు రావణుడు నా కింక రెండుమాసములు గడువు పెట్టెను అటుపిమ్మట నాకు జీవితాశ యుండదు. (అనగా నన్ను జంపును.) ఇందులకు సందియము లేదు (అని సీతచెప్పెను.)

౧౭ పిదపఁ దనయందు విశ్వాసముతో నుండెనుగదా యని దూరములో నున్న హనుమంతుడు కొంచెము దగ్గరకు వచ్చుచుండ సీత తిరిగి సంశ యించి రావణుడే యీ వేషముతోఁ దనను మాటాడించుటకై వచ్చె నేమొ యని భయమునుగూడఁ బొంది యిట్లుపలికెను. ఓరి నీచా! నీ వెవడవో తెలిసికొంటిని. పూర్వము సన్యాసివేషము వేసికొని నన్నపహరించిన మాయావి యగు రావణుడవే నీ వని తలంచు చుంటిని. లేక నిజముగ రామదూత వేని నీకు మేలు కలుగుగాక.

౧౮ నీవు రామదూతవే యయినచో నాకు విశ్వాసము కలుగుటకై రాముని లక్షణములను, గుణములను వర్ణించి చెప్పుము. గొప్ప ప్రవాహము యొక్క వేగము గట్టును. బ్రవాహములోని కీడ్చు విధముగా, నీ సౌమ్యమయిన యాకారము నా మనస్సును నీవంక కాకర్షించు చున్నది. ఇట్లు సీత చెప్పి విరమింపగా నామెయొక్క మనోగతమును దెలిసికొని హనుమంతు డామెయొక్క సంశయమును బాపుటకయి యీ క్రింది విధముగ సీతతోఁ బలికెను.

౧౯ ఓ సీతాదేవి! రామచంద్రుని గుణములను, లక్షణములను నాను పూర్విగాఁ జెప్పెదను వినుము. రాముడు ప్రతాపమున సూర్యుఁడు, లోకముల నానందింపఁ జేయుటలో చంద్రుడు, శౌర్యమున శ్రీమహావిష్ణువు, ఇదియునుగాక బృహస్పతివలెఁ బ్రియముగ మాటాడు వాడును, సకల శాస్త్రవేత్తయయి ప్రకాశించువాడు.

లోకో యస్య మహాత్మనో భుజబలం సంశ్రిత్య తిష్ఠ త్యయమ్
శ్రీరామ స్సహసా సమేత్య సహిత స్సౌమిత్రిణా భూమిజే
నూనం వక్త్రముఖం వధిష్యతి మహాక్రుద్ధ స్సుతీక్ష్ణై శ్శరై
స్సంతాపై ర్జ్వలతాగ్నినా ధ్రువ మిదం శోకంవిముంచాధునా. ౨౦

ఇత్యుక్త్వా పున రేవ మాహ మహిజాం వాతాత్మజ స్తద్గుణాన్
శ్రీరామోఽబ్జదళాయతాక్షసహితో దాక్షిణ్యవాం స్తేజసా
ఆదిత్యేన సమశ్చ భూమిసదృశః క్షాంత్యా చ బుద్ధ్యా సమో
జీవే నేంద్రసమో భవేత్సుయశసా రామోధ్రువం భూమిజే. ౨౧

కించాయం భువి రక్షితా చ సుజనస్యాత్మీయవృత్తస్యవై
ధర్మస్యాప్యుపకారవి ద్ద్విజగురు ప్రాజ్ఞోపసేవీ తథా
తామ్రాక్షశ్చ శుభానన శ్చ సుమహాబాహు ర్ఘనశ్యామరు
క్పీనోరస్స్థలకంబుకంఠ సువిభక్తాంగ శ్చ రారాజతే. ౨౨

స్థానేషు • త్రిషుచ స్థిరో రఘుపతి స్త్వాసీ త్ప్రలంబ స్తథా
స్థానేషు త్రిషు వై సమ స్త్రిషు పున శ్చోన్నత్యవా న్రాఘవః
స్థానేషు త్రిషు తామ్రవర్ణసహితః స్నిగ్ధశ్చ గాంభీర్యవా
న్స్థానేషు త్రిషు శోభతే రఘుపతిః కించ త్రిశీర్ష శ్చ సః. ౨౩

• త్రిషు స్థిర ఇతి-ఉరశ్చ మణిబంధశ్చ ముష్టిశ్చనృపతే.

౨౦ లోకమంతయు నే మహాత్ముని బాహువుల నీడను జీవించుచున్నదో, అట్టి శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణసమేతుఁడై వెంటనే యిచ్చటకు వచ్చి దుర్మార్గుఁడగు రావణుని సమూలముగా వధించితీరును. ఇది నిశ్చయము. నీవు శోకమును విడువుము

౨౧ ఇట్లు చెప్పి హనుమంతుఁ డింకను రాముని గుణవర్ణనము చేయ నారంభించెను. దేవీ! రామచంద్రమూర్తి దాక్షిణ్యము గలవాఁడును, పద్మపత్రమువలె విశాలమైన నేత్రములు గలవాఁడును, తేజస్సునందు సూర్యునకు, ఓరుపునందు భూమికి, బుద్ధియందు బృహస్పతికి సమానుఁడును, కీర్తియం దింద్రునితో సమానుఁడునై యుండెను.

౨౨ ఇదియునుం గాక, రామచంద్రమూర్తి భూమియందు శిష్టరక్షణము చేయువాఁడు, తన పవిత్రతను చక్కఁగఁ గాపాడుకొనువాఁడును, లోకములోని వారి వారి వంశధర్మములను గాపాడువాఁడును, ఉపకారమును గుర్తెరిగినవాఁడును, గురువులను, బ్రాహ్మణులను, ప్రాజ్ఞులను సేవించువాఁడును, ఎఱ్ఱని నేత్రములు గలవాఁడును, అందమైన ముఖము గలవాఁడును. ఆజానుబాహువును, నీలమేఘము వంటి వర్ణము గలవాఁడును, విశాలమైన వక్షఃస్థలము గలవాఁడును, శంఖమువంటి కంఠముగలవాఁడును స్పష్టమయిన యవయవములు గలవాఁడునై యొప్పుచుండెను.

౨౩ * మూఁడుచోట్లయందు స్థిరమైనవాఁడును, మూఁడుచోట్ల పొడవుగలవాఁడును, మూఁడుచోటులయందు సమత్వము గలవాఁడును, మూఁడుచోట్ల మిట్టగలవాఁడును మూఁడుచోట్ల ఎఱ్ఱనిరంగుగలవాఁడును, మూఁడుచోట్ల నునుపుగలవాఁడును, మూఁడుచోట్లయందు లోఁతుగలవాఁడును. ఇదియునుం గాక మూఁడు తీరులు గల శిరస్సుగలవాఁడును.

---

* మూఁడుచోట్ల యందు :—

అనగా స్థిరమైన రొమ్ము, స్థిరమైన మణికట్టు, స్థిరమైన పిడికిలి గల

స్థిరేతి-త్రిషు ప్రలంబ ఇతి, దీర్ఘభ్రూ బాహు ముష్కస్తు చిరంజీవీ ధనీ నర ఇతి. త్రిషుసమఇతి. కేశాగ్రం వృషణం జాను సమా యస్య స భూమిప ఇతి. త్రిషుచోన్నత ఇతి. నాభ్యంతః కుక్షి వక్షోభి రున్నతః క్షితిపో భవే దితి - త్రిషు తామ్రఇతి. ''నేత్రాంతనఖ పాణ్యంఘ్రితలైస్తామ్రై స్సభూమిప ఇతి, త్రిషు స్నిగ్ధఇతి. ''స్నిగ్ధాభవంతి వై యేషాం పాద రేఖా శ్శిరోరుహాః, తధా లింగమణి స్తేషాం మహాభాగ్యం వినిర్దిశే దతి, త్రిషుగాంభీర్యవా నితి, ''స్వరే స్వత్త్వేచ నాభౌచ గంభీర త్త్రిషు శస్యత'' ఇతి. త్రిశీర్ష ఇతి. సమవృత్త శిరా శ్ఛైవ ఛత్రాకారశిరా స్తధా ఏకచ్ఛత్రాం మహీం భుంక్తే దీర్ఘ మాయుశ్చ విందతీతి

అత్ర కాచి దాశంకా సము దేతి. హనుమా నేవంగూఢ మనుక్త్వా విస్పష్టతయా కిమర్థం నోక్తవా నితి. అత్రేదం సమా ధేయమ్. హనుమతైవ మనుక్త్వా స్పష్టతయో క్తేతదా సీతా సంశయ మాపత్స్యతే, పూర్వోక్తేషు గుహ్యావయవ విషయ మప్యుక్తం. ఏవం సతి, పతి స్తే ఏతాదృశ వృషణాదిమా నితి కధనే "అయ మారణ్యైక శ్చానౌచిత్యవా న్మూర్ఖ శ్చ రామదూతో భవితుం నార్హతీతి నిశ్చిత్య స్వేన సంభాషణ మపి కర్తుం నయతేతే త్యేవం గూఢ ముక్త్వా న్హనుమా నితి వేద్యమ్! ఏవ మపి గుహ్యావయవ విషయక పరిజ్ఞానం హనుమతః కధ మభూ దితిచే దతీంద్రియార్థ వేదక శాస్త్రై నై వేతి సమాధేయమ్.

వాడును, కనుబొమ్మలు బాహువులు వృషణములు పొడుగైన వని భావము. రెండుప్రక్కల కొనలు, వృషణములు, మోకాళ్ళు మూడు హెచ్చుతగ్గులు లేక సమానమైనవి గలవాడు నని భావము. బొమ్మ కడుపు నాభియంతర్భాగము అను మూడిటియందు మిట్టగానుండుట గలవాడునని భావము. కన్నుల కొనలయందును, కాళ్ళయందును, అరచేయియందును ఎఱ్ఱనిరంగు గలవాడని భావము. పాదరేఖలు రెండుప్రక్కలు, లింగమణి, యీ మూటియందును నునుపుగలవా డని భావము-గంభీరమైన స్వరము, లోతైన నాభి, గొప్ప సత్వము గల వాడని భావము - సమమై గుండ్రమై యుండుట - ఛత్రాకారమై యుండుట, విశాలమై యుండుట యనునవి మూడుతీరులని శిరస్సు నకు దెలియవలెను.

ఇచ్చట నొక యాశంక గలుగును. (ఏమనగా) హనుమంతు డింత గూఢముగాఁ జెప్పకపోతే స్పష్టముగా నేల జెప్పలేదను శంకకు సమాధాన మిట్లు గ్రహింపదగినది. హనుమంతుడు గూఢముగాఁ జెప్పక స్పష్టముగాఁ జెప్పినట్లయిన సీత హనుమంతుని గూర్చి సంశయపడ వలసివచ్చును (ఎట్లన) పైన జెప్పబడిన వానిలో వృషణములు మొదలగు గుహ్యావయవముల గూర్చి చెప్పబడియుండెను. అట్టి స్థితిలో నీ మగని వృషణములు మొదలగు నవి యిట్లున్నవని హనుమంతుడు చెప్పినచో, వీ డడవిమనుష్యుడు, ఔచిత్యము నెఱుగక మాటాడు వాడు, ఇట్టి మొద్దు రామ దూతగా నుండజాలడని సీత నిశ్చయించు నని హనుమంతు డింత గూఢముగాఁజెప్పెనని తెలియవలెను. ఇందు పై నొక యాశంక కలుగును. (ఏమన) వస్త్రము లోపలనున్న గుహ్యావయవముల విషయము హనుమంతు డెట్లు కనుగొనె ననగా, అతీంద్రియార్థములను దెలియజేయునది శాస్త్రము గాన దానిచేఁ దెలిసికొని హనుమంతుడు చెప్పెనని తెలియవలెను.

తౌ ద్వావ ప్యమితౌజసౌ చ భవతీం ద్రష్టుం సముత్సాహినౌ
భూమ్యాం సంచరతః స్త్వదర్థ మనఘే త్వాఽన్వేష్టు మేవధ్రువమ్-
ఏవం సంచరితౌ క్రమా దగమతాం తౌ ఋశ్యమూకాచలం,
పశ్చా దర్కసుతేన చక్రతు రలం మైత్రీం దృఢాం రాఘవౌ.
౨౪

హత్వా వాలిన మేకేన శరేణ రఘునందనః
కపిరాజ్యేచ సుగ్రీవ మభ్యషేచయ దాశు సః ౨౫

భవత్యన్వేషణాయైవ కోటిశో వానరాః పునః
ప్రేషితా శ్చ చతుర్దిక్షు సుగ్రీవేణ మహాత్మనా ౨౬

దక్షిణాం దిశ మాశ్రిత్య చాగ తేషు కపి ష్వహమ్
ఏకోభవం భవత్యాస్తు దర్శనార్థ మిహాగతః ౨౭

లంకాం రాత్రితలే త్వహం పునరిమా భద్రే ప్రవిష్టోఽభవం
లంకేశోపి మయా త్వవీక్ష్యత మయా దృష్టా త్వ మప్యత్రవై
ఏతత్సర్వ మిదం యథార్థ మనఘే ప్రోక్తం మయేతఃపరం
భాపస్వత్వ మశంకితం ధ్రువమహం శ్రీరామదూతోఽభవమ్.
౨౮

విద్ధి త్వం జనకాత్మజే తవ కృతే మా మాగతం మారుతిం
దిష్ట్యాఽహం తవ దర్శనం తు కృతవాం స్త్వ ద్దర్శనాత్సార్థకః
నాహం కేవల మేవ కింతు నిఖిలా శ్శాఖామృగా శ్చ ధ్రువమ్
సంతాపం విసృజంతి నూన మనఘే ధన్యోఽభవం భూమిజే.
౨౯

౨౪ దేవీ! రామునకును వానరులకును నెట్లుల సమావేశ మయ్యెనో చెప్పెదను వినుము. రామచంద్రమూర్తి, లక్ష్మణుడు నిర్వురును నిన్ను జూడ నుత్సాహముతో వెదకుచు సుగ్రీవుడు, మేము నివసించిన ఋష్యమూక పర్వతమునకు వచ్చిరి. తన భార్య నపహరించి యింటనుండి వెడల గొట్టిన వాలికి భయపడి ఋష్యమూకగిరియం దున్న సుగ్రీవునితో రామలక్ష్మణులు దృఢమయిన మైత్రినిం జేసికొనిరి.

౨౫ సుగ్రీవునకుఁ బరమశత్రు వగు వాలిని రామచంద్రమూర్తి యొక బాణముచేఁ జంపి వానర రాజ్యమునందు సుగ్రీవుని నభిషిక్తునిగా జేసెను.

౨౬ పిదప నిన్ను వెదకుటకై కోట్లకొలది వానరులు సుగ్రీవునిచే నలు దిక్కులకుఁ బంపబడిరి.

౨౭ దక్షిణదిశకు వచ్చిన వానరులలో నేనుగూడ నొకడనయి యుంటిని. నేను నిన్ను సందర్శించుటకే యిచటకు వచ్చినవాడను.

౨౮ తల్లీ! నే నీ పట్టణములో రాత్రి భాగమున సూక్ష్మరూపముతోఁ బ్రవేశింప గలిగితిని. రావణుని, వాని యైశ్వర్యమును జూచితిని. నా పుణ్యవిశేషముచే నీ దర్శనభాగ్యముగూడ లభించెను. నేను జెప్పిన దంతయు యథార్థము. దైవవశముచే నాకుఁ గలిగిన నీదు దర్శనముచే నేను కృతార్థుడ నైతిని. నేను రామదూత నగుట నిజము. నీ దర్శనమున నేను ధన్యుడను, ధన్యుడను.

౨౯ ఓజనకరాజపుత్రీ! నీ నిమిత్తమై వచ్చిన వాయుపుత్రుడ నగు హనుమంతుడను. నే నొక్కడ నేకాక వానరులందరు ధన్యు లయిరి.

రామో ప్యాశ్వభిపత్స్యతేఽనుజయుతో హత్వా దశాస్యం పున
స్సామాత్యం చ సపుత్రబాంధవజనం లంకాపురీం చాభితః
దగ్ధ్వా రాక్షసమూలనాశన మలంకృత్వా భవత్యా సమం
ప్రాప్యాత్మీయపురంతు తత్ర సచివైః పట్టాభిషిక్తో భవేత్. ౩౦
భవతీ పట్టమహిషీ భవితా నాత్ర సంశయః
రామేణ సహమోదం త్వం సుఖంచాను భవిష్యసి.
శోకం త్యజాద్య వైదేహి శుభం శీఘ్రం భవేత్తవ. ౩౧
తన్నామాంకిత మంగుళీయక మపి ప్రత్యాయకం తే పున
ర్దత్తం తేన మహాత్మనా ధ్రువమిదం పశ్యాంగుళీయం త్విదం
భద్రం తేస్త్వితి తాం నిగద్య హనుమాం స్తస్యై దదౌ సాదర
శ్చేలాంతర్గత * ముద్రికాం తు శుభదాం శ్రీరామనామాం
కితామ్. ౩౨

---

* ముద్రికామితి — ముద్రాంగుళీయక పూర్వజన్మ వృత్తాంతః;—

పురా ముద్రేతి కాచి దంగనా పంచవింశతితమ మహాయుగమారభ్య త్వష్టావింశతి మహాయుగపర్యంతం శ్రీరామచంద్రం సభక్తిక మభజత. తస్యాస్త్వష్టసిద్ధయస్తు కరతలామలకప్రాయా ఏవ. అష్టావింశతి మహాయుగాంతర్గతే త్రేతాయుగే శ్రీరామానుగ్రహో త్తర్తుకామా సాచ కదాచన రామాంతిక మాగత్య త మవలోక్య చ 'జగత్ప్రభో త్వా మేకవార మాలింగ్య దేహ మిదం సంత్యక్తు మపేక్షితవతీ సమాగా మిత్యలం ప్రార్థయామాస. సో ప్యేవ మవోచత్. భద్రేఽహ మస్మిన్నవతారే త్వేకపత్నీవ్రతపాలక స్తతో

౩౦-౩౧ శ్రీరామచంద్రమూర్తియు లక్ష్మణసమేతుడై నీ సమీపమునకు వచ్చి రావణుని పుత్ర మిత్ర బంధు పరివారముతోఁగూడఁ జంపి లంకను భస్మముచేసి రాక్షస మూలనాశనము చేసి నీతో గూడ నయోధ్య కరిగి పట్టాభిషిక్తుడు కాగలడు. నీవు విచారమును విడువుము. నీకు శుభము గలుగును. సుఖము ననుభవింతువు.

౩౨ దేవీ! నా మాటయందు నీకు సందేహ మింకను గలదేని శ్రీరామచంద్రమూర్తి పేరు చెక్కిన యీ ముద్రికను నీకిమ్మని రామచంద్రమూర్తి యిచ్చెను. ఇదిగో దీనినిఁ జూడుము. నీకు మేలుకలుగుగాక యని పలుకుచు నాదరపూర్వకముగా నా ముద్రికను సీతా మహాదేవికి సమర్పించెను.

---

ముద్రికయొక్క పూర్వవృత్తాంతము నీ క్రింది విధముగ దెలిసికొన వలయును.

పూర్వము ముద్ర యను నొక స్త్రీ యిరువది యైదవ మహాయుగమునుండి యిరువది యెనిమిదవ మహాయుగము వరకు శ్రీరామచంద్రమూర్తిని సభక్తికముగ భజించి యష్టసిద్ధులను గరతలామలకములుగాఁ జేసికొని యిరువదియెనిమిదవ మహాయుగమున శ్రీరామానుగ్రహమును బొంది తరింపవలయునని కోరికతో నొకప్పుడు శ్రీరామచంద్రుని సమీపించి నమస్కరించి యిటులఁ బ్రార్థించెను. ఓ జగత్ప్రభూ! నిన్నొక్క పర్యాయ మాలింగనము చేసికొని ఈ దేహమును జాలించెదను, అని ప్రార్థింపగా శ్రీరామచంద్రమూర్తి యా ముద్ర యను స్త్రీతో నిటులఁ బలికెను. ఓ మంగళ ప్రదురాలా! నే నీ యవతారమునం దేకపత్నీవ్రతమును బాలించువాడను.

తద్దత్తాం పతిముద్రికాం నిజకరాదానీయ చాలింగ్య చ
ప్రేమ్ణా నాథమివోత్ససర్జ మహిజా త్వశ్రూణి ♦పూర్వస్మృతేః
పశ్చాద్భూతనయాంగకేషు నితరాం రోమోద్గమశ్చోద్బభూ
త్కంఠశ్చాపి సగద్గదోఽభవదహో రాగో బలీ సర్వతః 33

---

జన్మాంతరే త్వత్కాంక్షనా మవితథాం కరిష్యామీతి. తేనోక్తే సతి త్వదీయ వియోగ మహం నక్షమే తస్మాన్ వైశ్వానరేఽహ మద్యైవ ప్రవిశేయం తత్ర సువర్ణం తత్రభవతా భవతా లభ్యేత. తేన ముద్రికాం కాంచన కారయిత్వా త్వన్నామాక్షరాణ్యపి తత్ర ముద్రాప్య త్వదీయాంగుల్యాం నిక్షిపేద్భవా నయమేవ మే మహోపకార ఇత్యుదీర్య సా వ్యగ్నౌ ప్రవివేశ. తత శ్శ్రీరామోఽపి తదుక్తరీత్యా తత్రావస్థితం సువర్ణమాదాయ తచ్చ హైమాం ముద్రికాం కారయిత్వా స్వనామాపి తత్ర ముద్రాప్యదధార. తస్యా రామనామముద్రితత్వా న్ముద్రాంగుళీయక మితి ముద్రికేతి చ ప్రసిద్ధి రభూత్. తాదృశం తదాభరణం హనుమతే శ్రీరామేణాదీయత. తన్ముద్రికైవ తేన జానక్యై దత్తాధునేతి బృహన్నారదీయ కథాత్రానుసంధేయా.

♦ పూర్వస్మృతేరితి—పూర్వకార్యాణి కానీతిచే దేవం వేదితవ్యమ్. పురా యదంగుళీయకం ప్రణయకలహసమయే మదీయ కోపోపశాంత్యై మత్పతినా స్వహస్తేన మన్ముఖోన్నమనసమయే పస్పర్శ మామ్. యచ్చావయోః ప్రణయకలహసమయే సంభాష్య స్థితవతీం మాం సంభాషయితుం భువి

33 హనుమంతునిచే నీయబడిన యా రామనామాంకిత ముద్రికను (ఆ యుంగరమును) సీత గ్రహించి ప్రేమచే నాముద్రికను భర్తను గౌగిటఁ జేర్చునటుల జేర్చి తన భర్త లభించినటుల సంతోషించి పూర్వసంగతులు స్మృతికి వచ్చుటచేఁ గనులవెంట బాష్పములను విడిచెను. పిదప నామె శరీరము గగుర్పాటు చెందెను. కంఠము గద్గదస్వరముతో గూడిన దయ్యెను.

---

గాన జన్మాంతరమున నీ కోరికను సఫలము చేయగల నని శ్రీరామచంద్రమూర్తి చెప్పగా, నీ వియోగమును నేను సహింపజాలను గాన నిపుడే యగ్నిప్రవేశము చేయుదును. ఆ యగ్నిలో సువర్ణము నీకు లభించును దానిచే నొక యుంగరమును జేయించి నీ రామనామము నందు ముద్రింపించి నీ చేతియందు ధరింపుము. ఇదియే నాకు నీవు చేయు మహోపకార మని ప్రార్థించి యగ్నిలోఁ బ్రవేశించెను. పిదప రామచంద్రమూర్తి యామె చెప్పిన రీతిగా నా యగ్నిలో గన్పడిన సువర్ణముచే నొక ముద్రికను (ఉంగరమును) జేయించి తన రామనామమును గూడ నందు ముద్రింపించి తన చేతియందు ధరించెను. ఆ ముద్రిక (ఉంగరము) రామనామముచే ముద్రింప బడినది గావుననే ముద్రాంగుళీయక మనియు, ముద్రికయనియుఁ బ్రసిద్ధి నొందెను. అట్టి ముద్రాంగుళీయకమును రామచంద్రమూర్తి హనుమంతునకు సీతావిశ్వాసమునకై యివ్వగా హనుమంతు డా ముద్రికను సీత కిచ్చెనని తెలియదగునని బృహన్నారదీయ పురాణగాథ యనుసంధేయము.

పూర్వపు సంగతులు స్మృతికి వచ్చుటచే—

పూర్వపు సంగతు లేవి యనగా పూర్వము తనకును రామచంద్రమూర్తికిని ప్రణయకలహము వచ్చినపుడు తనను శాంతింపజేయుటకై రామచంద్రమూర్తి చేతితో తన ముఖము నెత్తిపట్టుకొనినపు డీ యుంగరము తనకు దాకెడిదో, యిరువురకుఁ జిన్న తగవు వచ్చినపుడు తనతో మాట్లాడకుండ నుండిన దన్ను మాట్లాడించుటకై

పశ్చా న్మారుతనందనో ప్యవిరళస్రావాశ్రుపూర్ణాక్షియు
క్సౌవర్ణం శుభ మంగుళీయక మలం సన్మానయ జ్జానకీమ్
ప్రాహైవం వచనం సువర్ణ మధునా రామేణ సంప్రేషితం
సౌవర్ణం చ సువర్ణకం జనకజే పశ్యాంగుళీయం పునః. ౩౮

పశ్చా ద్భూమిసుతా త్వవాప్య పున రప్యా శ్వాల్పలేశం క్షణం
త్వశ్రూణి ప్రవిమృజ్య మారుతి మిదం వాక్యం త్వవోచ త్తదా
నూనం సంతి సలక్ష్మణాః కుశలిన శ్శ్రీరామపాదా స్సుఖం
మచ్చేతో విధురం భవ త్యమితయాతచ్చింతయామారుతే. ౩౯

సంత్యక్త మంగుళీయకం గృహాణేతి వితరణవ్యాజేన పరస్పరం సంమేళయామాస యచ్చ వనవాస నిర్గమనకాలే సర్వాభరణత్యాగకృతాపి రామేణ మయాసహ సమానీత మటవ్యాః యచ్చ కర్పూరరాశిభిః క్రీడనకసమయే తదాశ్రిషు రామేణ గుప్తం సత్తతో మయావిజ్ఞాతం చ బహిస్సమానీత మభూత్. యచ్చ భర్త్రా మదాలింగన సమయే సర్వాభరణాపసారణేఽపి నాపసారిత మభూత్త దేత దితి పూర్వకార్యస్మృతే రితి వేద్యమ్.

*

3౮ పిదప హనుమంతుడును విస్తారముగ స్రవించుచున్న యానంద బాష్పములచే నిండిన నేత్రయుగము గలవాడై సువర్ణాంగుళీయక మును సన్మానింప సీతతో నీ క్రిందివిధముగఁ బలికెను. ఓ దేవి! రామునిచేఁ బంపబడినదియు సువర్ణమయమైనదియు (బంగారపు) సువర్ణము గలదియు (మంచి రామనామాక్షరములచే నొప్పుచున్నది) సువర్ణముతో నొప్పెడిదియు ( మంచి కాంతిచే ప్రకాశించుచున్న దియు) నగు ముద్రికను మఱియొక పర్యాయము బాగుగఁ జూడు మనెను.

3౯ పిదప సీతాదేవి తిరిగి జీవితాశాలేశము గలదియయి క్షణకాలము కన్నులవెంట నీరుకార్చి పిదప హనుమంతునితో నిటులఁ బలికెను. నాయనా! నా భాగ్యవశమున రామలక్ష్మణులు కుశలముగా నుండిరా! నా మనస్సు నిరతము తద్విచారముచే వ్యాకులమయి యుండుచున్నది.

---

రామచంద్రమూర్తి తనచేత యుంగరమును నేలబడునట్లు జారవిడువగా, 'మీ యుంగరమును దీసికొనుడని యే యుంగరమును నేను దిరిగి రామచంద్రమూర్తి కిచ్చుట నెపమునఁ బరస్పరము మా కే యుంగరమువలనఁ గలిసికొనుట సంభవించెనో, మఱియు వనవాస కాలమున రామచంద్రమూర్తి సర్వాభరణములను వదలివేసి వను నాతోబాటు నేయుంగరమునుగూడ వనమునకుగూడ దీసికొని వచ్చెనో, నా భర్తయు నేనును కర్పూరపు కుప్పలుపెట్టి యాడుకొనుటంగా రామచంద్రమూర్తిచే ఖా పచ్చకర్పూరపు కుప్పలలో నేదోయొక కుప్పలో నాకు దెలియకుండ దాచబడినదై యే యుంగరము నాచేఁ బిదప గనుగొనబడి బయటికిఁ దేబడిన దయ్యెనో, నాభర్త నన్నాలింగనము చేసికొనునెడ దనవక్షఃస్థలమునందలి సర్వాభరణములను దొలగించినను ఏయుంగరమును దొలగించలేదో ఆ యుంగరమిది యని పూర్వపు కృత్యములన్నియు స్మృతికివచ్చిన వని తెలియుదగును.

‘ ఇత్యుక్తః పవనాత్మజోఽవనిసుతా మేవం తతః ప్రాహ తామ్
సంతి స్వామిని మా విధేహి విధురం చేతోఽనయా చింతయా
ఏనాం వ్యాహర మైథిలాధిపసుతే నామాంతరే ణాధునా
రామ స్త్వద్విరహేణ కంకణపదం హ్యాస్యైవ చిరం దత్తవాన్. ౩౬

స్వభావా దేవ తన్వంగి త్వద్వియోగా ద్విశేషతః
ప్రతిపత్పారశీలస్య విద్యేవ తనుతాం గతః ౩౭

[1]అత్రాంగులీయకమణౌ ప్రతిబింబ మాసీ
ద్రామస్య సాదర మతీవ విలోకయంతీ
మద్రూప ఏవ కి మభూ న్మమ వీక్షయేతి
మీమాంసయా జనకరాజసుతా ముమోహ. ౩౮

చంద్రో యత్ర దినేశదీధితిసమః పద్మం స్ఫులింగోపమం
కర్పూరః కులిశోపమ శ్శశికలా శంపాసమాభాసతే
వాయు ర్బాడబవహ్నివ న్మలయజో దావాగ్నివ త్సాంప్రతం
సందేశం మమ రామసన్నిధి మితో యాత్రాం ద్రుతం కారయ
౩౯

1 హనుమద్రామాయణం

౩౬ ఇట్లు సీత పలుకగా హనుమంతుడు పిదప సీతతో నిట్లు పలికెను.
దేవీ! నీ విక నీ విచారముచే నీ మనస్సును గలతనొందించుకొనకుము.
రాముని యెడబాటుచే నీ వెంతగఁ గృశించుచుంటివో, అంతకు
నూరురెట్లు నీ వియోగముచే రామచంద్రమూర్తి కృశించిపోయెను.
గాన నీ వీ ముద్రికను మఱియొక పేరుతోఁ బిలువవలయును.
రాముడు నీ విరహముచే గృశించిపోవుటచే నీ ముద్రికను కంకణ
మునుగా ధరించుచుండెను.
౩౭ దేవీ! రామచంద్రమూర్తి స్వభావముచేతనే దుర్బలుడు. నీ వియో
గము గలిగినది మొదలు, పాడ్యమి రోజున వేదశాస్త్రములను
బఠించువాని విద్య క్షీణించినట్లు మఱింత క్షీణించెను
౩౮ పిదప సీత యా యుంగరములోని రామనామాక్షరముల నాదర
పూర్వకముగాఁ జూచుచు నా యుంగరమునందలి మణియందుఁ
దన ప్రతిబింబము గన్పడగా నీ క్రిందివిధముగ భ్రమపడెను. ఈ
యుంగరములోని మణిలో రామచంద్రమూర్తియొక్క ఫొటో
యుండవలసి యుండగా, నాయొక్క ఫొటోయుండుటకుఁ గారణ
మేమయియుండునా యని కొంతతడ వాలోచించి యిట్లు తలచెను.
నా ప్రాణనాథుడు నన్ను సర్వదా ధ్యానించుటవలన నాగూప
ము బొందెను కాబోలు నని విచారములో మునిగెను.
౩౯ పిదప తన స్థితిని రామచంద్రమూర్తితో నీ క్రింది విధముగ నున్న
దని చెప్పుమని హనుమంతునితోఁ జెప్పుచుండెను. ఓ వాయుపుత్రా!
రామచంద్రమూర్తి విరహముచే నాకు సకలలోకాహ్లాదకరుడైన
చంద్రుడు గ్రీష్మకాలపు సూర్యునితో సమానుడయ్యెను. విరహ
తాపము పోవుటకు పద్మము నుపయోగించుకొనెద మనినను నది యగ్ని
కణముతో సమానముగనుండెను. శైత్యోపచారకరమగు కర్పూరము
వజ్రసదృశము. చంద్రిక యెల్క్రికు తీగెతో సమానముగనుండెను
మలయమారుతము బడబాగ్నితో సమానముగ నుండెను. చందనము
దావాగ్నివలె నుండెను. ఈ సందేశమును (నే నిట్టి విరహవేదనతో
నున్న వార్తను) రామచంద్రమూర్తికిఁ దీసికొనివెళ్ళి చెప్పి యాయ
నను వెంటనే యిచ్చటకుఁ బ్రయాణము చేయింపుమనెను.

తస్యా స్తద్వచనం శ్రుత్వా భూయో మారుతనందనః
ఉవాచ వచనం త్వేవం పున ర్భూమిసుతాం తతః. ౪౦

కిం దూర మిందుముఖి రామశిలీముఖానాం
కిం దుర్గ మర్గళభిదాం హరియూథపానామ్
దైవం ప్రసన్న మివ దేవి తవాద్య సత్యం।
రక్షాంసి కాని కుపితస్య సలక్ష్మణస్య. ౪౧

ఇత్యుక్త్వా భూమిజా భూయస్సమాదాయ చ ముద్రికాం
భర్తార మివ సంప్రాప్తా జానకీ ముదితా భవత్,
తత స్తాం ముద్రికాం ప్రాహ భూమిజాం ముదితా తదా. ౪౨

రామనామ! తవనామ జపంతః, పామరా అపి తరంతి భవాబ్ధిం,
అంగసంగి భవదంగుళిముద్రిః కిం విచిత్ర మతర త్కపిరబ్ధిమ్.
౪౩

తతః ప్రాహ హనూమాం స్తాం జానకీం వినయాన్వితః
దుఃఖం న తావ త్కర్తవ్యం త్వయేత్యాహ రఘూత్తమః.
రామచంద్రోఽద్య జలధిం తీర్త్వా లంకాం సమేష్యతి
తత్పాదరేణుసంస్పర్శా ద్రావణో మృతి మేష్యతి.
తతస్త్వాం రామచంద్రోఽపి గృహీత్వా యాస్యతి ధ్రువమ్
క్షీరం విహాయ శ్వేతత్వం నహి స్థాస్యతి కుత్రచిత్.
తథైవ శాంతిరూపా త్వం జ్ఞానరూపం రఘూత్తమం.
విహాయ సకదా ప్యేకా భవిష్యసి మహీసుతే.
౪౪-౪౭-౪౮-౪౯

౪౦ ఆ సీత చెప్పిన వచనములను విని హనుమంతుడు తిరిగి సీతాదేవితో నీ క్రింది విధముగఁ బలికెను.

౪౧ ఓ చంద్రముఖి! రామబాణములకు దూరమేమిటి? శత్రుసైన్యములను జెండాడు వానరులకు దుర్గమ మేమియున్నది? దేవీ! నీవిషయమై యిప్పుడు దైవము ప్రసన్నమయిన దని యథార్థముగ తలచెదను. రామలక్ష్మణుల శాగ్రహము వచ్చినచో నీ రాక్షసులన నెంత?

౪౨ ఇట్లు హనుమంతుడు చెప్ప సీత తిరిగి యా ముద్రికను జేతపట్టుకొని చూచుచు దన భర్తను దిరిగి పొందినటులనే సంతోషము గలదై ముద్రికగాని రామనామము నుద్దేశించి యిటులఁ బలికెను.

౪౩ ఓ రామనామమా! నీనామమును జపించు పామరులు సైతము సంసార సముద్రమును దాటుచుండ నీ నామాక్షరములతోఁ జెక్కబడిన యుంగరమును శరీరమున దాల్చియున్న యీ వానరుడు సముద్రమును దాటుటలో గొప్ప యాశ్చర్య మేమి యని పలికెను.

౪౪-౪౫-౪౬-౪౭ అనంతరము హనుమంతుడు వినయవిధేయతలతో సీతను గూర్చి యిటులఁ బలికెను. రామచంద్రమూర్తి యిటు పిమ్మట నీవు దుఃఖపడ వలదని చెప్పెను. శ్రీ రామచంద్రమూర్తి శీఘ్రములో సముద్రమును దాటి లంకకు రాగలడు. ఆయన పాదరేణు స్పర్శ మాత్రముననే రావణుడు మృతినొందును. పిమ్మట శ్రీ రామచంద్రమూర్తి నిన్ను గైకొని వెళ్ళును. తెలుపు పాలను విడిచియుండనట్లు నీవు రాముని విడిచి యుండవు. నీవు శాంతి స్వరూపిణివి. రాముడు జ్ఞాన స్వరూపుడు, శాంతి జ్ఞానమును విడచియుండుట యసంభవము గదా!

*

(శ్రీ)రామచంద్ర స్త్వ మేవ మమద ద్భ్యామిజే శ్రుతిః
మమ త్వం నహి భిన్నాసి తన్న యోగ్యా పృథక్స్థితిః ౪౮౯
అజ్ఞానరూపలం కేశ దుశ్చేష్టావశత స్త్వహమ్ ౪౯
ఏకధా సముపకార్గింకో లీలాయా స్త్వభనం ధ్రువమ్
తల్లీలాయా మహం భిన్న స్త్వం భిన్నేతి చ దృశ్యసే ౫౦

ఇతి తద్వచనం శ్రుత్వా ప్రాహైవం జానకీ చ తమ్
మంగళప్రదరామాబ్జముఖనిర్గత వాక్సుధాం
పాయయిత్వా చ మాం రామకుశలం చ నివేద్య మే
*కృతార్థా మకరో న్మాంతు భవా న్ధన్యాస్మ్యహం పునః
మయా న దృశ్యతే తుభ్య ముపకర్తుం చ కించన
నహి యోగ్యపదార్థో స్తి దాతుం తే పారితోషికమ్
౫౧-౫౨-౫౩

* కృతార్థా మితి:—

ఇద మత్ర రహస్యం వేద్యమ్, రామాయణ స్యోత్తమ కావ్యత్వేన వాచ్యార్థా దపి వ్యంగ్యార్థ స్యైవాతిప్రధానత్వేన చ కాండేస్మిన్నన్యార్థోఽప్యయ మనుసంధేయః తథాహి–అనాదితో భగవత్సంబంధీ జీవ స్సంసృతౌ నిమగ్నో బాధా మనుభవతి, తదాచార్యస్సంపరీక్ష్య కృపయా తదుజ్జీవనార్థం ప్రవర్తత ఇత్యర్థోఽస్మి న్కాండే సంసూచితః; పూర్వకాండే తు సంసారోత్తరణాయ జీవం ప్రత్యాచార్య ప్రేషణం భగవతా కృత మిత్యుక్తం. అస్మిన్కాండే భగవద్ధర్మోపదేశ స్త్వాచా

౮౮-౮౯-౯౦ తల్లీ! శ్రీ రామచంద్రమూర్తి నీ కిట్లు చెప్పుమని నాతో జెప్పియుండెను. నీవు నాకు భిన్నమయిన దానవు గావు కావున భిన్నముగ నుండుటకు వీలులేదు. అజ్ఞానరూపు డగు రావణుని దుశ్చేష్ట వలన నే నొక విధముగు వీల నుపక్రమించితిని. ఆవీలయందు నేను నిన్ను విడిచినట్లును నీవు వేఱుగ నున్నట్లు గన్పడుచుందువు. (అని నీతో చెప్పుమనెను )

౯౧-౯౨-౯౩ ఇట్లు రామసందేశమును హనుమంతుడు విన్పింప సంతోషము గలదియయి సీత యివ్విధముగ హనుమంతుని గూర్చి పలికెను. ఆంజనేయా! పరమ మంగళ ప్రదమగు శ్రీరామచంద్రుని ముఖ కమలము నుండి బయలుదేరిన వాక్యామృతమును ద్రాగించియు (వినిపించియు) శ్రీరాముని కుశలవార్తను నాకుఁ జెప్పియు నీవు నన్ను * కృతార్థురాలనుగాఁ జేసితివి నేను కృతార్థురాలనే గాక ధన్యురాలనుగూడ నైతిని. నీకు నేను తిరిగి యుపకారము చేయుటకును నీ కేమైన పారితోషికము నిచ్చుటకు గాని నీ యుపకృతికిఁదగిన పదార్థ మీ భూమియం దెచ్చటను లేదని తలంచెదను. (నీ కెట్టి ప్రత్యుపకారము చేయవలయునో తోచకున్న దనియెను.)

---

కృతార్థురాలనుగా జేసితివి.

* ఈ రహస్య మిచ్చటఁ దెలిసికొన దగియున్నది. రామాయణము ఉత్తమ కావ్యము గాన వాచ్యార్థముకంటె వ్యంగ్యార్థమే యుత్తమ కావ్యములోఁ బ్రధాన మగుటచే నీ కాండములోని వ్యంగ్యార్థ మీ క్రింది విధముగా దెలియదగియున్నది. (ఎట్లన) అనాదినుండి భగవత్సంబంధీకుడుగా నున్న జీవుడు సంసారనిమగ్నుడయి బాధపడుచుండగా, ఆచార్యుడు చూచి కృపతో నా జీవు నుద్ధరింపఁ బ్రవర్తించుట యను నర్థమే యిచ్చట సూచిత మగుచున్నది. ఆచార్యుడు సాంసారికు డగు జీవుని గూర్చి భగవద్గుణోపదేశము చేయుటయే

ర్యేణ జీవం పరిత్యక్త ఇతి వేద్యమ్. ఏవం సత్యాధ్యాత్మికార్థ స్త్వేవ మవగంతవ్యః; లంకానామశరీరం, రావణకుంభకర్ణాదయో నామాహంకార మమకారాదయః; ఇంద్రజిదాదయోపి కామ క్రోధాదయః, లంకాయాం కష్ట మనుభవంతీ సీతా నామ సంసారే కష్ట మనుభవన్ జీవ ఇతి; తాదృశ జీవస్య జ్ఞానోపదేశ కృతే భగవత్ప్రేరణయా సమాగతో హ్యాచార్య ఏవ హనుమా నితి వేద్యం. ఆచార్యస్తు జీవా యాంతేవాసినే భగవద్విషయ ముక్త్వా ''మా బిభ్యతు భవాన్స్వయ మేవ భగవా నవిలంబేన సమేత్య స్వసమీపం త్వాం నేష్యతి. కింతు కాలంప్రతీక్షతాం భవా నితి, సదాచారభక్తివిశ్వాసాదయో భవతానుష్ఠేయా'' ఇతిచ వదేత్. ఇదమే వాచార్యకృత్య మిత్యత్ర హనుమతా సంసూచితం; శిష్యభావ మన్విచ్ఛన్నపి జనో గురూ నపరీక్ష్య సద్యోనగృహ్ణీయాదిత్యర్థో మారుతిపరీక్షణకృతవత్యా సీతయా సంసూచితో భవతి. కులశీలాదిపరీక్షణం వినా నహి కేనాపి సంగతింకుర్యాదిత్యత్ర బృహస్పతివచనంచసందృశ్యతే. తథాహి— ''యస్య నజ్ఞాయతే శీలం కులం యస్య చ సంశ్రయం, న తేన సంగతిం కుర్యా దిత్యువాచ బృహస్పతి'' రితి. ఏతాదృశం భగవత్సాహాయ్యం చ ప్రత్యక్షతః పరోక్షతో వా స్వశరీరాభి మానసంత్యక్తవతా మేవ సంభవే న్న త్వన్యేషామ్, యథా ద్రౌపదీప్రభృతీనా మిత్యవగంతవ్యమ్.

యిచటఁ జెప్పబడెను. ఆధ్యాత్మిక మయిన యీ యర్థ మిటులఁ దెలియదగును. లంకయన శరీరము. రావణ కుంభకర్ణాదులన, అహంకార మమకారాదులు. ఇంద్రజిత్తు మొదలగువా రనగాఁ గామ క్రోధాదులు. లంకలోఁ గష్ట మనుభవించుచున్న సీత యనగా సంసారములోఁ గష్ట మనుభవించుచున్న జీవుడు. అట్టికష్టజీవునకు జ్ఞానోపదేశము చేయుటకై భగవత్ప్రేరణతో వచ్చిన యాచార్యుడే హనుమంతు డని యిట్లాధ్యాత్మికార్థము తెలియదగి యున్నది. ఆచార్యుడు శిష్యరూపుడగు జీవునకు భగవద్దర్శనమును జెప్పి నీవు భయపడకుడు. స్వయముగనే భగవంతు డిచటకు వచ్చి తన సమీపమునకు నిన్ను గైకొని పోవును. కాని కొంచెము కాలమును నిరీక్షింపుము. సదాచార భక్తి విశ్వాసములతో మాత్రము నీ వుండుము- అని యాచార్యుడు చెప్పును. ఇదియే యాచార్య కృత్యము. సీతాదేవికి నిట్టి విషయము నుపదేశించిన హనుమంతు డాచార్యకృత్యమును జక్కగ సూచించెను. శిష్య ధర్మమును సీత సూచించెను. (ఎట్లన) శిష్యుడుగా నుండగోరు జనుడు గురువుయొక్క కులశీలగుణాదులనుఁ బరీక్షింపకుండఁ పై వేషభాషలను బట్టి గురువునుగా గ్రహింపగూడ దను విషయము హనుమంతుని జక్కగ బరీక్షించిన సీతచే సూచింపబడెను. కులశీలాదులను బరీక్షింప కుండగ నెవరితోడను సాంగత్యము చేయగూడ దను విషయమున బృహస్పతి వచనము ప్రమాణముగా గన్పడును. (ఎట్లన) ఎవ్వని కులము శీలము నివాసము తెలియ బడదో, వానితో సహవాసము చేయగూడదు, అని భగవత్సాహాయ్యము ప్రత్యక్షముగనో పరోక్షముగనో కలుగుట శరీరాభిమానమును విడిచి నీవే శరణ్యము కాని వేఱు రక్షణము నాకు లేదని విశ్వసించిన వారికే గాని యితరులకు సంభవింప దనుటకు ద్రౌపది, గజేంద్రుడు మొదలగు వారలే మనకు దృష్టాంతభూతులుగా నుండిరని తెలియదగును.

తచ్ఛ్రుత్వా జానకీ వాక్యం హనుమా న్ప్రాహ సాంజలిః
త్వత్కృపావశతో మేఽద్య రామచంద్రే పరాత్మని
అఖండభక్తి రుద్భూతా మమ నాస్త్యత్ర సంశయః
తతోఽహ మపి ధన్యోఽస్మి నచాన్య త్ప్రార్థ్య మస్తి మే
౫౪-౫౫

మాత ర్నాన మహం వదామి జగతి జ్ఞానస్వరూపస్యత
చ్ఛ్రీరామస్య పదారవిందయుగళే భక్తేర్మయాచ ధ్రువమ్
కామ్యం భూమితలేఽపరం నహి తథా ప్యేకం తు యాచా
మ్యహమ్, శ్రీరామస్సహసీతయా విలసతా చ్చిత్తే మదీయే
సదా. ౫౬

మాతస్త్వం విభునా సమం సువిమలే పీఠే సువర్ణాంచితే
చైకస్మి న్సచివాదిభి ర్నిజపురే పట్టాభిషిక్తా సతీ
మోదంప్రాప్స్యసి తత్రనాస్తి విశయో మే తాదృశౌ నై యువాం
దృష్ట్వా ధన్యతమో భవేయ మహ మప్యార్యే కృతార్థ స్తదా.
౫౭

తచ్ఛ్రుత్వా వచనం సమీరణసుత స్యార్యా మహీజా పున
ర్మగ్నానందమహాంబుధౌ పవనజేఽత్యంతం ప్రసన్నా సతీ
ప్రాహైనంచ తథాస్త్వితి ప్రముదిత స్తేనాంజనేయ స్తతః
కృత్వా చాంజలి మాశు భూమితనయాం తుష్టావ సంతుష్టితః
ఏతస్మిన్నంతరే కశ్చి చ్ఛుకః కర్ణ కఠోరకం
శబ్దం కుర్వం స్తయాతత్ర సందృష్ట స్తం శుకం పునః
స్వపాణినా గృహీత్వా సా బోధయామాస తం పునః ౫౮-౯

౧౪-౧౫ ఆ సీతావాక్యమును హనుమంతుడు విని చేతులు జోడించి యిటులఁ బలికెను. తల్లీ! నీ యనుగ్రహమువలనఁ బరాత్పరుడయిన రామచంద్ర మూర్తియం దఖండమైన భక్తిభావము కలిగినది. ఇవ్విషయములో సందియ మెంతమాత్రము లేదు. అందువలన నేను ధన్యుడనైతిని. భక్తికంటె నాకు వాంఛింపఁదగిన వస్తువేదియు లేదు.

౧౬ తల్లీ! నిశ్చయముగ జెప్పెదను. జగత్తునందు జ్ఞానస్వరూపుడగు శ్రీరామచంద్రుని పాదపద్మములయందు నిర్మలభక్తికంటె వేరుగ నాకు గావలసినది లేదు. కాని నీవు నాకేమైనను నివ్వవలయునని తలంచు చుంటివి కాన నాదొక ప్రార్థన గలదు. దాని నిచ్చితివేని నేను ధన్యుడనగుదును. అది యేమనగా, సీతా సమేతుడగు శ్రీరామ చంద్రమూర్తి సర్వదా నాహృదయగృహమునందు నివసించునట్లు వర మీయుము.

౧౭ తల్లీ! జ్ఞానస్వరూపుడగు శ్రీరామచంద్ర ప్రభువుతో గూడ నీవు ఒక సువర్ణపీఠమునఁ గూర్చుండఁబెట్టబడి మంత్రులు మొదలగువారిచే నభిషిక్తుడు రాముడగుచుండ నీవు సంతోషమును శీఘ్రములోనే పొందగలవు. ఇందుకు సందియ మెంతమాత్రము లేదు. అప్పుడు మిమ్ములను జూచి నేను ధన్యుడనగుదును.

౧౮ ఆ వాక్యములను విని సీత యానందసాగరమున మునిగినదై హనుమం తునియం దనుగ్రహము గలదియై నీవు చెప్పినప్రకారము జరుగుగాక యని పలుకగా హనుమంతుడును సంతసించినవాడై చేతులు జోడించి సంతోషముతో సీతను బహువిధముల గొనియాడెను.

౧౯-౨౦ ఈ సమయమున నొక చిలుక కర్ణకఠోరముగ ధ్వనిచేయుచుండగా సీతాదేవి యా చిలుకను తనచేతితోఁ బట్టుకొని యా చిలుక కీ క్రింది విధముగ బోధించెను.

మా కురు ప్రస్వనం కీర ! కర్ణకారిన్యకారకం
♦ పాపక్షయకరం త్వం తు రామనామ సదోచ్చర
ఇత్యుక్త్వా కృపయా సీతా ముద్రియా సంమమార్జ తమ్
రామముద్రాంగులిస్పర్శా చ్ఛాపముక్త స్తదా పునః
దివ్యరూపధర స్సద్యో విమానేన దివం యయౌ.
౬౦-౬౧-౬౨.

ఆశ్చర్యరామాయణే సుందరకాండే
షష్ఠసర్గ స్సమాప్తః.

---

♦ శాపముక్త ఇతి పురా కోయం శుకః, తస్యకో వా కిమర్థం శాప మదా దిత్యత్రేయం పౌరాణికీ గాథానుసంధేయా. పురాకిల కశ్చన బాడబో వేదవిచ్ఛాందసః కర్మరశ్చాసీత్. తస్య జాయా సదా పరాభిలాషిణీ బభూవ. ఎరంతు స్వపతే స్సదా స్వగృహ మసంత్యజ్య గృహ ఏవ సంస్థితత్వేన స్వస్యాః పరగృహగమననిషేధస్య తేన కృతత్వేన చ పంజరస్థితశారికేవ సాపి భృశం పరితప్తవతీ యేన కేనాపి ప్రకారేణ స్వభర్తృహనన మంతరా స్వస్యాః పరపురుషసౌఖ్యసంప్రాప్తి ర్నభవేది త్యమన్యత తత ఏకస్మిన్దినే విషసంపృక్త మన్న మత్తుం భర్తుః పాత్రే వ్యనిక్షిపత్. తద్విషయ మజానతా తేన తదన్నేన వైశ్వదేవం విధాయ అగ్నావాహుతాచ్ఛిష్ట మన్నం బహి ర్బలిహరణార్థం కాకాదిభ్యోఽదీయత తద్భుక్తవత్సు తేషు నానాజాతీయాః కాకశుకాదయో బహవో న్యవసన్, తద్విషాన్న భక్షణేన సర్వేపి తే మృతా

౬౦-౬౧-౬౨. ఓ కీరమా! ( ఓ చిలుకా! ) కర్ణకఠోరముగ ధ్వనిచేయకుము పాపక్షయమును జేయునట్టి రామనామము నుచ్చరింపుము. అని చెప్పి కృపారసమున సీతాదేవి రామముద్రికతో దాని నేత్రము దుడిచెను. ఆ ముద్రికయొక్క స్పర్శచే * శాపవిముక్తిని బొంది నదియై వెంటనే దివ్యరూపమును ధరించి విమానము నెక్కి స్వర్గలోకమున కేగెను

ఆశ్చర్యరామాయణమున సుందరకాండమున
ఆరవ సర్గము ముగిసెను

---

* శాపవిముక్తిని బొందినదియై —పూర్వ మీ చిలుకయెవరు? ఆచిలుకకు నెవరెందులకై శాపమిచ్చిరి యను విషయమై యీ క్రింది పౌరాణిక గాథ యిచ్చట ననుసంధానము చేయదగియున్నది. (ఏమన) పూర్వమునందు ఛాందసబ్రాహ్మణు డొకడు గలడు ఆతడు వేదవేదాంగములను దెలిసినవాడును కర్మిష్ఠుడునై యుండెను. కాని యా బ్రాహ్మణుని భార్య నిరంతరము పరపురుష సౌఖ్యాభిలాషిణిగా నుండుచుండెను కాని తన భర్త యెప్పుడును గృహమును విడువకుండ దనను గనిపెట్టుకొని యుండుటవలనను బొరుగింటికిఁ బోనీయకుండగ నడ్డుపెట్టుచుండుటవలన పంజరములోని చిలుకవలె నెటు గదలుటకు వీలులేక పరితపించుచు నేవిధముచే నయినను దన భర్తను జంపిన కాని తన కోరిక సఫలము కాదని తలంచి యొక దినమునఁ దనభర్తకు బెట్టిన యన్నములో విషముకలిపి భర్త పాత్రలో వడ్డింపగా నా సంగతి తెలియక యా బ్రాహ్మణుడు ఆ యన్నముతో వైశ్వదేవముచేసి యగ్నిలో హోమముచేయగా మిగిలిన యన్నమును బలిహరణమునకై వెలుపల కాకులు మొదలగు వానికి బడవేసెను. పిదప కాకులు మొదలగునవి యా యన్నమును దిని మృతినొందినవి. తనను జంపుటకై యన్నములో

## సప్తమస్సర్గః

పశ్చాద్భూమిసుతా మరుత్సుత మిదం వాక్యం పునః ప్రాహ
తమ్, కౌసల్యాదిసమస్తబంధుకుశలం కిఞ్జ్ఞాయతే వా కదా,
సౌమిత్రిస్తు కదాపి వా స్మరతి కిం మాం భ్రాతృభక్త్య
న్వితః, కైకేయీతనయో మదర్థమతులాం కిం ప్రేషయే
ద్వా చమూమ్. ౧

ధర్మవ్యాజవశాత్తు యస్య సమభూ ద్రాజ్యచ్యుతే ర్న వ్యథా
నారణ్యే వనత శ్చ యస్య తు భయం మత్పాదసంచారతః
శోకో వా న బభూవ యస్య తు మహాధై ర్యాన్వితో రాఘవో
మద్విశ్లేషయుతో పి మానసతలే ధైర్యం త్యజత్యద్య కిమ్ ౨

---

తతః స్వమృత్యావే విష మన్నే స్వజాయా నిక్షిప్తవతీతి పశ్చా ద్విద నోఽపి ద్విజ స్స్వజాయా మేవ మశపత్ - యజ్జాతీయా యావంతః కాకశుకాదయః పతత్రిణోఽద్య మృతాస్తావతాం తజ్జాతీయానాం చ జనూంషి త్వం క్రమా త్ప్రాప్స్యసీతి. తద్వచో నిశమ్య స్వకృతకర్మణః పశ్చాత్తప్తవతీ సాపి పతి పాదయోర్నిపత్య శాపవిముక్తిం ప్రార్థయామాస. స్వభావతః కృపాళు స్తత్పతి ర్ద్విజోప్యేవ మవదత్ - యదా తే రామ ముద్రికాస్పర్శ స్సంభవిష్యతి తదా శాపవిముక్తా భవిష్యసీతి. తద్వచనానుసారేణ సాపి కాకాద్యనేక పతత్రిజన్మానిసంప్రాప్య శుకజన్మ ప్రాప్తవ త్యభూత్. సైవాయం శుకః శ్రీరామ ముద్రాంగుళీయక స్పర్శతశ్శాపముక్తాస్వర్గ మగాదితి కథా త్రానుసంధేయా—

## సప్తమసర్గప్రారంభము

౧ పిదప సీతాదేవి హనుమంతునిగూర్చి యిటులఁ బలికెను. హనుమంతా! కౌసల్య మొదలగు బంధుగు లందరి క్షేమ మేమయిన నచటఁ దెలియుచున్నదా? లక్ష్మణు డెపుడయిన నన్ను స్మరించునా? భ్రాతృవాత్సల్యముగల భరతుడు నాస్థితినిఁ దెలిసికొని నానిమిత్తమై యేమయినను సేనను బంపునా?

౨ సవతితల్లి యడవికి బొమ్మని రాజ్యభ్రష్టత దనకు గలుగఁజేసినను నదియు ధర్మమేయని యే మహనీయుడు కొంచెమయినను వ్యసనపడ లేదో, ఏ మహాత్ముడు కాఱడవులలోఁ దిరుగుటకు భయపడ లేదో, ఏ ధీరుడు నేను గాలినడకతో ముండ్లలోఁ దిరుగుచుండినను శోకింపలేదో, అట్టి ధైర్యశాలి రాముడు నేను పోతే పోనిమ్మని తలంచునే కాని యిప్పుడుమాత్రము ధైర్యమును విడుచునా? అని సీత పలికెను.

తన భార్య విషము కలిపి యుండునని యా బ్రాహ్మణుడు తెలిసికొని భార్య నీ క్రిందివిధముగ శపించెను. 'ఓసీ దుర్మార్గురాలా! ఏయే జాతిపక్షు లెన్నెన్ని నీమూలముగ నిపుడు చచ్చినవో ఆయాజాతిపక్షు లలో నన్ని జన్మములను గ్రమముగ నీవెత్తెదవు గాక యని భర్త శపింపగా నా బ్రాహ్మణస్త్రీ భర్తయొక్క పాదములయందుఁ బడి శాపవిముక్తినిఁ బ్రార్థింపగా స్వభావముచే దయారసము గల యా బ్రాహ్మణుడు పిదప నీ క్రింది విధముగ శాపవిముక్తి ననుగ్రహించెను. ఓ దుర్మార్గురాలా! యే జన్మములో నెప్పుడు నీకు రామముద్రిక స్పర్శ గలుగునో అప్పుడు నీకు శాప విముక్తి గలుగు గాక యను బ్రాహ్మణవచనమును బట్టి వాని భార్య యనేకములయిన కాకులు మొదలగు పక్షి జన్మములెత్తి క్రమముగఁ నీచిలుక జన్మ యెత్తెను. రామ ముద్రికా స్పర్శచే నిపుడు శాపవిముక్తి నొంది స్వర్గమున కేగెనను పురాణగాథ యనుసంధేయము.

తచ్ఛ్రుత్వా మరుత స్సుతోఽప్యవనిజాం ప్రాహైవ మత్రి
స్థితామ్, త్వాం నో వేత్తి రఘూత్తమో ధ్రువ మిదం
పూర్వం ♦ యథేంద్ర శ్శచీమ్, శీఘ్రం నానయతి స్మ
భూమితనయే త్వాం రాఘవోఽతః పరం, తీర్త్వాఽబ్ధిం
సముపేష్యతి ద్రుతతమం లంకాం నిరాతంకతః. ౩

త్వదానయనకార్యేఽస్మి న్మృత్యు ర్యద్యంతరా భవేత్
యద్వా స్థాస్యంతి చేద్దేవా విఘ్నం కర్తుం తథాపి సః
వధిష్య త్యఖిలా న్నూనం ప్రతిబంధకృతో ధ్రువమ్ ౪

త్వద్దర్శనాభావనిమిత్తకేన శోకేన రామస్తు పరిప్లుతస్సన్
సుఖం న జాతు వ్రజతి ధ్రువం మే వచ శ్శపేఽహం
ఫలమూలముఖ్యైః ౫

రామ స్త్వద్గతమానసోఽన్న మపి వా నాశ్నాతి దేవి! ధ్రువమ్
నో సంసేవత ఏవ వా మధు తథా హ్యన్యాని వా రాఘవః
నో దంశా న్నచ కీటకా న్నమశకా న్గాత్రా నిజాద్రాఘవో
యత్నం వాప్యపనేతు మాచరతి హా కిం వచ్మ్యహం తత్స్థితిమ్.
౬

♦ యథేంద్ర శ్శచీమితి - పురాకిలానుహ్లాద హస్తగతాం
శచీ మింద్రః కంచిత్కాల మవిజ్ఞాయ జ్ఞానాంతర మాశు
యథానీతవాం స్తథా రామోపీతి వేద్యమ్.

3 హనుమంతు డా మాటలు విని సీతను గూర్చి యిటులఁ బలికెను. దేవి ! నీవిచ్చట నున్నటుల రామునకుఁ దెలియదు. ఇది నిజము. * ఇంద్రుఁడు శచీదేవిని దీసికొని వచ్చుటలో నాలస్యము చేసినట్లు నీ జాడ తెలియక పోవుటచే రాము డాలస్యము చేసెను. నా మాట వినుటతోడనే రామచంద్రమూర్తి సముద్రమును బంధించి లంకకు నిరాటంకముగ వచ్చి నిన్ను దీసికొనిపోవును.

౪ నిన్నుఁ దీసికొని పోవుటలో యముడయినను, నితర దేవత లెవ్వరయి నను మధ్యలో నడ్డము వచ్చినను బ్రతిబంధము గలుగజేసిన వారి నందరిని రామచంద్రమూర్తి చంపి నిన్ను దీసికొని పోవును.

౫ దేవి ! రామచంద్రమూర్తి నిన్ను నెడబాయుటవలన గలిగిన దుఃఖ ముచే నొకప్పుడును సౌఖ్యము బడయుటలేదు. నేను రిత్తమాటలను జెప్పుట లేదు. నా కాహారమయిన కందమూల ఫలాదుల మీదఁ బ్రమాణము జేసి చెప్పుచుంటిని.

౬ దేవీ ! నిశ్చయముగ రామచంద్రమూర్తి తన మనస్సు నంతను నీయందే నిల్పిన కారణమున భోజ్య పదార్థములను గూడ ముట్టుట లేదు. తేనెను గూడ నాశింపడు. ఇతర పదార్థములను గూడ ముట్టనే ముట్టడు. ఈగలు, దోమలు, పురుగులు మొదలగునవి తన శరీరమున వాలినను వానినిఁ దన దేహమునుండి తోలుటఁ గూడ బ్రయత్నింపడు. ఆయన స్థితిని నేనేమి చెప్పుదును?

---

* పూర్వ మనుహ్లాదు డనువా డపహరించిన శచీదేవిని నామె జాడ తెలియక భర్తయయిన యింద్రుడు మఱల దీసికొని వచ్చుటలో నాలస్య మయినట్లు నీవిచ్చటనున్న సంగతి తెలియక నిన్నుఁ దీసికొని పోవుటలో రామచంద్రమూర్తి యాలస్యము చేసెనుగాని వేరుగాదు.

నిత్యం శోకపరాయణో నహి పరం సంచింతయే ద్రాఘవో
నో నిద్రాం భజతే కదా ప్యవనిజే త్వాం చింతయ న్మానసే
దృష్ట్వా రమ్యసుమం ఫలం చ నితరాం హా జానకీతి శ్వసం
స్త్వా మేవాత్మని భాషతే ప్రియతతే లాభాయతే సర్వదా. ౭౪

తచ్ఛ్రుత్వా జనకాత్మజా పవనజం ప్రాహాశ్రుపూర్ణేక్షణా
రామో నాన్యమనా శ్చ శోకవివశ్చేతి త్వదుక్తం వచః
సంపృక్తా గరళేన వానర సుధే వాభూత్సుఖే వా శుచి
ప్రాయ స్సంపది వా విపద్యపి విధిః కృత్వాఽవశం కర్షతి. ౮౪

తద్దైవం త్వనివార్య మేవ సకలప్రాణ్యుత్కరస్య ధ్రువమ్
శ్రీరామోఽపి చలక్ష్మణోఽహమపివా సమ్మోహితాయద్విధేః
శోకస్యాస్య కదా పతి ర్మమ పరం పారం ప్రజే న్మారుతే!
హత్వా రావణ మాహవే రఘుపతి ర్మాం వా కదా ద్రక్ష్యతి.
౯

ధర్మిష్ఠ స్తు విభీషణోపి బహుధా నిర్యాతనా ద్యైవ మే
లంకేశం ప్రతిబోధ్య నిష్ఫలసముద్యోగోఽభవచ్చే త్యముమ్
వార్తామప్యనలాభిధాఽస్య తనయా మాతాత్రితు సంప్రేషితా
మా మాహైవతకో మదర్పణ మతి ర్నో రావణస్య ధ్రువమ్.
౧౦

౭ దేవీ! నీ మీదనే మనస్సు పెట్టుకొని యెప్పుడు నిన్నుగూర్చియే దుఃఖపడుచు నితరములగు వేనిని స్మరింపనే స్మరింపడు. నిన్నే యెల్లప్పుడు తలంచుచుండుటచే నిద్రియే రామునకు లేదు. అందమయిన పూవు కాని తియ్యని పండు కాని కన్పడినచో 'హా ప్రియసి' యని నిట్టూర్పు విడుచుచు దనలోఁ దాను నిన్నుగూర్చియే పలవరించును. ఎప్పుడును నిన్నుఁ దిరిగి పొందుటకుఁ దగిన ప్రియత్నమూనే చేయుచుండును.

౮౪ ఆ మాటలు విని సీత కన్నీరు గార్చుచు హనుమంతునితో నిటులఁ బలికెను. హనుమంతా! రామచంద్రిమూర్తి నిన్ను దప్ప మఱి దేనిని దలచుట లేదని నీవు చెప్పిన మాట యమృతతుల్యముగానే యున్నది కాని, రామచంద్రిమూర్తి దుఃఖపడుచుండెనని చెప్పిన మాట విషతుల్యముగ నుండెను. (అనగా నీ మాటలు విషము గలిసిన యమృతమువలె నుండెనని భావము.) సుఖమునందు గాని దుఃఖమునందుగాని సంపదయందుగాని యాపదయందు గాని దైవము జీవుని గదలకుండ నీడ్చుకొని పోవును. (అనగా జీవునకు స్వాతంత్రియము లేదు.)

౯౪ సకలజీవులకు దైవము అనివార్య మయినది రామచంద్రిమూర్తియు నేను లక్ష్మణుడు మేము ముగ్గురము దైవముచేతనే మోహితుల మయితిమి. అని చెప్పి దుఃఖించుచుఁ దిరిగి యిటులఁ బలికెను. హనుమంతా! రామచంద్రిమూర్తి రావణుని నెప్పుడు పరిమార్చునో కదా! నన్నెప్పుడు చూచునో కదా! యనెను.

౧౦౪ రావణునకు మంచి బుద్ధిపుట్టి నన్ను రామునకు సమర్పించునని మాత్రిము తలంపకు మని సీత చెప్పుచుండెను. ఆంజనేయా? ధర్మాత్ముడయిన విభీషణుడను రావణుని తమ్ముడే తన యన్నతో సీతను రామునకు సమర్పింపుమని పలుమారులు చెప్పి గూడ విఫలుడయ్యెనని విభీషణుని భార్య తన కూతురయిన యనలచే నాకుఁ జెప్పి పంపెను. రావణుడు నన్ను రామునకు నప్పగించునని తలంచుట నిరర్థకము.

నూనం మారుతనందనోత్తమతమో మాం ప్రాప్స్యతే రాఘవో భూయో భర్తృసమాగమం మమ పునర్వ్యక్త్యంతరాత్మాఽమలః, తస్మిన్విక్రమసత్త్వపౌరుషసముత్సాహేఽనృశంస్యాదయో, నైకే సంతి గుణాస్సుదుర్లభతమాస్సంతి ధ్రువం మత్పతౌ. ౧౧॥

యేనైకేన పురా చతుర్దశసహస్రాణ్యాశరాస్సంహృతా హాహార్తే సమయే తు తం మమ పతిం సంవీక్ష్య కో నోద్విజేత్, శ్రీరామస్య పరాక్రమం పునరలం విజ్ఞాతపూర్వో మయా. నూనం రామదివాకరోఽసురమయం తోయం తు సంశోషయేత్. ౧౨॥

ఇత్యుక్త్వాఽశ్రుముఖీం విదేహతనయాం వాతాత్మజః ప్రాహ తామ్, మారోదీశ్శ్రవణోత్తరం తు వచసో మే భూమిజే రాఘవః, నూనం వానరవాహినీం తు మహతీ మానీయ లంకాం విశన్నామాత్యం ససుతానుజం దశముఖం సద్యో వధిష్యత్యముమ్. ౧౩॥

యద్వా త్వాం మధునైవ మోచయితు మప్యస్మాత్తు దుఃఖాద్ధ్రువం, శక్తిర్మేఽస్తి మదీయపృష్ఠ మధు నైవారోహ రామప్రియే, కృత్వా చాపి వరాననేఽద్య భవతీం పృష్ఠేఽబ్ధిముల్లంఘితుం, శక్తిర్మే నతు కేవలం పురమిదం వోఢుం చ శక్తిః స్థితా. ౧౪॥

౧౧॥ ఆంజనేయా! ఉత్తముడయిన నాభర్త తప్పక నన్ను దిరిగి గ్రహించుట నిజము. ఇది నీకెట్లు తెలిసె ననియెద వేమో? నా యంతరాత్మ పరిశుద్ధముగా నున్నది. అందువలన శుభము గలుగును. రాముని యందు లోకోత్తరము లయిన గుణము లున్నవి. అవి యేవన మహా బలము, పౌరుషము, పరాక్రమము, ఉత్సాహము, దయ, మొదలగు నితర దుర్లభములయిన గుణములు. (కావున నట్టివాడు హావిమ యమై తన పౌరుషమును జూపకుండ నుండునా యని భావము.)

౧౨॥ ఆ యొంటరిగా డేమి చేయగల డని తలంపకు మని చెప్పుచుండెను. జనస్థానములో (దండకారణ్యములో) తన తమ్ముడు కూడఁ దోడు లేక యొక్కడే ముహూర్త మాత్రములోఁ బదునాలుగు వేల ఖర దూషణాది రాక్షసులను జంపెనో, అట్టి నా భర్తను జూచి యెవడు భయపడకుండ నుండును? రాముని పరాక్రమమును నేను బలుమార్లు చూచి యుంటిని. రామచంద్రమూర్తి యను సూర్యుడు రాక్షసులను జలమును దన బాణము లనియెడు కిరణములచే శోషింపఁ జేయును. సూర్యునకు దన కిరణములచే జలమును శోషింపజేయుట సులభ మయినట్లు రామునకు రాక్షసులను జంపుట సులభమని సూచితము.

౧౩॥ ఇట్లు పలుకుచుఁ గన్నులవెంట నీరు నించిన సీతను జూచి హను మంతుఁ డిటుల బలికెను. దేవీ! నీవు దుఃఖింపకుము. నామాట వినిన యుత్తర క్షణముననే గొప్ప వానర సైన్యముతో రాము డిచటకు వచ్చి బంధుమిత్రపుత్ర పరివారముతో గూడ రావణుని బరిమార్ప గలడు.

౧౪॥ తల్లీ! ఆయన వచ్చుదనుక యీ దుఃఖము నెటుల నేను సహింప గలనని తలచెదవేని యిప్పుడే నిన్నీ దుఃఖసాగరము నుండి యొడ్డునకుఁ జేర్పగల శక్తి నా కున్నది. నిన్ను నా వీపుపై నెక్కించుకొని సముద్రమును దాటుశక్తి నా కుండుటయే కాదు. పర్వతములు, వనములు, ప్రాకారములతో గూడిన యీ లంక నంతను బెల్లగించి మోయు శక్తిగూడ నా కుండెను. గాన నిపుడే నావీపుపై నెక్కుము. మీ యిరువురను నిపుడే కలియునట్లు చేయుదును.

ద్రక్షు స్త్వద్య సలక్ష్మణం రఘుపతిం త్వద్దర్శనోత్సాహినం
మత్పృష్ఠే త్వధిరుహ్య రామవిభునా సంయోగ మన్విచ్ఛ
తాత్, వేగా త్త్వాం నయతోఽంబరే మమగతిం త్వేతే
ఽనుగంతుం ధ్రువమ్, లంకాపత్తనవాసిన స్తు నిఖిలా నో
శక్నువంతి ధ్రువమ్. ౧౫॥

తచ్ఛ్రుత్వాఽవనిజా మరుత్సుత మిదం వాక్యంతు భో మారుతే,
దూరం మాం కథ మద్య భర్తృనికటం వోఢుం సమిచ్ఛ
స్యహో, త్వం తావద్బహుసూక్ష్మకాయసహితః కార్యం
త్వయోక్తం మహ, న్నూనం తే కపితా మమ ప్రకటితా
దుష్కార్యకర్త్రీ త్వయా. ౧౬॥

తచ్ఛ్రుత్వా హనుమా న్నవం పరిభవం మత్వాపి తద్వాక్యత
శ్చిత్తే చింతయతిస్మ చైవ మబలా సత్యం న జానాతి మే
ఇత్యాలోచ్య మరుత్సుతో జనకజావిశ్వాసహేతో స్తదా
సంవర్ధ్యాశు తనుం శైలాచలసమాకారోఽవదత్తాంపునః ౧౭॥

నూనం పర్వతకాననాదిసహితాం లంకాం సనాథా మిమామ్
శక్తి ర్మే నయితుం స్థితా జనకజే చోపేక్షయాలం తవ
త్వం తావ త్పరిముంచ శోక మధునా పృష్ఠం సమారోహ మే
లంకాం ప్రాకృతికః కథం పున రిమాం ప్రాప్తుం సమర్థో భవేత్
౧౮॥

౧౫౪ నిన్నెప్పుడు చూతునా యని యుత్సాహపడుచున్న రామచంద్రుని లక్ష్మణుని ముహూర్తకాలములోఁ జూడఁగలవు. కాన నా వీపుపై నెక్కివచ్చి రామచంద్రమూర్తిని గలియుట కిచ్ఛగింపుము. ఈ రక్కసు లందరు వెంటబడరా యని తలచదవేమో! నిన్నుఁ దీసికొని గగనమార్గమున వాయువేగముగఁ బోవుచున్న నన్ననుసరించి వచ్చుటకు లంకలో నున్నవార లెవ్వరుగూడ సమర్థులుకారు. నిశ్చయము.

౧౬౪ ఇట్లు చెప్పుచున్న హనుమంతుని మాటలను విని సీత తిరిగి హనుమంతునితో నిటులఁ బలికెను. ఆంజనేయా! ఇంతదూరము నన్ను మోచికొని వెళ్ళి రాముని సమీపమునఁ జేర్చెద నను నీ మాటలు కడువింతగానున్నవి. నీవు జేనెడంత సూక్ష్మశరీరము గలిగియున్నవాడవు. సముద్రమును దాటుట గొప్పపనియై యుండెను. నీ మాటలను జూడ నీ కోతి స్వభావము వెల్లడియగుచుండె ననియె.

౧౭౪ ఆ మాటలను విని హనుమంతు డిట్లు విచారపడెను. ఎన్నడు నెవరి చేతను గలుగని యీ కొత్తయవమాన మీ యాడుదానివలనఁ బడవలసివచ్చెనని విచారపడి తిరిగి యిటులఁ దలంచెను. ఈమె న న్నవమానింప వలయునని యిట్లనియుండదు. నా బల మెట్టిదో తెలియక యిటు లనియుండవచ్చు నని తలంచి, సీతకు విశ్వాసము గలుగుటకై తన శరీరమును బెంచి పర్వతాకారము గలవాడై సీతతో నిటులఁ బలికెను.

౧౮౪ ఓదేవి! నిన్ను మోసికొని పోవుటయేకాక పర్వతములు, వనములు ప్రాకారములు రావణుడు రాక్షసులు మొదలగు వారితోగూడియున్న యీ లంకాపట్టణము నంతను బెకలించి మోసికొని పోవుటకుఁ గూడ నాకు శక్తిగలదు. కాన నీ వుపేక్షింపఁ బనిలేదు. నీవు శోకము వదలి నా వీపుపై నెక్కుము. దేవి! సామాన్యుఁ డీ యపారమైన సముద్రమును దాటి లంకలోని కెట్లు ప్రవేశించును?

దృష్ట్వా భీమమహాతనుం కపివరం ప్రాహాథ సా విస్మితా
సామీరే! భవదీయవిక్రమబలోత్సాహాన్విజానామ్యహమ్
వేగే వాయుసమో భవాననలవత్తేజస్వ్యలం మారుతే!
కో వాన్యోఽంబుధిపారమేతుమవనౌ శక్నోతి చ త్వాం
వినా. ౧౯॥

నేతుం మాం తవ శక్తిరస్తి నితరామాలోచ్య కార్యం పునః
కర్తవ్యం భవతా మయా ప్రథమతోఽయుక్తాఽగతిర్మే
త్వయా, తద్ధేతూంశ్చ వదామి సంశృణు మరుద్వేగా
త్తవాహం పునర్భీతాఽబ్ధౌ ప్రపతేయమాశు భవితా
తే చాప్యసుద్వాపరః. ౨౦॥

కిం చైతచ్ఛృణు కారణం ప్రభవతా మా నీయమానాం త్వయా
సంవీక్ష్యాఽఽశరనాయకేన బలినాఽఽదిష్టాస్తు రాత్రించరాః
యోద్ధుం చేద్భవతాఽఽగురత్యధిబలైరైకైస్సమం తైర్భవా
నేకః, కిం ను కరిష్యతి త్వమపి మాం శక్తః కథం రక్షితుం. ౨౧॥
రక్షోభిర్బలవద్భిరేవ సమరస్తే సంభవేన్మారుతే!
నైకే త్వాం యుధి చైకవారమసురాః సంవృత్య శస్త్రైః పునః
సంవేష్ట్యాథ జయేయురేవ యది నో భ్రష్టా పతిష్యామ్యహమ్
యద్వా మాం తు హరేయురత్ర భవతో హస్తాచ్చ తే
మారుతే. ౨౨॥

యద్వా తే వికసేయురేవ నిఖిలాశ్శస్త్రాస్త్రముఖ్యైశ్చ మామ్
దృశ్యేతేఽపజయో జయశ్చ సతతం ద్వావవ్యవస్థౌ యుధి

౧౯½ పిమ్మట భయంకరమైన గొప్ప శరీరముగల యా హనుమంతుని జూచి యాశ్చర్యపడుచు నిటుల పలికెను. ఆంజనేయా! నీ విక్రమము బలము, ఉత్సాహము, యెట్టివైనవి నేను దెలిసికొంటిని. వేగమున నీవు వాయుదేవునితో సమానుడవు. తేజస్సునం దగ్నితోఁ దుల్యుడవు. నీవుతప్ప నితరు డెవ్వ డీ సముద్రమును దాటి లంకలోఁ బ్రవేశింప గలడు?

౨౦½ నన్నుఁ దీసికొని పోవుటకు నీకు శక్తి గలదు. కాని మన మిర్వురము కూడ రాముని కార్య మెటుల సిద్ధించునా యని చక్కగ నాలోచించి పిదపఁ జేయవలసిన వారము. కాన నీతోడ నేను భ్రమ జెంది తల తిరిగి సముద్రములోఁ బడినను బడవచ్చును. నీకును బ్రాణసందేహము గన్పడుచున్నది (ఎట్లన)

౨౧½-౨౨½ ఓ హనుమంతా! మఱియొక కారణమును జెప్పెదను వినుము నన్నుఁ దీసికొనిపోవు నిన్నుఁ జూచి రావణునిచే నాజ్ఞాపింపబడిన రాక్షసులు నీ కడ్డు తగులరా? వారికి నీకును యుద్ధము జరుగకుండునా? వార లనేకులు బలశాలురుగా నున్న వారందరు నిన్ను జుట్టుడించిన నీ వొకడ వేమి చేయుదువు? నన్ను మాత్ర మెట్లు రక్షింపగలవు? బలవంతులగు రాక్షసులతో నీకు తప్పక యుద్ధము జరుగును. వారు నిన్ను జుట్టుడించి శస్త్రాస్త్రములతో గొట్టి జయించినచో నా పని యేమి కావలయును? లేక నిచేతులలోనుండి వారలు బలవంతముగా నన్ను లాగుకొని పోయినను లాగుకొని పోవచ్చును.

౨౩½ ఆంజనేయా! ఆ రక్కసు లందరు శస్త్రాస్త్రములతో నిన్ను గొట్టినపు డాదెబ్బలు నాకుఁ దగిలి నేనుగూడ మృతినొందినను మృతినొందవచ్చును. యుద్ధములో జయాపజయములు వ్యవస్థలేనివి

ప్రియస్తద్విజయో భవేన్మమ విప ద్యస్మిశ్చ తే నిష్ఫలో
యద్వా తే విజయేఽపి రాఘవయశోఽపి నశ్యేత్త్వయా మారుతే!
—౨౩।

కించేదమ్ శృణు మే విపద్యది భవేదాయత్తభూతం మయి
శ్రీరామస్య చ జీవితం తదనుజ స్యాపి ధ్రువం భజ్యతే
తస్మాల్లాత్త్వ సంశయ స్తు భవితా సూర్యాత్మజస్యాప్యథో
త్వజ్జాతీయసమస్తవానరచయ స్యాపధ్రువం జీవితే —౨౪

అన్యత్కారణ మస్తి భర్తరి పురస్కృత్యైవ భక్తిం నతు
శ్రీ రామా దపరం స్పృశేయ మసురాధీశాంగసంస్పర్శనం
నైవశ్యే మమ జాత మేవ న మయా తద్బుద్ధిపూర్వం కృతం
తస్మాత్త్వాపకగాత్ర మద్య సుతరాం స్ప్రష్టుం తు నేచ్ఛా
మ్యహమ్ —౨౫।

హత్వా ప్రత్నిముఖం సబాంధవమిమం రామ స్సమాదాయ
మామ్. గచ్ఛే చ్చేద్యది రాఘవస్యాసదృశం తత్తస్యమానం
భవేత్, శ్రీరామస్య పరాక్రమాః పునరలం దృష్టా శ్రుతా
నైకశః, శీఘ్రం తం త్వ మిహానయానుజయుతం వాచోప
కారం కురు. —౨౬।

(అనగా వారలను నీవు గెలుతువో, నిన్ను వారలే గెలుతురో చెప్ప వీలులేదు) వారలే నిన్ను జయించినచో నాకు విపత్తు సంభవించుటయే కాక నీ ప్రయత్నమంతయు విఫలమగును లేక నీవే వారలను జయించినచో రాముని యశస్సంతయు నీ మూలమున తగ్గిపోదా? (హనుమంతుడు లేకపోతే సీత రామునకు దక్కునా యని లోకులనుకొనియెద రని భావము)

౨౮౪ ఆంజనేయా! దీనిని వినుము నీ వెంట నేను వచ్చునపుడు దైవము ప్రతికూలమై నాకేదైన నాపద సంభవించునేని పలుకష్టములు సంభవించును. రామచంద్రమూర్తి ప్రాణము, లక్ష్మణుని ప్రాణము, నీ జీవితము, మీ వానరరాజైన సుగ్రీవుని జీవితము, వానరుల జీవితములు, ఇవి యన్నియు నా క్షేమముపై నాధారపడియున్నవి గాన నాకు ముప్పు సంభవించిన పైవారికందరికి క్షేమ ముండనేరదు.

౨౯౪ ఆంజనేయా! నీకు మరియొక ముఖ్యవిషయము చెప్పెదను వినుము. నా మగనియందు నాకు గల భక్తిచే రాముని దప్ప మరియొకనిని దాకుటకు సమ్మతింపను రావణాసురుడు నన్నుఁ దీసికొని వచ్చునపుడు తాకలేదా యందువా? నేను మూర్ఛపోయి పరాధీనురాలనయి యుండ నటుల జరిగినదేమోకాని యది బుద్ధిపూర్వకముగ జరిగినది కాదు. కాన నిన్ను స్పృశించుటకు నే నిష్టపడను. ఇది వాస్తవ కారణము. ముందుగానే చెప్పితే నీ వేమనుకొనియెదవో యని తుదకు చెప్పుచున్నాను.

౨౬౪ దేవీ! రామచంద్రమూర్తి వచ్చువరకు సహింపలేనంటివి. నేను రానంటివి. ఇక జరుగవలసినది యేమి యనెదవా చెప్పెదను వినుమని సీత చెప్పుచుండెను. బంధుసహితముగా రావణుని యుద్ధములో నిచ్చటనే రామచంద్రమూర్తి చంపి నన్నుఁ దీసికొని వెళ్ళినచో నిశ్చయముగ నది రాముని యోగ్యతకుఁ దగినదని ఆయన వచ్చి నన్ను రక్షింపడను సందేహ ముండిన నీ వెంట రావచ్చును. నాకా సందేహము లేదు. ఆయన కింత శ్రమ యెందుల కీయవలెనని యనియెదవేమో? ఇది శ్రమ కాదని చెప్పుచుండెను. ఆయన పరాక్రమములనుఁ బరులం

తచ్ఛ్రుత్వావనిజాం సమీరణసుతః ప్రాహైవ మంబ! త్వయా
యచ్చోక్తం నహి రాఘవాత్పర మహం ప్రక్ష్యామి చేతి
ధ్రువమ్, తత్తే దేవ్యనురూప మన్యవనితా కావేదృశం సద్వచః,
ప్రబ్రూయాత్తవ తన్మహాత్మగృహిణీ త్వేనై వముక్తంత్వయా.
౨౭॥

అన్యాని త్వదుదీరితా న్యహ మలం నోరీకరో మ్యంతతః
ప్రోక్తం విశ్వసిమి ధ్రువం రఘుపతౌ ప్రేమాతిరేకాచ్చ మే
సామర్థ్యస్య నివేదనాయ చ మయా ప్రోక్తం తథా నాన్యథా
భావ్యం మద్వచనం త్వయాపి మహిజే క్షంతవ్య మేవ ధ్రువమ్.
౨౮॥

దేవి! త్వం యది చాగతిం సహ మయా నేచ్ఛే రభిజ్ఞానకృ
ద్దేయం కించన వస్తు తావక మరం యద్రాఘవో వేత్స్యతి
ఇత్యుక్త్వా, జనకాత్మజా పవనజం ప్రాహైవ మాఢ్యం భవా
న్బ్రూయాద్రాఘున మేత దుత్తమ మభిజ్ఞానం సమీరాత్మజ.
౨౯॥

పురాచిత్రకూటస్థితాయాః కదాచి న్మమోరస్స్థలే వాయసో౽
తుండయద్వై, తదోద్యమ్య లోష్టా న్మయా వారితో౽పి,
ప్రలోభా న్నచోపాగమ ద్వాయసో౽పి. ౩౦॥

చెప్పగా వినియున్నదానను. కన్నులార చూచి గూడ నుంటిని. కాన నీవు వెళ్ళి వెంటనే రామ లక్ష్మణులను నిచటకు దీసికొనిరమ్ము, నీవు చేయవలసిన యుపకార మిదియే యనెను.

౨౭ ఆ మాటలను విని హనుమంతుడు సీతతో నిట్లు బలికెను. తల్లీ! నీవు చెప్పిన విధము (రాముని కంటె నితరుని నేను దాక నని చెప్పిన విధము) నాలోచింపగా, పతివ్రతవైన నీ నడవడికిఁ దగినట్లు చెప్పితివి. ఇతర స్త్రీ యూపత్సమయమున నిట్లుఁ జెప్పఁగలదా? ఆమహాత్ముని భార్యవు గాననే నీవిట్లుఁ జెప్పఁగలిగితివి. (స్త్రీ మగవాని పై నెక్కి కూర్చుండి వచ్చుట మంచిపని కాదని హనుమంతుడును దలచి సీత జెప్పినదే బాగున్నదని గ్రహించి యూమెను గొనియాడెనని తెలియవలెను.)

౨౮ దేవీ! నీవు చెప్పిన యితర కారణములను గూర్చి నేను విశ్వసింపను కాని పరపురుషుని స్పృశింపనను కారణమును మాత్రము విశ్వసించితిని. రామచంద్రమూర్తియందు నా కుండెడి ప్రేమ వలనను నా సామర్థ్యమును నీకుఁ దెలియఁ జేయుటకును నేనట్లు చెప్పితిని. నా వీపుమీద నెక్కి రావలసినదని నేను చెప్పిన మాటల నన్యథా భావింపకుము. నా మాటయందు దోష మున్నట్లయిన నీవు నిశ్చయముగ క్షమింపవలయును.

౨౯ దేవీ! నీవు నాతోఁగూడ వచ్చుటకు నంగీకారము లేనపుడు నీవు నా కొక యభిజ్ఞానమును (రామచంద్రమూర్తి గుర్తింపతగిన వస్తువు నొకదాని) నిమ్ము, అని హనుమంతు డడుగగా, సీత హనుమంతునితో నిట్లుఁ బలికెను. హనుమంతా! నీ విచటకు వచ్చినట్లు రామచంద్రమూర్తి నమ్మదగిన యీ రహస్య వృత్తాంత రూపమైన యభిజ్ఞానము రామచంద్రమూర్తికిఁ జెప్పుము.

30 పూర్వము మేము చిత్రకూటమునం దున్నపుడు నా వక్షస్థలమున నొక కాకి తన ముక్కుతోఁ జీరగా, గడ్డతోఁ గొట్టినను మాంసము నందలి యూశచే నుపేక్షింపక నా పైకి వచ్చుచునే యుండెను.

కాకేనాథ మదంబరే పున రఙ్గం సంస్పృశ్యమానే సతి
క్రుద్ధాయాం మయి మధ్యసంస్థరశినా ముత్సారితుం తం పునః
కర్షంత్యాంచ నిరీక్షితాఽపహసితాఽభూవం త్వయాహంపునః
క్రుద్ధాఽపత్రపయాయుతాచ భవతా పశ్చాదహంసాంత్వితా. 3౦॥

పశ్చాద్రామ భవాంస్తు సాగసి పునః కాకేఽత్యజత్క్రుద్ధవా
న్సంమంత్ర్యాస్త్రవరణాస్త్ర దర్భతృణముత్సృష్టంత్వయాతత్తృణమ్
బ్రహ్మాస్త్రీభవ దాశు తం త్వనుగతం కాకో జయంతః పితుః
స్థానం ప్రాప్యతు మామవేతి కథయన్నప్యుజ్ఝితస్తేనహా. 3౨॥

వాత్సల్యాతిశయాన్వితా స్వజనకా న్నాంతేత్యథో వాయసో
గత్వా తాంశరణంగతోఽపిచ తయానిష్కాసితోఽభూద్గృహాత్
పశ్చాద్బంధుగృహేషు తైరవిదితో మందం ప్రవిష్టోప్యథో
విజ్ఞాతో నిజబంధుభిశ్చ నితరాం నిష్కాసితో భూద్బహిః 33॥

పితృభ్యాం బంధుభిశ్చైవం త్యక్తో నిష్కాసితశ్చ సః
బ్రహ్మలోకం గత స్తత్ర బ్రహ్మాణం శరణం గతః
తేన నిష్కాసితః కాకో యమం రుద్రం మునీన్క్రమాత్.
ఋణం దేవగంధర్వాన్సిద్ధాంశ్చ శరణం గతః.

౩౧. పిదప నాకాకి నా కట్టుపుట్టమును జారలాగుచుండ నేను కోపగించి మొలనున్న బంగారపు టొడ్డాణమును దీసి దానిమీద విసరబోవుచున్నంతలో నా కట్టుబట్ట జారిపోవ రామచంద్రా! నీవు నన్నుఁ జూచి నవ్వితివి. అప్పుడు నాకుఁ గోపము సిగ్గుగూడ రాగా, నీవు నన్ను సామవాక్యములచే బ్రతిమాలితివి.

౩౨. పిదప నావక్షఃస్థలమున స్రవించుచున్న రక్తమునుజూచి యపరాధియగు నాకాకిమీద నొక తృణమును (గడ్డిపోచను) మంత్రించి విడువగా నది బ్రహ్మాస్త్రమయి యా కాకిని వెంబడింపగా, దేవేంద్రుని పుత్రుడయిన యా కాకియును దనను రక్షించువాడు తండ్రికంటె వేఱుగ నితరులు లేరని తలచి తండ్రియైన యింద్రుని పాదములను శరణు పొందగా రామాపచారము చేసిన తన కొమరునిఁ జేరదీసినఁ దనకు ముప్పు గలుగు నని తలఁచి పుత్రుని యింటనుండి వెడలగొట్టెను.

౩౩. పిదప కాకము తన తండ్రిచే వెడలఁ గొట్టబడి తండ్రికంటె తల్లి తనయందుఁ బ్రేమాతిశయము గలదిగదా యని తలచి తల్లిని శరణు పొందగా, నామెయును వానియందుఁ బుత్రభావమును వదలి యింటినుండి బయటకు వెడలగొట్టెను. తల్లిదండ్రులు తనను వెడల గొట్టినను బందుగు లేమైన తనను గాపాడుదు రేమో యని తలచి బందుగుల గృహములలో వారికిఁ దెలియకుండగ ప్రవేశించినను వారలు తెలిసికొని తమ యిండ్లనుండియే కాక యూరినుండి కూడ కాకమును వెడలగొట్టిరి.

౩౪-౩౫-౩౬. ఇట్లు తల్లిదండ్రులు బందుగులు మొదలగు వారిచే వెడల గొట్టబడి యా కాకి శరణ్యమును గానక బ్రహ్మలోకమునకుఁ బరుగిడి బ్రహ్మను శరణు పొందగా బ్రహ్మయు, రామున కపకారము చేసిన వీనికి శరణ మిచ్చిన నాకుగూడ ముప్పుగల్గునని యాలోచించి వెడలగొట్టగా, పిదప యముని రుద్రుని వరుణుని దేవతలను గంధర్వులను దేవర్షులను గ్రమముగ శరణు పొంది వారలచేఁ గూడ వెడల

తైస్తైశ్చాపి పరిత్యక్తస్త్రీన్ లోకాన్ సంచరన్నపి
శరణ్యాభావశోత్యంతం భీశోఽభూదిందరినందనః. 3౮-3౬4

భయార్త మశరణ్యం తం దృష్ట్వా దేవర్షి సత్తమః
నారదః కృపయా ప్రాహ జయంతం * కాకరూపిణం
త్రిలోక్యాం రాఘవా దన్యస్త్రాతా తే నాస్తి సంశయః
రాఘవం శరణం గచ్ఛ రక్షిష్యతి న సంశయః. 33-3౮4

ఇత్యుక్తో నారదే నాథ జయంతః కాకరూపధృత్
ప్రాణసంశయ మాపన్న స్త్వా మేవ శరణం గతః
పతితం పాదయోః తే వధార్హ మపి తం భవాన్
పర్యపాలయ దేవాద్య తాదృశః కరుణానిధిః
భవాన్ సర్వం క్షమతే త్వత్పత్నీ శతాపహారిణమ్
నూనం భవాన్మహోత్సాహో మహావీరోఽపి రాఘవ
కిమర్థ మద్య రక్షస్సు న దర్శయసి తే బలమ్
ఇతిమారుతసూనో త్వం మదుక్త్వా వద రాఘవమ్. 3౯-౪౨4

పూర్వం యేన తు మత్కృతే ప్రభవతా కాకే ప్రయుక్తం
త్వయా, బ్రహ్మాస్త్రం యదిదం భవాన్ దశముఖే త్వద్దార
చోరే ను తత్, కస్మాన్నాక్షిపదార్య! మయ్యతికృపాం
కృత్వాసమేహి దుతమ్, పూర్వం తే ముఖత శ్రుతం
కిల మయా ధర్మోఽనుకంపేత్యదః. ౪34

---

* కాక ఇతి–నను కోఽయం కాకః, కథమయ మింద్రపుత్రః? తద్గ్రంధేః కేనకుతః కాకరూపతా శాపోఽదీయత ఇత్యా

గొట్టబడి యిట్లు ముల్లోకములు తిరిగినను తనకు శరణ్యము దొరక నందునఁ బ్రాణభయము గలవాడై కాకరూపము గల జయంతు డుండెను

౩౭-౩౮౹ ఇట్లు శరణ్యము లేక భయార్తుడైయున్న యా కాకమును జూచి నారదుడు కాకరూపముతో నున్న యింద్రపుత్త్రు డగు జయంతు నితో నిటుల బలికెను జయంతుడా! ముల్లోకములలో రాముని కంటె నిన్ను రక్షించువా డితరు డెవ్వడును లేడు. ఎందుకు భ్రమ పడియెదవు ? వెంటనే రాము నే శరణు పొందినచో నిన్ను దప్పక రామచంద్రమూర్తి రక్షింపఁగలడని చెప్పెను.

౩౯-౪౦-౪౧-౪౨౹ ఇట్లు నారదుడు చెప్పగా, * కాకిరూపముతో నున్న యా జయంతుడు ప్రాణసంశయమును బొంది రక్షకు డెవ్వడును లేక రామచంద్రా ! నిన్ను శరణు పొందగా, వధార్హుడైనను నీ పాద మూలమునఁ బడిన యా కాకమును నీవు రక్షించితివి అట్టి దయా సముద్రుడవగు నీవు నీ భార్య నపహరించిన దుర్మార్గుడగు రావణుని నేల నిపు డుపేక్షించుచుంటివి ? నీకు బలము తక్కువా ? లేక యుత్సాహవంతుడవుకావా ! అగుదువు ఇట్టి బలోత్సాహవంతుడ వగు నీవు రాక్షసులవిషయమై యేల నీబలమును జూపుటలేదు ? అని నేను జెప్పితినని వాయుపుత్త్రా! నేను జెప్పినట్లు రామచంద్రునితో నీవు నామాటగా జెప్పుము

౪౩౹ ఆంజనేయా ! రాముని సంబోధించి నే నిట్లు పలికితినని రామచంద్రునితోఁ జెప్పుము రామచంద్రా ! నాకేదో స్వల్పబాధ కలిగించె నని కాకముపై నే బ్రహ్మాస్త్రమును నీవు ప్రయోగించితివో, నన్నపహరించి తెచ్చిన రావణునిమీద నేల యాబ్రహ్మాస్త్రమును విడువకపోతివి ? నాయందు దయయుంచి తొందరగ నిచటకు రమ్ము ధర్మములలోఁ బరమధర్మము, భూతదయ యని నీ వలన నేకదా నే నిదివరకు వినియుంటిని (ఇట్లు పలికితినని చెప్పుము )

---

* ఈ కాకి యెవరు? ఈ కాక మింద్రపుత్త్రు డెట్లయ్యెను ? ఇంద్రపుత్త్రు నకు కాకిరూపము వచ్చునట్లు శాప మెవరు ఏ కారణముచే నిచ్చిరను

భ్రాతా దేశ మవాప్య మాం రిపుహరో మద్దేవరో లక్ష్మణః
కస్మా ద్రక్షతి నో ధ్రువం నరవరౌ తౌ రాఘవౌ మాం పునః
కస్మాన్మాంసము పేక్షతే రఘుపతి ర్మద్దుష్కృతం హ్యేవ త
ద్యన్మా మద్య పరంతపా వపి దృశా నాపశ్యతాం తా వుభౌ.
౨౨౫

---

శంకాయాం సమాధీయతే. పురా కదాచిన్నిశీథసమయే మహేంద్రో ఽహల్యాసంమోహనాయ గౌతమాశ్రమ మాగతో బహిః స్థితః ప్రథమం కాకరూపేణ చుకూజ. తతో గౌతమోఽపి వాయసకూజితసమయో ఽభూ దితి మత్వా నద్యాం స్నాతు మాజగామ. ఆగత్య చ గౌతమే స్నాతు ముద్యుక్తే సతి సాపి నదీ నిద్రితాభూత్. తన్నిద్రితత్వ మవేక్ష్య నాయం స్నాన సమయోఽభూ దితి నిశ్చిత్య తద్వాయసకూజిత మపి మాయిక మింద్రకృత మితి యోగశక్త్యా విజ్ఞాయ చ " భవా న్వాయస రూప ఏవ భవే దితి గౌతమో మఘవానం శశాప. తత స్తచ్ఛాపనివృత్తయే దేవై ర్మహర్షిభిశ్చ సంప్రార్థితో గౌతమః "మయా మరుత్వతి ప్రదత్తోఽయం శాప స్తత్పుత్రేణజయంతేన భోగ్యో భవేది త్యనుగృహ్ణా న్నప స్తదైంద్రిశాపనివృత్తిం ప్రత్యపి దేవై రాశ్వాసితో భూయ స్తా నేవ మవోచత్, యదా కాకరూపజయంత స్త్వైంద్రిసుతస్య రామంప్రతి శరణాగతి స్సంభవే త్తదా శాపవిముక్తో నిజరూప తాం సోఽపి గమిష్యతీతి వాసిష్ఠరామాయణకథాత్రాను సంధేయా—

౪౪౫ హనుమంతా! రామచంద్రమూర్తి యుపేక్ష చేసినను నన్ను దన తల్లి వలెఁ జూచుకొను పరంతపుఁడగు లక్ష్మణుడు తా నస్వతంత్రుడైనను అన్న యనుజ్ఞ నొందియైనను నన్ను రక్షింప నేల ప్రయత్నింపడు? సోదరు లిద్దరుగూడ బురుషశ్రేష్ఠులు గదా! అట్టివారు కంటితో నన్ను జూడకుండ నుపేక్షించుట నా దుష్కృతముగాని వేరు కాదు.

---

నాశంక గలుగును అందుకు సమాధాన మిటుల గ్రహింప దగి యున్నది. పూర్వ మొకప్పుడు నిశీథసమయమున దేవేంద్రుడు అహల్యను మోసగింప నెంచి గౌతమాశ్రమమునకు వచ్చి కాకి కూసి నట్లు కూయగా, గౌతముడు (కాకులు కూయు సమయము) తెల్లవార వచ్చెనని తలచి నదికి స్నానమునకు వెళ్లెను వెళ్ళి గౌతముడు స్నానముచేయుటకుఁ బ్రయత్నింపగా నది నిద్రపోవుచున్నట్లు చూచి యిది స్నానసమయము కాదని నిశ్చయించి కాకులు కూయుట మాయికము, ఇంద్రకృతమని యోగశక్తిచే దెలిసికొని "నీవు కాక మయ్యెదవుగాక యని గౌతముడు దేవేంద్రుని శపించెను అటుపిమ్మట దేవతలు మహర్షులును దేవేంద్రుని శాపము మరలింపుమని గౌతమునిఁ బ్రార్థింపగా "నేను దేవేంద్రున కిచ్చిన శాపము అతని పుత్రునకు అనుభవనీయ మగుగాక యని గౌతముడు చెప్పెను పిదప దేవతలు ఇంద్రపుత్రుఁ డగు జయంతుని శాపమునకు విముక్తిని బ్రార్థింప గౌతముఁ డివ్విధముగఁ బలికెను ఇంద్రపుత్రు డగు జయంతు డెప్పుడు రామచంద్రమూర్తిని శరణు పొందునో, అప్పుడు శాప విముక్తుడై నిజరూపమును బొందగల డనియెడి వాసిష్ఠరామాయణ కథ యిచ్చట ననుసంధేయము.

తచ్ఛ్రుత్వా పవనాత్మజో ప్యవనిజాం ప్రాహైవమార్యే ధ్రువమ్
భర్తా తే శుచ మాప్నుతే చ భవతీహేతోః పరం సానుజః
సత్యేనాహ మలం శపే రఘుపతి స్సౌమిత్రి రప్యద్య తౌ
దుఃఖార్తౌ భవతీం నిరీక్షితు మలం సంరంభినౌ సంస్థితౌ. ౪౫

దేవి! వానరభల్లూకసేనయా సాక మర్కజః
త్వదర్థం రామచంద్రస్య సాహాయ్యం కర్తు మీహతే
సుగ్రీవానుచరా స్సర్వే సమేయుః కోటిశో ద్రుతం
గగనే భువి సంచారం కర్తుం చ ప్రభవంతి తే. ౪౬-౪౭

చతుస్సముద్రపర్యంతం భూమండల మపి క్షణే
ప్రదక్షిణీకృత్య పున స్సమేతుం ప్రభవంతి తే
ఏతాదృశాం వానరాణాం సముద్రతరణం కియత్. ౪౮-౪౯

కించ వానరసైన్యేఽహం కనిష్ఠో ల్పబలోఽభవమ్
ఏతాదృశోప్యహం సింధు మతరం హ్యాశ్రమేణ తు
కింతు వానరవీరేషు విషయే కిం వదా మ్యహమ్. ౫౦

మద్విశిష్టా శ్చ మత్తుల్యా స్సంతి తత్రావరో న మే
కించ రాజా కదాప్యల్పం దూతకృత్యే నియోజయేత్
న ప్రేషయే ద్గుణజ్యేష్ఠం బద్ధ శ్చే స్సోఽరిభి స్తదా
స్వబలస్య భవే ద్ధాని *ర్హీనత్వా దేవ మాం పునః
సుగ్రీవః ప్రేషయామాస గుణాధిక్యా న్న చ ధ్రువమ్.
౫౧-౫౨-౫౩

* హీనత్వా దేవేతి - న న్విదం యుక్తియుక్త మపి సత్య

౪౫ ఆ వాక్యములను విని హనుమంతు డిట్లు పలికెను. దేవీ ! నీనిమిత్తము నీభర్త నీకంటె దుఃఖ పడుచుండెను లక్ష్మణుడు కూడ నటులనే విచార పడుచుండెను యథార్థముగ శపథపూర్వకముగఁ జెప్పుదును. రామలక్ష్మణు లిర్వురును మిక్కిలి దుఃఖితులయి నిన్నెపుడు జూతుమా యని తొందరపడు చుండిరి.

౪౬-౪౭ దేవీ ! సుగ్రీవుడు వానర సైన్యముతో రామచంద్రమూర్తికి సహాయము చేయుటకై సిద్ధముగా నుండెను. సుగ్రీవుని యను చరులగు కోట్లకొలది వానరు లందరు నిచటకు రాగలరు. ఆ వచ్చెడి వానరు లందరును భూమియందు నాకాశమునందుగూడ సంచరింప సమర్థులు.

౪౮-౪౯ దేవీ ! వానరులు చతుస్సముద్ర పర్యంతమయిన భూమండలము నంతను క్షణములో ప్రదక్షిణము చేసి తిరిగి రాగలవారు. ఇట్టి వానరు లందరికి సముద్రమును దాటుట యన నెంతపని?

౫౦ ఇదియునుంగాక, వానర సైన్యములోఁ గనిష్ఠుడ నల్పబలుడనగు నేనే సముద్రమును దాటివచ్చి నిన్ను చూడగలిగితినే. బలవంతులయిన వానర వీరుల విషయము చెప్పనదేమి ?
!

౫౧-౫౨-౫౩ దేవీ ! వానరులలో నాకంటెఁ దక్కువ వా డెవ్వడును లేడు. అందరును నాకంటె గొప్పవారలును నాతో సమానులునై యుండిరి. రాజనీతిని గూడ జెప్పెదను వినుము. రాజు శత్రువుల యొద్దకు దూతగా బంపునపుడు గుణహీనుని మొదట బంపునుగాని గుణవంతుని గొప్పవానిని నెప్పుడును బంపడు. ఎందువలన ననగా వాడచ్చట బంధింప బడెనేని తన బలము తగ్గును. కావున నందరిలో *హీనుడనగుటచేతనే నన్ను సుగ్రీవు డిచటకుఁ బంపెనుగాని నాయం దున్న గుణాధిక్యముచే నన్నిచటకు బంపలేదు.

---

• హీనుడ నగుటచేతనే-ఇది యుక్తియుక్తముగా నున్నను సత్యము మాత్రము కాదని సందియము గలుగును. కాని ఇట్టియుసత్య మసత్యము గాదు.

తస్మాత్త్వాం రాఘవో దేవి! కథమత్ర సమేష్యతః
ఇతి త్వయాఽత్ర సందేహో న కార్యోఽవనిజేఽధునా ౫౪.

త్వమద్య శోకం పరిముంచ సత్యం, దుఃఖస్య కాలో గతవా
సభూర్తే, శ్రుత్వా వచో మే ముదితాస్స్వమేయుః, కోట్య
ర్బుదన్యర్బుదవానరాస్తే. ౫౫

రాఘవో పపి మత్ప్రేష్ఠే సహానుగహ్యాగ్ర చంద్రవత్
సమేత్య శరవర్షేణ లంకాం చూర్ణీకరిష్యతి. ౫౬

సమరే రావణం హత్వా సహసైన్యేన రాఘవః
నేష్యతి త్వా మయోధ్యాంతు నాత్ర కార్యా విచారణా, ౫౭

సపుత్రమిత్రే నిహతే దశాననే, నిరీక్ష్య తం భూపతితం నిశా
చరమ్, శుగంబుధేః పార ముపేత్య రాఘవం ధ్రువంతు
సంయుజ్య సుఖం వ్రజే ద్భవాన్. ౫౮

శ్రీరామచంద్రవిభునా లప్స్యసే సుఖ ముత్తమమ్
శోకేన చిత్తం కలుషం మా కురు త్వం వరాననే. ౫౯

శ్రీరామచంద్రోఽపి సదాభవత్యాః స్మృతేశ్చ నో లభతేచ
నిద్రామ్, కుతోఽపి కస్మిన్నపి రామచంద్రోఽస్మహాన్భవే
తోకేను విచింతయ త్వమ్. ౬౦

---

దూర మితి చేన్న. తద్వచనస్య సీతా ధైర్యోత్పాదనద్వారా
తదుజ్జీవనార్థత్వే నాసత్యతాదోష స్తత్రనాస్తీతి వేద్యమ్.

౫౪ దేవి! ఆ కారణమువలన రామలక్ష్మణు లెట్లు రాగలరని కాని, వానరు లెట్లు రాగలరని కాని సందియ మొందుట కవసరము లేదు.

౫౫ దేవీ! రామలక్ష్మణులు రారను దుఃఖమునుగూడ వదలుము. దుఃఖ పడవలసిన కాలము పోయినది. నేను వెళ్ళి చెప్పుటతోడనే నామాట వినినవెంటనే కోట్లు అర్బుదములు న్యర్బుదములకొలది వానరు లొకక్షణములో మహాసంతోషముతో నిచటకు వత్తురు.

౫౬ రామలక్ష్మణులు సూర్యచంద్రులవలె నా వీపుపై నెక్కి యిచటకు వచ్చి శరవర్షముచే లంక నంతయు పొడిపొడిగాఁ జేయుదురు.

౫౭ దేవి! యుద్ధమునందు రామచంద్రమూర్తి రావణుని సేనలతోఁగూడ జంపి నిన్నయోధ్యకుఁ దోడుకొనిపోగలడు.

౫౮ అమ్మా! కొడుకులతో మిత్రులతో బంధుగులతోగూడ రావణుడు చచ్చి నేలబడగా నీవే చూచి దుఃఖసముద్రము యొక్క యొడ్డును జేరగలవు. మఱియు, రామచంద్రమూర్తిని దిరిగి కలిసికొని సుఖ పడగలవు

౫౯ దేవీ! తప్పక శ్రీరామచంద్రమూర్తితో నీవు సుఖ పడెదవు. నీవు మనస్సును కలత పెట్టుకొనకుము.

౬౦ శ్రీరామచంద్రమూర్తి నిన్నుఁ దలచి తలచి వ్యసనముచే నిద్దుర లేక యున్నాడు. ఎందైనను యేవిషయమునందైనను రామచంద్రమూర్తి కంటె గొప్పవా డెవడు? నీవే బాగుగ నాలోచింపుము.

---

ఏలనన, సీతాదేవికి ధైర్యమును కలుగజేసి యామెను జీవింపఁ జేయ వలయునను సదుద్దేశముగాని దురుద్దేశము లేనందున నసత్యతాదోషము లేదని తెలియదగును.

తౌ ద్వౌ ధ్రువం త్వగ్ని మరున్నిభౌ హి
సర్వం దహే దేకశిఖి త్వరూపమ్
లోకే న తుల్యో మహతాపి చైకో
వాచ్యం కిమస్మి న్స్ఖలితా వృథా చేత్. ౬౧

గత్వా చిరం దర్శన మేవ తస్య, శ్రుత్వా వచో మే ద్రుత మేవ
తౌ ద్వౌ, ఆగత్య లంకాం రిపుసంహృతిం తు, కర్తుం సమర్థౌ
న హి సంశయోఽస్మిన్. ౬౨

నిశమ్య హనుమద్వాక్యం భూమిజా ముదితాఽవదత్
శుష్యత్సస్యతతిం వృష్టి ర్యథోజ్జీవయతి ధ్రువమ్
భవా న్మమూర్ఛాం సామీరే వాగ్వృష్ట్యా మా మజీవయత్.
౬౩

కాకవృత్తాం త్పరం తేఽహ మభిజ్ఞానం వదామ్యదః
పురా మే వనవాసే తు స్వేదా న్మన్ముఖసంస్థితే
తిలకే తు ద్రవీభూతే ♦ శూన్యాననయుతాం తు మామ్
నిరీక్ష్య మే విభు స్సద్యః పిష్ట్వా తత్ర మనశ్శిలామ్
మదాననే తదా రామ శ్చకార తిలకం పురా
ఉదంత మేత మార్యాయ వచసా మే నివేదయ.

౬౪-౬౫-౬౬

---

♦ శూన్యాననయుతా మితి—అనేన సువాసిన్య స్స్వల్ప కాల మపి శూన్యాననేన న స్థేయా ఇతి తాదృశశూన్యాననం పురుషా న పశ్యేయు రితి శూన్యాననం శ్మశానసదృశ మితి చ వేద్యమ్.

౬౧ రామలక్ష్మణులిరువురు అగ్నివాయువులతో సమానులు. లోకములో నొక యగ్నియే సర్వమును రూపము లేకుండ దహింపఁజేయును. బలములో వాయువుతో సమానమైనది లోకములో మఱియొకటి లేదు (ఎట్టిదానినైనను బోర్లద్రోయఁగలదు.) ఆ యగ్నివాయువులు రెండు నేకమయినచో నింక నేమి చెప్పవలయును ?

౬౨ నేను బోయి రామచంద్రమూర్తిని జూచుటయే యాలస్యము. నామాట వినుటతోడనే (నేను జెప్పగానే) రామలక్ష్మణు లిరువురును వానరసైన్యముతో లంకకు వచ్చి శత్రునిర్మూలనము చేయగలరు. ఇవ్విషయమున సందియ మెంతమాత్రము లేదు.

౬౩ హనుమంతుడు చెప్పిన మాటలను విని సీత సంతోషపడినదై యిటులఁ బలికెను. ఆంజనేయా! యెండిపోవుచున్న పైరును వర్షము బ్రతికించిన విధముగ మృతినొందుటకు సంసిద్ధురాల నగు నన్నుగూడ నీవు మధురవాక్కులను నమృతముచే బ్రతికించితివి

౬౪-౬౫-౬౬ హనుమంతా! నీ కింతకుఁ బూర్వము చెప్పిన కాకాసుర వృత్తాంతరూప మగు నభిజ్ఞానమునంతె వేఱుగ మఱియొక యభిజ్ఞానమునుగూడఁ జెప్పెదను. పూర్వము మేము చిత్రకూట పర్వతమున నివసించుకాలమున నా ముఖమునందున్న బొట్టు చెమటచే కరగి పోగా * శూన్యముఖముతో నున్న నన్నుఁజూచి నా భర్తయగు రామచంద్రమూర్తి వెంటనే మణిశిలను నా ముఖమునందు బొట్టుగాఁ బెట్టెను. ఈ వృత్తాంతమును గుర్తుగా నేను చెప్పితి నని రామచంద్రమూర్తికి నీవు చెప్పుము.

---

* శూన్యముఖముతో నున్న నన్ను జూచి— దీనివలన దెలిసికొని దగిన ధర్మమేమి యనగా, ముత్తైదువలు కొంచెము సేపైనను బొడు ముఖముతో నుండరాదనియు, నట్టి పాడుముఖమును బురుషులు చూడరాదనియు తిలకములేని ముఖము శ్మశానమువంటి దనియు తెలియదగును.

లోకే త్వాత్మజ హేతోత్మరక్షణకృతే సూతేఽంగనా మే పున
శ్చ్యాశౌర్నైవ మసూత రామ మపి తు ప్రజ్ఞా జగద్రక్షితుమ్
కౌసల్యా సుషువే ధ్రువం రఘుపతిం తస్మా దహం విష్టపే
త్వంతర్భాగవతాఽవ హా మితి విభుం నో ప్రార్థయేయం
మమ. ౧౪

జగద్రక్షణకర్తా హూం కథం నో రక్షితా పతిః
తస్మి న్మయా ప్రార్థనీయో విశేషేణ న మే పతిః
కింతు తత్కుశలం ప్రార్థ్యం మయాపవనజాఽనిశం. ౧౫-౧౬
తస్మా త్త్వం కుశలం వదే త్ప్రథమత శ్శ్రీరాఘవం సానుజమ్
కిం చైవం వదతాద్భవా న్రఘుపతిం ♦ మాసాత్పరంతు ధ్రువమ్

---

♦ మాసాత్పరం తు ధ్రువం నో జీవేయ మితి—
అత్రేయ మాశంకా సముదేతి - స్వస్యై రావణదత్తా
వధికాలస్య మాసద్వయపర్యంతస్థితత్వేన మాసాత్పరం న జీవే
య మిత్యత్ర సీతాకథనం నయుజ్యత ఇతి చేదత్రైవం
సమాధేయమ్. శ్రీరామచంద్రవనవాసకాలే చతుర్దశసంవత్సరే
ఫాల్గుణమాసః ప్రచలతి, సీతారామాభ్యాం పరిత్యక్తమాస
శ్చైత్రమాసః తిథి రపి శుద్ధపంచమీ, చతుర్దశవర్ష పరిపూర్తే
రధునా ఏకోనవింశతిదినాన్యే వావశిష్టాని భవంతి; యది పంచ
దశసంవత్సర ప్రారంభదివసే భవా నయోధ్యాం నోపైష్యతి
తదాఽహామనలం ప్రవిశేయ మితి భరతశపథవచనస్య రామ
చంద్రే ణాప్యూరరీకృతత్వే నాద్యతనదివసస్య వింశతితమే

౧౭ లోకములోని స్త్రీలందరు నిహపరములయందు దమ్ముద్ధరించు బిడ్డలఁ గనుదురు. కౌసల్యాదేవి తన రక్షణమాత్రమే కాక లోకక్షేమ మును గోరి యిహపరములయందు లోకముల నన్నిటి నుద్ధరించు కొడుకును గనెను. అందువలన నేను గూడ లోకములో నంతఖ్యాతు రాలనే కాన నన్ను రక్షింపుమని రామచంద్రుని నేను బ్రార్థింప నవసరమే లేదు. (లోకరక్షణ భార మాయనయం దున్నప్పుడు నన్ను రక్షించు భారము మాత్ర మాయనయం దేల లేదు ?)

౧౮-౧౯ కాన లోకరక్షకుడయిన నా భర్తయగు రామచంద్రమూర్తి నన్ను రక్షింపక పోవునను భయము నాకు లేదు. ఆ విషయమున రాముని విశేషముగఁ బ్రార్థింప నవసరములేదు. కాని యిక నేమన, వాయు నందనా! ఆయన క్షేమమునే విశేషముగ నేను గోరవలసియున్నది.

౨౦ కావున వాయునందనా! మొదటగ నీవు వెళ్ళుటతోడనే రామ లక్ష్మణులకు నేను వారి కుశల మడిగినట్లు చెప్పుము. ఇదియును గాక, యీమాట గట్టిగఁ జెప్పుము. ఏకష్టమునైనను సహించి ◆ యొక నెలమాత్రము బ్రతుకగలను కాని యంతకుఁ బైన నేను బ్రతుకుట

---

◆ ఒక నెల దినములు మాత్రమే బ్రతుకగలను - ఇచ్చట నొక యాశంక కలుగును. రావణు డిచ్చిన గడువు రెండు నెల లని పూర్వము చెప్ప బడియుండగా, సీత నెలమాత్రమే బ్రతికెద నననేల? అనియెడి యాశంకకు సమాధాన మిటుల గ్రహింపదగినది. ఇప్పుడు జరుగు చున్నది పదునాలుగవ సంవత్సరము, ఫాల్గుణమాసము. సీతారాము లయోధ్యను విడిచినది చైత్ర శుద్ధ పంచమి. పదునాలుగు సంవత్స రములు పూర్తియగుటకు పందొమ్మిది దినములే కొఱత యున్నది. పదునైదవ సంవత్సరము మొదటిదినము నీ వయోధ్యకు రాని యెడల నే నగ్నిప్రవేశము చేసెద నని భరతుడు శపథము చేసెను. రామచంద్రమూర్తియు దాని నామోదించెను. కావున నేటి కిరువ

నోజ్జీవేయ మహం యథార్థ మవదం తస్మాద్విభో మా మితః
పాతాళా ♦దివ కౌశికీం హరి రివ త్వం నేతు మర్హస్యరమ్. ౨౦

---

దివసే త్వాగామిని శ్రీరామకర్తృకాయోధ్యాపురప్రవేశ స్యావశ్యభావితా దరీదృశ్యతే, యత స్తథా తత్ప్రవేశే భరతస్య బలాన్మృతి రనివార్యా భవిష్యతి; నహ్యేవం కేవలభరతమాత్రస్యాపితు తన్మరణావ్యవహితక్షణఏవ కౌసల్యాసుమిత్రాకైకయీశత్రుఘ్నానా మపి బలాన్మృతిః ప్రసజ్యేత; తదా వంశనాశ ఏవ భవితా. తాదృశం శ్రీరామచంద్రః కథం ను సహేత ? తతో రామచంద్రేణాయోధ్యా ప్రవేశస్యావశ్యకర్తృవ్యత్వేన తాదృశశ్రీరామచంద్రో లంకా ముపేత్య కథం మాం రక్షిష్యతి? తదా మమాశాభంగో భవేత్. తేన మమ మృతిరపి స్యాదితి మనసి విధాయ మాసాత్పరం న జీవేయ మితి సీతోక్తే రాశయ ఇతి వేద్యమ్.

♦ కౌశికీం హరి రివేతి– అస్మిన్విషయే బ్రహ్మపురాణగాథేయ మనుసంధేయా–తథాహి. పురా వృత్రవధే బ్రహ్మహత్యాభిభూతం నిశ్శ్రీక మింద్రం భగవాన్నారాయణో దేవైస్సాకం వైష్ణవే నాశ్వమేధేన నిష్కల్మషం కృత్వా త్రైలోక్యరాజ్యేఽభిషిచ్య పురాతనీం పౌరందరీం శ్రియ ముపాహ్వాయత్. సానాగతా తతోఽశరీరవాక్యా ద్గవాక్షతీర్థవర్తినీం తా ముపశ్రుత్య స దేవదేవో దేవాశ్చ తత్ర జగ్ముః. తత స్తా దృష్ట్వా సా శ్రీః పాతాళం ప్రవివేశ. తత్ర ప్రవేష్టు మశక్నువంతో దేవాః పునర ప్యశరీరవాక్యం యుష్మాసు సర్వలక్షణ సంపన్న

లేదని గట్టిగ జెప్పుము. పూర్వము పాతాళమునందున్న • ఇంద్రుని రాజ్యలక్ష్మిని నింద్రునకు జేర్చి హరి యుద్ధరించినట్లు నీవు రావణుని సంహరించి నన్ను లంకనుండి యుద్ధరించి రక్షింపు మని వాయుపుత్రా! రామచంద్రమూర్తితోఁ జెప్పుము.

---

దవనా డయోధ్యలో రామచంద్రమూర్తి యుండక తప్పదు. లేనియెడల భరతుడు చచ్చును. భరతుడు చచ్చెనా కౌసల్యా, సుమిత్రా, కైకేయీ, శత్రుఘ్నులు చచ్చినవారే యగుదురు. అప్పుడు వంశనాశనమే యగును. దానిని రామచంద్రమూర్తి నా నిమిత్తమయి యెట్లు సహించును? కావున రామచంద్రమూర్తి అయోధ్యకు వెళ్ళక తప్పదు. నేనో రామచంద్రమూర్తి వచ్చి నన్ను రక్షించునని జీవించియున్నదానను. ఆయన యిటు రాక యయోధ్యకేపోయినచో నా కాశాభంగ మగును. దానితోఁ బ్రాణములు పోవును. కావున నెల దినములు బ్రతికి యుండెద ననెను. అని తెలియదగును. (నెల దినములు మాత్రమే బ్రతికి యుండెదనని చెప్పిన సీత యభిప్రాయ మిది యని తెలియదగును.)

ఇంద్రుని రాజ్యలక్ష్మి నింద్రునకుఁ జేర్చినట్లు — ఇచ్చట నీ క్రింది బ్రహ్మపురాణగాధ యనుసంధేయము — (ఎట్లన) పూర్వము వృత్రాసుర వధచే దేవేంద్రునకు బ్రహ్మహత్యాపాతకము రాగా స్వర్గరాజ్యలక్ష్మి యంతర్ధాన మయ్యెను. పిదప విష్ణుమూర్తి మొదలగు వార లశ్వమేధము చేయించి యా బ్రహ్మహత్యాపాతకమును బాపి దేవేంద్రుని స్వర్గమున కభిషేకించిరి. అయినను శ్రీ వచ్చినదిగాదు (స్వర్గరాజ్యలక్ష్మి వచ్చినది కాదు) ఇంద్రుని రాజ్యలక్ష్మి యింద్రునకు వచ్చునట్లు చేయనాలోచించి యాకాశవాణి చెప్పిన ప్రకారము గవాక్షతీర్థమున శ్రీ యున్నదని తెలిసికొని దేవతలు వెళ్ళి యా శ్రీని బిలిచినను నామె రాక పాతాళమునకుఁబోయెను. అప్పుడచ్చటికి దేవతలు పోలేకయుండ సర్వలక్షణసంపన్నుడు పాతాళమున [illegible]

వస్త్రాంతర్గత కేశభూషణ మధ్యే దత్త్వా తు సామీరయే
ప్రాహేదం వచనం సమీరణసుతం భూమ్యాత్మజా సాదరమ్
♦ త్రినేతా న్యగవ త్స్మరిష్యతి మణిం సంవీక్ష్య చేమం ద్రుతం
తాతం మే జననీం చ మాం రఘుపతి ర్వాతాత్మజాశిధ్రువమ్ ౭౧

కార్యేస్మి న్పరిచోద్యతాం రఘుపతి ర్యాభ్యను స్త్వయా మారుతే
కించ త్వం పరివిచింతయోత్తర మలం కార్యే పరిమాణం భవాన్
యత్నా న్మేకురుతా చ్ఛ్భగంతమగతిం మాం తారయేద్వైయథా
శ్రీరామః కురుతా త్తథా త్వవితథం యత్నం భవా న్మారుతే. ౭౨

---

స్త్రాం ప్రతినేతు మర్హతీ త్యుపశ్రుత్య త మేవ పురుషోత్తమం ప్రార్థయామాసుః. స తత్ర ప్రవిశ్య పాతాళాత్తాం సముద్ధృత్య తై స్సహ శక్రాయ ప్రాదా దితి.

♦ త్రినేతాసతి-వివాహకాలే జనకేనాత్మహస్తే నిక్షిప్తమిమం చూడామణిం మజ్జననీ దశరథే పశ్యతి సతి మమశిర స్యలంచకార. తతస్త్రీ నపిస్మరిష్యతీతి వేద్యం.

౨౧ పిదప సీతాదేవి తన కొంగున ముడివేసి దాచియుంచిన శిరోభూష ణమును దీసి హనుమంతున కిచ్చి హనుమంతునితో నాదర పూర్వ కముగ నిటులఁ బలికెను. ఆంజనేయా! యీ శిరోభూషణ రూప మైన యభిజ్ఞానమును (గుర్తును) రామచంద్రమూర్తి చూచుటతోడనే నా తల్లిని నన్ను దశరథమహారాజును ♦ మా ముగ్గురను స్మరింప గలడు సుమా యనెను.

౨౨ ఆంజనేయా! ఈ కార్యములో నీవు రామచంద్రమూర్తిని నెక్కు వగఁ బ్రోత్సాహపఱుపవలయును. (అనగా నీవు నిట్టనమలుచు లంక చాలదూరములో నున్నది, చుట్టు సముద్రము, దానిని దాటుటే కష్టము. ఈ మొదలయిన మాటలు చెప్పక యాయన కుత్సాహము గలుగు మాటలను జెప్పుము. (నిమిషములో లంకనుధ్వంసముచేసి సీతను దెత్తుము. లేలెమ్మని చెప్పి ప్రోత్సాయింపుమని భావము.) ఇదియునుం గాక నీబుద్ధికి మంచిదని తోచినవిధముగ నీవు నాలోచింపవలయును. ఈ కార్యములో నీవు ప్రమాణభూతుడవు వేయిమాటలేల? ఈదుఃఖ మునకు అంతము గలుగునటుల నీవు చేయవలయును. రామచంద్ర మూర్తి దిక్కులేని నన్ను ఈ దుఃఖ సముద్రమునుండి యెవ్విధముగ దాటించునో, అవ్విధముగ ప్రయత్నము చేయవలయును.

---

తీసికొనిలింగల డను వశరిగవాని విని వారు విష్ణువును బ్రార్థింపగా నాయన పోయి యా శ్రీని దోడితెచ్చి యింద్రునకిచ్చెనను బ్రహ్మ పురాణగాథ యిచట ననుసంధానము చేయదగినది.

---

♦ మా ముగ్గురము స్మరింపగలడు. వివాహకాలమున జనకమహారాజు తన చేతికీయగా నాయనభార్య దశరథుడు చూచుచుండ నామె సీత తలలో నలంకరించెను గావున మేము ముగ్గురము జ్ఞప్తికి వచ్చెద మని భావము తెలియదగినది.

(శ్రీ)రామ స్సముదీరితం తు భవతా ప్రోత్సాహయుక్తం వచ
శ్శ్రుత్వా మే సముపాప్తయే ద్రుతతరం యత్నం కరిష్యత్య
లమ్, జీవంతం తు యథా పతి ర్మమ పున స్సంభావయే
న్మాం ద్రుతం, తద్వాచ్యం భవతా తథేతి వచనం శ్రుత్వా
బ్రవీ న్మారుతిః. ౨౩

క్షిప్రం త్వేష్యతి రాఘవో ఽవనిసుతే హర్యృక్ష ముఖ్యై
ర్వృతో, యశ్శత్రూ న్సమరే విజిత్య తు శుచం తే చాప
నేతుం క్షమః, నో పశ్యామి సురేషు వా ఽసురవరే
ష్వన్యేషు వా తాదృశం, య స్తస్య క్షిపతో భుజాం స్తు
పురత స్థాతుం తు శక్తో భవేత్. ౨౪

అప్యర్కం చ యమం కుబేర మపి వా ప్రాచీదిశేశం తు వా
పర్జన్యం వరుణం తు వా "రఘుపతి స్త్వద్ధేతుత స్త్వాహవే
సోఢుం తు ప్రభవేద్ధ్రువం జనకజే చింతాం త్యజే స్త్వం హృది
ప్రోక్త్వైనం జనకాత్మజా పునరిదం ప్రాహాథ వాతాత్మజమ్ ౨౫

సాన్నిధ్యా త్తవ మారు మమ పున ర్మోహార్త కాలేపి వా
శోకాంత స్సమభూద్ధ్రువం త్వయి గతే భూయోపి మే శుగ్భవేత్
పూర్వస్మా దధికా భవే న్మమ పున ర్బాధాసురీభ్యో ధ్రువం
మాగచ్ఛే త్యపమంగళం చ భవితా వక్తుం కిము వ్యక్షమా. ౨౬

తచ్ఛ్రుత్వా హనుమా న్ప్రాహ వచనం జనకాత్మజామ్
న కాలహరణం కార్యం మయా త్రివనిజేఽధునా
అనుజ్ఞాం దేహి మే గంతుం రాఘవ స్యాంతికం పునః
ఇత్యుక్త్వా భూమిజా ప్రాహ వచనం మారుతిం పునః. ౨౭–౨౮

౨౩ రామచంద్రమూర్తి 'నీవు చెప్పెడి ప్రోత్సాహవచనములను విని వెంటనే నన్నుఁ బొందు ప్రయత్నము చేయగలడు నేను జీవించియుండగా రామచంద్రమూర్తి నన్ను గలిసికొని గౌరవించునట్లు నీవు ప్రోత్సహించి చెప్పుము, అని సీత పలుకగా హనుమంతుఁడామెతోఁ దిరిగి యిటులఁ బలికెను

౨౪ అమ్మా! రామచంద్రమూర్తి వానర భల్లూక సైన్యముతోఁగూడి కడు శీఘ్రముగ నిచటకు రాగలడు శత్రువులను సంహరించి నీ దుఃఖమును బోగొట్టుటకు రామచంద్రమూర్తి సమర్థుడై యుండెను ఆ రామచంద్రమూర్తి బాహువులను ప్రసరింపజేసి బాణవర్షము కురిపించుచుండ నాయనముందు నిలుచువాడు దేవతలలోఁగాని రాక్షసులలోఁగాని మఱి యితరులలోఁగాని యెవ్వడును సమర్థుడు లేడు.

౨౫ దేవీ! నీ నిమిత్తము యింద్రునిగాని సూర్యునిగాని యమునిగాని కుబేరునిగాని పర్జన్యునిగాని వరుణునిగాని యుద్ధములో జయించుటకు సిద్ధముగా నుండెను కావున తల్లీ! నీవు విచారమును వదలుము. ఇట్లు హనుమంతుడు చెప్పగాఁ దిరిగి సీత హనుమంతునితో నిటులఁ బలికెను

౨౬ ఆంజనేయా! నీవు నా దగ్గర నుండుటవల్లను ముహూర్తకాలమైనను నాదుఃఖము తొలగినది నీవు వెళ్ళుటతోడనే తిరిగి నా దుఃఖము నాకు సంభవించును. పూర్వముకంటె రక్కసుల బాధ మఱెంత యధిక మగునుగాని తగ్గదు నిన్ను వెళ్ళవద్దని చెప్పుటకూడ నమంగళముగా గన్పడుచున్నది నేనేమిచెప్పుటకును సమర్థురాలనుగాలేను

౨౭-౨౮ సీత యట్లు చెప్పగా హనుమంతుఁడు సీతను గూర్చి యిటులఁ జెప్పెను దేవీ! నేనిచట కాలహరణము చేయగూడదు కావున రాముని సమీపమునకు వెళ్ళుటకు నాకనుజ్ఞ నిమ్ము ఇట్లు హనుమంతుడు పలుకగా సీత హనుమంతునితో నీ క్రిందివిధముగఁ దిరిగి పలికెను.

బ్రూయా స్త్వం కుశలం తు తౌ రఘువరౌ సుగ్రీవ మాఢ్యం
తథా, సర్వా న్వానరస త్తమాం శ్చ మరుత స్సూనో!
వదానామయమ్. తీవ్రం శోక మిమం వదే న్నమ భవా
న్నా క్రమేణ గత్వా దుత్రితమ్, పంథా తే భవతా చ్ఛివో
భవతు తే శీఘ్రం పున ర్దర్శనమ్. ౭౯

సౌమిత్రిం తు విశేషతో వద వచ స్త్వేత న్మదీయం పున
స్త్వద్వాక్యా చ్ఛ్రవణా ద్భప త్పరిభవా త్త్వద్భాషణాద్యత్ఫలమ్
ప్రాప్యం తత్ఫలమా ప్త మేవ తు మయా విస్మృత్య తన్మానసే
శ్రీరామం పరిచోద్య తేన సహితో నిర్గచ్ఛతా ద్భైభవాత్.

తచ్ఛ్రుత్వా హనుమాం స్తుష్ట స్తథేత్యుక్త్వా ప్రణమ్య తామ్
గంతుం తయా భ్యనుజ్ఞాతః పునస్సోఽచింతయ ద్ధృది. ౮౧

ఆశ్చర్యరామాయణే సుందరకాండే
సప్తమస్సర్గ స్సమాప్తః

---

౭౯ ఆంజనేయా! నీవు వెళ్లుటతోడనే రామలక్ష్మణులను సుగ్రీవుని వానరవీరులనుగూడ కుశల మడిగినట్లు వారలతోఁ జెప్పుము. ఇది యటుండగాక రామచంద్రమూర్తితో తీవ్రమయిన యీ నాశోక వేగమునుగూర్చి చెప్పవలయును. నీకు మార్గము శుభప్రదమగుగాక. శీఘ్రములోనే పునర్దర్శనము గలుగుగాక యని సీత హనుమంతున కాశీస్సును జేసెను.

౮౦ పిదప సీత హనుమంతునితో నిటులఁ బలికెను. ఆంజనేయా! లక్ష్మణునితో విశేషముగ నేనిట్లు చెప్పితినని నీవు చెప్పవలయును (ఏమన) లక్ష్మణా! నీవు చెప్పినమాటలను నేను వినకపోవుటవలనను నిన్ను ధిక్కరించుట వలనను నిన్ను దూషించుటవలనను నెట్టి దుష్ఫలము పొందదగియున్నదో, ఆ దుష్ట ఫలము నంతయు నేననుభవించితిని గాన దానిని మనస్సులో నింక నుంచక మీ యన్నగారిని బ్రోత్సాహపరచి మీరలు వెంటనే యిచ్చటకు బయలుదేరవలయునని (నేను చెప్పినట్లు లక్ష్మణునితో జెప్పుము)

౮౦ ఆ మాటలను విని హనుమంతుడు సంతోషించి తథాస్తని చెప్పి యామెకు నమస్కరించి యామె యనుజ్ఞనొంది వెళ్ళుటకుఁ బ్రయాణమై తిరిగి తన మనమునం దిటుల నాలోచించెను.

ఆశ్చర్య రామాయణమున సుందర కాండమున

ఏడవ సర్గము ముగిసెను.

## అష్టమ సర్గ ప్రారంభః

సీతాదర్శన ముఖ్యకార్య మభవ త్స్వల్పావశేషం స్థితమ్
తచ్ఛేషం తు దశాస్యసత్వహృదయజ్ఞానాత్మకం మే పునః
తస్మిం స్త్రీ న్సమతీత్య కేవలచతుర్థోపాయ ఏవ ధ్రువమ్
సంద్రుష్టోఽస్తి తతోఽత్ర విక్రమ మహం సందర్శయేయం క్రమాత్ ॥ ౧

ఆదౌ చేత దశోక కానన మహం కుర్యాం వినష్టం ద్రుతమ్
నష్టేస్మి న్ప్రమదావనేఽతిసుభగే కోపా ద్దశాస్యః పునః
స్వీయై ర్మంత్రిపురోగమైశ్చ సహితో యోద్ధుం సమేష్యత్యరమ్
యుద్ధ్వా తైరహ మాశరాధిపబలం హత్వా వ్రజేయం సుఖమ్॥ ౨

నోచే ద్రాక్షసనాయకస్య తు బలం కీదృ గ్భవే న్మారుతే
బ్రూహీ త్యగ్రసుతే తు పృష్టవతి మాం బ్రూయా
మహం కింతదా, తస్మాదాత్మబలం రిపోర్బల మపి జ్ఞేయం
మయా త త్త్వత, స్తస్మా దద్య విధాతు మాశు తు వనం
నష్టం యతేఽహం పునః॥ 3

ప్రభు కార్యావిరోధేన దూతోఽన్య దవిధాయ తు
యది గచ్ఛతి నూనం హి భవితాఽధమ ఏవ సః॥ ౪

## ఎనిమిదవసర్గ ప్రారంభము

౧ హనుమంతు డీ క్రిందివిధముగఁ దన మనమునం దాలోచించెను. సీతను సందర్శించుట యను ప్రధాన కార్యమేమో జరిగినది. కాని కొంచెము కార్యశేష మింక నున్నది. అది యేదన, రావణుని బలమును వాని హృదయమును దెలిసికొనుటయే యయియున్నది. అది సామాన్య కార్యము కాదు. రావణుని బలమును దెలిసికొనవలయు ననిన సామదాన భేద దండోపాయములలో మొదటి మూడుపాయములు పనికిరావు. కేవల దండోపాయమునే ప్రయోగింపవలయును. అందువలన లంకలో నా పరాక్రమమును గూడఁ గ్రమముగఁ జూపెదను.

౨ మొదట నీ యశోకవనమును నష్టపఱచెదను. మిక్కిలి యందమైన యీ యశోక వనమును నష్టపఱచుచుండ రావణుడు తన పుత్రమిత్ర మంత్రిపరివారముతో యుద్ధమునకు సన్నద్ధుడై వచ్చును. అప్పుడు వారలతో యుద్ధముచేసి రావణ సైన్యమును నాశనము చేసి పిదప సుఖముగ రామచంద్రసమీపమునకు వెళ్లెదను.

3 నే నిటులఁ జేయకుండ వెళ్ళినచో, ఆంజనేయా! రావణుని బల మెట్టిదో చెప్పుమని సుగ్రీవుడు నన్నడిగినచో నే నేమి చెప్పుదును? అందువలన నా బలమును శత్రుబలమును యుద్ధములోఁ దెలిసికొని యెదను. కాన మొట్టమొదట నీ యశోకవనమును నష్టపరచుట కుపక్రమించెదను.

౪ సీతను సందర్శించి రమ్మని సుగ్రీవుడు చెప్పి నన్ను బంపినను రాక్షసులతోఁ గయ్యము పెట్టుకొను మని సుగ్రీవుడు చెప్పకపోయినను, స్వామికార్యమునకు విరోధము లేకుండగ దూత యితరమైన పనులను (స్వామి చెప్పని పనులను) జేయకుండ నతడు చెప్పినంతమట్టుకే కార్యమును జేసికొనుపోవువా డధముడు కాని యుత్తముడు కాడు.

ఇత్యాలోచ్య మన స్యలం పవనజో నత్వాఽవద జ్జానకీమ్
క్షుద్బాధా మమ వర్తతేఽద్య భవతీ దద్యా దనుజ్ఞాం యది
క్షిప్త్వాఽశోకవనే ద్రుమా న్ఫలతతిం భుక్త్వా వ్రజేయం తతః
ప్రోక్తైవం జనకాత్మజా పవజం ప్రాహాథ వాక్యం త్విదమ్ ౫॥

నైత ద్యుక్త మలం భవేత్పవనజ త్వాం వీక్ష్య సర్వేఽసురా
బధ్నీర న్వనపాలకా స్సమభిత స్సంవేష్ట్య తస్మా దహమ్
మత్పాణిస్థితకంకణం తవ పున ర్దద్యాం భవా నప్యదో
విక్రీయాపణ ఏవ భోగ్యసుఫలా న్యాదాయ భుక్త్వావ్రజేత్. ౬

ఇత్యుక్తః పవనాత్మజో మహిసుతాం ప్రాహైవ మార్యే వ్రతం
త్వేకం మే స్థిత మాపణస్థితఫలాభుక్త్యాత్మకం తద్వ్రతం
భజ్యైతాఽద్య తతో వ్రజేయ మితి తా ముక్త్వా వ్రజంతం శనై
రాహూ యావనిజా మరుత్సుత మిదం ప్రాహాథ వాక్యంపునః॥
౭

భో వాతాత్మజ! మావ్రజ శృణు వనస్వామీ దశాస్యః ఖలు
ప్రాజ్ఞైస్తుల్య మిదం వనం సదాత్వవతి తత్త్వంజ్ఞ్యానసస్తు ధ్రువమ్

కావున నేను సుగ్రీవుడు చెప్పినపని చేసి యితరమైన పనులను జేసి కొని వెళ్ళినచో నతనిచే శ్లాఘ్యుడనే యగుదును గాని దూషింపబడను.

౫ ఇట్లు హనుమంతు డాలోచించి పిదప సీతకు నమస్కరించి యిటులఁ బలికెను. తల్లీ! నా కాకలిబాధ మిక్కుటముగా నున్నది. నీ వనుజ్ఞ యిచ్చినచో నీ యశోకవనమువందలి వృక్షములను దులిపి ఫలములను భక్షించి యాకలిబాధను నివర్తింపజేసికొని పిమ్మట వెళ్ళెదను. ఇట్లు హనుమంతుడు పలుకగా, సీత తిరిగి హనుమంతునితో నీ క్రింది విధముగఁ బలికెను.

౬ ఆంజనేయా! నీవు తలచినపని మంచిదిగా నాకుఁ దోచుటలేదు ఏలననగా, వనపాలకు లుందురు. ఫలములను రాల్చుచున్న నిన్ను జూచి ముట్టడించి బంధించివేయుదురు. కావున నీవు చేయఁబోవుపని ప్రమాదకరమైనది. కావున నాచేతనున్న బంగారపు కంకణమును నీ కిచ్చెదను నీవు దీనిని దీసికొని బజారులో విక్రయించిన నీకుఁగావల సిన తినబండారములను ఫలములను గొని భుజించి నీవు వెళ్ళుమని (సీత చెప్పెను.)

౭ ఇట్లు చెప్పుటతోడనే హనుమంతుడు సీతతో నిటులఁ బలికెను. ఓ పూజ్యురాలా! నీవు చెప్పునది బాగుగనేయున్నది కాని నాకొక వ్రత ముండెను. ఆవ్రతమేమనగా బజారులో నమ్ముచున్న ఫలములను భక్షింపననియెడి వ్రతము. అందువలనను నేను స్వయముగఁ జెట్లనుండి ఫలములను గోసికొని తినవలసినదే కాని వేఱువిధముగ నే నిపుడు చేసినచో నా వ్రతము భగ్నమగును, నీ వంగీకరింపనిచో నేను వెళ్ళుచున్నాను, అని చెప్పి హనుమంతుడు వెళ్ళబోవుచుండ పిలిచి సీత యిట్లు పలికెను.

౮ హనుమంతా! నీవు తొందరపడి వెళ్ళకుము. నా మాట వినుము: ఈ యశోకవనమునకుఁ బ్రభువు రావణుడు. అతడీ వనమును దన ప్రాణతుల్యముగాఁ గాపాడుకొనుచుండెను. ఇదియునుంగాక యీ వనమును గాపాడుచున్న రాక్షసులు తమ ప్రభువునకుఁ బరమ

కిం చైతద్వా పాలకా శ్చ సతతం పశ్యం త్యనేకాక్షిభి
ర్నో శక్యం ఫలభక్షణం తవ భవా న్సంచింతయ త్వాత్మని. ౮

తచ్ఛ్రుత్వా వచనం సమీరణసుతః ప్రాహాథ తాం భూమిజామ్
శ్రీరామేతి పరం మనూ స్తి హృదయే మంత్రం తు రక్షోహరమ్
తస్మా న్మే ధ్రువ మాశరాః ప్రసరమీ సర్వేపి తుల్యా స్తృణై
స్తస్మాత్త్వద్భయ ముత్సృజాఽవనిసుతే! యాచ్ఞాం చ
మేఽంగీకురు. ౯

తచ్ఛ్రుత్వాఽవనిజాతివిస్మయగతా తద్ధైర్యవాచాశ్రుతేః
ప్రాహైవం పతితా న్యశోకగహనే భూమ్యాం సమీరాత్మజ
భుంక్ష్వైతాని ఫలాని భూరుహతతిం మాత్రోటయేర్వై భవా
నిత్యుక్తః పవనాత్మజోఽపి తు తథేత్యుక్త్వా చ నత్వావ్రజత్
౧౦

గత్వా పుచ్ఛతఏవ వృక్షనివహం సంచాలయ న్మారుతి
ర్వృక్షాందోళనభూపతత్ఫలచయం భుక్త్వా ప్యతుష్టిం గతః
ఉత్పాట్యైవ మహీరుహా నతిబలా త్పుచ్ఛేవ వృక్షాంతరై
స్సంతా డ్యాశు మహీరుహాం స్తు నిఖిలాన్సంపాతయామాస సః
౧౧

ఏవం తత్ర మరుత్సుతః ప్రతినగం తూత్పాట్య పుచ్ఛేన సః
క్షిప్త్వా చాన్యమహీరుహేషు నితరాం కృత్వా ఫలాని క్షితౌ
సాంద్రంనై పతితాని తాని సకలా న్యాదాయ భుక్త్వాక్షణే
సీతాసంశ్రయభూరుహేణ తు వినా తన్నాశయామాసహా. ౧౨

ప్రేమాస్పదమయిన యీ వనమును వెయ్యి కండ్లతో గనిపెట్టుచున్నారు కావున నేను నీ కనుజ్ఞ నిచ్చినను నీ విచట ఫలములను భక్షింప లేవు నీవుకూడ మనమునందు బాగుగ నాలోచింపుము

౯ ఇట్లు సీత చెప్పగా నామాటలనువిని హనుమంతు డీ క్రిందివిధముగఁ సీతతో బలికెను దేవి! రక్కసుల భయము నా కేమాత్రము లేదు రక్కసుల నందరిని నిర్మూలము చేయునట్టి శ్రీరామ యను పరమ మంత్రము నా హృదయములోపల నున్నది అందువలన నిశ్చయముగ నీ రాక్షసులందరును నాకుఁ దృణప్రాయులు, అందువలన నీ వా భయమును విడిచి నా ప్రార్థన నంగీకరింపుము

౧౦ ఆ హనుమంతుని వచనములను విని సీత మిక్కిలిగ నతని ధైర్యమున కాశ్చర్యపడి యిటుల నతనితోఁబలికెను ఆంజనేయా! ఈయశోక వనములో భూమిమీద రాలిపడియున్న ఫలములను భక్షించి వెళ్ళుము చెట్ల జోలికిఁ బోకుము, అని చెప్పగా హనుమంతు డట్లే నేను చేయుదు నని చెప్పి యామెకు నమస్కరించి వెళ్లెను

౧౧ హనుమంతు డశోకవన మధ్యమున కేగి యచ్చట నున్న ఫలించిన వృక్షములకుఁ దన తోకజుట్టి వాని నెల్ల గదల్పుచు నట్లు చెట్లను గదల్చుటవలనఁ గ్రిందఁబడిన ఫలములను భుజించినప్పటికి సంతుష్టి లేనివాడై బలవంతముగాఁ దన లాంగూలముతోఁ జెట్లనే పెకలించి పెల్లగించిన చెట్లతో మరియొక చెట్టునుగొట్టి పండ్లను భూమియందు రాల గొట్టుచుండెను

౧౨ ఇవ్విధముగ హనుమంతు ప్రతిచెట్టును తోకతోఁ బెకలించుచు నితర వృక్షములమీద విసరుచు ఫలములను భూమియందు దట్టముగ బడవేయుచు వానినెల్ల క్షణములో దినుచు సీత నివసించిన చెట్టును విడిచి యశోకవనములోని చెట్ల నన్నిటినిఁ బడగొట్టి యశోకవనమును నాశనమును జేసెను.

ఏవం తద్వన మాశు శూన్య మభితఃకృత్వాఽఽగతా న్స్వోపరి
వృక్షై రేవ హతా న్విధాయ వనపా న్రాత్రించరా న్మారుతిః
శేషా న్దిక్షు పలాయితా నపి తతః కృత్వా హతేభ్యః పున
ర్గత్వా చైత్యగృహం బభంజ చ తదా పుచ్ఛేన చోత్పాట్య
తత్ ॥ ౧౩

తస్మింశ్చైత్యగృహాంగతేఽంతరగతాః కాశ్చిత్సమాగత్య తామ్
పప్రచ్ఛుర్జనకాత్మజా మవనిజే! కోఽయం భవే దస్తు తే
సంప్రాప్తాంతిక మిత్యథావనిసుతా ప్రాహాశరీ స్త్రాః పునః
ప్రాయో రాత్రిచరాశ్చరంతి భువనేఽసత్త్వామరూపాన్వితాం.

♦ యుష్మాకం ప్రభు రేవ సాక్ష్య మభవ న్మే చాపహృత్యై
పురా, రూపం భైక్షుక మాశ్రితో దశముఖ శ్చాభూ
త్తతో రక్షసామ్, మాయా రాత్రిచరీభి రేవ విదితా
భావ్యా న మాం పృచ్ఛతే, త్యుక్తా స్తా భయవిహ్వలా
ద్రుతతరం జగ్ముః ప్రభో రంతికమ్. ౧౯

---

♦ రక్షసాం మాయా రాత్రిచరీభి రేవ విదితా భావ్యేతి. నన్వత్ర సీతా కథ మసత్య ముక్తవతీతి కాచి దాశంకాసముదేతి. తథాప్యేవ మత్ర సమాధేయమ్. సీతయా త్రాఽసత్యే కథితే ప్యసత్యతా దోషోత్ర తస్యా అస్తి వా న వేత్యత్ర కించ ద్విచారణీయమ్. కించ కీదృ క్సత్య మసత్యం కీదృగి త్యత్ర పరి

౧౩ ఇవ్విధముగ వనమునంతను శూన్యముగాఁ జేయుచున్నప్పుడు తనపైకి వచ్చిన వనపాలకుల నందరిని చెట్లతోనే చావగొట్టి చావగామిగిలిన వారిని నలుదిక్కులకుఁ బారిపోవునట్లు జేసి యచ్చటనుండి చైత్య ప్రాసాదమునకు (రావణు డశోకవనమునకు వచ్చినప్పుడు నివసించు గొప్ప మేడకు) వచ్చి యా మేడకుఁ దనతోకను బెంచి చుట్టి పెకలించి నాశనము చేసెను.

౧౪ హనుమంతుడు చైత్యప్రాసాద సమీపమునకుఁ బోయిన యవకాశ మును జూచి కొందరు రాక్షసస్త్రీలు మెల్లగా సీత సమీపమునకు వచ్చి యామె నీక్రిందివిధముగాఁ బ్రశ్నించిరి. జానకి! యిప్పుడు నీయొద్దకు వచ్చి నీతో మాట్లాడినవా డెవ్వడు! అని యిట్లు సీత నడుగగా నామె వారలతో నీక్రిందివిధముగా సమాధానము చెప్పెను. ఓ రక్కసులారా! రాక్షసులు కామరూపములతో భూమియందు సంచరించుచుందురుగదా.

౧౫ ఇందులకు మీ ప్రభువైన రావణుడే సాక్ష్యమయి యుండెను. పూర్వము నన్నుఁ బంచవటినుండి యపహరించి తెచ్చినపుడు మీ ప్రభువయిన రావణుడు సన్యాసిరూపమును ధరించియేకదా నన్ను మోసగించి తెచ్చెను. కావున * రక్కసులమాయలు రాక్షసస్త్రీలగు మీకే తెలియవలయును గాని నన్నడుగవలసిన పనిలేదు. (ఏరాక్షసు డే మాయరూపము ధరించి వచ్చెనో) అని సీత పలుకగాఁ జేయు నదిలేక తమ ప్రభువు తమ్మే మని దండించునో యని భయపడుచుఁ బరుగిడుచు రాక్షస స్త్రీలు రావణుని సమీపమునకు వెళ్ళిరి.

---

* రక్కసుల మాయలు రక్కసులగు మీకే తెలియవలయునుగాని నాకు దెలియవు.

ఇచ్చట సీత యసత్యము నెట్లు చెప్పెనని యాశంక కలుగును. సీత యసత్యము చెప్పినమాట వాస్తవికమే. కాని యసత్యదోష మామెకు గలదా లేదా యని మాత్రమిచ్చటఁ గొంచెము విచారింపవలసి యున్నది. ఎట్టిది సత్యము, ఎట్టిది యసత్య మని పూర్ణముగ విచారిం

పూర్ణతయాఽవిచారకరణస్య దుష్కరత్వేన నిష్కృష్టార్థమాత్ర మాపదుచ్యతే. నిత్యానుష్ఠేయేష్వహింసాసత్యాస్తేయబ్రహ్మ చర్యాపరిగ్రహాణాం పంచానామేవ ప్రాధాన్యేన పరిగణనం శాస్త్రతో విదితం భవతి. తేషు పంచస్వపి సత్యాదీనాం చతుర్ణాం ప్రథమోపదిష్టాఽహింసా మాతృభూతేతి వేద్యమ్. సత్యేన నిరపరాధినో నిర్హేతుకహింసా సంభవే తదా సత్యమను క్త్వాఽసత్యమేవ కథనీయమితి స్వీక్రియతే. తథైవేతరేష్వపి గ్రాహ్యమ్. యథా-చౌర్యాకరణే ప్రాణాపాయసంభవే విశ్వా మిత్రవద్విధాయ వా చౌర్యం ప్రాణరక్షణకరణే న దోష ఇతి వేద్యమ్. తథైవ ఋతుకాలే స్వీయ భార్యయాసహావశ్యసంగమే తదవిధానేన పురుషః స్త్రీహింసాకరో భవతీతి వేద్యమ్. తస్మా త్కామక్రోధాదిదాసభూతేన యుధిష్ఠిరేణ వాఽసత్యకథనం దోషావహం నాన్యథేతి పర్యవసితమ్. తథైవ ధనార్జనార్థం చౌర్యకరణం దోషావహమితి జ్ఞేయమ్. తథాచ మనుః "క్షత్రవిట్ఛూద్రవిప్రాణాం యత్రర్తోక్తౌ భవేద్వధః, తత్ర వక్తవ్యమనృతం తద్ధి సత్యాద్విశిష్యత" ఇతి. తథా భారతేఽపి —"న నర్మయుక్తం వచనం హినస్తి, న స్త్రీషు రాజన్న వివాహకాలే! ప్రాణాత్యయే సర్వధనాపహారే, పంచానృతాన్యాహురపాతకానీతి. తతోఽత్ర హనుమాఞ్జానక్యాః ప్రత్యుపకారానపేక్ష్యుపకారీ కించ గౌరవమిత్రభూతః నిరపరాధీ చ భవతి. తాదృశస్వీయసత్యవచనేన నిర్హేతుకహింసా సంభవే తదా సీతాయాః పాపమేవ సంభవేన్నతు సత్యఫలమితి సత్య కథనేన ఆత్మనోఽపి ప్రాణసంశయస్సంభవేదితి భియాసీతయా

చుట దుష్కరమైనను సారాంశము తెలుపఁబడును. ప్రతిమనుజుఁడు బ్రతినిత్య మనుష్ఠింపవలసిన పనులలో నైదు ముఖ్యముగఁ గన్పడుచున్నవి. అవి యేమనగా, 1. అహింస, 2. సత్యము, 3. అస్తేయము (దొంగతనము చేయకుండనుండుట), 4. బ్రహ్మచర్యము, 5. అపరిగ్రహము, ఈయైదిటిలో నహింస పైనాల్గిటికిఁ దల్లివంటిదని తెలియదగును. సత్యమువలన నిరపరాధికి నిష్కారణముగ హింస సంభవించునెడ నట్టి సత్యమును గూడ జెప్పరాదు. అసత్యమే చెప్పవలయును. అట్లే యితరములు గ్రాహ్యములు. దొంగతనమే చేయకపోవుటచేఁ దన ప్రాణములు పోవునెడ విశ్వామిత్రునివలె దొంగిలించి ప్రాణరక్షణము చేసికొనుట తప్పుగాదు. అట్లే ఋతుకాలమునందుఁ దన భార్యతో సంగమింపవలసిన పురుషుడు నిష్కారణముగ మాని భార్యకు మనస్సంకటము గలుగజేసినవాడు స్త్రీహింస చేసినవాడే యగును. కావున కామక్రోధాదులకు దాసుఁడై యుధిష్ఠిరునివలె నసత్యమాడుట దోషము. ధనార్జనమునకై దొంగిలించుట దోషము కనుకనే మనువుకూడ నిట్లు చెప్పెను. “బ్రాహ్మణులకు క్షత్రియులకు వైశ్యులకు శూద్రులకు వధ సంప్రాప్తమగునేని యప్పుడు అసత్యమే చెప్పవలయును. అది సత్యముకంటె శ్రేష్ఠమైనది” అని- భారతమున గూడ నిట్లే కన్పడుచున్నది. (ఎట్లన) దురుద్దేశములేని హాస్యమునందును, స్త్రీల విషయమునందును వివాహకాలములందును, ప్రాణాపాయము సంభవించునప్పుడును, తన సర్వధనము పోవునప్పుడును, ఈయైదు విషయములలో నసత్యమాడుటవలనఁ బాపము లేదని.” సారాంశ మేమనగా, సత్యమాడినచో హానికరమని తోచినచో నసత్యమాడవచ్చునే కాని యసత్యమే యాడవలయునని నిర్బంధము కాదని తెలియదగును. ప్రకృతివిషయములో హనుమంతుడు సీతకుఁ బ్రత్యుపకారమపేక్షింపని యుపకారియు, గౌరవమిత్రుడును నిరపరాధియు గాన నట్టివానికి సత్య మాడుటచే నిష్కారణముగా హింస గలుగునేని సీతాదేవికి పాపము వచ్చును గాని సత్యమాడిన ఫలము రాదు. సత్యము చెప్పుటచేఁ దనకును ముప్పుగలుగవచ్చు నని-

రావణస్య వియోగార్తిం నివారయితు కాముకాః
దూతా నాజ్ఞాపయంతిస్మ మంత్రిణో స్వస్థమానసాః. ౧౬

1 రేరే చందన మిందుమండల శిలాపట్టే సముద్ఘుష్యతామ్
రేరే చామర ముజ్జ్వలై శ్శశికరై శ్శ్వేతం వినిర్మీయతామ్
రేరే బాలమృణాళతంతులతికాసూత్రేణ పాథోజినీ
పత్రిస్థై రుదబిందుభ ర్మణిమయో హార స్సమాసూత్ర్యతామ్ ౧౭

ఏవం దశాస్యసచివై రాజ్ఞప్తాః పరిచారకాః
దశాననప్రిభో స్సద్యః కుర్వంతి స్మోపచారికమ్: ౧౮

దశాననం వియోగార్తం శ్రుత్వా దేవా స్సమాగతా॥
పరిచర్యాం తదా చక్రు రేవం రాత్రిచరేశితుః. ౧౯

2 అంగం లింపతి చందనేన మృదుభి శ్శీతద్యుతి స్స్వైఃకరైః
కించి చ్చంచలతాలవృంతకలనవ్యగ్రో వసంతానిలః
కిం చాయం నళినీదళై ర్వితనుతే తల్పం ప్రతీచీపతి
ర్దేవై రిత్థ మనంగతప్తహృదయో లంకేశ్వర స్సేవ్యతే. ౨౦

తైస్తై రారాధ్యమానస్య రావణస్య వ్యథాజుషః
సగద్గదస్వరాః ప్రాహు రేవం తద్వనపాలికాః ౨౧

౨ సత్యే కథితే వ్యసత్యఫల మత్రి నాస్తీతి నిష్కృష్టోర్థ ఇతి వేద్యమ్.

1–2 అత్యద్భుతీయా విహాశ్లోకావితి వేద్యమ్.

౧౬ ఆ సమయములో రావణుడు విరహవేదనతో నుండగాఁ దన్నివా రణమునకై మంత్రులు కూడ స్వస్థచిత్తులుగా లేక దూతల కిటుల నాజ్ఞాపించుచుండిరి.

౧౭ ఓరీ! చంద్రమండలమునందలి రాతిపలకమీద మంచిగంధము నరుగ దీయవలయును. ఓరీ! నీవు చామరమును చంద్రకిరణములచే శ్వేత వర్ణము గలదానినిగాఁ జేయవలయును. ఓరీ! నీవు తామరతూడుల లోని దారముచే పత్రముల యందలి యుదక బిందువులతో నొక హారమును గ్రుచ్చవలయును.

౧౮ ఇవ్విధముగ రావణ మంత్రులచేఁ బరిచారకు లాజ్ఞాపింపబడి రావణ ప్రభువునకు వెంటనే యుపచారములను జేయుచుండిరి.

౧౯ ఇట్లు రావణుడు విరహవేదనలో నున్నట్లు దేవతలు విని యచ్చటకు వచ్చి స్వయముగ రావణ ప్రభువునకుఁ బరిచర్య నీ క్రింది విధమునఁ జేయుచుండిరి.

౨౦ (దేవత లెట్లు పరిచర్య చేసిరో చెప్పబడుచుండెను.) చంద్రుడు తన యమృత కిరణములచే రావణుని శరీరమును దడుపుచుండెను. వసంతానిలము (మలయమారుతము) కొంచెము వింజామర పెట్టి వీచినట్లు రావణునకు గాలి వీచుచుండెను. వరుణదేవుడు పద్మపత్రములచే రావణునకు శయ్య నేర్పఱచుచుండెను. విరహాగ్నిచేఁ దపింపబడుచున్న రావణున కీ విధముగ దేవతలు కూడ సేవ చేయుచుండిరి.

౨౧ ఆయా దేవతలు మొదలగు వారిచే సేవింపబడుచు విరహవేదనతో నున్న యా రావణుని సమీపమునకు వనపాలికలుగా నున్న రక్షకులు వచ్చి గద్గద స్వరముతో నీక్రింది విధముగఁ బలికిరి.

---

భయపడి యామె యసత్యము పలికినను నామె కసత్యదోషము లేదని తెలియదగును.

రాజన్నిభమవపుస్తు కశ్చన కపి ర్భూజాతయాభాష్యతే
ముఖ్యేఽశోకవనే తతోఽవనిరుహా న్కృత్వా ప్రనష్టా న్వినా
సీతాసంశ్రయభూరుహాంతు సకలం తత్తే వనంతు ధ్రువమ్
రూపేణాపి తథాఖ్యయాపి రహితం మూహూర్తకాలేఽకరోత్. ౨౨

కించైత ద్వనపాలకాం శ్చ నిఖిలా న్వృక్షా న్సముత్పాట్యతై
స్సంతాడ్యాశు నినాయ తాంస్తు నిఖిలాన్కాలాంతికం వానరః
రామేణా ప్యథవా భవే న్మఘువతా (శ్రీ) దేనవా ప్రేషిత
స్సోఽయం వానరసత్తమోఽవనిసుతా సందర్శనార్థం ధ్రువమ్ ౨౩

నాయం స్వల్పకపి ర్నచాల్పబలవా న్దేవాంశయుక్తో భవే
న్నోచే దేకముహూర్త ఏవ నిఖిలా న్హంతుం సమర్థః కథమ్
సీతాసంశ్రయభూరుహావన కృత స్తస్యాశయే కారణం
తద్రక్షార్థ ముత శ్రమేణ భవితా దేవః ప్రమాణం తతః. ౨౪

శ్రుత్వా నిశాచరీవాక్యం కామేనైవ పురార్దితః
క్రోధాగ్నినాపి దీప్తోఽభూ ద్దశానన విభు స్తదా. ౨౫

ద్రుత మాత్మనిభా న్కాంశ్చి ద్రాక్షసా న్విక్రమాన్వితాన్
నిగ్రహార్థం కపే రాశు వ్యాదిదేశ దశాననః ౨౬

౨౨ ఓ మహాప్రభూ! భయంకరాకారముగల యొక కోతి యశోకవనము లోనికి వచ్చి సీతతో సంభాషించుటయే గాక ఫలవృక్షముల నన్నిటిని పెకలించి వైచెను. సీత కాశ్రయముగా నున్న యాయొక చెట్టు తప్ప యశోకవనమునంతను నామరూపములు లేకుండ ముహూర్తకాలములోఁ జేసివేసెను.

౨౩ ఇదియునుఁగాక ఆకోతి వనపాలకులుగానున్న రక్కసుల నందరిని పెల్లగింపబడిన చెట్లతోనే చావచితుక కొట్టి వారలనందరిని యముని సమీపమునకుఁ బంపెను. ఆ కోతిని రాముడో లేక దేవేంద్రుడో కుబేరుడో సీతాన్వేషణమునకయి పంపియుండునని తలంచుచుంటిమి.

౨౪ ఈ కోతి సామాన్యమయిన కోతివంటిది కాదు. అల్పబలము గలదిఁ కాక గొప్పబలము గలదియు, దేవాంశ సంభూతమయినదియు నయి యుండవలయు. లేకపోయినచో నొక ముహూర్త కాలములో వన పాలకుల నందరిని జంపుటకు సమర్థత యెట్లుండును? సీత నివసించిన చెట్టు నొకదానిని విడిచిపెట్టుటలో వాని యభిప్రాయ మేమో పూర్తిగాఁ దెలియబడదు. కాని యామె రక్షణమునకై కాని శ్రమ చేతగాని వదలిపెట్టి యుండవచ్చునని తలంచుచుంటిమి. పిదప దేవర వారే ప్రమాణ మని యూరకుండిరి.

౨౫ ఆ రక్కసుల వాక్యములను రావణుడు విని పూర్వము కామము చేతనే బాధింపబడుచున్న యత డిపుడు క్రోధాగ్నిచేఁ గూడ తప్త డగు చుండెను. (అనగా మండిపడుచుండెను.)

౨౬ రావణుడు వెంటనే మంచి పరాక్రమము గలవారును దనతో సమానులు నగు రాక్షసవీరులను కోతిని బట్టి బంధించి తీసికొని రాగలందుల కాజ్ఞాపించెను.

ఏవం తేన దశాననేన నితరా మాజ్ఞాపితా స్తేద్రుతమ్
పంచాశీతి సహస్రరాక్షసవరా యోద్ధుం సకృన్నిర్గతాః
కూటాద్యాయుధపాణయః కపివరం నిర్బంధితుం సత్వరా
స్స్వామీరిం త్వభిపేతు రగ్న్యభిముఖం భ్రాంత్వా పతంగా ఇవ. ౨౭

తోరణస్థో హనూమాంశ్చ లాంగూలం గిరిసన్నిభమ్
భూమ్యా మావిధ్య తేజస్వీ ననాదచ మహాస్వనమ్. ౨౮

హనూమాంస్తు మహాకాయో లంకాం శబ్దేన పూరయన్
దృఢ మాస్ఫోటయామాన తేన శబ్దేన మారుతేః
అంతరిక్షా త్పతంతిస్మ విహంగా బహవ స్తదా.

పశ్చా చ్చేద మఘోషయ త్పవనజో జీయాత్తు రామప్రభు
స్సౌమిత్రి ర్జయతాచ్చ వానరవిభో రస్తు ధ్రువం వై జయః
దాసోఽహం కిల రాఘవస్య హనుమాన్నామా మరు
న్నందనో, హంతా శత్రుచయస్య పంక్తిపదనోవ్యగ్రే మమ
స్యా త్తృణమ్. ౩౦

లంకా మిమా మర్దయిత్వా నమస్కృత్య చ జానకీమ్
కార్యసిద్ధిం గతో యాయాం పశ్యతాం సర్వరక్షసామ్. ౩౧

౨౭ ఇవ్విధముగా రావణునిచే నాజ్ఞాపింపబడిన యెనుబది యైదువేల రాక్షసవీరులు యుద్ధసన్నద్ధులై బయలుదేరి కూటముద్గరాద్యాయుధ ధారులై హనుమంతుని నిర్బంధించుటకై తొందరగా వచ్చి ఫల భ్రాంతిచేఁ బురుగులు దీపమున నెదుర్కొనినట్లు హనుమంతుని నెదుర్కొనిరి.

౨౮ తోరణములమీఁద (పురమునకు వెలుపలి యాలయ ద్వారమున) కూర్చొనియున్న హనుమంతుడు శరీరమును బెంచి యుంచిన హేతువుచే పర్వతమువలెనున్న తోకచుట్టను నేలమీఁద వేసి కొట్టి యొక సింహనాదమును జేసెను.

౨౯½ గొప్ప శరీరముగల యా హనుమంతుడు సింహనాదము చేయుగా లంక యంతయు బొబ్బరిల్లినట్లయ్యెను పిదప భుజాస్ఫాలనము చేయగా (బుజముమీఁద చరచుకొనగా) నా చప్పుడుచే నాకాశమున సంచరించు పక్షులు గుండెలు బ్రద్దలై భూమియందు బడెను.

౩౦½ పిదప రక్కసులను జూచి హనుమంతుడు క్రిందివిధముగ జాటించినట్లు కేకలు వేయుచుండెను. రామచంద్ర ప్రభువునకు జయము గలుగుగాక, లక్ష్మణస్వామికి జయము గలుగుగాక, వానర ప్రభువగు సుగ్రీవునకు జయము గలుగుగాక. ఓ రక్కసులారా ! నే నెవడనని తలచితిరో చెప్పెదను వినుడు. కోసలదేశ ప్రభువయిన రామచంద్రమూర్తికి నేను దాసుడను, వాయుపుత్త్రుడను, హనుమంతుడను పేరుగలవాడను. మీవంటి శత్రువర్గమునకు నేను హంతకుడను. మీప్రభువైన రావణుడుకూడ నా కొక తృణముతో సమానుడు.

౩౧½ ఓ రక్కసులారా! యీ లంకను ధ్వంసము చేసి సీతకు మ్రొక్కి కార్యసిద్ధిని సంపాదించుకొని రాక్షసు లందరు చూచుచుండఁగనే తిరిగిపోవుదును.

సంధ్యామేఘ మివ స్థితం పవనజం తత్సింహనాదంచ తే
సంవీక్ష్యాపి నిశమ్య రాక్షసవరా భీతా అపి స్వప్రభోః
ఆజ్ఞోల్లంఘనభీతితోఽవిధివశాద్ధైర్యాన్వితా రాక్షసా
శ్శస్త్రాస్త్రాయుధధారిణః పవనజం చావారయ న్సర్వతః. ౩౨

మరుత్సుత మథాజఘ్ను ర్బాణై రాశీవిషోపమైః
గదాభిః పరిఘై శ్చాన్యై శ్శస్త్రాస్త్రై శ్చ నిశాచరాః. ౩౩

పశ్చా ద్వాయుసుతః క్రుద్ధో భీమరూపం సమాశ్రితః
తత్ర స్థితస్య సౌధస్య స్తంభ ముత్పాట్య చాయసం
తేన స్తంభేన రక్షాంసి తాడయిత్వా క్షణే పునః
ఛిన్నాంగాని విభిన్నాంగా న్యకరో న్నిహతాని చ
హతావశిష్టదనుజాః పలాయనపరాః స్థితాః
తా నవేక్ష్య మరుత్సూనుః ప్రాహేదం వచనం పునః.
౩౪–౩౫–౩౬

భోభో రాత్రిచరా మదీయవచనం శ్రుణ్వంతు సర్వే పున
స్సుగ్రీవస్య వశే స్థితాః కపివరా నైకే బలిష్ఠాః పునః
కేచి త్తేషు సహస్రదిగ్గజబలాః కేచి త్తతోప్యుచ్ఛ్రితాః
కేచి ద్వాయుబలా శ్చ కేచన మదప్యాసు ర్విశిష్టా ధ్రువమ్.
౩౭

న లంకాపురీయం నయూాయం దశాస్యో, ధ్రువం హ్యర్క
సూనుర్భవే దంతకోపః, య దిక్ష్వాకునాథేన వైరంనిబద్ధం
తత స్సర్వనాశో భవే దల్పకాలే ౩౮

3౨॥ ఈప్రకారము గర్జించుచుఁ బలుకుచున్న సంధ్యాకాల మేఘమువలె నున్న యా హనుమంతుని గొప్పరూపమునుజూచి వాని సింహనాదమును విని భయమును బొందినవారలైనను రాజాజ్ఞ నుల్లంఘించినచోఁ బ్రాణదండము గలుగునను భయముచే విధిలేక కొంతధైర్యము తెచ్చుకొని శస్త్రాస్త్రములను జేతులయందు ధరించి యా రక్కసులందరును సాహసించి హనుమంతుని జుట్టడంచిరి,

33॥ ఆ రక్కసులందరు నొకే పర్యాయము సర్పతుల్యము లయిన బాణముల చేతను, గదలచేతను, పరిఘులచేతను హనుమంతునిఁ గొట్టిరి.

3౪-3౫-3౬ అనంతరము హనుమంతుడు కోపగించి భయంకరాకారము గలిగి యచ్చట నున్న యినుపస్తంభము నొకదానిని బెల్లగించి యా స్తంభముతో రక్కసుల నెల్ల నుగ్గునుగ్గుగాఁ జితుకగొట్టి ఛిన్నాంగులనుగా భిన్నాంగులనుగా క్షణమాత్రములో వారి నెల్లఁ జేసివేయగా మిగిలినవారు కొందరు ప్రాణరక్షణమునకై పరుగిడ పోవుచుండ వారలతో హనుమంతు డీక్రిందివిధముగ బలికెను.

3౭ ఓ రక్కసులారా! నామాట వినుడు. నావంటివార లనేకులు మహాబలిష్ఠులగు వానరలు సుగ్రీవునకు వశవర్తులై సీతాన్వేషణమునకై తిరుగుచుండిరి. వారిలో గొందరు వెయ్యియేనుగుల బలముగలవారలు మఱికొందఱు అంతకంటె గొప్పబలముగలవారలు, కొందఱు వాయువుతో సమానమైన బలముగలవారలు, మఱికొందరు నాకంటెను గొప్పవారలు గలరు.

3౮ ఇట్టి కపులను కోట్లకొలది వెంట బెట్టుకొని సుగ్రీవుడు వచ్చి మిమ్ముల నందరిని జంపును. నిష్కారణముగ శ్రీరామచంద్రమూర్తితో బద్ధవైరము మీరు పెట్టుకొన్నందున మీకు సర్వనాశనము తప్పదు. ఇంక లంక కాని, మీరు కాని, రావణుడు కాని యుండబోరు. (మీకు ఋణానుబంధము తీరిపోయిన దని భావము).

ఏవం తేన మహాత్మనా హనుమతా నిర్భీక ముక్తాస్తు తే
శీఘ్రం పంక్తిముఖాంతికం హ్యుపగతా శ్చైషా హ తేభ్యోఽ
సురాః

నత్వా సర్వ మవేదయన్హనుమతో రూపం బలం విక్రమమ్
తద్వాచోఽసురనాశనం దశముఖం ప్రత్యానుపూర్వ్యేణ తమ్
౩౯

పశ్చా చ్ఛోకభయాతివిస్మయగత శ్శ్రుత్వా కపే శ్చేష్టితమ్
పంక్త్యాస్యోపి తు జంబుమాలినమరం యుద్ధాయ సందిష్టవాన్
చండస్సోఽపి మహా న్ధనుర్ధరవర స్త్వారుహ్య శీఘ్రం రథమ్
కైశ్చి ద్రాత్రిచరై ర్వృతోఽతిబలిభి ర్యోద్ధుం సమాగాద్ద్రుతమ్
౪౦

ఆగత్యాశు కపిం తు తోరణతలే తిష్ఠంత మన్వీక్ష్య తమ్
బాణైః పంచభి రాశు తస్య హృదయే వివ్యాధ రాత్రించరః
క్రుద్ధో వాయుసుతోఽథ కాంచన శిలా ముత్పాట్య తాం
భ్రామయన్, తన్మూర్ధ్న్యాశు బలాధికోఽతిమహతీం చిక్షేప
సోఽభ్రస్థితః ౪౧

తచ్ఛైలైకప్రహారేణ జంబుమాలీ హతోఽభవత్
న శిరో నచ బాహూ చ న ధను ర్న రథోఽపి వా
న జానునీ న చాశ్వాశ్చ నాదృశ్యంతేషవోఽపి వా
చూర్ణితాంగో జంబుమాలీ పపాత నిహతో భువి. ౪౨-౪౩
హతశేషా న్మరుత్సూనుః స్తంభేనైవ నిహత్య తాన్
జయత్యతిబలో రామ ఇతి ఘోషం చకార సః. ౪౪

౩౯ ఇవ్విధముగా భయంకరాకారము గల హనుమంతుడు నిర్భయముగా చెప్పగా జావగా మిగిలిన యా రక్కసులు పరుగులిడుచు రావణుని యొద్ద కేగి మ్రొక్కి సర్వమును దెలియఁబరచిరి. హనుమంతుని భీకరమైన రూపమును గూర్చి వాని బలపరాక్రమముల గూర్చియు రక్కసు లందరి నాశనమును గూర్చియు సవిస్తరముగా రావణునకు విన్నవించిరి.

౪౦ పిదప రావణుడు హనుమంతుని చేష్టలను విని దుఃఖము, భయము, ఆశ్చర్యముగూడ గలవాడై ప్రహస్తుని కుమారుఁడైన జంబుమాలియను రక్కసుని బిలిచి యుద్ధమునకు వెడలున ట్లాజ్ఞాపించెను. ఆ జంబుమాలి చాల గొప్పవాడును చండశాసనుడును గొప్ప ధానుష్కుడు నైయుండెను. అట్టిజంబుమాలి వెంటనేరథారూఢుడై బలవంతులయిన కొందఱు రక్కసులనుగూడ వెంటబెట్టుకొని వెంటనే హనుమంతు డున్న స్థలమునకు వచ్చెను.

౪౧ ప్రహస్తపుత్రుడయిన జంబుమాలి తోరణప్రదేశమునందున్న హనుమంతుని జూచి వెంటనే యైదు బాణములను నతని హృదయమునకు దగులునట్లు వేయగా, నాశరాఘాతముచే హనుమంతుడు కోపించి సమీపములో నున్న యొక్కబండను బెకలించి యాకసమున కెగిరి యా శిలను గిరగిర ద్రిప్పి జంబుమాలిమీదఁ బడవేసెను.

౪౨-౪౩ ఆ శిలాప్రహారముచే జంబుమాలి చిత్రవధ నొందెను. ఆ శిల జంబుమాలిమీద బడుటచే నతడు నుగ్గు నుగ్గయి పోవుటచే నిది తల, యివి చేతులు, ఇది విల్లు, ఇది రథము, ఇవి మోకాళ్ళు, ఇవి గుఱ్ఱములు, ఇవి బాణములు, అని గుర్తింపలేకుండ నతడు వాని రథము గుఱ్ఱములు సారథికూడ నుగ్గునుగ్గయ్యెను.

౪౪ జంబుమాలి యిట్లు హతుడు కాగా మిగిలినవారిని తోరణస్తంభముచే హనుమంతుడు చావ చితుకగొట్టి రామచంద్రప్రభువునకు జై యను జయనాదములను సంతోషముతోఁ జేయుచుండెను.

ప్రహస్తపుత్రం నిహతం శ్రుత్వా రాత్రిచరాధిపః
సందిష్టవా న్మంత్రిసుతా న్క్రోధసంరక్తలోచనః. ౨౫

ఏవం మంత్రిసుతా దశాస్యవిభునా సంచోదితా స్సత్వరం
చారుహ్యైవ రథా న్సువర్ణఖచితా న్స్వర్ణజాలాన్వితాన్
హైమాన్యాదృశచాపబాణసహితా న్నిర్గత్య లంకాపురా
త్తిష్ఠంతం పురితోరణే పవనజం ప్రత్యాగతా స్తేక్షణే. ౨౬

సమేత్య బాణవృష్టిం తే వవర్షు ర్యుగపద్భృశమ్
శరవృష్ట్యావృత స్సోఽపి స్థితోఽద్రి రివ వృష్టిభిః. ౨౭

పశ్చా త్తే విచర న్క్రుధాఽనిలసుతో రక్షస్సు కుర్వ న్ప్రియం
బాఢం త్వభ్యహన త్తలేన దనుజా న్కాంశ్చి త్పదైః కాంశ్చన
కాంశ్చి న్ముష్టిభి రేవ నష్టి మనయ త్కాంశ్చిన్నఖై ర్దారయన్
న్నూనం మారయతిస్మ కేచి దపతం స్తత్సింహనాదేన హా.
౨౮-౨౯

నిహతా న్మంత్రిపుత్రాం స్తా న్నిశమ్య దనుజాధిపః
ధైర్య మాశ్రిత్య యూపాక్షం విరూపాక్షం చ దుర్ధరం
ప్రఘసం భాసకర్ణం చ పంచసేనాపతీ న్పునః
సందిదేశ తదాజ్ఞప్తా నిర్గతా స్తేఽపి సత్వరమ్ ౩౦-౩౧

లక్షరాక్షససైన్యేన పంచసేనాధిపా స్తదా
అభిపేతు ర్హనూమంత మేకవారం క్రుధాన్వితాః

౪౫ ప్రహస్తపుత్త్రుడగు జంబుమాలికూడ మృతి నొందిన వార్తను రావణుడు విని కోపముచే కన్నుల నెఱ్ఱజేసి మండిపడుచు వెంటనే యుద్ధమునకై యేడ్వురను మంత్రిపుత్త్రుల నాజ్ఞాపించెను.

౪౬ ఇవ్విధముగ మంత్రిపుత్త్రులు ఏడ్వురును రావణునిచే నాజ్ఞాపితులై సువర్ణధ్వజములతోడను బంగరువిల్లు బంగరు బాణములతోడను గూడియున్న సువర్ణరథముల నెక్కి పురములోపలనుండి బయలుదేరి యుద్ధము చేయ దోరణప్రదేశమునందున్న హనుమంతుని సమీపమున కొక క్షణములో వచ్చిరి.

౪౭ ఆ యేడుగురు మంత్రిపుత్త్రులును వచ్చినవెంటనే యొక్క పర్యాయము దట్టమయిన శరవర్షమును గురిపించిరి. ఆ బాణవర్షముచే నావరింపబడిన హనుమంతుడు వర్షముచేఁ జుట్టుకొనబడిన పర్వతమువలె నొప్పుచుండెను.

౪౮-౪౯ పిమ్మట హనుమంతుడు గగనమార్గమున సంచరించుచు రక్కసులమీదను వేగమును జేసి వారిపై కురికి వానరసింహమా యనునట్లు కొందఱిని జేతి దెబ్బలతోను మఱికొందరిని బిడికిలి పోట్లతోను కొందఱిని కాలి తన్నులతోను హతముచేసెను. ఇంతయే కాక మఱికొందఱిని గోళ్ళతోఁ జీల్చి చెండాడెను. ఆ మంత్రి పుత్త్రులతో వచ్చిన సామాన్యరాక్షసులు హనుమంతుని సింహనాదములచేతనే గుండె లవిసి నేలమీదబడి మృతి నొందిరి.

౫౦-౫౧ ఇట్లు మంత్రిపుత్త్రు లేడ్వురును వారి పరివారమును మృతి నొందినట్లు రావణుఁడు విని లోపల దుఃఖపడుచుండినను బయటికి ధైర్యము గలవానివలె నటించుచు వెంటనే యూపాక్షుడు, విరూపాక్షుడు, దుర్ధరుడు, ప్రఘసుడు, భాసకర్ణుడు అను పంచసేనాపతులను యుద్ధము చేయ వెడల నాజ్ఞాపింపగా వారలు యుద్ధసన్నద్ధులై బయలుదేరిరి.

౫౨-౫౩-౫౪ పంచసేనాధిపతులు లక్ష రాక్షస సైన్యముతో బయలుదేరి మహాకోపముతో నొక్కపర్యాయము హనుమంతుని నెదుర్కొని శరవర్షమును హనుమంతునియందు గురిపించుచుండ నా శరాఘాతముచే హనుమంతుడు కోపించి యచ్చట నున్న యొక

తతస్తే యుగపచ్చైవ శరవృష్టిం హనూమతి
వవర్షు స్తచ్ఛరాఘాతా త్కుపితో ఽనిలనందనః
ఆయసం స్తంభ మాదాయ ఖముత్ప్లుత్య చ సత్వరమ్
భ్రామయిత్వాచ తం తేన తాడయిత్వా చ రాక్షసాన్
పంచసేనాపతీం శ్చాపి నిష్పిష్టాంగాంశ్చకార సః ౧౨-౧౩-౧౪

కేచి ద్విభిన్నశిరసః కేచి ద్విచ్ఛిన్నబాహవః
కేచి త్ప్రభిన్నహృదయా శ్ఛిన్నపాదాశ్చ కేచన
భిన్నహస్తోరవః కేచి న్నిపేతు రవనౌ తదా. ౧౫-౧౬

హతావశిష్టా దనుజాః కేచి ద్రావణసన్నిధిం
గత్వా నివేదయామాసుః పంచానాం రక్షసాం మృతిం
పరివారమృతిం చాపి బాష్పపూర్ణవిలోచనాః ౧౭

పంచసేనాధిపానాం చ మరణం తు నిశమ్య సః
దుఃఖితో ఽక్షకుమారం తు సందిదేశాశరాధిపః ౧౮

ససైన్యోనిర్గతో ఽక్షశ్చరథ మారుహ్యాసత్వరమ్
ఆససాద క్షణేనైవ వాయుపుత్ర మరిందమమ్. ౧౯

నిరీక్ష్యాక్షకుమారం తం హనూమా న్హర్ష సంయుతః
సింహనాదం విధాయాథ స్తంభ ముద్ధృత్య సత్వరమ్
భ్రామయిత్వాంతరిక్షస్థో దశానన సుతోపరి
చిక్షేప తత్ప్రహారేణ కుమారోఽక్షశ్చ సారథిః
రథో హయాశ్చ నిష్పిష్టా బభూవు ర్యుగపత్తదా. ౨౦-౨౧-౨౨

యినుపస్తంభమును దీసికొని పైకెగిరి యా స్తంభమును గిరిగర ద్రిప్పుచు నా స్తంభముచే రాక్షసులను జావమోది పంచసేనాధిపతులను వారివెంట వచ్చిన రక్కసులనుగూడ పిండిపిండిగ నుగ్గునుగ్గుగ చితుకగొట్టెను.

౫౫-౫౬ ఆ రాక్షసులలోఁ గొందఱు తల బ్రద్దలయిన వారలును, మఱి కొందఱు భిన్నములైన బాహువులుగలవారును, కొందఱు గుండెలు బ్రద్దలయిన వారలును, కొందఱు కాళ్ళు విరిగిన వారలును, కొందఱు చేతులుఁ దొడలు విరిగిన వారలునై భూమిమీఁదఁ బడియుండిరి.

౫౭ ఇట్లు చావగా మిగిలిన రక్కసులు కొందఱు పరుగు లిడుచు రావణుని సమీపమున కేగి పంచసేనాపతుల మరణమును వారి పరివారముయొక్క మరణమునుగూడ, దుఃఖపడుచు రావణునకుఁ దెలియఁ జేసిరి.

౫౮ రావణుడు పంచసేనాపతుల మరణమును విని మిక్కిలి దుఃఖపడి తన పుత్త్రుడయిన అక్షకుమారుని యుద్ధమునకై యాజ్ఞాపించెను.

౫౯ అక్షకుమారుడు రావణునిచే నాజ్ఞాపింపబడి వెంటనే కొంత రాక్షససైన్యముగూడ వెంట రాగా రథారూఢుడై బయలుదేరి క్షణములోఁ బరంతపుడయిన హనుమంతుని సమీపమునకు వచ్చెను.

౬౦-౬౧-౬౨ తన సమీపమునకు వచ్చుచున్న అక్షకుమారుని హనుమంతుడు చూచి యుప్పొంగి శరీరమును బెంచి సింహనాదమును జేసి పిదప నచ్చట నున్న తోరణస్తంభము నెత్తి గిరగిర ద్రిప్పి యాకసముమీదనుండి యా స్తంభమును అక్షకుమారునిమీద విసరగా, ఆ దెబ్బచే అక్షకుమారుడు సారథి రథము గుఱ్ఱములుకూడ నుగ్గునుగ్గయ్యెను.

అక్షసైన్యే హనూమాంస్తు స్తంభే నైవతు కాంశ్చన
నిహతా నకరోత్ కాంశ్చిత్ పలాయనపరాం స్తథా.
విధాయ భీకరాకారో జయనాద మథాకరోత్. ౬౩॥

తతోఽక్షతనయస్యాపి మరణం దనుజాధిపః
నిశమ్య పతితో భూమ్యాం మూర్ఛితోఽభూ త్క్షణం పునః
పుత్రై రింద్రజిదాద్యైస్తు బహుధాశ్వాసితోఽప్యథో
దుఃఖసాగర మగ్నస్స న్నాత్మన్యేవ మచింతయత్. ౬౪-౬౫॥

లోకత్రయవిజేతు ర్మే కేనచి ద్వానరేణతు
సంప్రాప్తోయం పరిభవః పుత్రశోకా ద్విశిష్యతే
ఇతి మారుతసూనోస్తు జాతం పరిభవమ్ నవమ్
స్వపుత్రమరణం రక్షోనాశం చాశోకనాశనం
స్మరన్ముహుర్ముహు శ్చాపి దుఃఖితోఽపి దశాననః
మాయావిమోహితః పశ్చా త్స్వయం మారుతసూనునా
యోద్ధుం గంతుమనాశ్చాసీ ద్ధైర్య మాలంబ్య మానసే
౬౬-౬౭-౬౮-౬౯.

ఇత్యాశ్చర్యరామాయణే సుందరకాండే
అష్టమ స్సర్గ స్సమాప్తః.

---

౬౩॥ అక్షకుమారునితో వచ్చిన సైన్యములోఁ గొందరిని హనుమంతుఁడా స్తంభముచే చావగొట్టగా మఱికొందరు ప్రాణరక్షణమునకై పారిపోయిరి. ఇట్లు అక్షకుమారుడును వాని సైన్యముకూడ హతమయిన పిదప హనుమంతుఁడు సంతోషముతో జయనాదములను చేసెను.

౬౪-౬౫॥ పిమ్మట రావణుడు తన పుత్త్రుడయిన అక్షకుమారుఁడును వాని యనుచరులుగూడ మృతినొందిన వార్తను విని భూమియందు మూర్ఛితుడై క్షణకాలము పడియుండగా, ఇంద్రజిత్తు మొదలగు పుత్త్రులు వచ్చి యనేకవిధముల నోదార్చినను దుఃఖసముద్రములో మునిగియున్న వాడై రావణుడు తన మనస్సులో నిటుల నాలోచించెను.

౬౬-౬౭-౬౮-౬౯ ముల్లోకములను జయించిన నాకు ఈ చిన్న కోతివలన సంప్రాప్తమైన యీ నూతనపరాభవమువలన గలిగిన దుఃఖము అక్షయకుమారుని మరణవార్తను వినుటవలన గలిగిన దుఃఖముకంటెను నెక్కుడు బాధించుచుండెను. ఇవ్విధముగ హనుమంతునివలనఁ దనకుఁ గలిగిన నూతన పరిభవమును పుత్త్రమరణమును రాక్షసనాశనమును మాటిమాటికి స్మరించుచు దుఃఖపడుచు పిదప రావణుడు భగవన్మాయామోహితుడై యీ దుఃఖము నంతను మరచి ధైర్యమూని తానే హనుమంతునిమీదికి యుద్ధమునకుబోవ దలంపుగలవాడయ్యెను.

ఆశ్చర్యరామాయణమున సుందరకాండమున

ఎనిమిదవ సర్గము సమాప్తము.

## న వ మ స్స ర్గః

పశ్చాదింద్రజితం స్వపుత్త్ర మవదద్రాత్రించరాధీశ్వరో
గచ్ఛేయం తనయాన్య ముష్కరతయా కార్యస్య యోద్ధుం
త్వహమ్, యత్రాసీత్సుతహా రిపు స్త మధునా హత్వాఽ
థవా వానరం, బద్ధ్వా వా ద్రుత మావ్రజేశ్చ మితి
తత్ప్రోక్తోఽవదత్తం చ సః॥ ౧

తాత! త్వం త్యజ శోక మీదృశి మయి త్వత్పుత్రకే సంస్థితే
కిన్న్వ్యగ్ర్వచనం సుదుఃఖితగునా స్సంభాషసే త్వం పునః
మన్ని మ్న్యేవ మదీయవిక్రమజయా వావేదయ త్యద్య, తే
వాచాస్యాత్పునరుక్త మేవ కథనం మద్విక్రమైతాం పునః ౨

అద్యైవాహ మరం గతః కపివరం బద్ధ్వాఽఽనయేయం ధ్రువం
బ్రహ్మాస్త్రేణ తవాంతికం త్వితి పితు ర్ధైర్యం నిగద్యాఽఽశు సః
ఆరుహ్యాతిరథో రథం తు బలిభి స్సంవేష్టితో రాక్షసై
స్స్వామీ రేర్ని కటంయయాద్రుతగతిః పంక్త్యాననస్యాత్మజః. ౩

పశ్చాద్గర్జిత మాశరైః కృత మలం శ్రుత్వా సమీరాత్మజ
స్తత్రత్యం పరిగృహ్య శోణమహా స్తంభం పున శ్చాయసమ్
ఉత్ప్లుత్యాంబర మాశు తత్ర విచర న్నాసీ ద్భ్రమంతం తు ఖే
పశ్చాదింద్రజి దాశుగై స్సునిశితై ర్వ్యాధతం పావనిమ్. ౪

విద్ధ్వాఽథో హనుమచ్ఛిర స్యతితరా మష్టాశుగై రింద్రజి
త్పశ్చాత్తద్ధృదయం తు షడ్భి రిషుభి స్తత్పాదయుగ్మం తథా
ఏకేనాథ శరేణ వాల మపి చావిధ్యాశ్శరేశాత్మజో
ఘోరం సింహనినాద మాచరితవా న్స్వామీరి రోషావహమ్. ౫

## తొమ్మిదవ సర్గ ప్రారంభము.

౧ పిమ్మట రావణుడు తన పుత్రుడయిన యింద్రజిత్తుతో నిటులఁ బలికెను. పుత్రా! ఇతరుల కీ హనుమంతుని జయించుట యను కార్యము దుష్కర మైనందున నేనే యుద్ధము చేయుటకై పోవుదును. నేను వెళ్ళి యక్షకుమారుని జంపిన యాఘూర్తుని జంపి కాని, లేక బంధించి తీసికొనివచ్చుట కాని చేసెదనని రావణుడు పలుకగా నింద్రజిత్తు నిటులఁ బలికెను.

౨ తండ్రీ! నీవు దుఃఖింపకుము. ఇట్టివాడను నీ కుమారుడ నుండగా నెందులకై నీవు దుఃఖించుచు నిటులఁ బలుకుచుంటివి? నా నామమే నా బలపరాక్రమములను నా విజయములను దెలియజేయుచుండ నేను వేరుగ నోటితో నా పరాక్రమము విషయమై చెప్పుట పునరుక్త మగును. (ఇంద్రజిత్తు అను నామము దేవేంద్రుని జయించుటచే వచ్చినది యని తెలియదగును.)

3 తండ్రీ! నే నిపుడే తొందరగఁ బోయి యా కోతిని బ్రహ్మాస్త్రముచే బంధించి నీ యొద్దకు నిశ్చయముగఁ దీసికొని వచ్చెదను, అని తండ్రికి ధైర్యవచనములను జెప్పి యతిరథుడగు నా యింద్రజిత్తు వెంటనే రథమునెక్కి బలవంతులగు రాక్షసులతో గూడి వేగముగ హనుమంతుని సమీపమునకు వచ్చెను.

౪ హనుమంతుడు నా రాక్షసుల గర్జితములను విని యచ్చట నున్న యినుప తోరణ స్తంభమును తీసికొని యాకసమున కెగిరి యచ్చట దిరుగుచుండ నతనిని జూచి యింద్రజిత్తు వెంటనే తీక్ష్ణము లయిన బాణములతో హనుమంతు నీ క్రిందివిధముగ గొట్ట నారంభించెను.

౫ పిదప నింద్రజిత్తు హనుమంతుని శిరస్సుమీద నెనిమిది బాణములచే గొట్టుటయే గాక వక్షస్థలమున నారుబాణములును, పాదముల యందు రెండుబాణములను వాలముమీద నొక బాణమును గొట్టి హనుమంతునకు రోషము కలుగునటుల గొప్ప సింహనాదమును జేసెను.

పశ్చా త్క్రోధ ముపేయివా న్నింద్రజిత్కర స్తంభేన సాశ్వం రథమ్
తత్సూతం చ నిమేష ఏవ సకలం చాచూర్ణయ న్మారుతిః
తత్రత్యం త్వథ భూరుహం పవనజ స్తూత్పాట్య తేనైవ తం
పంక్త్యాస్య స్యాత్మజ మాశు మేఘనినదం సంతాడ్య సోఽగర్జయత్. ౫

తద్వృక్షాహతిభిన్నగాత్రసహిత స్సంమూర్ఛిత స్తత్క్షణం
భూయోఽపి స్వరథీ మాన్గృహం ప్రతిపథా పంక్త్యాననస్యాత్మజః
నిష్క్రాంతో విజితస్స్వ సేవకజనై ర్నీత స్తత స్త్వాత్మభూ
రాగత్యాహ మరుత్సుతం ప్రతి తదా సన్మానయ న్మారుతిమ్. ౬

బ్రహ్మాస్త్రం మమ మానయాద్య మరుతస్సూనో దశాస్యాంతికం
గత్వా తేన దశాననేన తు భవాన్సంభాష్య పశ్చాద్ద్విజ
గత్వాఽహం భవదంతికం ప్రతి పునర్యోద్ధుం దశాస్యాత్మజం
శీఘ్రం ప్రేషయితుం యతేధ్రివ మహం మత్ప్రేరిత శ్చావ్రజేత్. ౭

తత్ప్రయుక్త మదస్త్రేణ క్షణం బద్ధో యథా భవాన్
స్థిత్వా చేంద్రజితా నీతో రావణస్యాంతికం వ్రజ. ౮

తేన సంభాష్య సంబోధ్య దశానన మలం భవాన్
విజ్ఞాయ తన్మతం చాశు వ్రజతా ద్రామసన్నిధిమ్
ఇత్యుక్త్వా విధి రప్యాశు గతో మధ్యపథే పునః
సమేత్యేంద్రజితా ప్రాహ సామపూర్వ మిదం వచః. ౯-౧౦

౫ పిమ్మట హనుమంతుడు రోషావేశము గలవాడై తన చేతిలో నున్న తోరణ స్తంభము పెట్టి యింద్రజిత్తురథముమీద గొట్టగా నా దెబ్బ చేతనే గుఱ్ఱములు, రథము, సారథి కూడ రెప్పపాటులో తుత్తునియ లయ్యెను. పిదప నచ్చట నున్న యొక చెట్టును హనుమంతుడు పెకలించి దానితో నింద్రజిత్తును గొట్టి గర్జించెను.

౬ ఆ చెట్టుదెబ్బచే నలుఁగఁ గొట్టబడిన దేహముగలవాడై యింద్రజిత్తు క్షణకాలము మూర్ఛిల్లి వెంటనే స్మృతి గలిగి యచ్చట నున్నచో ప్రాణసందేహముగూడ గలుగునని భయపడి సేవకులచే నతనిగృహము నకు తీసికొనిపోబడుచుండెను. పిదప బ్రహ్మదేవుడు హనుమంతుని సమీపమునకు వచ్చి యతనిని గౌరవించుచు నిటుల బలికెను.

౭ హనుమంతా! నీవు క్షణకాలము నా బ్రహ్మాస్త్రమును మన్నించి బ్రహ్మాస్త్రముచే బంధింపబడినట్లుండి రావణుని సమీపమున కేగి యతనితో సంభాషించి పిదప వెళ్ళుము. నే నిపుడే యింద్రజిత్తుని గలిసికొని యితనిని నీతోఁ దిరిగి యుద్ధము చేయుటకు శీఘ్రముగ బంపెదను. నాచేఁ బ్రేరితుడై యింద్రజిత్తు తిరిగి యుద్ధమునకు వచ్చును.

౮ ఆ యింద్రజిత్తుచేఁ బ్రయోగింపఁబడిన బ్రహ్మాస్త్రముచే నీవు బద్ధుడవైనట్లుండి యతనిచే రావణుని సమీపమునకుఁ దీసికొని పోబడి వెళ్ళుము.

౯-౧౦ రావణునితో నీవు సంభాషించి యతనికి ధర్మమును బోధించి యతని యాశయమును బాగుగఁ దెలిసికొని పిదప రాముని సమీపమున కేగుము, అని బ్రహ్మ హనుమంతునితోఁ జెప్పి తొందరగ వెళ్ళి మధ్యమార్గముననే యింద్రజిత్తుతోఁ గలిసికొని సామపూర్వకముగా నతనితో నిటులఁ బలికెను.

పత్యేంద్రజయిన స్తేఽద్య విక్రమః క్వగతోఽభవత్
వానరా ద్భయ మాపన్నో భవా న్వ్రజతి వా గృహమ్
గత్వా పున ర్మదస్త్రేణ బధ్వా తం వానరం పునః
నీత్వాంతికం పితు స్సద్య స్తస్య తోషం సమాచర. ౧౧-౧౨
ఇత్యాత్మభూ నిగదితో మేఘనాదోఽతిలజ్జితః
ఆత్మానం తు వినింద్యాఽఽశు యయౌ పవనజం పునః ౧౩
గత్వైవ మింద్రజి త్తస్మి న్బ్రహ్మాస్త్రం తు ప్రయుక్తవాన్
విధేర్వచవ మాశ్రిత్య సత్కృత్యాస్త్రంచ మారుతిః
తేన బద్ధోఽభవ త్సద్యో విముక్తోఽభూ చ్చ మారుతిః
రామనామ స్మర న్సద్య సంసారస్యాపి బంధనాత్
విముక్తో భవితా రామభక్తభూతస్య మారుతేః
బ్రహ్మాస్త్రబంధనిర్మోకే కిమాశ్చర్యం భవిష్యతి. ౧౪-౧౫-౧౬
బ్రహ్మాస్త్రబంధముక్తోపి హనుమా న్బద్ధవత్స్థితః
తదా కపిం సమానీయ మేఘనాదో జయధ్వనిం
ప్రకుర్వన్నాశు తాతస్య సమీపం సముపేయివాన్. ౧౭
♦ సంసద్యాఽఽశర సేవితం దశముఖం సింహాసనేఽధోముఖైః
పశ్చా న్నారదవాచయోర్ధ్వముఖతాం సంప్రాపితై స్సత్వరమ్
సూర్యాద్యై ర్నవభి ర్గ్రహైస్తు నితరాం సోపానవత్యా స్థితం
సంవీక్ష్యాఽఽశరనాయకం పవనజః క్రుద్ధోపి శాంతింగతః ౧౮

---

♦ సూర్యాద్యైర్నవభిర్గ్రహై రితి:—

పురా కదాచన దశాననో నవగ్రహ పీడాభయేన నవగ్రహా నాత్మసింహాసనే సోపానభూతా నధోముఖాన్సంస్థా

౧౧-౧౨ వత్సా! మేఘనాదా! నీ పరాక్రమ మంతయు నేఁగంగలో గలిసి పోయినది? వానరునకు భయపడి యింటికిఁ బోవుచుంటివా? ఛీ, నీ కిది తగదు. నీవు తిరిగి వెళ్ళి మా బ్రహ్మాస్త్రమును బ్రయోగించి యా క్రోతిని బంధించి నీ తండ్రియొద్దకుఁ దీసికొనిపోయి యతనికి సంతసమును గలుగజేయుము

౧౩ ఇవ్విధముగ బ్రహ్మ చెప్పగా నింద్రజిత్తు లజ్జపడి తాను చేసినపని బాగుగ లేదని తనను దానే నిందించుకొని తిరిగి బ్రహ్మ చెప్పిన విధముగ హనుమంతునిమీదకు యుద్ధమునకు వెళ్లెను.

౧౪-౧౫-౧౬ ఇంద్రజిత్తు వెళ్ళి బ్రహ్మాస్త్రమును హనుమంతుని మీదికి బ్రయోగింపగా బ్రహ్మ చెప్పినట్లు బ్రహ్మాస్త్రమును హనుమంతుడు మన్నించి యా బ్రహ్మాస్త్రముచే క్షణకాలము బద్ధుడై వెంటనే బంధమునుండి విముక్తుడు నయ్యెను. లోకములో రామనామమును స్మరించువారలు సంసారబంధమునుండియే విముక్త లగుచుండగా, సాక్షాద్రామభక్తుండగు హనుమంతుడు బ్రహ్మాస్త్రబంధమునుండి విముక్తు డగుటలో నాశ్చర్య మేమి యుండునని తెలియదగును.

౧౭ ఇట్లు హనుమంతుడు బ్రహ్మాస్త్రబంధమునుండి విముక్తుడైనను బద్ధుడైన వాని[illegible]ను-డెను. అప్పుడు హనుమంతుని నింద్రజిత్తు తీసికొని బయలుదే[illegible]యజయశబ్దములను జేయుచుఁ దండ్రియగు రావణుని సమీపమున[illegible]ఁ బోయెను.

౧౮ పూర్వము తనచే సింహాసనమునకు మెట్లుగ నధోముఖులుగ స్థాపింపబడి [illegible] నారదవచనముచే నూర్ధ్వముఖులుగ చేయబడిన * సూర్యాది నవగ్రహ[illegible] సోపానములుగా గలిగిన రత్నసింహాసనమున గూర్చుండి రాక్షసులచే సేవింపబడుచున్న రావణుని హనుమంతుడు సభాస్థలమునఁ జూచి యాగ్రహము గలవాడైనను కార్యావసరమును బట్టి కొంత శాంతి నొందెను.

---

* సూర్యాది నవగ్రహములు:-పూర్వ మొకప్పుడు రావణుడు సూర్యాది నవగ్రహములచేఁ దన కెప్పుడైనను బీడలు గలుగునేమో యను భయముచే గ్రహముల నధోముఖులనుగాఁ దన సింహాసనమునకు సోపా

పశ్చా ద్ధీరతయా పురస్థ్సిత మలం తేజోనిధిం నిర్భయమ్
పింగాక్షం పవనాత్మజం దశముఖ స్సంవీక్ష్య కోపాన్వితః
పశ్చాచ్ఛంకితమానస స్స్వహృదయే దధ్యౌ తదైవం త్వహం
♦ శప్తో యేన పురా స ఏష భగవా న్నందీ న కిన్న్వాగతః ౯౯

---

పితవాన్. తత ఏకదా దేవముని ర్నారద స్సమేత్య దశానన సింహాసనస్థ్య స్సోపానతయా స్థాపితా నధోముఖా న్నవగ్రహా నవేక్ష్య తేషా మర్యమాదిదీనాం దుర్దశాం విచింత్య చ సానుతాపో దశాననస్య పరాభూతి మాచరితుకామ స్త మేవ మవోచత్ దశానన! సర్వలోకపీడాకృత్త్వా మేతేషాం నవగ్రహాణాం పరాభూతికరణం మమాపి తోషావహ మేవ కింతు భవత్కృతపాదమర్దనరూప మాత్మపరిభవ మాత్మదృష్ట్యా పరీక్షితు మనవకాశతయా గ్రహాణా మధోముఖత్వేన స్థాపనం నహి సమీచీనతయా సంకృశ్యతే. తతోఽ[illegible] భవత్కృత పరిభవం స్వయం నిరీక్షితు మూర్ధ్వముఖా[illegible] రోతు ఖేటాన్భవాన్ తదా మమాప్యతీవ భవే దామోద[illegible] ఇతి దేవర్షిణా నిగదితో దశాననో మందగ్రహదృష్టిపాత స్యాత్మ న్యశుభతా మవిజానం స్తథే త్యురరీకృత్య నారదోక్తి మనుసృత్య ఖేటాం స్తా నూర్ధ్వముఖాం శ్చకార శనే ర్దృష్టిపా[illegible] దశాననస్య సీతాపహరణబుద్ధిరాత్మనైనాశికీసమాజనీతికథా త్రానుసంధేయా.

♦ శప్తో యేన పురేతి:-అత్రేయం పౌరాణికీ గాథానుసంధేయా — పురా కదాచన దశాననో దేవలోకా త్పుష్పక

౧౯ పిదప ధైర్యముతోఁ దన పురోభాగమునందున్నవాడును, తేజస్వియును, నిర్భయుండును, పచ్చని నేత్రములు గలవాడును, అగు హనుమంతుని రావణుడు జూచి యాగ్రహముగలవాడై పిదప మనస్సులో సందియము గలిగి మనమునం దిటుల నాలోచింపదొడగెను. (ఏమన) పూర్వము ♦ నే నే నందీశునిచే శపింపబడితినో, ఆనందీశ్వరుడే యీ వానరరూపముతో నిటుల వచ్చియుండలేదుగదా యని యాలోచింప సాగెను.

---

నములనుగా స్థాపించెను. పిదప నారదు డొకప్పుడు లంకకేతెంచి రావణసింహాసనమునకు మెట్లుగా స్థాపింపబడియున్న నవగ్రహములను జూచి సూర్యాది నవగ్రహముల దురవస్థకుఁ గొంత జాలినొంది రావణునకు పరాభవమును జేయదలచి రావణునితో నిటుల బలికెను. రావణా! సర్వలోకములను బీడించుచున్న యీ నవగ్రహములకుఁ దగిన పరాభవమును నీవు చేయుట నాకును సంతసమే కాని నీవు కాళ్ళతో ద్రొక్కుటరూప మగు నీవు వారలకు జేయు పరాభవమును వారలు తమకనులతో జూడ నవకాశము లేకుండగ నధోముఖులనుగా జేయుట మాత్రము నాకంతగ బాగుగ దోచుటలేదు. కావున నిప్పుడైనను గ్రహముల నూర్ధ్వముఖులనుగా జేయుము. అప్పుడు నాకుమిక్కిలి యామోదముగా నుండునని నారదుడు చెప్పగా, సూర్యాది నవగ్రహములలో శనిదృష్టి తన యందు బడుట తన కశుభమని రావణుడు తెలిసికొనలేక నారదుడు చెప్పినట్లంగీకరించి సింహాసనమునకు సోపానములుగా నున్న గ్రహములను ఊర్ధ్వముఖులనుగా జేసెను. అట్లు చేయుటచే శనిదృష్టి రావణునకు దగిలినందుననే యాత్మవినాశకమయిన సీతాపహరణబుద్ధి రావణునకుదయించుటయు, సీత నపహరించుటయు జరిగెనను కథ యిచట ననుసంధేయము.

నే నే నందీశ్వరునిచే శపింపబడితినో, - ఇచట నీ పౌరాణికగాథ యనుసంధేయ మయియున్నది.

పూర్వ మొకప్పుడు రావణుడు దేవలోకమునుండి పుష్పక విమా

పశ్చాత్ప్రాహ మరుత్సుతం దశముఖః కిన్ను త్వయా మే వనం
ధ్వస్తం ప్రేషితవా న్భవంత మధునా కోను ధ్రువం మే వద
కించ త్వంతు కిమర్థ మాశరచయం వాఽనాశయ స్త్వం పురీ
మేతా మాగమనే ప్రయోజన మపి స్యాత్కింరణే కిం ఫలమ్.
౧౯

నో కార్యం భవతాఽద్య మద్భయ మలం శాఖామృగ! త్వాం
పునః, కిన్ను ప్రేషితవా న్మరుత్పతి రథూ దాహో స్వి
దన్యోఽథవా, నో చే ద్వైశ్రవణస్య దౌత్య మధునా
స్వీకృత్యవాఽఽగాద్భవాన్, తత్త్వం చే ద్గదితం త్వయా
యది భవా న్మోక్షోభవే ద్వానర!॥ ౨౦

కాపేయం న భవత్యద స్తవ పున స్తేజస్తు రూపం తు తే
కాపేయం పరిదృశ్య తేఽనృతవచోఽనుక్త్వా యథార్థం వద
నో చే ద్దుర్లభ మేవ జీవిత మలం స్యాత్తే పున స్త్వం పురీం
లంకా మద్యసమాగతోఽసి నితరా ముద్దిశ్య యత్తద్వద. ౨౧

---

మారూఢ స్సమాగచ్ఛతిస్మ - తత్పుష్పకే చ కైలాసాచల
ప్రాంతే త్వచలతి సతి తత్కారణం కిమితి తేన విచారితే,
తత్ర తపస్యత శ్శంకర స్యోపరి స్వీయపుష్పకగమన మసహ
మానేన నందినా తదిద మవిచలిత మకారీతి విజ్ఞాయ ద్దశముఖ
స్త మేవం శశాప, యతో మదీయ మిదం పుష్పక మచలితం
భవా నకరో త్తత స్త్వం కప్యాస్యో భవేతి. తతో నంద్యపి
తస్మై ప్రతిశాప మేవ మదాత్ — వానరేణ మయాసహితః
కశ్చన నర స్త్వాం సమూలం నాశయ త్వితి.

౨౦ పిదప రావణుడు హనుమంతునిగూర్చి యిటులఁ బలికెను. ఓ వానరా! నా యుద్యానవనము నేల నశింపజేసితివి ? నిన్ను బంపినవా డెవడు? నీ వెందులకై యీ రక్కసులను నశింపజేసితివి? నీ వీ పురమునకు వచ్చిన కారణ మేమి? రక్కసులతో యుద్ధము చేయుట వలన నీకుఁ బ్రయోజన మేమి ?

౨౧ ఓ శాఖామృగమా! నీవు భయపడవలదు. నిన్ని రాక్షసనగరమున కింద్రుడేమైనను బంపెనా? లేక యితరు డెవ్వడైనను బంపెనా? లేక కుబేరు డేమైనను బంపెనా? నీవు యథార్థము చెప్పితివా నిన్ను వదలి పెట్టుదుము.

౨౨ నీ వాకారముచేతను వానరుడవేకాని వాస్తవమున గావు. నీ యసమానమయిన యీ తేజస్సు పరాక్రమము సామాన్యమయిన కోతియం దుండవు. కాన నీవు మాఱువేషముతో వచ్చినట్లు తెలియుచున్నది. కావున ననృతము చెప్పకుండగ నీవు నిజము చెప్పుము. అసత్యము చెప్పితివేని నీ కిక జీవితము దుర్లభము. ( అనగా చచ్చెదవు ) కావున నీ వీ పురమును బ్రవేశించిన కారణము చెప్పుము. ( అని రావణు డడిగెను. )

---

నము నెక్కి వచ్చుచుండెను. ఆ విమానము కైలాసపర్వతముమీదుగా వచ్చుచుండగా నచ్చటకు వచ్చుసరికి కదలకపోగా కదలకపోయిన కారణ మేమియని రావణుడు విచారింపగా, ఆ పర్వతము మీదఁ దపము చేయుచున్న శంకరుని పై భాగమునుండి యీ విమానము వెళ్ళుటకు సహింపక నందీశ్వరుడు తన తపోమహిమచే విమానమును గదలకుండగ జేసెనని రావణుడు తెలుసుకొని తన విమానమును గదలకుండ జేసెను గాన నందీశ్వరుని వానరముఖునిగా శపింపగా, వానర రూపమునుధరించి నాతో గూడిన యొక నరుడు నిన్ను సమూలముగా నశింపఁజేయును గాక యని నందీశ్వరుడును రావణునకు ప్రతిశాపము నిచ్చెనను కథ యిచ్చట ననుసంధానము చేయతగినది.

ఇత్యుక్తః పవనాత్మజో దశముఖం ప్రాహాథ వాక్యం త్విదం
నాహం వైశ్రవణేన వా మఘవతా శ్రీదేన వా ప్రేషితః
మజ్జాతే ర్భవతి స్వభావగుణ ఏవాయం ధ్రువమ్ కించ తే
రక్షోధీశితు రన్యదుర్లభ మిదం స్యాన్మే కథం దర్శనమ్ ౨౩

పశ్చాదేవ మువాచ పఙ్క్తివదనః కృత్వాతిగర్వ్యం భవా
న్కర్మాత్యంతసుధైర్యయు జ్మమ పురస్తిష్ఠ త్యహో వానర
మన్నామాపి పురా త్వయా సహి కదాప్యశ్రావి కిన్నో కపే
దేవా బిభ్యతి వీక్షితుం చ నితరాం యం సోఽహమేవధ్రువమ్
౨౪

పశ్చాదేవ మువాచ పఙ్క్తివదన స్త్వం కే భవా నోఽన్వితి
పృష్టః ప్రాహ దశాననం పవనజ స్త్వత్పుత్రహంతా త్వహమ్
కించాహం భవదీయసోదర ఖరత్రైశిర్షి కాద్యాశరాన్
హంతు ర్లోకధను ర్ధరో రఘుపతే ర్దూతో ధ్రువం మారుతిః
౨౫

కించేదం శృణు భో దశానన! విభో న్సూర్యాత్మజస్య ధ్రువం
సందేశా దహ మాగతోఽస్మి రవిజ స్తే భ్రాతృతుల్యో హి సః
తస్మాత్త్వాం కుశలం హ్యువాచ దనుజాధీశాధునా తద్వచ
శ్రోతవ్యం భవతాద్యధర్మసహితం మద్వక్ష్యమాణం హితమ్
౨౬

౨౩ ఇట్లు ప్రశ్నింపగా హనుమంతుడు రావణునితో నిటుల బలికెను. ఓ రాక్షసరాజా ! కుబేరుడుకాని యింద్రుడుకాని విష్ణువుకాని పంపగా నేను రాలేదు. నే నే యాకారమున గానవచ్చుచుంటినో, యా జాతికిచేరిన వానరుడను. నా వానరజాతికి స్వభావగుణమే చపలత్వము. వనమును నేను నాశనమే చేయకపోయినచో నితరులకు దుర్లభమయిన రాక్షసరాజువగు నీదుదర్శనము నాకెట్లు సంభవించునో యాలోచింపుము. నీ దర్శనమునకై యశోకవనమును బాడు చేసితిని. (రాజువగు నిన్ను జూడగోరి బ్రహ్మాస్త్రమునకు బద్ధుడనైతి నని భావము తెలియదగినది.)

౨౪ ఆ మాటలు విని రావణుడు తిరిగి హనుమంతునితో నిటులఁ బలికెను. ఓరీ, నింద్యమైన పనిచేసిగూడ నతిధైర్యముతోఁ గూర్చుంటివి. ఆశ్చర్యముగా నున్నది. ఓరీ! నా పేరు నీ వెప్పుడును వినియుండలేదా? ఎవనినిఁ జూచుటకు దేవతలుకూడ భయపడెదరో, అతడను నేనే యని తెలిసికొనుము.

౨౫ ఇట్లు పలికిన పిదప రావణుడు హనుమంతునితోఁ నీ క్రిందివిధముగఁ బలికెను. ఓరీ! నీ వెవ్వడవో నిజము చెప్పుమన, హనుమంతు డిట్లు సమాధానము చెప్పెను. ఓరీ! నిజమూ చెప్పెదను వినుము. నేనెవ్వడనంటే నీ కొడుకును జంపినవాడను. ఇదియునుంగాక నీ సోదరులగు ఖరదూషణ త్రిశిరసులు మొదలగువారిని జంపినవాఁడును. ధనుర్విద్యలో గురువు నగు శ్రీరామచంద్రుని దూతను. వాయుపుత్రుడను.

౨౬ ఇంకను జెప్పెదను వినుము. వానర రాజయిన సుగ్రీవుని యాజ్ఞానుసార మిటకు వచ్చినవాడను. ఆ సుగ్రీవుఁడు నీకు సోదరప్రాయుడు కావున నతడు నీ కుశల మడిగితి నని చెప్పుమనెను. ఆయన నీహితమును గోరి నీతోఁ జెప్పవలసినదిగా జెప్పిన ధర్మవచనములనే నేను జెప్పెదను. బాగుగ వినుము.

రామ స్తాతవచోఽనుసృత్య గహనం సీతానుజాభ్యాం యుతో
ధర్మాత్మా సమవాప్తవా న్జనకజాఽదృష్టా వనే తాం పునః
పశ్చా ల్లక్ష్మణసంయుతో రఘుపతి స్సమ్మార్గమాణః క్రమా
త్సంప్రాప్యాచల మృశ్యమూక మకరో త్సుగ్రీవసఖ్యం తతః ౨౭

సీతాయాః పరిమార్గణం రవిసుత స్తస్మై ప్రతిజ్ఞాతవాన్
శ్రీరామోఽపి తథేంద్రపుత్రహననం తస్మై ప్రతిజ్ఞాతవాన్
పశ్చాదింద్రసుతం తు రాఘవవిభు స్స్వల్పేషుణా లీలయా
సంఖ్యే మారితవా నితి ధ్రువ మితఃపూర్వం త్వయాపి శ్రుతమ్ ౨౮

పశ్చాత్సూర్యసుతోఽపి రామదయితా మన్వేష్టు మన్యాదృశా
న్దిక్షు ప్రేషయతిస్మ వానరవరాం స్తత్ప్రేషితా వానరాః
మార్గంతే బహుకోటిశోఽవనిసుతాం భూమ్యాం తథా
చాంబరే, సీతాయై శతయోజనాంబుధి మహం తీర్త్వా
సమాగా మిహ. ౨౯

దృష్టా తే నిలయో మయా భ్రమికృతా భూమ్యాత్మజా తా,
భవాన్, ధర్మాధర్మవిచక్షణోఽపి మహిజాం సంరోద్ధు మస్మి
న్పురే, నార్హా త్యేవ విరుద్ధకర్మణి కదా మాలంకషే
బుద్ధి,మా నో్ష సజ్జేత భవాదృశో రఘుపతే రగ్రే భవా
నీదృశః. 30

౨౭ దశరథుడనురాజు పూర్వ మొకడుండెను. ఆయనకు జ్యేష్ఠపుత్రుడును ధర్మాత్ముడునగు రామచంద్రమూర్తి పితృవాక్యమును బరిపాలించుటకై తండ్రియాజ్ఞాప్రకారము భార్యయయిన సీతతోడను తమ్ముడయిన లక్ష్మణునితోడనుగూడి దండకవనమునం దుండెను. ఇట్లుండ నాయడవిలో సీత గానరాకపోయెను. పిదప రామచంద్రమూర్తి లక్ష్మణసమేతుడై యామెను వెదకుచు క్రమముగ ఋశ్యమూకపర్వతము చేరి యచ్చట సుగ్రీవునితో మైత్రిని జేసికొనెను.

౨౮ పిదప సుగ్రీవుడు సీతను వెదకించెదనని రామచంద్రమూర్తితో ప్రతిజ్ఞాపూర్వకముగ జెప్పెను. రామచంద్రమూర్తియును వాలిని జంపి వానరరాజ్యమున సుగ్రీవుని నభిషిక్తుని జేయుదునని ప్రతిన జేసెను. పిదప రామచంద్రమూర్తి వాలిని నొక్కకోలచే నవలీలగ జంపివేసినను సంగతిని నీవుకూడ నింతకుబూర్వము వినియే యుందువు. (ఇచ్చట వాలిని జంపిన కథచెప్పుటచే వాలిని జంపిన రామునకు నిన్ను జంపుట సులభమని తెలియజేయుట కని తెలియదగును.)

౨౯ పిదప సుగ్రీవుడు సీతాన్వేషణమునకై యనేకులగు వానరవీరులను బంపెను. అట్లు సుగ్రీవునిచే బంపబడిన వానరవీరులు కోట్లకొలది బయలుదేరి భూమియందున నాకాశమునందున గూడ సీతను వెదకుచుండిరి. నేనుగూడ వానరులతోపాటు సీతాన్వేషణమునకై బయలుదేరి శతయోజనపరిమితమగు సముద్రమును దాటి యిచటకు వచ్చితిని.

30 ఇచ్చట సీతను నేను వెదకుచు దిరుగుచుండ నీ గృహముననే యామెను జూడగలిగితిని. నీవు ధర్మములను బాగుగ దెలిసినవాడవయి యుండియు నీ విటుల సీత నిచ్చట నిట్లు నిరోధించుట బాగుండదు. సర్వనాశనము చేయు పనియందు నీ వంటి బుద్ధిమంతు డెవ్వడును సంసక్తుడుకాడు. బాగుగ విచారించినచో రాముని ముందు నీ వెంతవాడవు ?

స్థాతుం నాపి సురాసురాశ్చ మిళితా శ్రీరామబాణాగ్రత
శ్శక్తాః కించ జగత్త్రయే రఘుపతేః కృత్వా వ్యలీకం పునః
సౌఖ్యం ప్రాప్స్యతి కోను తే శుభకరం వాక్యం త్వ మంగీకురు
శ్రీరామస్య సమర్పయ త్వాంచ మహిజాం శీఘ్రం త్వయా రావణ. ౩౧

దృష్ట్వా హ్యద్య మహీసుతా౽౽శరపతే యత్కర్మ శేషం స్థితం
రామాయ త్త మితఃపరం న భవితాక్షేమ స్తు నూనం తవ
మద్వాక్యం జనకాత్మజాం కథ మిమాం రామో గృహీత్వా
వ్రజే। దిత్యాలోచన మాశు సంత్యజ హృది త్వం కారణం
వచ్మ్యహమ్. ౩౨

నో వేత్సి త్వ మియం న భూమితనయా పంచాననా పన్నగీ
నాప్యేషా భవతా ధ్రువం జరయితుం శక్యావిషాన్నం యథా
నో న్యాయ్యం తపసఃఫలం జరయితుం చీర్ణం త్వయా రావణ!
త్వం తావత్పరిఖంత్య సత్పథరతో భూయా స్సదేతఃపరమ్ ౩౩

పూర్వం నిర్జరపన్నగాశరముఖావధ్యత్వరూపం వరం
లోకేశా ద్గతవానసీతి విదితం పశ్చాత్కృతన నాథాపి తే
నూనం హ్యాస్తిభయం నరాచ్చ భవతో భీ ర్నాస్తి కిం వానరా
త్తస్మాత్పూర్వసుతా త్కథం హ్యాసు పరిత్రాణం కరిష్యస్యహో. ౩౪

౩౧ రావణా! దేవదానవులందరును గలసిగూడ రాముని బాణములయందు నుండ శక్తులుకారు. రామునకుఁ గీడు చేసి సుఖమును బొందువాడు ముల్లోకములలోను లేడనుట నిక్కము. నీకు మేలు గలుగజేయు నామాటల నంగీకరించి శ్రీరామచంద్రమూర్తికి సీతను నీవు శీఘ్రముగ సమర్పింపుము.

౩౨ రావణా! సీత యెందుండినది నేను దెలిసికొంటిని. మిగిలిన కార్యము రామచంద్రమూర్తియే చక్కబెట్టును. ఆపని నాది కాదు. కాని నీకుమాత్ర మిక క్షేమము గలుగదు. నిశ్చయము సీత నా యధీనములో నున్నదిగదా! రాము డెట్లీ లంకకువచ్చి తీసికొని పోగలడని, దురాలోచనమును వదలిపెట్టుము. నేను గారణమును జెప్పెదను వినుము.

33 రావణా! నిన్ను జంపుటకు రాముడుకూడ నవసరములేదు. ఆ సంగతి నీకుఁ దెలియదు. ఈమె సీత యని సామాన్య స్త్రీ యని తలంచుచుంటివి కాని నిజముగ నీమె నిన్ను జంపుటకై పగబట్టివచ్చిన యైదు తలలుగల యాడుత్రాచుపా మని తెలిసికొనుము. కడుపులో విషాన్నమును జీర్ణము చేసికొనలేనట్లు నీ వీమెను జీర్ణము చేసికొనలేవు. (అనగా విషాన్నము చంపునట్లు ని న్నీమె చంపునని భావము) కాన నీవు బాగుగ నాలోచించి యిటుపిమ్మటనైనను సన్మార్గమునఁ బ్రవర్తింపుము.

౩౪ నీవు దేవతలచేతను నాగులచేతను రాక్షసులు మొదలగువారిచేతను జావకుండగ వరమును బ్రహ్మవలన బొందితి వను విషయము నాకు దెలియును. కాని నరులవలనను వానరులవలనను జావు లేకుండ వరమును బొందని కారణమున నరునివలనను వానరునివలనను మరణభయము నీకున్నది కాన వానరుడగు సుగ్రీవునివలన బ్రాణరక్షణము నీ కెట్లు కలుగునో యాలోచించుకొనుము.

ధర్మాధర్మ ఫలద్వయస్య యుగప ద్భోగాధిరాజ్యాదివ
త్సంభూయానుభవో కదాపి న భవేల్లోకే దశాస్య ధ్రువమ్
కించాధర్మవినాశనశ్చ న భవే ద్ధర్మోపి యద్వా మహా
త్తుల్యన్యాయతయా పృథర్మకరణం త్వాం నాశయే ద్రావణ. ౪౩

---

♦ ధర్మాధర్మేతి — అత్రేదం వేద్యమ్. మహాత్మా పూర్వసంచితే నైవ ధర్మేణ మమ త్రాణం భవిష్యతీతి రావణప్రశ్నే మాం శక్త్యైవం వికల్ప్యతే. నను భోగ రాజ్యాదివ ద్ధర్మాధర్మఫలయో స్సంభూయానుభవసిద్ధే రాత్మ త్రాణ సిద్ధిః ఉతాధర్మబాధేన ధర్మఫలానుభవ శ్చేతి ద్వేధా వికల్ప్య ఆద్యస్యా సంభవ మాహ సంభూయానుభవో న భవేదితి. అయ మాశయః ధర్మస్య ఫలవినాశ్యత్వాత్ ధర్మఫల మధర్మఫలేన సహ భోగ్యం న భవతి. కుతః? తీవ్రతపః పరదారాపహారణ భవదీయధర్మా ఫలయో ర్వ్యధ్యత్వావధ్యత్వయో ర్జీవన తదభావయో స్సహావస్థాన విరోధాత్ భోగ రాజ్యాదివ త్సంభూయానుభవో న సంభవతీతి భావః ద్వితీయం దూషయతి ధర్మో నాధర్మ నాశన ఇతి. అధర్మ బాధేన ధర్మఫలానుభవో న ఘటత ఇతి భావః, అయమాశయః

3౮ ఐశ్వర్యము శోకము పరస్పర విరుద్ధములుగావు. గాన నేకకాలమున ననుభవమునకు వచ్చినట్లు నీవు చేసిన పుణ్యపాపములు ఏకకాలమున అనుభవమునకు రానేరవు. ♦ పుణ్యపాపములం ఒకటితర్వాత నొకటి యనుభవమునకు వచ్చును. నేను చేసిన పుణ్యమే పాపమును నశింప జేయు ననుటకు వీలులేదు. ధర్మము అధర్మఫలమును జెరుపదు. అనగా పూర్వము చేసిన పుణ్యము, పూర్వముచేసిన యధర్మమును నశింపజేయును గాని యిప్పుడు చేసిన పాపమును నశింప జేయలేదు. పుణ్యఫలము ననుభవించితివి, పాపఫలము తుల్యన్యాయముచే నిన్ను నాశనము చేయక మానదు.

---

పుణ్యపాపములు:- నేను జేసిన సుకృతమే నన్ను రక్షించునని రావణుడు ప్రశ్నించునేమోయని ముందుగనే యీ క్రింది విధముగ వికల్పింప బడుచున్నది. (1) రావణా ! ఐశ్వర్యము శోకము ఏకకాలమున ననుభవమునకు వచ్చినట్టు ధర్మాధర్మములు రెండును ఏకకాలమునం దనుభవములోనికి వచ్చును. కాన నాకు రక్షణ మున్నదనియా, (2) లేక పుణ్యము పాపమును బాధించును కాన నా కెప్పుడును పుణ్య ఫలమే యనుభవమునకు వచ్చునుగాని పాపఫలము అనుభవములోనికి రానేరాదు గాన నా ప్రాణరక్షణమునకు భంగము లేదనియా? అని రెండుగ వికల్పించి మొదటిదానికి సమాధానముగ పుణ్యపాప ఫల ములు రెండును ఏకకాలమునం దనుభవములోనికి రావని చెప్పెను. రెండవదానికి సమాధానముగ పుణ్యమును పాపము నశింపచేయలేదని చెప్పెనని తెలియదగును. అభిప్రాయ మిట్లు గ్రహింపదగినది. పుణ్యము అనుభవముచే నశించునదిగాన శాశ్వతముగాదు. గాన ధర్మ ఫలము అధర్మఫలముతోగూడ నేకకాలమున భోగ్యముగాదు. ఎందు చేతనన, తీవ్ర తపోరూపమయిన ధర్మమునకు ఫలమయిన దీర్ఘాయుష్య రూపమయిన జీవితమును పరదారాపహారణరూపమయిన అధర్మము నకు ఫలమగు మరణమును కూడి కలిసియుండుట యసంభవము. విరుద్ధముగాన శోక రాజ్యాదులవలె సహావస్థానము (ఏకకాలమున ననుభవములోనికి వచ్చుట) సంభవింపదని భావము. రెండవ వికల్పము దూషింపబడుచున్నది. ధర్మము అధర్మమును నశింపజేయ

ప్రాప్తం ధర్మఫలం త్వయాఽఽశు భవతాఽధర్మస్య శీఘ్రం
ఫలం, సంప్రాప్స్యేత తతో భవాన్ ఖరముఖాదీనాం వధం
తత్కృతమ్, బుద్ధ్వా వాలివధం చ రాఘవవిభో స్సుగ్రీవ
సఖ్యం తథా, బుధ్వా స్వాత్మహితం దశానన ! పురీం సంర
క్షతాత్ త్వద్భయాత్ . ౩౬

పూర్వం వానరసన్నిధౌ రఘుపతి స్సమ్యక్ప్రతిజ్ఞాతవా
న్సంహారం తవ తావకాశరవధం మద్వాక్యసారం శృణు
శ్రీరామస్య పురందరోఽపి నితరాం కృత్వాఽప్రియం నోసుఖం
ప్రాప్స్యత్యన్యజనస్తు కింపునరహో త్వాదృగ్విధం వచ్మ్యహమ్.
౩౭

విద్ధి త్వం జనకాత్మజాం పున రిమాం లంకావినాశాయవై
సంజాతా మివ కాళరాత్రిమతులాం దుష్టభ్రమం ముంచతాత్

పూర్వకృతో ధర్మః ఇదానీం కృతాధర్మనాశనో న భవతి
అధర్మోఽపి ధర్మనాశనశ్చ న భవతి, ధర్మాధర్మా వుభావ ప్యను
భవైనైవ వినాశ్యా వితి భావః. తుల్యన్యాయతయేతి - నను
యేభ్యోఽవధ్యత్వం నప్రార్థితం తేభ్యోపి పూర్వోపార్జితసుకృత
సంచయ ఏవ రక్షిష్యతీ త్యాశంక్య ఏవం చేత్తుల్యన్యాయ
తయా త్వత్కృతోఽధర్మనిచయోఽపి త్వాం నాశయిష్యతీతి
భావః.

31. ధర్మఫలమును నీ విదివరకే యనుభవించితివి. ఇక శీఘ్రములో నధర్మ ఫలము నీ కనుభవములోనికి వచ్చుట నిజము కావున ఖరుడు మొదలగు పదునాలుగు వేల రాక్షసులను రామచంద్రమూర్తి ముహూర్తకాలములో సంహరించిన విషయమును, నిన్ను జయించిన వాలిని నొక్కబాణముచే రామచంద్రమూర్తి సంహరించిన విషయమును కోట్లకొలది వానరులకుఁ బ్రభువైన సుగ్రీవునితోఁ జెలిమి రామచంద్రమూర్తి చేసికొనిన విషయమును జక్కఁగఁ దెలిసికొని నీ హితమును బాగుగ నాలోచించి రామునిబారినుండి నీ లంకను గాపాడుకొనుము.

32 నీ యధర్మఫలమును నేఁడే నీ కనుభవములోనికి వచ్చునట్లు నేనే సర్వనాశనము చేయుదును గాని రామచంద్రమూర్తి సుగ్రీవుని సమక్షమున సీత నపహరించిన నిన్ను నీ పరివారమును, దాను వధించునట్లు ప్రతిజ్ఞచేసెను. కావున నే నుపేక్షించితి, నా తుదిపలుకులను వినుము. రామచంద్రమూర్తికి ద్రోహము చేసి యింద్రుడైనను సుఖింపలేడన నీవంటి యితరుని విషయము చెప్ప నేల? కాన జెప్పెద వినుము.

33 నీ వశమునందున్న సీత యీ లంక నంతను నశింపజేయ వచ్చి చేరిన కాళరాత్రి యని తలంపుము. ( కాళరాత్రి ) ప్రళయకాలమున లోక

---

జాలదు. అధర్మమును బాధించి ధర్మఫల మనుభవించుట సంఘటింపదని భావము. పైభావ మిట్లు గ్రహింపదగినది. పూర్వమునందు జేయబడిన ధర్మము ఇప్పుడు చేసిన అధర్మమును నశింపజేయలేదు. అట్లే అధర్మము ధర్మమును నశింపజేయ జాలదు. ధర్మాధర్మములు రెండును అనుభవముచేసి నశింపవలసినవేయని భావము. తుల్యన్యాయముచే ఎవరివలన జావు లేకుండ కోరబడలేదో, వారివలన గూడ నేను జేసిన పూర్వపుణ్యమే రక్షించునని రావణుడను నేమో యని యాశంకించుకొని నీ పుణ్యము నీ కైశ్వర్యము జీవితము నిచ్చునట్లు నీవు చేసిన అధర్మము తుల్యన్యాయముచే నిన్ను నశింపజేయునని భావము తెలియదగినది.

దగ్ధప్రాయ మభూద్ధ్రువం పురమిదం భూమ్యాత్మజా తేజసా
కించేదం రఘురామకోపదహనా ద్భస్మీభవిష్య త్యలమ్. ౩౮

స్వీయా స్మంత్రివరా న్సుతాం శ్చ సహజాన్మిత్రాణి దారా
నిమాం, లంకాం చాపి వినాశయే న్నతుభవాన్ శ్రీరామ
దాసస్య మే, దూత స్యాపిచ వానరస్య వచనం శ్రోతవ్య
మద్య త్వయా, సంహృత్యాఖిలలోకజాల మఖిలం స్రష్టుం
చ రామః క్షమః ౩౯

♦ సాక్షా ద్విష్ణుసమస్య రాఘవవిభోః కృత్వాఽపి ప్రియం తే పున
ర్ధ్యానం దుర్లభ మేవ జీవిత మహం వచ్మి శృణు త్వం వచః
బ్రహ్మా వాపి చతుర్ముఖోఽపిచ తథా రుద్రస్త్రిణేత్రోఽపివా
త్రాతుం రాఘవవధ్య మాశరవిభో! నాలం మహేంద్రోఽపివా.
౪౦

---

♦ అత్ర బ్రహ్మేత్యుక్త్వా చతుర్ముఖేతి విశేషణాంత
రోపాదానం తస్య విశేషసామర్థ్యద్యోతనార్థ మితి వేద్యమ్.
ఏవమే వాన్యత్ర వ్యాఖ్యేయమ్. ఏతత్ప్రకర్షపరిహారాయ
వ్యుత్క్రమేణ యోజనీయం. ఇది పరమైశ్వర్య ఇత్యస్మా
ద్ధాతోః ఇంద్రోనామ పరమైశ్వర్యవాన్. తాదృశ త్రిలో
కాధిపతి రపి పరసిరసనసామర్థ్యాభావా దశక్త ఏవ భవేదిత్యా

మును నెట్లు నాశనము చేయునో యట్లీమె లంకనంతయు నశింపజేయు నని భావము) కావున దుర్భ్రమము విడిచిపెట్టుము. ఈ పుర మంతయు సీతాపాతివ్రత్య తేజస్సుచే నిదివరకే దగ్ధప్రాయ మయ్యెను. రామ చంద్రమూర్తియొక్క కోపాగ్నిచే నింక నీ పురము భస్మముగా గలదు.

౩౯ రాక్షసేశ్వరా ! నీవా రాక్షసుడవు. రామచంద్రమూర్తియా మను ష్యుడు. నేను మీ యిరువురిజాతిలోని వాడనుగాను. మధ్యస్థుడను- రామదాసుడను. రామచంద్రమూర్తి సీతను జూచి రమ్మనిన వచ్చిన దూతనుగాన నే నసత్యమాడవలసిన పని లేదు గాన నిజము చెప్పు చున్నాను. నా మాట నమ్ముము - రామచంద్రమూర్తి సర్వప్రపంచ మును దనశక్తిచే సంహరింపగలడు. తిరిగి సృష్టింపగలడు. కాన రాముని బారినుండి యాత్మీయులను దారపుత్రాదులను మంత్రులను సోదరులను మిత్రులను లంకాపురమును నాశనము గాకుండజేసి రక్షించుకొనుము.

౪౦ సాక్షాద్విష్ణుసమానుడయిన రామచంద్రమూర్తికి ద్రోహము చేసితిని కాన నీవు బ్రతుకుట కడు దుర్లభము ( నీ వొకడవు కాదు దేవతలు కూడ రాముని దాకలేరని చెప్పుచున్నాడు) * ఇంద్రుడైనను లేక మహేంద్రుడైనను, రుద్రుడైనను, త్రినేత్రుడైనను, లేక బ్రహ్మ యైనను, చతుర్ముఖుడైనను వీర లందరు గలసియైనను గూడ రామ చంద్రమూర్తి చంపదలచినవానిని రక్షింపశక్తులు గారు ( అనగా వీరలు రామునితో యుద్ధముచేసి యా వధ్యుని రక్షింపలేరని భావము.)

---

ఇచ్చట బ్రహ్మ యని చెప్పి చతుర్ముఖుడని మరల చెప్పుటయు రుద్రుడని చెప్పి త్రినేత్రుడని చెప్పుటయు, ఇంద్రుడని చెప్పి మహేంద్రుడని తిరిగి చెప్పుటయు విశేషసామర్థ్యమును దెలియ జేయుట కని తెలియదగును. బ్రహ్మకంటె రుద్రుడు రుద్రునికంటె నింద్రుడు నుత్కృష్టుడేమోయను సందియము పోవుటకై చివరనుండి వ్యుత్క్రమముగ నిటుల పదయోజనము చేయదగినది. 'ఇది పరమై శ్వర్యే' అను ధాతువునుండి పుట్టిన యింద్రశబ్దమునకు, త్రిలోకాధిపతి

శయేన మహేంద్ర ఇతి వృత్రహననప్రసిద్ధసామర్థ్యోఽపి న శక్తః, మహాన్వా అయ మభూ ద్యో వృత్ర మవధీదితి తన్మహేంద్రస్య మహేంద్రత్వ మితి శ్రుతేః. తథాచ త్రైలోక్య యంతృత్వ వృత్రహంతృత్వరూపధర్మవిశిష్టోఽపి రామవధ్యం త్రాతుం నశక్త ఇతి భావః. మాభూ త్తద్ర ఇంద్ర శ్శక్తః సర్వసంహారకో రుద్రస్తు శక్త స్స్యా దిత్యాహ రుద్ర ఇతి. సంహారకాలే ప్రజాః రోదయతీతి రుద్రః. కాలవిశేషే సంహారకో పీదానీ మప్రాప్తకాలత్వా దశక్త స్స్యాత్తత్రాహ- త్రినేత్రఇతి - నిటలనయనదహనజ్వాలావిలోపితమదనోఽపీత్యర్థః మాభూత్తస్య శక్తిః బ్రహ్మణః పుత్రాయ జ్యేష్ఠాయ శ్రేష్ఠాయేత్యుక్తరీత్యా రుద్రస్యాపి పితా బ్రహ్మశక్తస్స్యాత్తత్రాహ బ్రహ్మేతి. రుద్రపితా స్వయం కర్మవశ్యః కథం శక్త స్స్యాత్తత్రాహ చతురానన ఇతి. యుగపదేవ సర్వవేదోచ్చారణ

యని యర్థము. అట్టి త్రిలోకాధిపతికూడ రాముడు చంపదలచిన వానిని రక్షింపశక్తుడు కాడని భావము. అట్టివాడయినను శత్రువులను సంహరింప సామర్థ్యము లేనందున రక్షింప నశక్తు డయ్యెనని యాశంకించుకొని మహేంద్రుడు రక్షింపసమర్థుడు కాడని చెప్పెను. మహేంద్రు డనగా, వృత్రాసురుని సంహరించుటచేఁ బ్రసిద్ధమైన సామర్థ్యము గలవాడని యర్థము. అట్టివాడుకూడ రక్షింప నశక్తుడని భావము. వృత్రాసురునిఁ జంపుటచేతనే యింద్రునకు మహేంద్రుడని ప్రసిద్ధి కలిగెనని శ్రుతి చెప్పుచుండెను. (అట్టివాడును సమర్థుడు కాడని భావము) శూద్రుడయిన యింద్రుడు రక్షింప శక్తుడుగాక పోయినను ప్రళయకాలమున లోకములను సంహరింప శక్తిగల రుద్రుడు శక్తుడు గావచ్చునని యాశంకించి యతడును సమర్థుడు గాడని చెప్పుచుండెను. రుద్రుడనగా సంహారకాలమున ప్రజలను రోదనము చేయించువాడని వ్యుత్పత్త్యర్థము. అట్టివాడును సమర్థుడు కాడని భావము. ప్రళయకాలమందు రుద్రున కట్టిశక్తి యున్నను సర్వదా సంహారశక్తి లేకపోవుటచే రక్షింపశక్తుడు కాకపోవచ్చునని యాశంకించి త్రినేత్రుడని చెప్పెను. త్రినేత్రుడనగా మూఁడుకన్నులు గలవాడు (అనగా మూడవకంటి నిప్పుమంటచే బ్రళయకాలము కంటె వేఱుకాలమునందు మన్మథుని దహింపజేసినవాడని యర్థము. అట్టివాడును రామచంద్రమూర్తి చంపదలచిన వానిని రక్షింప లేడని భావము.

రుద్రునకు రక్షింప శక్తి లేకపోయినను "బ్రహ్మణః పుత్రాయ" అను శ్రుతి ననుసరించి రుద్రునకు దండ్రియయిన బ్రహ్మకు శక్తి యుండకూడదా యను నాశంకమీద బ్రహ్మకూడ రామచంద్రమూర్తి చంపదలచినవానిని రక్షింప శక్తుడు కాడని చెప్పుచుండెను. "బ్రహ్మయనగా గొప్పవాడని" యర్థము. అంత గొప్పవాడు కూడ శక్తుడుకాడని చెప్పుచుంచుండెను. ఎంతగొప్పవాడైనను సహాయసంపద లేనివాడుగనుక రక్షింప శక్తుడు కాకపోవచ్చునని యా శంక వచ్చు నని చతుర్ముఖుడని వేఱుగ జెప్పబడెను. చతుర్వేదములును నాల్గ

యద్బలేన తు శేషోఽపి బ్రహ్మాండం తు బిభర్తి సః
నిహంతుం త్వాదృశా న్భూమ్యా మవతీర్ణో దశానన.
త్వాదృశాం రాజలోకానాం శృంగభంగం విధాయ యః
ధను ర్బభంజ తం రామం మనుషే త్వం కథం నరమ్. ౪౧-౪౨

త్వత్సామర్థ్య మహం వేద్మి కార్తవీర్యంచ వాలినమ్
అభియాతో హ్యతో గర్వముత్సృజ్యాత్మని తిష్ఠతాత్.
త్వత్పుత్రేణ ప్రయుక్తస్య బ్రహ్మాస్త్రస్య క్షణంవశః
స్వామికార్యార్థినో మేఽద్య తావతానతు వంచనా. ౪౩-౪౪

అంజలిం త్వహ మాబధ్య ప్రార్థయామి వచ శ్శృణు
త్యజాభిమానం సద్వంశే జాతోఽసి బ్రహ్మణః కులే
పులస్త్యపౌత్రభ్రాత స్త్వం తథా విశ్రవస స్సుతః
నప్తా చాత్మభువో హ్యేవం కృతవా న్స్మర్కు- నిందితమ్
పులస్త్య సత్కులస్య త్వం కళంకం మాకురుప్రభో. ౪౫-౪౬-౪౭

నిరీక్ష్య రాఘవం కాలో బిభేతిచ దశానన
తాదృశా కలహో మాస్తు తవ రాక్షసనాయక ౪౮

---

సంపాతాతిశయోఽపి బృహత్త్వబహుముఖత్వాది ధర్మ విశిష్టోఽపి విరించి ర్వా యుధి రామవధ్యం త్రాతుం న శక్త ఇతిభావః

౪౧-౪౨ రావణా! యెవని బలముచే శేషుడు బ్రహ్మాండము నంతను భరించుచుండెనో, అతడు (విష్ణువు) నీవంటి దుర్మార్గులను జంపుటకు రామచంద్రమూర్తిగా భూమియం దవతరించెను. నీవంటి రాజ లోకమునకు శృంగభంగమును నెవడు గలుగజేసి ధనుర్భంగమును జేయగలిగెనో, అట్టి రామచంద్రుని సామాన్యమానవునిగా నెట్లు తలంచుచుంటివి?

౪౩-౪౪ రావణా! నీవెంత సమర్థుడవో నా కదియును దెలియును. నీ వొకపుడు కార్తవీర్యార్జునునిమీదికి మఱియొకపుడు వాలిమీదికి యుద్ధమునకు వెళ్ళిన సంగతి నాకు దెలియును. (అనగా వారలవలన నీవు పరాభవమును బొందితివి కాదా యని భావము ( కావున నీవు మనమునందు గర్వమును విడిచిపెట్టుకొనుము. నీ కుమారుడగు నింద్రజిత్తు ప్రయోగించిన బ్రహ్మాస్త్రమునకు నేను క్షణకాలము వశ్యుడనైతినని నన్ను జులకనగ జూడకుము. స్వామికార్యార్థినైన నా కంత మాత్రమున వంచన యేమియును లేదు.

౪౫-౪౬-౪౭ రావణా! మిత్రభావముతో నేను చేతులు జోడించి ప్రార్థనాపూర్వకముగ జెప్పుచున్నాను. వినుము. నీవు దురభిమానమును వదలి పెట్టుకొనుము. సద్వంశములో బ్రహ్మవంశమునందు నీవు పుట్టినవాడవు. బ్రహ్మదేవునకు సాక్షాత్తుగ మునిమనుమడవు. పులస్త్య బ్రహ్మకు మనుమడవు. విశ్రవసునకు బుత్రుడవు. ఇట్టి వాడవయి యుండియు లోకనింద్యమైన పనిని జేసితివి. పులస్త్యుని వంశమునకు గళంకమును గలుగ జేయకుము.

౪౮ ఏరాముని జూచి మృత్యువుగూడ భయపడునో, అట్టి రామునితో రాక్షసరాజా! నీకు గలహము వలదు. నీవు చెడిపోయెదవు.

---

ముఖముల నుచ్చరింప సమర్థతయు బృహత్త్వము (గొప్పతనము) బహుముఖత్వము మొదలగు విశేష ధర్మములు గల వాడయ్యును బ్రహ్మ కూడ రామచంద్రమూర్తి చంపదలచిన వానిని రక్షింపజాలడని పర్యవసానము.

ప్రణతా ర్తిహరం రామం దయాసింధుం చ వత్సలమ్
సమాశ్రితో యది భవా న్రక్షిష్యతి న సంశయః. ౪౯

వివదంతం రాఘవేణ భవంతం తు జగత్త్రయే
నచాస్తి రక్షితుం శక్త స్తస్మా న్మౌర్ఖ్యం విముంచతాత్
శత్రుభావం విహాయ త్వం శరణాగతవత్సలం
పురస్కృత్య మహీజాం తం గతోసి శరణం యది
విముచ్యసే భయా త్సద్యో నాన్యథా శరణం తవ. ౫౦—౫౧

తత్పాదసేవనం కుర్వ న్భవా న్ధన్యో భవే దిమాం
చిరం పాలయతా త్పుత్ర మిత్రబంధుజనాన్వితః. ౫౨

యస్య జిహ్వా రామనామ న కరోతి జనస్య యా
తస్య సా రసనా నైవ భవే త్సా భస్త్రికా స్మృతా. ౫౩

అనేకభూషాయుక్తాపి సురూపాప్యంగనా క్షితౌ
వివస్త్రా యది నూనం సా న చకాస్తి దశానన. ౫౪

పూర్వాద్యాతనభావ్యానాం సంపదాం ఫల ముచ్యతే
రామపాదాబ్జసంసేవా నో చేత్తా విఫలా స్స్మృతాః
ఏకాదిసంఖ్యయాఽయోగే శూన్యానాం యోగ్యతా నహి.
౫౫—౫౬

౪౯ రామచంద్రమూర్తి యెట్టివాడో చెప్పెదను వినుము. ఒక నమస్కారము చేసినను వాని సకల బాధలను నివారించువాడు, దయాసముద్రుఁడు, భక్తవత్సలుడు అట్టిరామచంద్రమూర్తిని నీవాశ్రయించినచో నిపుడయినను నిన్ను దప్పక రక్షించును, సందియము లేదు

౫౦-౫౧ రామచంద్రమూర్తితో కలహించుచున్న నిన్ను రక్షింప ముల్లోకములలోను సమర్థు డెవ్వడును లేడు. గాన మూర్ఖత్వమును విడువుము రామచంద్రమూర్తియందు శత్రుభావము విడచి సీతను ముందుంచుకొని వెళ్ళి శరణాగతవత్సలుడగు రామచంద్రమూర్తిని నీవు శరణుపొందినయెడల ప్రాణభయమునుండి విముక్తుడవగుదువు, లేనియెడల మఱియొక విధముగ నీకు రక్షణము లేదు

౫౨ రావణా! రామచంద్రమూర్తి పాదసేవ చేసికొని ధన్యుడవగుము. నీ లంకాపురమును పుత్రమిత్ర బంధుపరివారములతో గూడఁ జిరకాలము పరిపాలించుకొనుము

౫౩ ఏ జనునియొక్క నాలుక రామనామమును సదా స్మరింపదో వానియొక్క నాలుక నాలుక గాదు. ఇక నేమన తోలుసంచి యని చెప్పదగును

౫౪ ఎట్లనగా లోకములో స్త్రీ అనేకాలంకారములతో గూడినను, ఎంత రూపవతియైనను వివస్త్రురాలుగా నుండినచో శోభింపదుగదా!

౫౫-౫౬ రావణా! ఇదివరకున్న సంపదకును ఇప్పుడున్న సంపదకును ముందు రాబోవు సంపదకును ఫల మేమి యన, రామునిపాదారవింద సేవయే ఫలము. అనగా సంపద యున్నందుకు రామపాదసేవ చేసిననే యా సంపదకు ఫలము. అట్లు రామసేవ చేయకపోయినచో నా సంపద యంతయు విఫలమే. ఒకటి, రెండు, మూడు, అను సంఖ్య ముందు ఉండినయెడల శూన్యబిందువులకు (సున్నలకు) యోగ్యత యుండును. ఏకాది సంఖ్యతో సంబంధము లేనపుడు సున్నలకు యోగ్యత యుండదు. (ఎన్ని సున్నలు పెట్టినను వానికి విలువలేదని భావము.)

యావ దద్రినిభా శ్శాఖామృగా స్త్వేత్య పురీ మిమామ్
వినాశయంతి నో తావ ద్దీయతాం భూమిజా త్వయా. ౫౭

పాతాళం వా ప్రవిష్ట స్త్వం సంగుప్తో వా సురైరపి
దేవేంద్రాంకగతో వాపి జీవం స్తేన న మోక్ష్యసే. ౫౮

శుభం హితం పవిత్రంచ వాయుపుత్రవచ స్తదా
ప్రతిజగ్రాహ నైవాసౌ మ్రియమాణ ఇవౌషధమ్,
తతో దశాననః క్రుద్ధో మారుతిం ప్రాహ వై వచః. ౫౯

రేరే యేన వినిర్జితా దివిషదో నూనం త్వయా విక్రమో
నోదృష్టో మమ చైవ మద్యభవతా సంభాషతే వచ్మ్యహమ్
మద్గేహే చతురాననోఽక్రియత వై పంచాంగవాదీ మయా
సూర్యశ్చ ప్రతిహార్యభూ ద్విధు రభూ న్మే ఛత్రధారీ కృతః
౬౦

గేహే మే వరుణో జలానయనకృ త్సంమార్జకో మారుతః
వహ్ని ర్మే రజక శ్శశీపతి రభూన్మాలాప్రదో మే యమః
నూనం దండధర స్త్వభూ ద్దివిషదాం నాక్యోపి దాస్యో భవ।
స్మార్తాండః క్షురకర్మకృ ద్గణపతిః పాతా పశూనా మభూత్.
౬౧

సూర్యాద్యా నవతు గ్రహా మమ పున స్సింహాసనే వానర
సోపానాని కృతాని కించ పరమా శక్తి ర్మదీయే గృహే

౯౭ ఎంతలోపల పర్వతాకారముగల వానరవీరులు, ఈ లంకను ముట్టడించి నాశనముచేయరో, ఆలోపల శీఘ్రముగ నీవు సీతను తీసికొని వెళ్ళి రామచంద్రమూర్తికి సమర్పింపుము.

౯౮ రావణా ! నేను చెప్పినట్లు చేయకపోయినచో నీవు పాతాళములో దాగినను దేవతలచే దాచబడినను దేవేంద్రుని తొడమీద నెక్కి కూర్చొనియున్నను నీవు రామునిచే ప్రాణములతో విడువబడవు.

౯౯-౧ ఇట్లు శుభకరమైనదియు, హితమయినదియు, పవిత్రమయినదియునగు హనుమంతుని వచనములను జావునకు సిద్ధమయినవాడు ఔషధమును గ్రహింపనట్లు గ్రహింపడయ్యె. ఇంతియేకాక రావణు డత్యాగ్రహము గలవాడై హనుమంతునితో నిటులఁ బలికెను.

౬౦౧ ఓరీ! యేనాచేత దేవతలు సైతము జయింపబడిరో, ఆ నా యొక్క పరాక్రమమును నీవు గుర్తెరుగక యిట్లు ప్రేలుచుంటివి. నేను చెప్పెదను వినుము. నా గృహములో బ్రహ్మదేవుడు ప్రతినిత్యము పంచాంగము చెప్పువాడుగా జేయబడెను. సూర్యుని ద్వారపాలకునిగా నేను జేసితిని. చంద్రుని నాకు ఎండ తగులకుండగ గొడుగు పట్టువానిగా నేను జేసితిని.

౬౧౧ ఇదియునుంగాక, వరుణదేవుని నాయింటిలో నీళ్ళు దీసికొని వచ్చువానినిగా జేసితిని. వాయుదేవుడే మాయింట కసువునూడ్చువాడు. అగ్నిహోత్రుడు చాకలివాడు, దేవేంద్రుని పూలమాలలు కట్టితెచ్చి నాకిచ్చువానినిగా నేర్పరచితిని. యముడు దండము చేత బట్టి ఘారాయిచ్చువాడుగా నుండెను. దేవతా స్త్రీలందరును నాయింటిలోని దాసీలుగా నుండిరి. మార్తాండుడు అంబష్ఠుడుగా నుండెను. గణేశుని నా కంచరగాడిదలను గాయువానినిగా జేసితిని.

౬౨౧ సూర్యాది నవగ్రహములను నా సింహాసనమునకు సోపానములనుగా జేసితిని. ఇదియునుంగాక పరాశక్తిని మా గృహములోని పిల్లలను నోదార్చు దాసినిగా జేసితిని, కుబేరుని జయించితిని. కైలాసపర్వ

బాలానాం పరిపాలనం వితనుతే శ్రీదో మయా నిర్జితః
కైలాసోపి, చలీకృతో భుజబలాత్ కిం భాషసే మూఢవత్ ౬౨॥
రేరే కోను రఘూత్తమస్తు కతమ శ్శాఖామృగస్సూర్యజ
స్సుగ్రీవేణ సమం నరాధమ మహం హన్మీత్యుదీర్యాశు తమ్
దేహే తాడితవా న్బలేన నితరాం సచ్చంద్రహాసేన సః
సన్నైస్త్రీవ కపే స్తనుశ్చ నిహతా నాభిద్యతైవ ధ్రువమ్. ౬౩॥

కింతు తచ్చంద్రహాసస్తు కుంఠితోఽభూత్తదా పునః
దశానన మిదం వాక్యం ప్రాహ తం చ విభీషణః. ౬౪॥

రోషం సంత్యజ రాక్షసేంద్ర! భవతా శ్రావ్యం మదీయంవచ
స్సంతో దూతవధం కదాపి భువనే కర్తుం యుతం తే నహి
ప్రాయ స్త్వత్క్రియమాణ దూతహననం తే న క్షమం పంకిలం
కించేదం బహుగర్హితం చ సుజనైర్ధ్యానం విరుద్ధం భువి. ౬౫॥

త్వాదృ క్ఛాస్త్రవిదుత్తమోపి సుజనైర్నింద్యం వికర్మ ద్రుతం
కుర్యాచ్చేద్యది శాస్త్రవిత్త్వమఖిలం వ్యర్థం భవేన్నిశ్చయాత్
యుక్తాయుక్తవినిర్ణయం తు నితరాం కృత్వాఽస్యదండంభవాన్
కుర్యా దిత్యనుజస్య వాచ మతులాం శ్రుత్వాఽఽహ తం
రావణః. ౬౬॥

పాపానాంతు వధేన పాపమనుజ! ప్రోక్తం శ్రుతౌ నో స్మృతౌ
తస్మాదేవ మహం కపిం పున రముం నైనాశయేయం ద్రుతమ్
ఇత్యుక్త స్స విభీషణో దశముఖం ప్రాహైవ మాఢ్య ధ్రువం
భ్రాతర్నైవ వధార్హతాం తు భజతే దూతస్తు లోకే పునః
౬౭॥

తీము నవలీలగా జేత్తితిని. నా పరాక్రమమును దెలిసికొనకుండగ నీవు మూఢునివలె నేదియో వదరుచుంటివి.

౬౩॥ ఓరీ! రాముడన నెవడు? క్రోతియయిన సుగ్రీవుడన నెంత! వానరాధముడగు సుగ్రీవునితోగూడ నరాధముడగు రాముని హతమార్చెదను, అని యిట్లు పలుకుచుఁ గోపావేశముచే రావణుడు తన చేతిలోని చంద్రహాసముచే (ఆయుధముచే) హనుమంతుని దేహమున గొట్టగా హనుమంతుని దేహము వజ్రమువలె నేమియు భిన్నము కాక పోయెను.

౬౪॥ ఇక నేమంటే యా చంద్రహాసమే మొక్కపోయెను. అప్పుడు విభీషణుడు తన సోదరుడగు రావణునితో నిటులఁ బలికెను.

౬౫॥ అన్నా! ఆగ్రహమును విడువుము. నేను జెప్పబోవు మాటలను జక్కగ వినుము. సత్పురుషులగు వారు దూతగా వచ్చినవాని నెప్పుడును వధింప నుద్యమింపరు. నీవు చేయబోవు దూతవధ మాత్రము తగినదికాదు. పాపహేతువు కూడ నైయున్నది. ఇదియునుంగాక సజ్జనగర్హితమును లోకవిరుద్ధము కూడ నై యున్నది.

౬౬॥ అన్నా! నీవంటి శాస్త్రవేత్తయు నుత్తముడు నగువాడు సజ్జనులచే దూషింపబడెడి విరుద్ధకార్యమును జేసినచో శాస్త్రవిజ్ఞాన మంతయు నిష్ఫలమే యగును. కాన యుక్తాయుక్తనిర్ణయమును జేసి దూతగా వచ్చిన వానికి విధింపదగిన దండనము విధింపుమని విభీషణుడు చెప్పగా నా వచనములను విని రావణుడు విభీషణునితో నిటుల బలికెను.

౬౭॥ సోదరా! పాపులను వధించిన యెడల పాపమున్నటుల శ్రుతిస్మృతుల యం దెచ్చటను జెప్పబడియుండలేదు. అందువలన వీనిని వధించి తీరెదను, అని చెప్పగా విభీషణుడు రావణునిగూర్చి యిటులఁ బలికెను. అన్నా! లోకములో నెచ్చటను దూతను జంపకూడదు.

కిం చాయం కపి రాశ్రేశ ! భవతా తులోఽప్యపి నో విక్రమే
శాస్త్రే వాపి పరత్రవాపి తదలం కోపేన తాపేన వా
దూతే దండ మిమం వదంతి విబుధా వైరూప్య మంగేషు వా
ఘాతం వా కశయా తదద్య భవతా కార్యోఽల్పదండ
స్త్వయమ్. ౬౮॥

యద్వాఽయ మపేక్ష్యత యేన తస్మి
న్విధీయతాం తీక్ష్ణతమస్తు దండః
శాఖామృగేస్మి న్నిహతే పరం తం
పశ్యామి నో య స్త్విహ చైతి చాన్యః. ౬౯॥

శ్రుత్వా తద్వచనం నిశాచరవిభుః ప్రాహానుజం తం పున
ర్ధ్యానం సమ్యగిదంత్వయోక్త మవనౌ దూత స్త్వవధ్యోధ్రువమ్
లాంగూలం పరమం విభూషణ మిదం శాఖామృగస్యేప్సితం
తస్మాద్వాల మముష్య సేవకచయః కుర్యాద్విరూపం ద్రుతమ్.
౭౦॥

లంకానివాసిన స్సర్వే వైరూప్యేన [illegible] కర్శితమ్.
ఛిన్నలాంగూలసహితం పశ్యం త్వేతంతు వానరమ్
ఇత్యాజ్ఞప్తా భటా గత్వా చానయంతిస్మ తత్క్షణా
త్కుఠారశ్రీకచాద్యై స్తై శతశ స్తత్ర చాగతాః ౭౧-౭౨॥

ఆశ్చర్యరామాయణే సుందరకాండే నవమస్సర్గః
సమాప్తః

---

౧౮॥ రాక్షసరాజా! యీ కీర్తి పరాక్రమములలోగాని శాస్త్రజ్ఞానములో గాని యితరవిషయములలోగాని నీతో సమానుడు కాడు. అందువలన కోపమును తాపమును విడువుము. దూత తప్పు చేసినచో తెలిసిన వారలు జెప్పునదేమనగా; వికృత రూపమును వానికి గలుగజేసి విడచి పెట్టుటకాని, కొరడా దెబ్బలు కొట్టి వదలుటగాని, చేయవలయునని చెప్పెదరు కాన, నీవుకూడ దూతయయిన యీ వానరుని విషయమయి స్వల్పశిక్ష నిచ్చి వదలివేయుము.

౧౯॥ అన్నా! యితని నెవడు పంపెనో తీక్ష్ణమైన వధశిక్ష నతనియందు బ్రయోగింపుము. ఈ దూతగా వచ్చిన వానరుని జంపినచో నిచ్చటికు సముద్రమును దాటి రాగల మఱియొక దూత కూడ నున్నట్లు కన పడడు (నీ వితనిని జంపిన యిచ్చటి సందేశము నచ్చటగాని యచ్చటి సందేశము నిచ్చటగాని చెప్పువాడు నుండడని భావము.)

౨౦॥ ఇట్లు చెప్పుచున్న విభీషణుని వచనములను రావణుడు విని తమ్ముని తో దిరిగి యిటులఁ బలికెను. సోదరా! నీవు చెప్పిన విషయము బాగుగనున్నది. దూతను వధింపకూడ దను విషయము సత్యమే. నీవు చెప్పినట్టు లితనికి వికారరూపము గలుగఁ జేయుదము అన్ని అవయవములలో కోతికి లాంగూల మలంకారమైనదియు, నిష్టమయి నదియు గాన వెంటనే సేవకు లితని లాంగూలమును ఛేదించి వికార రూపమును గలుగజేయుదురు గాక యని చెప్పెను

౨౧-౨౨॥ లంకాపురవాసు లందరును వికారరూపముతో గూడి పరితాప పడుచున్న తెగగొట్టబడిన తోకగల యీ వానరుని చూచెదరుగాక యని రావణు డాజ్ఞాపింపగా సేవకులు వడ్రంగులను పిలుచుకొని వచ్చిరి. ఆ వడ్రంగులు, అంపములు, ఉలులు మొదలగు సాధనము లతో నచటకు వచ్చియుండిరి

ఆశ్చర్య రామాయణమున సుందర కాండమున
తొమ్మిదవ సర్గము ముగిసెను.

తతస్తే తక్షకా స్సైకే లాంగూలం మారుతేః పునః
క్రకచాద్యాయుధై శ్ఛేత్తు మయతంత నృపాజ్ఞయా. ౧

పరంతు తస్య రోమాపి నహి ఛిన్న మభూ దహో
క్రకచాద్యాయుధా ఏవ కుంఠితా విఫలాశ్చ తే. ౨

పశ్చాద్రాత్రిచరాధిపోద్భుతతమంతత్కర్మదృష్ట్వాఽఽహ తమ్
వీరో మృత్యు మథాత్మనో నహి కపే సంగోపయే త్తద్భవాన్
సత్యం తత్కథయ త్వరం తవ భవేత్పుచ్ఛస్య ఘాతో యత
స్త్వేవం మారుతనందనో దశముఖాపృష్టో హృదాఽచింత
యత్. ౩

వహ్ని ర్మత్పితృమిత్ర మేవ శిఖినో నాస్త్యేవ మే భీ స్తతః
పుచ్ఛే నైవ సుదీపితేన తు పురీం దగ్ధాల కరిష్యా మ్యహమ్
ఇత్యాలోచ్య దశాస్య మాహ మరుతసూను స్స్మితాస్య స్తదా
పుచ్ఛం మే భవితా ప్రదగ్ధ మనలే నైవం యతస్వ ద్రుతమ్. ౪

శ్రుత్వా తద్వచనం దశాననవిభు స్సంతుష్టహృ త్సేవకా
నేవం ప్రాహ కపేస్తు పుచ్ఛ మనలే నాదీప్యతాం సత్వరమ్
యూయం దీపితపుచ్ఛసంయుత మిమం లంకాపురే సర్వతో
యత్నా ద్భ్రామయ తాఖిలాశరచయ స్త్వేతం కపిం పశ్య
తాత్. ౫

౧ ఇమ్మట రావణుని యానతిచే వడ్రంగులువచ్చి హనుమంతుని తోఁకను అంపములు మొదలగువానిచే గోయుటకు నారంభించిరి.

౨ వారటులఁ జేయ నుద్యమించిరి. కాని హనుమంతుని తోఁక తెగక పోవుటయే గాక, యందలి రోమము గూడ తెగకపోయెను. అంతయే కాక వారల అంపములు మొదలగు సాధనములు కూడ మొక్కవోయిన వయ్యెను.

3 పిదప రావణుఁడా యద్భుత కృత్యమునకు నివ్వెరపడి హనుమంతునితో నీ క్రింది విధముగ బలికెను. ఓ వానరా! వీరుడైనవాడు తన మరణ సాధనమును దాపడుగాన నీ లాంగూలము దేనివలన దెగిపోవునో దానిని దాపకుండగ నిజము చెప్పుమని యడుగగా హనుమంతుడు తన మనమునం దీ క్రింది విధముగ నాలోచింపదొడగెను.

౪ అగ్నిదేవుడు నా తండ్రియగు వాయుదేవునకు మిత్రుడుగాన నగ్ని వలన నాకు భయముండదు. కాన నా తోఁకకు నిప్పంటించినచో దగ్ధమగునని చెప్పి యట్లు చేయించినచో నా యగ్నిచేతనే లంక నంతను దగ్ధము చేయుదునని యాలోచించుకొని రావణునితో నిటుల జెప్పెను. రావణా! నాకు తోఁకలేకుండ జేయుటకు నొక యుపాయ ముండెను. తోఁకకు నిప్పంటినచో దగ్ధమగును. అట్లు చేయ బ్రయత్నింపు మనియెను.

౫ ఇట్లు హనుమంతుడు చెప్పగా విని రావణుడు నిజమని నమ్మి సంతోషపడి సేవకుల కిట్లుచెప్పెను. సేవకులారా! వెంటనే మీరలు క్రొత్త తోఁకకు బాగుగ గుడ్డలు చుట్టి నిప్పంటించి బాగుగ మండిన పిదప మండుచున్న తోఁక గల యీ వానరుని మన పట్టణములో నంతటఁ బ్రతియింటికిఁ ద్రిప్పవలయును.

ఏతాదృ ద్వికృతాకృతిం పున రముం శాఖామృగం వీక్ష్య మ
ద్భీతి ర్మద్రిపుసంచయస్య భవి తేత్యాజ్ఞాపితా స్సేవకాః
స్తైలాక్తై ర్వసనై స్తు వేష్టితు మలం తత్పుచ్ఛ మారేభిరే
పుచ్ఛం తావ దదర్ధ తాంబరచయో నాలం మహా సప్యతః ౬

విలుంఠ్యాథ చేలాన్యలం వస్త్రహట్టే
ష్వరం సేవకా స్తే సమానీయ తైలే
సుసంసిచ్య పుచ్ఛం కపే ర్వేష్టయంతో౽
వ్యపర్యాప్తి మూలాద్భృశం ఖేదమాపుః ౭

తతో రావణాజ్ఞావశా దాశరాణాం
గృహేభ్యోపి పుంసాం తథా చాంగనానామ్
బలాత్కారత స్తే తదా౽మూల్యచేలా
న్యథాచ్ఛిద్య పుచ్ఛం తదా౽వేష్టయం స్తైః ౮

దశాననాజ్ఞయా భూయ స్సేవకా రక్షసాం పునః
వేశ్మా న్యన్విష్య తత్రత్యచేలాన్య ప్యానయం స్తదా. ౯

ఏవం తైర్బహుభి శ్శ్రమాద్బహువిధై శ్చేలైస్తు పుచ్ఛే కపే.
రత్యంతం పరివేష్టి తే౽పి నహి తత్పుచ్ఛస్య పూర్తిస్త్వభూత్
శయ్యాచ్ఛంటపకంచు కాదివసనా న్యాచ్ఛిద్య తే౽థో భటా
స్త్వానీయా౽౽శు తదీయపుచ్ఛ మధికం సంవేష్టయంతిస్మ తైః
౧౦

తథాప్యపూర్తివశత స్తత్పుచ్ఛ స్యా౽౽జ్ఞయా విభోః
సదస్యోష్ణిష చేలాదీ న్యాచ్ఛిద్యా వేష్టయం శ్చ తైః. ౧౧

౬ (అట్లు చేయుటకుఁ గారణమేమనగా) కాల్పబడిన తోఁక గల కోఁతిని జూచినచో నాకెవరయిన శత్రువు లిచ్చట నుండిన యెడల వారలకు నావలన భయముండును. అని యిట్లు సేవకుల కాజ్ఞాపింప వారలు వెంటనే గుడ్డలను దెచ్చి నూనెలోఁ దడిపి హనుమంతుని తోఁక కంటించుచుండిరి. కాని తోఁక క్రమముగఁ బెరుగుచున్నందున దెచ్చిన పాతగుడ్డలన్ని చుట్టుటకు జాలకపోవుచుండెను.

౭ పిదప సేవకులు బట్టలకొట్లలోఁ జొరబడి వానిని గొల్లగొట్టి క్రొత్త బట్టలబేళ్ళనుగూడ దెచ్చి నూనెలో దడిపి హనుమంతుని తోఁకకు జుట్టుచుండిరి. కాని తోఁక యంతకంతకుఁ బెరిగిపోవుచున్నందున దెచ్చినవన్నియు గూడ సరిపోకపోయెను.

౮ పిదప రావణుని యనుజ్ఞచే రక్కసుల గృహములలోఁ జొరబడి స్త్రీ పురుషాదులు కట్టుకొను విలువగల బట్టలను బలవంతముగ లాగికొని వచ్చి తోఁకకు జుట్టుచుండిరి. కాని యవియును జాల కుండెను.

౯ రావణుని యానతిచే సేవకులు తిరిగి రక్కసుల గృహములలో వెదకి వెదకి యచ్చట నున్న గుడ్డల నన్నిటినిఁ దీసికొని వచ్చిరి.

౧౦ ఇవ్విధముగ క్రమచే ననేకవిధములయిన బట్టలమూటలను సేవకులు దెచ్చి వానిచే హనుమంతునితోఁక చుట్టబడు చుండినను తోఁకకుఁ బూర్తి కన్పడక పోగా చేయునదిలేక పటుపుగుడ్డలు, చాందినీ గుడ్డలు, చొక్కాగుడ్డలు మొదలగువానినెల్ల బలవంతముగఁ దెచ్చి వానితోఁకకు జుట్టుచుండిరి.

౧౧ అట్లు చుట్టినప్పటికిఁ గూడ పూర్తి కన్పడనందున రావణానుమతిచే సభ్యుల తలగుడ్డలను గూడ లాగి తోఁకకు జుట్టుచుండిరి.

కాంశ్చి ద్దిగంబరా న్కృత్వా వినా పక్షిముఖం తథా
తదీయపరిధానాద్యై ర్వేష్టయంతిస్మ తచ్చ తే. ౧౨

తథాపి పుచ్ఛసంపూర్తే రభావా ద్రావణాజ్ఞయా
చేలా న్యంతఃపురస్త్రీణాం శిశూనా మంబరాణి చ
ఆనీయ వేష్టయంతిస్మ లాంగూలం పావనేస్తు తే
తథాపి న్యూనతాదృష్టేః కేచిత్సీతాధృతాంబరం
సమానేతుం యతంతేస్మ తదాపూర్తి రభూదహో. ౧౩-౧౪

మహాన్కోలాహల శ్చాభూ త్పుచ్ఛపూర్తి రభూ దితి
కించాశరాలయే ష్వేవ మభూ త్కోలాహల స్తదా
శిశూనాం చేలఖండశ్చ తైలబిందు ర్న చేత్యథో
తైలహట్టేషు తే గత్వా తైలపాత్రా ణ్యథాఽఽనయన్.
తేభ్యో వ్యపూర్తివశత స్సేచనస్య తు సత్వరం
గృహేగృహే స్థితం తైలమాత్రం చానీయ సేవకాః
స్నేహమాత్రేణ తత్పుచ్ఛం సించంతి స్మాతియత్నతః.
౧౫-౧౬-౧౭-౧౮

తైలం రాక్షసగేహేషు దీపార్థం నభవే ద్యథా
శిశూనాం న భవేత్తైల మైరండం వా గృహే తథా
తథాఖిలం స్నేహమాత్రం సమానీయ తు మారుతేః
తత్పుచ్ఛం సిషిచు ర్యత్నా త్సేవకా స్తేన సత్వరమ్. ౧౯-౨౦

౧౨ ఒక రావణుని విడిచి పెట్టి సభలో నున్నవారిలో గొందరి కట్టు బట్టలను గూడ వారిని దిగంబరులనుగా గూడ జేసి యా వస్త్రము లను గూడ తోకకు జుట్టుచుండిరి.

౧౩-౧౪ ఇట్లు చేసినను గూడ హనుమంతుని తోకకు గుడ్డలు చుట్టుట పూర్తి కానందున రావణుని యాజ్ఞచే నంతఃపురస్త్రీజన సంబంధ మయిన విలువగల చీరెలను దెచ్చి చుట్టుచుండిరి, కాని యింకను తోకకు బూర్తి గన్పడనందున నచ్చట నున్న రక్కసులలో గొందరు సీత పుట్టమును దెమ్మను చున్నంతలో హనుమంతుని తోకకు గుడ్డలు సరి పోయినట్లయ్యెను.

౧౫-౧౬-౧౭-౧౮ అప్పుడు సభలోని వారందరును దోకకు గుడ్డలు చుట్టుట పూర్తి యయ్యెనను కోలాహలము చేయుచుండిరి. పట్టణ ములో రక్కసుల యిండ్లలో నీ క్రింది విధముగ గోల బయలు దేరెను. (ఏమన) పెద్దవాండ్రకుఁ గట్టుకొను బట్ట లేక పోవుటయే కాక పిల్లలకు పక్కకు గుడ్డ యయినను లేకుండ పోయెననియు పిల్లలకు మాడుకు బెట్టుటకయినను నూనెచుక్క లేకుండ పోయె ననియు రక్కసులు తమ యిండ్లలో కోలాహలము చేయుచుండిరి. సేవకులు పిదప నూనెకొట్లలో నూనె డబ్బాలను గొల్లగొట్టి తీసి కొని వచ్చినను నవి యన్నియు హనుమంతుని తోక తడుపుటకు జాలనందున తిరిగి రక్కసుల గృహములలో నున్న చమురు నంతను తీసికొని వచ్చి దానితో తోకను దడుపుచుండిరి.

౧౯-౨౦ రక్కసుల యిండ్లలో దీపము పెట్టుకొనుటకును గూడ చమురు లేకుండునట్లును పిల్లలకు ఆముదపు చుక్కయయినను లేకుండునట్లును చమురు నంతను సేవకులు తీసికొనివచ్చి హనుమంతుని తోకను నతిప్రయత్నముచే నా తైలముచే దడుపుచుండిరి.

పశ్చాత్తేఽపి చ భస్త్రాకంపనవశా దగ్నింతు తత్పుచ్ఛకే
యత్నాత్తైర్వ్యయితంత చ జ్వలయితుం నాభూత్ప్రదీప్తంచ తత్
పశ్చాత్ప్రాహ మరుత్సుతః పరిచరానేవం దశాస్యః పున
స్స్వీయాస్యై ర్మమ పుచ్ఛదీపనకృతే ఫూత్కారక శ్చా
స్త్వరమ్. ౨౧

తత్ఫూత్కారకృతే రస్మి న్మత్పుచ్ఛే జ్వలనం భవేత్
నాన్యథా మమ పుచ్ఛంతు జ్వలితం భవితా ధ్రువమ్. ౨౨

తచ్ఛ్రుత్వాథ దశానన స్స్వయ మరం గత్వా దశాస్యైః పున
స్తత్పుచ్ఛానల మాశు యావదధికం ఫూత్కారయామాసవై
తత్పుచ్ఛం జ్వలితం పరంతు దహనజ్వాలాభిదగ్ధా స్తదా
శ్మశ్రూ శ్చాపిచ మూర్ధజాశ్చ నితరాం పఙ్క్త్యాననస్య ప్రభోః.
౨౩

స్వీయాస్యజ్వలనోపశాంతికరణే వింశద్భుజై రుద్యతం
దృష్ట్వా తే జహసు ర్దశాస్యసచివా బాఢం మరున్నందనః.
పశ్చా త్తైస్సవకశాంతితాననమహాజ్వాలో దశాస్య స్తదా
ప్రాహైవం త్వపసార్యతాం కపి రయం దూరం భవద్భిర్ద్రుతమ్.
౨౪

లంకాపురేతు సర్వత్ర భవంతో భ్రామయం త్వముమ్
దందహ్యమాన లాంగూలం సర్వే పశ్యంతు రాక్షసాః ౨౫

౨౧ పిమ్మట నతిప్రయాసముచే హనుమంతుని తోకను దడిపి నిప్పా నంటించి తోలుతిత్తులతో నూదుచు తోకను మండునట్లుచేయుటకై సేవకులు యత్నించుచుండిరి. కాని హనుమంతునితోక మండక పోయెను. అనంతరము హనుమంతుడు సేవకునితో నిటుఁ బలికెను- సేవకులారా ! మీరు శ్రమపడుటయే కాని లాభము లేదు. మీప్రభు వైన రావణుడు వచ్చి తన పదిముఖములతో నూదినచో నాతోక భగ్గున మండును గాన నటులఁ జేయింపుడు.

౨౨ రావణు డూదినచో తప్పక మంట వచ్చును గాని మరియొకవిధముగ నాతోక మండదు; ఇది నిశ్చయ మని చెప్పెను.

౨3 ఆ మాటలు విని రావణుడు స్వయముగ శీఘ్రముగ నచటి కేగి తన పది ముఖములతో హనుమంతుని తోకయందుంచిన నిప్పును బాగుగ నూదుచుండ తోక భగ్గున మండినందున నా యగ్నిజ్వాలచే రావణుని గడ్డము మీసము వెండ్రుకలు నిప్పంటుకొని మండ నారంభించెను. (రావణున కీపరాభవము గాగలందులకై హనుమంతు డిట్లుచేయించె నని తెలియదగును.)

౨౪ పిదప రావణుడు తన ముఖముల కంటుకొనిన నిప్పుమంటను జల్లార్పుటకు దన యిరువది చేతులతో గడ్డములను వెండ్రుకలను నలుపుకొనుచుండ చేతు లన్నియు కాలెను. రావణుని తలవెండ్రుకలు మండినందున తలల చర్మము లుడుకెత్తెను. రావణుని జూచి హనుమంతుడును మంత్రులుగూడ పకపక నవ్వుచుండిరి. పిదప రావణుడు తన సేవకులతో నిట్లు చెప్పెను. సేవకులారా! యీ కోతిని నిచ్చటినుండి దూరముగఁ దీసికొని పొండు.

౨౫ ఈ కోతిని లంకాపుర మంతటను నూరేగింపవలయును. తగులబడుచున్న తోకగల వానరుని మన రక్కసు లందరును జూచెదరుగాక యని రావణుడు సేవకుల కాజ్ఞాపించెను.

ఏవం తేన దశాననేన తు తదాజ్ఞప్తా స్తదీయా భటా
బద్ధ్వా తం పవనాత్మజం దృఢతరం సచ్ఛృంఖలాభి స్తతః
నానావాద్యపురస్సరం చ నినదై ర్దీర్ఘై స్సమానీయ తం
శస్త్రాస్త్రాయుధపాణివేష్టిత మలం తం భ్రామయంతిస్మ తే. ౨౬

తదైకా మారుతిం వీక్ష్య ప్రాహ చాంగుళిభంగకృత్
వనభంగకర స్యాస్య శిక్షా శ్రేయ మభూ దితి
అన్యా దైత్యవధూ ప్రాహ కియా నయ మితి క్రుధా
కాచి న్మరుత్సుతం వీక్ష్య దంతాన్కటకటాప్య చ
ప్రాయశ్చిత్తి రభూ దస్య త్వనురూపే త్యువాచ చ. ౨౭-౨౮

లాంగూలం మరుదాత్మజస్య దనుజై స్సందీపితం వీక్షితుం
స్త్రీబాలాః స్థవిరా శ్చతుష్టహృదయా స్త్వాజగ్ము రత్యుత్సుకాః
బద్ధో రావణసేవకైః పవనజో ప్యేవం తదాఽచింతయ
చ్ఛ్రీరామస్య హితార్థ మేత దఖిలం చాహం సహిష్యే
ధ్రువమ్. ౨౯

తస్మా న్మే న పరాభవోఽయ మపి చ స్యా న్మేఽతిలాభోఽ
ప్యతః, కృత్యా త్పుచ్ఛసుదీపనా న్మమ పున ర్లంకాపురే
తు భ్రమేః, పూర్వాదృష్టవిశేషదర్శనమహాలాభో భవే
న్మే యతో, ద్రష్టవ్యైవ పురీ పునః పునరియం నూనం
విమర్శా న్మయా. ౩౦

౨౬ ఇవ్విధముగ రావణునిచే నాజ్ఞాపింపబడి భటులు హనుమంతుని గాలు సులచే బంధించి వాద్య ఘోషములతోను గొప్ప కేకలతోడను హనుమంతుని దీసికొని బయలుదేరి శస్త్రపాణులగు భటులచేఁ ముట్టడింపబడియున్న యా హనుమంతుని బురవీధులవెంట దిప్పుచుండిరి.

౨౭-౨౮ రక్కసులలో నొక్కతె మండుచున్న తోకతోఁగూడిన హనుమంతునిఁ జూచి మెటికలు విరుచుచు నిటులఁ బలుకుచుండెను. అశోకవనమును నాశనము చేసిన యీ పాడుకోతికి దగినశిక్షయే జరిగినదని యొకతెయు, ఈ కోతి యెంతకోతియే, నేను పెద్దకోతి యని యనుకొంటి నని మఱియొకతెయును బలికిరి. ఇంకొకతె హనుమంతునిజూచి పండ్లు పటపట కొరుకుచు వీనికిఁ దగిన ప్రాయశ్చిత్త మయ్యె నని బలికెను.

౨౯½ రక్కసులచేఁ దగులబెట్టబడి మండుచున్న హనుమంతుని తోకను జూచుటకు స్త్రీలు, బాలురు, : వృద్ధులు సైతము సంతోషముతోడను గుతూహలముతోడను వచ్చుటకువచ్చి చూచి సంతసించుచుండిరి. ఇట్లు రావణభటులచే బంధింపబడి పురవీధుల వెంట దీసికొనిపోబడుచున్న హనుమంతుడు తన మనస్సులో నిటులఁ దలచెను. ఈ రక్కసు లెన్ని బాధలు పెట్టినను శ్రీరాముని హితమునకై వీరలు పెట్టునట్టి బాధల నన్నిటిని గొంచెముసేపు సహించియుందునని తలచెను.

30½ మఱియు నిట్లు తలంచెను. వీరలు నన్నిట్లు త్రిప్పుచున్నంత మాత్రమున నాకు పరాభవమేమియు లేదు. ఇదియునుంగాక వీరలింటింటికి నన్నిటులఁ ద్రిప్పుటవలన నాకొక లాభముగూడ నుండెను. (అదియేదన) నాతోకను మండునట్లుచేసి నన్ను బురములోఁ ద్రిప్పుచున్నందువలన నేను రాత్రిభాగములో జూడని విశేషములనుజూచుట యొక లాభము నాకు గలుగుచున్నది. విశేష విమర్శాత్మకముగ మఱియొకమారు పురమంతయు గలయజూడవలసిన యవసరముండనే యున్నది. అది యిట్లు పూర్తిగాగలదని యనుకొనియెను.

పశ్చాన్మారుతనందనోఽతినిబిడం బద్ధ స్తదా శృంఖలా
పాశై స్తద్దనుజై స్తతః పుర మరం నీతోఽవ్రిజ న్బద్ధవత్
స్థిత్వా తై రభితః పురే ప్రతిగృహం సంచార్యమాణ స్తదా
నానాచిత్రవిచిత్రగుప్తవివృతా న్భాగా న్దదర్శ క్రమాత్. ౩౧॥

రథ్యా చత్వరరాజమార్గభవనద్వారాంతికం తైః పున
ర్నీత్వాఽయం కపిరేవ చార ఇతి తం తేఽఘోషయ న్సేవకాః
తతోఽకోలాహలత స్సమేత్య దనుజస్త్రీబాలవృద్ధా శ్చ తం
దృష్ట్వా దీపితపుచ్ఛ మాపు రతులాం ప్రీతిం తదానీం ముహుః
౩౨॥

కాశ్చి త్తూర్ణముపాగతా జనకజాం వక్తుం తదీయాం స్థితిం
ప్రాహైవం మహిజాం పురా శవ పున స్సాన్నిధ్యమాగత్యయః
సంభాష్యావ్రజ దాశరై స్సతు పరం సందీప్తపుచ్ఛః పురే
గేహంగేహ మనీయతాశరథై స్సంచార్యమాణోఽభితః
౩౩॥

తచ్ఛ్రిత్వాఽప్రియ మాత్మమృత్యుసదృశం మత్వాచ సా
భూమిజా, ప్రాహైవం ప్రియతాఽనలం హృది పరం
ధ్యాత్వా సముద్దిశ్య తమ్, హే వైశ్వానర భర్తృసేవన
పరా యద్యస్త్యహం మే తపః, పూర్వం యద్యవసచ్చ
తస్య భవతా చ్ఛీతోఽధునా త్వం ద్రుతమ్. ౩౪॥

౩౧౪ పిదప మిక్కిలి దృఢముగ గొలుసులచే గట్టబడి రక్కసులచేఁ బుర వీధులవెంటఁ దీసికొనిపోబడుచు హనుమంతుడు వారివెంట బద్ధుడువలె నుండి వీధివీధులఁ ద్రిప్పబడుచు ననేకములగు చిత్రవిచిత్రము లయిన ప్రదేశములను గుప్తమయిన స్థలములను(సందులను గొందులను) బహిరంగ ప్రదేశములను నన్నిటినిఁ గ్రమముగఁ జూచుచుండెను.

౩౨ ఇట్లు వాడవాడలకు వీధివీధులకు గొప్పగొప్ప భవనములకు హనుమంతుని, సేవకులు తీసికొనిపోవుచు వీడే మన యూరికి వచ్చిన వేగులవాడని కేక లిడుచుండిరి. ఆ కేకలు విని రక్కసులు రాక్షసస్త్రీలు బాలురు వృద్ధులు సయితము చూచుటకువచ్చి మండుచున్న హనుమంతుని తోకను జూచి పరమ సంతోషము నొందుచుండిరి.

౩౩ ఆ సమయమున వారిలో గొందరు రాక్షసస్త్రీలు సీతతో హనుమంతుని పరిస్థితిని చెప్పుటకయి పరుగులిడుచుఁ బోయి యామెతో నిటులఁ జెప్పిరి. జానకీ! నీ యొద్దకు వచ్చి యిదివరలో నీతో సంభాషించి వెళ్ళిన కోతిని రక్కసులు బంధించి తోకకు నిప్పంటించి పట్టణములో నింటింటికి ద్రిప్పుచుండిరి. వాని గతి యెంతపట్టినదో చూడు మనిరి.

౩౮ హనుమంతుని మేలుగోరు సీత యా యప్రియ వచనములను తన మరణవార్తనుగా దానిని తలచి ( మిక్కిలి వ్యసనపడి ) హనుమంతుని క్షేమమునకయి అగ్నిహోత్రు నిట్లు ప్రార్థించెను. అగ్నిహోత్రుడా! నేను పతిసేవచేయు స్త్రీనయి యుంటినా, నేను పూర్వము నందుఁ దపస్సు నియమతోఁ జేసియుంటినా, నీ విపుడు హనుమంతునకు శీతలుడ వగుము.

కించాసీద్యది భాగ్యశేష మనల త్వం తస్య ♦ శీతో భవే
ర్ధ్యానం మాం యది రాఘవ స్సుచరితాం జానాతి శీతో భవ
కిం చాస్మా ద్వ్యసనాంబుధేః పర మిత స్సూర్యాత్మజో మాం
ధ్రువం, సమ్యక్తారయితుం య తేత యదివా త్వం తస్య
శీతో భవ. ౫౩

---

♦ శీతో భవేతి— నన్వత్ర శీతో భవేతి భూమిజాకథనమాత్రేణైవానలస్య శీతలత్వే సంభవతి, హతో భవేతి సీతాకథనమాత్రేణైవ రావణస్యాపి హానిసంభవస్యానివార్యతయా, కిమనేన ప్రయాసేనేతి, హతో భవేతి- కిమర్థం దశాననం నహి సాశశాపే తాశ్యంకా సముదేతి. తత్పరిహారాయైవ మత్ర సమాధేయం. తస్యాం తాదృశ శక్తిమత్త్వామపి పరహింసాత్మక రావణవధస్య పురుషకార్యత్వేన స్త్రీ కార్యతాభావా త్తత్ర భర్త్రాజ్ఞావశ్యకీ దృశ్యతే. హనుమద్రక్షారూపకార్యస్య భర్త్రు భాగవతహితలక్షణత్వేన స్వధర్మత్వేనచ భర్త్రాజ్ఞావసరో నాస్తీతివేద్యం. నహి లోకే నార్యా బాలకస్య రక్షావిధా భర్త్రాజ్ఞావసరో దరీదృశ్యతే. తతఏవ “ నత్వాం కుర్మి దశగ్రీవ భస్మేతి ” సీతాకథనంచ సంగచ్ఛతే. కించ కార్యస్యాస్య కామక్రోధాద్యనధీనత్వా త్స్వధర్మావిరుద్ధత్వాచ్చ నాపి తస్యాస్తపోహాని రస్తి; పరోపకారకరణస్య స్త్రీపురుష సాధారణ ధర్మత్వాంగీకారా న్న చ భర్త్రనుజ్ఞావసరోత్రేతి వేద్యమ్. తత్ర

౩౫ ఓ యగ్నిహోత్రుడా! నా కింకను గొంచెము భాగ్య మనుభవించు నదృష్టము గలదేని మఱియు శ్రీరామచంద్రమూర్తి నన్ను మంచి నడవడి గలదానినిగాఁ దెలిసికొని యుండెనేని మఱియు సుగ్రీవుడు నన్నీ శోకసముద్రమునుండి దాటించుటకుఁ బ్రయత్నించుచుండుట నిజమేని నీవు ♦ హనుమంతునకు శీతలుడ వగుము. అని సీత యగ్నినిఁ బ్రార్థించెను.)

---

♦ హనుమంతునకు శీతలుడ వగుము - ఇచ్చట నొక సందేహ మివ్విధముగ గలుగుచున్నది. (ఏమన) శీతలుడ వగుమని సీత యనిన మాత్రముననే యగ్నిహోత్రుడు చల్లనయినపుడు "హతోభవ" (చావుము) అని పలికినమాత్రమున రావణుడు చచ్చునుకదా. ఈ ప్రయాస మంతయు నెందుకనియు, నిజముగ నట్టిశక్తి సీతకుండిన పక్షమున సీత 'హతోభవ, యని రావణుని నేల శపింపలేదనియు సామాన్యముగ నాశంక కలుగును. దాని కిట్లు సమాధానము చేసికొనదగినది. సీత అట్టి శక్తి గలదియైనను పరహింసాత్మకమయిన రావణవధరూపకార్యము పురుషులచే ననుష్ఠింపదగినది కాని స్త్రీచే ననుష్ఠింప దగినదికాదు. కాన భర్త్రాజ్ఞ లేకుండగ నా పనిచేయ వీలులేదు. హనుమంతుని రక్షించుట యను కార్యము భర్తకు భగవద్భక్తులకు మొదలగువారికి గూడ హితమైనది యగుటచేతను స్వధర్మమగుటచేతను గూడ నీ కార్యమునందు భర్త్రాజ్ఞావసరము లేదని తెలియదగును. లోకములో భార్యమగని నడిగి బిడ్డలను రక్షింపవలసినపని లేదు. కనుకనే సీత రావణునితో సంభాషించుటలో 'నిన్ను నేనే దగ్ధము చేయగలను కాని నా భర్త యాజ్ఞలేదనియు నా తపస్సు వ్యర్థమైపోవుట కంగీకరింపననియు' సీత చెప్పిన వచనముకూడ సంగత మగుచున్నది. ఇదియునుగాక యీ కార్యము కామక్రోధాదులకు వశమయి చేయ నక్కరలేనిదియును, స్వధర్మమునకు నవిరుద్ధమయినదియు గానఁ దపోహానియుగూడ నీ కార్యమున గన్పడదు. పరోపకార మనునది స్త్రీపురుష సాధారణధర్మముగ నందరు నంగీకరించినందున హనుమద్రక్షణ విషయమున భర్త్రనుజ్ఞావసరము లేదని తెలియదగును,

ఏవం భూమిసుతాగ్గిరో హుతవహ శ్చంసన్నివాస్యా శ్శివం
జజ్వాలాథ భృశం ప్రదక్షిణతయా కిం చానిల స్తత్సఖః
దేవ్యా స్స్వాస్థ్యకరో ఏవా హిమ మరుత్తుల్యోఽనల స్తత్రిత
త్పుచ్ఛేఽభూ దథ మారుతి ర్హృది తదా సంచింతయామాస సః. ౩౬॥

దందహ్యమానేఽపి మదీయపుచ్ఛే
దీప్తోఽపి వహ్ని ర్న దదా హత్యహో మామ్
కించాద్య పుచ్ఛం శిశిరం బభూవ
కస్మాన్న మే త్వాపచ సంశయం సః ౩౭॥

పశ్చాన్మారుతినా ప్యేవం నిరధార్యాత్మనో హృది
యతో మ జ్జనకస్యాగ్ని ర్మిత్రం మాం న దదాహ సః, ౩౮॥

సంచింత్యైవ మయం క్షణం పవనజః పశ్చా న్మన స్యన్యథా
తద్ధేతుం మనుతే స చైవ మనఘ (శ్రీ)రామచంద్రప్రభోః
మాహాత్మ్యన్నతు మాం దదాహ హుతభు జ్నూనం పురేతః
ప్రభో, ర్యస్యానుగ్రహాతోఽతరంజలసిధిం ♦ కోన్యో వితా
తంవినా. ౩౯॥

---

భర్త్రనుష్ఠేయ రావణవధరూప కార్యస్యాత్మక ర్తవ్యత్వే భర్త్రా
జ్ఞావసర ఇతిచ వేద్యమ్.

♦ కోన్యోవితా తం వినేతి—ఇద మనేన వేద్యం భవతి. ఆత్మ
సేవాకృత స్సర్వాపదో రామచంద్ర ఏవ నివారయిష్యతీతి

౩౬। ఇవ్విధముగఁ బ్రార్థించుచున్న సీతాదేవికి అగ్నిహోత్రుడు హనుమంతునకు భయములేదని తెలుపువానివలె ప్రదక్షిణముగఁ దిరుగుచుఁ బ్రజ్వరిల్లుచుండెను. సీతమీద వేడిగాలి రాకుండఁగ నగ్నికి మిత్రుడయిన వాయువుకూడ సీతకుఁ జల్లగా నుండునట్లు వీచుచుండెను. అచ్చట హనుమంతుని తోక మండుచున్నను అగ్ని హనుమంతుని దహింపజేయకుండ మంచుగాలి వీచినట్లు హనుమంతుని దేహమునం దగ్ని చల్లగా నుండెను. హనుమంతుడు తన మనమునం దిట్లు విచారింపసాగెను.

౩౭। నాతోక యిట్లు మండుచున్నను, అగ్ని యింతజ్వాలతో గూడియుండియు నన్ను దహింపకుండ నుండుట మిక్కిలి యాశ్చర్యము నున్నది. వేడిమి లేకపోవుటయే గాక చల్లగాగూడ నుండుట మఱెంత యాశ్చర్యమని హనుమంతుడు సందియ మొందుచుండెను.

౩౮। పిదప హనుమంతుడు తన మనమునం దిటుల నిశ్చయించుకొనెను. (ఏమన) నా తండ్రియగు వాయుదేవునకు మిత్రుడయిన యగ్నిహోత్రుడు నిజముగ నన్ను దహింపజేయలేదని తలంచెను.

౩౯। ఇవ్విధముగ నాలోచించి హనుమంతుడు పిదప మఱియొక విధముగగూడఁ దలచెను. నన్ను నిప్పు డగ్ని దహింపఁజేయక పోవుటకుఁ గారణము శ్రీరామచంద్రుని మాహాత్మ్య మయియుండును. నేను సముద్రమును దాటుట గూడ రామానుగ్రహమే కదా? ♦ నన్ను రక్షించువాడు రామచంద్రమూర్తి తప్ప నితరు డెవ్వడుండును?

---

భర్తచే ననుష్ఠింపదగిన రావణవధరూప కార్యము సీత యనుష్ఠింపవలసివచ్చినచో భర్త్రాజ్ఞావసర మున్నదిగాన సీత భర్త్రాజ్ఞ లేకపోవుటచే 'హతో భవ' యని రావణుని శపింపలేదని తెలియనగును.

నన్ను రక్షించువాడు రామచంద్రమూర్తి తప్ప నితరు డెవ్వడుండును? ఇందువలనఁ దెలిసికొనదగిన విషయ మేమనగా, రామసేవ చేయు

యద్వా భూమిసుతాకృపారసవశా దగ్ని ర్నమాం తాపయ
త్యాహోస్వి న్మహిజాప్రభావ వశతో బాధా న మే జాయతే
రామార్థే యతతో మమానలభయం నూనం కథం సంభవే
దిత్యాలోచ్య మరుత్సుతోద్రిసదృశాకారో బభూవ క్షణే. ౧౦॥

విజజృంభే తతస్స్వీయ లాంగూలేన మరుత్సుతః
ప్రదీప్తే నాశరా న్సద్య స్తాడయిత్వా జఘానహ ౧౧॥

పునస్సూక్ష్మరూపంగతో ముక్తబంధః
పురద్వారదేశంపదైకేన తూర్ణం
గత స్తత్రసంస్థా నథ ద్వారపాంస్తా
న్స్వపుచ్ఛాభిఘాతా జ్జఘానాఽఽశు సోఽపి. ౧౨॥

చింతయామాస చ తతో హనుమా నేవ మాత్మని
ఇతోఽహం పరమేకస్మా ద్గేహా దన్య త్సముత్పతన్
చతుర్దిక్షు పురే త్వగ్నిం జ్వాలయం శ్చ క్రమా త్పురీం
సహస్రదీపికాయుక్తాం లంకాం కృత్వాఽనలస్య చ
మత్పితు ర్మిత్రభూతస్య కరిష్యామి ముదం పునః
ఇతి సంచింత్య హనుమా న్విజజృంభే మహాతనుః ౧౩-౧౪-౧౫॥

---

కించ సాహ్య మపి తస్య కరిష్యతీతి చానేన వేద్యతే. తత్రైవ దృశ్యతే— “యత్ర రామో భయం నాత్ర నాస్తి తత్ర పరాభవ ఇతి.”

౪౦ లేక పతివ్రత యగు సీతాదేవి దయచేతను, అగ్నిహోత్రుడు నా యందు దయగలిగి వేడిమి చూపకుండ నుండవచ్చును. లేక యామె యొక్క ప్రభావముచే నా కగ్నిబాధ లేకుండ నుండవచ్చునని తలంచి యింక నిటుల యూహించెను. రామకార్యమునకయి యత్నించు నా కగ్నిభయము కలుగుటకే యవకాశముండదని నిశ్చయించి పర్వతాకారముగల శరీరమును బెంచి హనుమంతుడు విజృంభించెను.

౪౧ పిదప మండుచున్న తన లాంగూలము చేతను గన్పడుచున్న రక్కసులను జావమోదుచు హతము చేయుచుండెను.

౪౨ తిరిగి హనుమంతుడు కొంచెము సూక్ష్మరూపము నొందుటచేఁ దోకకుఁ గట్టినట్లు విడిపోవ నొక గంతులోఁ బురద్వారమున కేగి యచ్చటునున్న ద్వారపాలకులను మండుచున్న దన తోకతో కలయ గొట్టి హత మార్చెను.

౪౩-౪౪-౪౫ పిదప హనుమంతుడు తన మనమునం దిటుల నాలోచించెను. ఇటుపిమ్మట నొక గృహమునుండి మరియొక గృహముమీది కెగురుచుఁ బురములో నలుదిక్కులయందు నిప్పంటించి మంటపెట్టి లంకాపురమును వేలకొలది దీపములతోఁ బ్రకాశించుదానిని గాఁజేసి నాతిం(డికి మిత్రుడయిన యగ్నిహోత్రునకు బాగుగ సంతోషమును గలుగఁజేయవలెనని తలచి గొప్ప శరిరమును బెంచి బాగుగ విజృంభించెను.

---

వానికి (శ్రీ)రామచంద్రమూర్తి యే యాపదలు రానీయడనియు సాహాయ్యము గూడ జేయుననియు విదితమగుచున్నది. అట్లనే యభియుక్త వచనము గన్పడు చున్నది. "యత్ర రామో భయం నాత్ర నాస్తి తత్ర పరాభవ" ఇతి. (రామభక్తునకు భయముండదని)

ఏవ మాలోచ్య హనుమా నుడ్డీయోపరి వేగవాన్
పశ్చిమద్వారమాసాద్య స్తంభ ముత్పాట్య చోన్నతం
తేనైవ ద్వారపాలాదీ న్హతవా న్మారుతిః క్షణే
తతః ప్రాసాద మాలాసు సంచర న్పవనాత్మజః
పుచ్ఛానలం తత్ర తత్ర వినిక్షిప్య కపిమాత్పురీం
క్షణకాలేఽగ్నిసంస్పృష్టా మకరో ద్భీకరాకృతిః
౪౬-౪౭-౪౮-౪౯

తదా కోలాహల శ్చాభూల్లంకాయాం ప్రతిసద్మని
వినిద్రితా న్నిశాం స్త్యక్త్వా దుద్రువు ర్మాతరోపి హా
దగ్ధచేలాలకాః కాశ్చి ద్బహిః ప్రాణరిరక్షయా
దుద్రువుః పతిపుత్రాంశ్చ సంత్యజ్యాశ్వసురాంగనాః
పురుషా శ్చ తదా ప్రాణరక్షణార్థం తదా పునః
దారపుత్రాదికాం స్త్యక్త్వా యయు స్సంత్యక్త కామనాః.
౫౦-౫౧-౫౨

కపిమే ణాశరవర్యాణాం గేహాని జ్వాలయ న్తతః
దగ్ధ్వా చ రావణసభాం తత్రత్యా న్రాక్షసా న్పునః
తాడయంశ్చ స్వపుచ్ఛేన మారుతి ర్హతవాంశ్చ తాన్
కేచి దాశ్వనలేనైవ ప్రదగ్ధా శ్చ నిశాచరాః
ముఖవాద్యాని కుర్వంతో దహ్యమానా శ్చ కేచన ౫౩-౫౪

తతో దశాననః క్రుద్ధో నిర్గతో దశకోటిభిః
రాక్షసై స్సహితో యోద్ధుం యయౌ మారుతినా సమమ్
సంవీక్ష్య సోపి తా న్సర్వా న్కాంశ్చిత్పుచ్ఛానలేనచ
తోరణ స్తంభఘాతేన కాంశ్చిత్తు హతవా న్క్షణే. ౫౫-౫౬

౪౬-౪౭-౪౮-౪౯ ఇట్లు హనుమంతు డాలోచించినపిదప గొప్ప వేగము కలవాఁడై పైకెగిరి పశ్చిమద్వారమున కొక గంతులో వచ్చి యచ్చట నున్న గొప్ప స్తంభము నొకదానిని బెకలించి యా స్తంభముతో ద్వారపాలకులుగా నున్న వారలను క్షణములో హతమార్చి యచట నుండి మేడలమీద కురికి యా మేడల కొక్కొక్క దానికి నిప్పు పెట్టి ప్రజ్వలింప జేయుచు క్రమముగ బురమంతను అగ్ని సంస్పృష్ట మయినదానినిగాఁ జేసివేసెను.

౫౦-౫౧-౫౨ అప్పుడు లంకలోఁ బ్రతియింటియందున గొప్పకోలాహలము బయలుదేరెను. తల్లులు నిద్రించుచున్న పిల్లలను గూడ విడచి పరుగు లిడుచుండిరి. కొందరు రాక్షసస్త్రీలు తగులబడు చీరెలు ముంగు రులు గలవారై ప్రాణరక్షణమునకై వెలుపలికిఁ బరుగులిడుచుండిరి. ఆ పురములోని స్త్రీలు భర్తలను పుత్రులను విడిచి పరువులెత్తుటయు పురుషులు తమ భార్యాపుత్రాదుల సంగతిగూడ జూడక వారల నందరిని విడచి సర్వసంగ పరిత్యాగులై పరుగు లిడుటయు జరుగు చుండెను.

౫౩-౫౪ పిదప హనుమంతుడు క్రమముగ రాక్షస శ్రేష్ఠులభవనముల నన్ని టిని గాల్చుచు వెళ్ళి రావణసభకు నిప్పంటించి యచ్చటనున్న రక్క సులను మండుచున్న తనతోకతో గొట్టి వారలను హతమార్చెను- కొందరు వెంటనే పుచ్ఛానలముచే నప్పుడే దగ్ధులయిరి. కొందరు ముఖవాద్యములను చేయుచు తగులబడుచుండిరి.

౫౫-౫౬ పిమ్మట రావణు డతిక్రుద్ధుడై పదికోట్ల రక్కసులతో హను మంతునితో యుద్ధమునకు సన్నద్ధుడుకాఁగా వారల నందరిని జూచి కొందరిని తనలాంగూలాగ్నిచేతను, మరికొందరిని తోరణ స్తంభపు దెబ్బలచేతను, క్షణములో హతమార్చెను. కొందరిని దన తోకతో జుట్టి యొకచోట గుంపుగాఁ బడవేసి యవలీలగా హతముచేయు చుండెను.

పుచ్ఛేన బద్ధ్వా నైకాం స్తానేకత్ర పవనాత్మజః
ఘాతయామాస తా న్సర్వా స్లీలయైవ తదా పునః
నిరీక్ష్య నిహతా న్స్వీయా న్చింతయాత్మ న్యచింత్యయా
వ్రజతో రావణస్యాపి జనాః ప్రాణరిరక్షయా
మస్తకే స్వీయపుచ్ఛాంతు సంతాడ్య మరుత స్సుతః
తత్త్వచం త్వకరో ద్దగ్ధాం తతో దశముఖ స్తదా
తత్పుచ్ఛవహ్నిదగ్ధాంగో మూర్ఛితో న్యపత ద్భువి
ద్రుత మాత్మజనై ర్నీతో దూరం తై రుపచారితః
చిరా త్స్మృతియుక్తో ప్యాసీ ద్బహుధా చింతయాన్వితః.
౫౭-౫౮-౫౯-౬౦

తత్త్ర ద్రాక్షసముఖ్యవేశ్మసు చర న్దగ్ధ్వా చ తా న్యగ్నినా
పశ్చా ద్రాత్రిచరాఢ్య హేమఖచిత ప్రాసాదమాలా స్వరమ్
నిక్షిప్యాఽనల మాశరాధిపసుతాగారేషు సర్వేష్వపి
ప్రాసాదేషు వరేషు చాలన మలం చిక్షేప వాతాత్మజః ౬౧

త్యక్త్వా విభీషణగృహం తదీయభవనాన్యలం
భస్మసా దకరో త్సర్వా ణ్యపి మారుతనందనః. ౬౨

కాలానలసమం వీక్ష్య మారుతిం భయవిహ్వలాః
రాక్షసాః ప్రాణరక్షార్థం దుద్రువుశ్చ బహి స్తదా. ౬౩

తద్వైశ్వానర దహ్యమాన సుభగప్రాసాదభాగా ద్ధతః
కాశ్చిద్భూమితలే నిపత్య విగతప్రాణా బభూవు స్తదా

౫౭-౫౮-౫౯-౬౦ ఇట్లు హనుమంతుడు, తన యాత్మీయు లయిన వారిని హతము చేయుచుండ చేయునది లేక యచింత్యమయిన చింతతో నచటనుండి వెలుపలికి ప్రాణరక్షణమునకై పోవుచున్న, రావణుని శిరస్సుమీద హనుమంతుడు తన మండుచున్న తోకతో నొకదెబ్బ కొట్టగా నెత్తిచర్మ మంతయు నా దెబ్బతో గాలిపోయెను. రావణుడు లాంగూలాగ్నిచే దపింపబడిన శరీరము గలవా డగుటచే మూర్ఛితు డయి క్రిందబడి యుండగా, నతని సంబంధీకులు వచ్చి యతనిని దూరముగ దీసికొని వెళ్ళి యుపచారములు చేయుచుండిరి. కొంతసేపటికి స్మృతిగలవాడైనను ననేకవిధములగు విచారములలో మునిగియుండెను.

౬౧ హనుమంతుడు పిదప నా యా రాక్షసముఖ్యులగృహముల సంచరించుచు వాని నెల్ల గాల్చుచు బిదప రావణాసురుని సువర్ణప్రాసాదములలో నగ్ని నుంచి యచటనుండి యింద్రజిత్తు మొదలగు రావణపుత్రుల భవనములలో నన్నింటిలో నగ్నినుంచి ప్రజ్వలింప జేసి దగ్ధము చేయసాగెను.

౬౨ ఒకవిభీషణుని భవనమును విడిచి రావణుని బందుగుల భవనముల నన్నిటిని హనుమంతుడు కాల్చి దహింపజేసెనని తెలియవలెను.

౬౩ అప్పుడు హనుమంతుడు సాక్షాత్కాలాగ్నివలె నుండ నతనిని జూచుటకు గూడ రక్కసులు భయపడి తమ ప్రాణరక్షణమునకై పట్టణము వెలుపలికిఁ బరుగులిడి పారిపోవుచుండిరి.

౬౪ ఆ లాంగూలాగ్నిచే దగులబడుచున్న యందమైన గొప్పమేడల పైభాగమునుండి ప్రాణరక్షణము చేసికొనవలయు ననుభ్రాంతిచేఁ గ్రిందకు దుమికి మృతినొందువారలు కొందరును, మేడల పైభాగమునుండి క్రిందకు దూకుటవలన గుండెలు బ్రద్దలయినవారు

కాశ్చి త్తత్పతనా ద్విభిన్నహృదయాః స్సంఛిన్న బాహూరవః
కాశ్చిద్వ్యాల త్తశిఖాభిత ప్తతనవోఽభూవ న్సురద్విట్స్త్రియః
౬౪

స్వాత్మజస్య సహాయార్థ మివ వాయు ర్మహాన్వవౌ
స్వయమగ్నే స్సఖిత్వంతు దర్శయామాస మారుతః. ౬౫

తస్మా త్తత్క్షణఏవ తత్పురమరం దగ్ధం బభూవాఖిలం
క్రందంతో దనుజాః పరస్పర మలం ప్రాహు స్తదైవం పునః
సాక్షా ద్విష్ణురయం నచాభవ దయం శాఖామృగో వస్తుతో
వజ్రీవా ధనదోఽథవా ధ్రువమయం నో వానరోహి ధ్రువమ్.
౬౬

దేవా స్సిద్ధ మహర్షయోఽంబరచరా శ్చాన్యేపి కాలాగ్నినా
తుల్యం భీమతనుం మరుత్సుత మలం సంవీక్షితుం చాపి తే
త్రాసం ప్రాపు రతీవ మోదమపి తే ప్రాపుశ్చ తత్కర్మణః
కించాత్యంతపరాక్రమాన్వితమలం వాతాత్మజం తుష్టువుః. ౬౭

ఏవం మారుతనందనోఽఖిలపురీం పుచ్ఛానలేనాభిత
స్సందీప్యాఽఽశుగతోఽంబుధింజలనిధావగ్నింత్వనిర్వాపయత్

మఱికొందరును, తొడలు చేతులు విరిగెడు వారలు కొందరును, రాక్షసస్త్రీలలో నుండిరి ఇంతియేగాక నలుదిక్కులలో మంటలు చుట్టివేయుటచే నెటు తప్పించుకొన వీలులేక తగులబడు దేహములు గలవారలు కొందరు నుండిరి

౬౫ తన కొడుకునకు సహాయము చేయగలందులకో యనునట్టుల గొప్ప గాలికూడ నా సమయమున వీచుచుండెను అగ్నిహోత్రునకు వాయువు మిత్రుడను విషయమును స్వయముగ వాయువు తెలియ జేసినట్లుండెను

౬౬ అట్లు మహావాయువు వీచుచుండుటవలననే యగ్నిని జల్లార్చుటకు నెవరికిని శక్యము కానందువలన బుర మంతయు నిమిషమాత్రములో దగ్ధమయ్యెను. ఆ రక్కసులు పరస్పరము నొకరి కష్టమును మఱియొక రితోఁ జెప్పుకొని యేడ్చుచు నా యేడ్పులోనే యిటులఁ జెప్పుకొను చుండిరి. ఈ కోతి నిజమైన కోతి గాదు మన దుంప తెంచుటకు సాక్షాద్విష్ణువే యీ కోతిరూపము ధరించివచ్చినది, లేక దేవేంద్రుడే యీ కోతిరూపము ధరించి వచ్చి యుండుననియు, లేక కుబేరు డేమైన నీకోతిరూపమును ధరించి వచ్చెనేమో యనియు నిజమైన కోతి యిదికా దనియు నిటుల వాపోవుచుండిరి

౬౭ అప్పుడు దేవతలు, సిద్ధులు, మహర్షులు, నితరులగు సాధ్య కిన్నర కింపురుషాదులును కాలాగ్నితో సమానుడుగా గన్పడుచు భయంకరా కారము గలిగియున్న యా హనుమంతుని జూచి భయపడుచుండిరి. కాని మిక్కిలి సంతోషమును గూడ నతనిపని వలన బొందు చుండిరి. ఇదియునుంగాక హనుమంతుని విక్రమమును వార లందరు వేనోళ్ళతో గొనియాడుచుండిరి.

౬౮ ఇవ్విధముగ హనుమంతుడు పురమువంతను తన లాంగూలాగ్నిచేఁ గాల్చి మంటలు బాగుగ లేచునట్లు చేసి తన పని పూర్తియయినం దునఁ దన తోకమంటను జల్లార్చుటకై యొక గంతులో సముద్రపు టొడ్డున కేగి సముద్రములోఁ దోకను జల్లార్చెను పిదప కోటి

పశ్చాత్తోఽటికవిప్రకాశసహితాం దందహ్యమానాం పురీం
దృష్ట్వా మారుతి రేవ మాత్మని తదా సంచింతయామాస సః.
౬౮

ధి జ్మాం దుష్టధియంతు భూమితనయాకష్టం త్వసంచింత్యవై
దగ్ధైషా నిఖిలా పురీ కిల మయా ద్రోహః కృత స్స్వామినః
దగ్ధా చే న్మహిజా చ తేన భవితా కార్యం వినష్టం ప్రభో
రారంభస్తు యదర్థ మద్య తదలం నూనం మయా నాశితమ్.
౬౯

నష్టైవావనిజా భవిష్యతి న చాదగ్ధోఽత్ర సందృశ్యతే
క్రుద్ధః పాపమలం కరిష్యతి గురుం హన్యా దతిక్రోధభాక్
నాకార్యం ఖలు దృశ్యతే భువి పరం క్రుద్ధస్య నావాచ్యమ
ప్యస్మాత్క్రోధగుణోఽతి దుర్గుణ ఇతి ప్రాజ్ఞై స్సదా నింద్యతే.
౭౦

ద్రక్ష్యంతే కథ మర్కసూను రనఘౌ తద్రాఘవౌ తే మయా
తస్మా దబ్ధినివాసిసత్త్వనిచయస్యేమాం తనుం దద్మ్యహమ్
నూనం భూమిసుతా వినాశమగమచ్చే త్సర్వనాశో భవే

సూర్యప్రకాశముగ నుండుచున్న లంక వంక జూడగా నా పుర మంతయు నాకాశమున కెగయు మంటలతో మండుచుండుటను హనుమంతుడు చూచి తన మనమునం దిటుల విచారింపఁ దొడగెను

౧౯ లంక నంతను గాల్చి యెంతటి కూడని పనిని నాలోచనలేక చేసితి నని తనకు దానే నిందించుకొనుచు నిట్లు హనుమంతుడు తలచుచుండెను నేను లంకను తగులబెట్టుటవలన లంకలోని యశోక వనమునందున్న సీతకు కష్టము వచ్చునని యాలోచింపకయే పురము నంతను దగ్ధము చేసితిని. నేనెంత స్వామిద్రోహము చేసితిని, సీతయే దగ్ధ మయ్యెడి పక్షమున రామచంద్రప్రభుకార్య మంతయు నష్టము గాఁగలదు. ఛీ! యెవరికొరకై యీ యారంభ మంతయు నయ్యెనో ఆ మూలమయిన వారినే నష్టపరచితిని కదా యని విచారపడుచుండెను

౨౦ రావణుని పుర మంతయు దగ్ధమయ్యెను ఈ నగరమున దగులబడ నిది యొకటికూడ గన్పడదు కాన సీతగూడ నష్టమై యుండును. కోపముగల వాడెంత గొప్ప పాపపు పనినైనను జేయును అతి కోపి యగువాడు గురువునైనను జంపును కోపము గలవానికిఁ గార్యాకార్యవివేకముగాని వాచ్యావాచ్య వివేకముగాని యుండ దనుట నిజము కావుననే ప్రాజ్ఞు లగువారలు క్రోధము మిక్కిలి దుర్గుణమని దానిని నిందించుచుందురు.

౨౧ నే నిట్టి తెలివితక్కువపని జేసి యిటనుండి వెళ్ళి రామలక్ష్మణ సుగ్రీవుల ముఖముల నెట్లు జూడగలను? కాన నేను ప్రాణత్యాగ మిచ్చటనే చేసికొనియెదను సముద్రములో దూకి యందలి గొప్ప జలచరములకు (మత్స్యములు మొసళ్ళు మొదలగువానికి) నా దేహము నాహారమునుగా నిత్తును సీత నశించుట నిజమయ్యెడి పక్షమున సర్వనాశనము తప్పదు (సీత నశించినదని వినుటతోడనే రామలక్ష్మణులు నశింతురు వారల మరణవార్త విని భరతశత్రుఘ్నులు నశింతురు. రామలక్ష్మణులు నశించుటతోడనే సుగ్రీవుడు నశించును. సుగ్రీ

దిత్యాలోచన కారిణోఽతిశుభదం చాభూ న్నిమిత్తం కపేః ౨౧

కించా భూ న్మతి రీదృ గస్య శుభదా రామప్రభావా త్తథా
వై దేహ్యాః కృపయాచ నాదహదయం వైశ్వానరో మాం యతః
నూనం సా పతిదేవతా కథ మియం నష్టా భవే త్కించ మే
లాంగూలం నదదాహ యత్కరుణయా త్వగ్నిః కథం తాం
దహేత్. ౨౨

తదాకాశవాణీ ప్రమోదం విధాతుం
కపిం ప్రాహ శోకం విముంచాధునా త్వమ్
నదగ్ధా మహీజా సుఖేన స్థితా సా
ద్రుతం గచ్ఛ తస్యా స్సమీపం పున స్త్వమ్.
తచ్ఛ్రుత్వా వచనం తుష్టో భూమిజా మక్షతాం తదా
విదిత్వా మారుతి స్తత్ర పున ర్గంతుం సముద్యతః. ౨౩-౨౪

ఆశ్చర్యరామాయణే సుందరకాండే

దశమస్సర్గ స్సమాప్తః.

వుడు నశించుటతోడనే వానరు లందరు నశింతురు. (ఈ విధముగ సూర్యవంశము వానరవంశము నశించుట తప్పదని భావము) ఇట్లాలోచించుచున్న హనుమంతునకు గొన్ని శుభశకునములు గోచరించెను

౨౨ పిదప హనుమంతునకు శుభప్రద మయిన మతి యుదయించెను (ఏమన) రామచంద్రమూర్తి యొక్క ప్రభావము చేతను గాని లేక సీతయొక్క కృపారసము చేతనుగాని యగ్ని నన్నే దహింప నప్పుడు మహాపతివ్రతాతిలక మగు సీత నెట్లు అగ్ని గాల్చును? ఏసీత యొక్క కరుణయుండుటవలన నాతోకనుగూడా నగ్ని తగుల పెట్టినపుడు ఆ సీతనుమాత్ర మెట్లు అగ్ని దహింపచేయును. నా యాలోచన తెలివితక్కువయాలోచన యని యనుకొనెను.

౨౩-౨౪ ఆ సమయముననే యాకాశవాణి హనుమంతునకు సంతసమును గలుగ జేయుటకై హనుమంతు నుద్దేశించి యిటులఁ బలికెను హనుమంతా! నీవు దుఖింపఁబనిలేదు. సీత నష్టము కాలేదు. సుఖముగా నుండెను నీవు తిరిగి ఒకపర్యాయము సీతను సందర్శించుటకామెసమీపమునకు శీఘ్రముగ వెళ్ళుము, అనెను ఆ యశరీర వాణి వచనములను హనుమంతుడు విని సీత సుఖముగ నున్నదని వినుటచే గొప్ప సంతోషము గలవాడై హనుమంతుడు సీతయొక్క సమీపమునకుఁ దిరిగి వెళ్ళుటకై ప్రయత్నములో నుండెను.

ఆశ్చర్యరామాయణమున సుందర కాండమున

పదియవసర్గ సమాప్తము.

## ఏ కా ద శ స్స ర్గః

పశ్చా ద్వాయుసుతోఽంబురాశినికటా న్నిర్గత్య గత్వా ద్రుతం
దృష్ట్వా భూమిసుతాం సుఖస్థితిమతీం చాశోకమూలే స్థితామ్
నత్వా ప్రాహ శుభాననేఽద్య భవతీం పశ్యామి దిష్ట్యాత్వహమ్
భూజాతేఽద్య మయా పురస్య దహనం త్వాలోచ్య నాకారి
యత్. ౧

తచ్ఛ్రుత్వా జనకాత్మజా పవనజం ప్రాహైవ మేత ద్ధ్రువం
కార్యం సాధయితుం త్వమేవ బలవా నేకః సమర్థ స్త్వభూః
కించైషోఽపిబలోదయ స్తవ పునర్జ్ఞానం యశస్యో భవే
దిష్ట్యా త్వామపి వహ్న్యుత స్త్వ మధునా పశ్యామ్యహం తు
ధ్రువం. ౨

శ్రీరామోఽపి సమేత్య తూర్ణ మభితో లంకాంశరై స్సంకులాం
కుర్యా చ్చేద్యది తస్య తత్తు సదృశం నూనం భవే న్మారుతే
కించేమం దశకంధరమ్ నిజశరై రాశీవిషాభోపమై
ర్హత్వామాంయదిచేన్నయే త్తదపి తద్యోగ్యం మరున్నందన!. 3

గత్వాఽద్యాహవశూర రాఘవవిభో స్సర్వం భవాన్నైవదేత్
ఏవం భూతనయార్థితః పవనజః ప్రాహైవ మార్యాం పునః
క్షిప్రం త్వేష్యతి రాఘవోఽత్ర కపిభి స్సౌమిత్రిణా సంయుతో
హత్వా రావణ మాశు తేఽపనయితా శోకంభవే ద్రాఘవః.౪

## పదునొకటవసర్గ ప్రారంభము

౧ పిదప హనుమంతుడు సముద్ర సమీపమునుండి బయలుదేరి శీఘ్రముగ సీత యొద్ద కేగి యశోక వనమున క్షేమముగ నున్న యామెను దర్శించి నమస్కరించి యిటుల బలికెను. తల్లీ! నేను జేసిన పుణ్య విశేషముచే క్షేమముగ నున్న నిన్ను దిరిగి చూడగలిగితిని. (ఏలనన నే నాలోచన లేకుండ లంకనంతను గాల్చితిని. (నీకుఁ బ్రమాదము కలుగకుండ నుండుట యదృష్టమని భావము.)

౨ ఆ హనుమంతుని వచనములను విని సీత యిటు లతనితో పలికెను. ఆంజనేయా! యీ కార్యమును చేయ సమర్థుడవు నీ వొకడవే గాని యితరు డెవ్వడును జేయలేడు. నీ బలాతిశయముగూడ యశస్కరమయినది. నీ తోకను గాల్చినను నీ కగ్ని వలన భయములేకుండుటయు నిన్నిటుల నేను జూడగలుగుటయు గూడ నదృష్టమని చెప్పవగును.

3 ఆంజనేయా! రామచంద్రమూర్తియో తొందరగ నిచటకు వచ్చి శరవర్షములచే లంకను సంకులపరచి సర్పతుల్యములగు బాణములను బ్రయోగించి రావణునిఁ దెగటార్చినను నది యాయనకుఁ దగినపనియై యుండునుగాని యీ పనిమాత్రము నీవలనఁ దప్ప నితరుల వలన గా నేరదు.

౪ ఆంజనేయా! నీవిపుడు వెళ్ళి యుద్ధశూరుడగు రామచంద్రమూర్తితో నా స్థితిగతులను గూర్చి చెప్పవలయును సుమా! అని యిటుల సీత కోరగా హనుమంతు డామెతో నిటులఁ బలికెను తల్లీ! నీవు వ్యసన పడకుము. నేను చెప్పెదను చెప్పుటతోడనే రామచంద్రమూర్తి సుగ్రీవాది వానరుల తోడను లక్ష్మణుని తోడను గూడి యిచటకు క్షణమాత్రములో వచ్చి రావణుని సమూలముగ దెగటార్చి నీ దుఃఖమును బోగొట్టి నిన్ను దన పురమునకు దీసికొనిపోవును నీవు దుఃఖింపకుము.

భూమిజేఽనలతాపస్తు యన్నిమిత్తోన్నమేఽభవత్
తన్నిమిత్త మహం వచ్మి శృణు తజ్జనకాత్మజే. ౫

యన్నామ సంస్మృతివశాత్తు విధూతపాపా
స్తాపత్రయానల మలం మహిజే తరంతి
తస్యైవ రాఘవవిభోః కిల దాసభూతం
కిం మాం దహేత్ప్రకృతిభాగనలోఽయ మద్య. ౬

ఇత్యుక్త్వాఽవనిజాం నత్వా తదనుజ్ఞా మవాప్య సః
ప్రయాణాభిముఖ స్తస్థౌ రామచంద్రాంతికం పునః. ౭

తతోఽంగులీయకం సీతా, పత్యా ప్రేషిత మాత్మనే
దత్వా మారుతయే ప్రాహ, పత్యై దేయం పున స్త్విదమ్. ౮
తతో మరుత్సుతః ప్రాప్య తదనుజ్ఞాం వినిర్గతః
అరిష్టశైలనికటం సమేతిస్మ తదంతరే
బ్రహ్మర్ష్యభిముఖ స్తస్య సమాలింగ్య చ మారుతిం
సంశ్లాఘ్య చ ముహు స్తస్మై దదౌ సన్మానపత్రికామ్
యత్కృతం తేన లంకాయాం తత్సర్వం యత్ర సూచితమ్
విధే రనుజ్ఞాం సంప్రాప్య మారుతి ర్గర్వసంయుతః
సీతాసందర్శనం కార్యం వినా స్వేనాఽపరేణ తు
కర్తుం త్వశక్యం మన్వాన స్త్వరిష్టగిరి మాగతః
సర్వాంతర్యామి రామోఽపి మారుతే ర్ధురహంకృతిం
విజ్ఞాయ మునిరూపేణ గిరౌ తప్యం స్తపో యథా
స్థితస్తదాఽఽహ తం వీక్ష్య తాపసం పవనాత్మజః.
౯-౧౦-౧౧-౧౨-౧౩

౫ తల్లీ! నే నగ్నిచే నేకారణమువలన దహింపబడకుండ నుంటినో ఆ కారణమును జెప్పెదను వినుము.

౬ తల్లీ! ఏరామచంద్రునినామము స్మరించిన వారలను సయితము తాపత్రయ మనెడి యగ్ని తాపము కలుగజేయకుండ నుండునో, ఆ రామచంద్రుని దాసుడనగు నన్నుమాత్రము ఈ ప్రాకృతమయిన యగ్ని యెట్లు దహించును?

౭ హనుమంతుడు పైవిధముగఁ జెప్పి యామెకుఁ దిరిగి నమస్కరించి యామె యనుజ్ఞ నొంది రామచంద్రమూర్తియొక్క సమీపమునకు బోవుటకుఁ బ్రయాణాభిముఖుడై యుండెను.

౮ ఆ సమయమున సీతాదేవి తన భర్తచే హనుమంతుని ద్వారా గుర్తు కొఱకై తనకుఁ బంపబడిన ముద్రికను రామచంద్రమూర్తికే యిచ్చి వేయుమని చెప్పి సీత యా ముద్రికను హనుమంతున కిచ్చెను.

౯-౧౦-౧౧-౧౨-౧౩ పిమ్మట హనుమంతుడు సీతయొక్క యనుజ్ఞ నొంది యచటనుండి బయలుచేరి త్రికూట పర్వతసమీపమునకు వచ్చుచుండ బ్రహ్మదేవుడు మధ్యమార్గములో హనుమంతునితో గలసి హనుమంతుని గౌగలించుకొని దొడ్డపని చేసితి వని యతనిని గొనియాడి లంకలో హనుమంతుడు చేసిన పనులను దెలియజేయు నొక సన్మానపత్రమును వ్రాసి హనుమంతున కిచ్చి గౌరవింపఁ బిదప బ్రహ్మయొద్ద సెలవునొంది సీతాసందర్శనరూపమయిన యీగొప్ప పనిని నేను దప్పనింక నెవ్వడును జేయలేడను మహాగర్వముతో గూడినవాడై యరిష్టపర్వతమునకు వచ్చెను. శ్రీరామచంద్రమూర్తి సర్వాంతర్యామి గాన హనుమంతుని హృదయములోఁ బ్రవేశించిన దురహంకారమును దెలిసికొని భక్తు డహంకారముతోఁ జెడిపోవునని తలచి తాను మునిరూపములో నా పర్వతమునం దొక యాశ్రమమునఁ దపము చేయుచున్నటు లచటనుండెను. హనుమంతుడు నాపర్వతము మీది కేగి యాశ్రమమున దపముచేయుచున్న యామునీశ్వరునిఁజూచి యమ్మునితో నిటులఁ బలికెను.

పిపాసార్తో౽హం జలం చే దిహాసీ
న్మునే మే వర త్వం కృపాపూర్ణదృష్ట్యా
ఇతి ప్రార్థిత స్తన్మని ర్హా స్తసంజ్ఞాం
చకారాంతికే సద్ధ్రదో స్తీతి తస్మై ౧౪

ఆత్మాగమనకాలే తు దత్తాం భూమిజయా పురః
ముద్రికాం బ్రహ్మణా దత్తాం పత్రికా మంతికే మునేః
సంస్థాప్య గతవాం స్తత్ర జలం పాతుం మరుత్సుతః ౧౫

ఏతస్మి న్సమయే హాని ర్నిక్షి ప్తంభువి తేన తత్
అంగులీయక మాదాయ ప్రాక్షిప త్స్వకమండలౌ
నిపీయ మారుతి ర్నీరం మునే రంతిక మాగతః
అదృష్ట్వా ముద్రికాం తత్ర మునిం పప్రచ్ఛ ముద్రికామ్
ప్రాహ సోథ మునిశ్చాపి ముద్రికాం తే కమండలౌ
ప్రాక్షిపం త్వం గృహాణేతి ప్రోక్తో మారుతనందనః
సమాదాతుం చ తాం తత్ర స్వహస్తం ప్రాక్షిప చ్చ సః.
౧౬-౧౭-౧౮-౧౯

కమండలుజలే తత్ర సమరూపా స్తు ముద్రికాః
సహస్రశః స్థితా వీక్ష్య విస్మితః ప్రాహ మారుతిః ౨౦
మహర్షే కిమిదం చిత్ర మనేకా ముద్రికా స్సమాః
జలే స్థితాః ప్రదృశ్యంతే మదీయా ముద్రికా పునః
ఏతాసు ముద్రికా స్వద్య కథంజ్ఞాతుం చ శక్యతే
కిం చైతా ముద్రికా స్త్వత్రసరూపా శ్చ కథం స్థితాః
౨౧-౨౨

౧౪ ఓ మునీశ్వరా! నాకుఁ జాల దాహ మగుచున్నది. ఇక్కడ నెక్కడ నయినను జలమున్నదేమో దయయుంచి చెప్పుమని హనుమంతు డడుగగా నమ్మునియును సమీపములో నొక జలాశయము (కోనేరు) ఉన్నట్లు తనచేతితో సంజ్ఞచేసి చెప్పెను.

౧౫ పిదప హనుమంతుడు తాను బయలుచేరివచ్చునపుడు సీత తన చేతి కిచ్చిన రామముద్రికను బ్రహ్మయిచ్చిన సన్మానపత్రమును ముని సమీపమునం దుంచి నీరు త్రాగుటకై కోనేటికి వెళ్లి యచ్చట జలపానము చేయుచుండెను.

౧౬-౧౭-౧౮-౧౯ ఇంతలోపల మునీశ్వరుడు నేలమీదను తన సమీపములో హనుమంతు డుంచిపోయిన రామముద్రికను దీసి తన కమండలుజలములో నుంచెను. పిదప హనుమంతుడు నీరుత్రాగి తిరిగి ముని సమీపమునకు వచ్చి చూచుసరికి ముద్రిక కన్పడనందున ముద్రికను గూర్చి ముని నడిగెను. మునీశ్వరుడు నీ ముద్రికను నాకమండలువులో దాచిపెట్టితిని, నీవు తీసికొనుమని చెప్పగా, హనుమంతుడు ముద్రికను దీసికొనుటకై తనచేతినిఁ గమండలువులో నుంచెను.

౨౦ ఆ కమండలు జలములో సమానరూపము గల ముద్రికలు వేలకొలది యుండగా వానినిఁ జూచి హనుమంతు డాశ్చర్యపడి యామునితో నిటులఁ బలికెను.

౨౧-౨౨ ఓ మహర్షీ! ఇది యేమి చిత్రము. ఈ కమండలువులో వేలకొలది ముద్రికలు కన్పడుచుండెను. అవి యన్నియు నేక రూపములుగా నుండెను. నాముద్రిక యేదియో యిన్ని ముద్రికలలో నెట్లు తెలిసికొన వీలగును? ఇదియునుంగాక యీ ముద్రిక లన్నియు నిచ్చట నెట్లుండెను? అని హనుమంతుడు ప్రశ్నించెను.

తచ్ఛ్రుత్వా వచనం ప్రాహ మారుతిం తాపసోత్తమః
ఇతః పురా కపే, ర్ధ్యాన మవతారా స్సహస్రశః
రామస్య తు గతా స్తేషు సీతా మన్వీక్ష్య వానరాః
భవాదృశా స్సమాగత్య ముద్రికాభి స్సమం త్విహ
మదంతికే వినిక్షిప్య ముద్రికా స్తు గతాః పురా
సీతాం సందృష్టవా నేక స్త్వ మేవ నహి వానర
తస్మా త్త్వదీయ మధునా జ్ఞా త్వైతే ష్వంగులీయకం
గృహాణేతి తదా ప్రోక్తః పావని ర్లజ్జయాన్వితః
త్యక్త్వా చాహంకృతిం చిత్తే కాంచి దాదాయ ముద్రికాం
కింక ర్తవ్యత్వమూఢ స్స న్నిర్జగామ తతః పునః
౧౩-౧౪-౧౫-౧౬

అరిష్టశిఖరం ప్రాప్య దృష్ట్వా జలనిధిం తతః
తదీయ ముత్తరం పారం గంతుం వేగం విధాయ సః
ఉత్పపాత సభ స్తూర్ణం హనూమా న్గమనోన్ముఖః ౧౭

తద్వేగోన్మథితా శ్శైలసంస్థితాః పాదపాః పునః
నిపేతు ర్భువి వజ్రేణ నిహతా గిరయో యథా. ౧౮

ఆకాశం గ్రసమానవ త్పవనజ స్తారాపతిం వోల్లిఖ
న్సూర్యాదిగ్రహమండలాన్విత నభోహారీవ ఖే సంచరన్
కర్ష న్వాఽబ్దచయం తు తత్ర తు విశ న్జాతు ప్రకాశం గతో
గుప్త స్తత్ర తు జాతు చంద్ర ఇవ ఖే సంలక్ష్య తే స్మ ధ్రువమ్
౧౯

౨౩-౨౪-౨౫-౨౬ ఆ వాక్యములను విని యమ్మునీశ్వరుడు హనుమంతుని తో నిటులఁ బలికెను. ఓ వానరోత్తమా! యిదివరకు వేలకొలది రామావతారములు గడచినవి. ఒక్కొక యవతారకాలమున సీతను జూచి నీవంటి వానరులు ముద్రికలతో గూడ నిచ్చటకు వచ్చి నా యొద్దను ఆముద్రికల నుంచి వెళ్ళుచుండెడివారు. నీవొక్కడవే సీతను లంకకు వెళ్ళి చూచివచ్చినవాడవు కావు. నీవంటి వార లనేకు లుండిరి. అందువలన నీ యుంగర మేదియో నీవే తెలిసికొని తీసికొని వెళ్ళుమని చెప్పగా, హనుమంతుడు సిగ్గుపడి నేనే లంక కేగి సీతను జూచినవాడను, రెండవ వానివలన నిది శక్యము కాదని తన మనమునందున్న గర్వమును విడిచి యా ముద్రికలన్నియు నొక టిగానే యుండుటవలన నొక్క ముద్రికను దీసికొని యేమి చేయుటకు దోచక యచటనుండి బయలుదేరెను.

౨౭ పిమ్మట హనుమంతుడు అరిష్టపర్వతశిఖరము నెక్కి యచటనుండి భయంకరముగ నున్న సముద్రమును జూచి యా సముద్రముయొక్క యవతలి యొడ్డునకు వెళ్ళుటకుఁ దగిన వేగమును జేసి యాకసమున కెగిరి హనుమంతుడు గమనోన్ముఖు డయ్యెను.

౨౮ హనుమంతుని యూరువేగముచే నప్పుడు పర్వతమునందలి చెట్లు పై కెగిరి నేలమీద బడుచుండ వజ్రాయుధముచే దెగగొట్టబడిన రెక్కలు గల పర్వతములు నేలగూలు చున్నట్లుండెను.

౨౯ పిదప హనుమంతుడు గగనమున కెగిరిపోవుచుండ నాకసమును మ్రింగునో యనునట్లును, చంద్రుని గీరునో యనునట్లును, సూర్యాది గ్రహమండలములతో గూడిన యాకాశమును హరించునో యను నట్లును, మేఘములను జీల్చునో యనునట్లును హనుమంతుడు గోచ రించుచుండెను. మఱియు మేఘమండలములో (మబ్బులలో) బ్రవేశించి హనుమంతుడు వెళ్ళుచున్నందున నొకప్పుడు కానరాక, యొకొక్కసారి కన్పడుచు మబ్బుల నడిమిచంద్రునివలె నాకసమున హనుమంతుడు గన్పడుచుండెను.

ఆగచ్ఛ జ్జలధిస్థితం గిరివరం మైనాక మన్వీక్ష్య సః
సంస్పృ శ్యాత్మక రేణ మారుతసుతో వేగే మరుత్సన్నిభః
జ్యాముక్తాశుగవ ద్విజ న్నతిరయా చ్ఛైలం మహేంద్రంపున
ర్దృష్ట్వాథో నినదం శ్చ ఖా దవత తారాద్రి ద్రుతం మారుతిః
౩౦॥

శ్రుత్వా తన్నినదం సుతుష్టహృదయా స్త్వత్యాంతికం మారుతే
స్తే సర్వే పరివార్య వానరవరా స్తూపాయనై రన్వితాః
పృత్య ర్చ్యాపిచ తం సుఖాగతి మథో పప్రచ్ఛు రత్యుత్సుకాః
పశ్చాత్తా నభినంద్య మారుతిరపి ప్రాహాంగదాదీన్ముదా.
౩౧॥

దృష్టా భూమిసుతా త్వశోకవనికాసంస్థా కపీంద్రా! మయా
ఘోరాభిస్తు నిశాచరీభి రనిశం సంరక్ష్యమాణా సతీ
శ్రీరామస్య కృపారసేన భవతా మాశీర్బలే నాపిచ
ప్రోత్తుంగాద్భుతహేమసౌధసహితా లంకా చ దగ్ధా మయా
అశోకవనికా సర్వా సమూలోత్పాటితా మయా
కోటిశో నిహతా స్సంఖ్యే మయా రాత్రిచరాః పునః
దశాననసుత శ్చాపి నిహతో௨క్షకుమారకః
సంభాషితో దశాస్యోపి మయా సదసి వానరాః
ఇతి సంక్షేపత స్త్వాక్త్వా విశేషేణ కపీన్ప్రతి
ఆరభ్య నిర్గమం స్వస్య పున స్తత్రాగమావధి
ప్రవృత్త మఖిలం తేభ్యః ప్రాహ సోప్యానుపూర్వికమ్.
౩౨-౩౩-౩౪-౩౫॥

౩౦౪ ఇట్లు హనుమంతుడు గగనమార్గమున మహావేగముగ వచ్చుచు సముద్రిమువిూద నున్న మైనాకపర్వతమును జేతితోఁదాకి వింటినారి నుండి విడువబడిన బాణమువలె వాయువేగమున బోవుచు సముద్రపు టవతలి యొడ్డునంగున్న మహేంద్రిపర్వతమును జూచి యాకాసము బ్రిద్ద లగునట్లు పెద్దగ నరచి క్రిమముగ నాకసమునుండి యాపర్వతము విూదికి దిగెను

౩౧౪ ఆ హనుమంతుని సింహనాదమును, హనుమంతు డెప్పుడు జూతుమా యను కోరికగల వానరవీరులు విని సంతుష్టాంతరంగులై హనుమంతుని సమీపమునకు ఫలమూలాదిరూపక మయిన కానుకలతో కూడి వచ్చి హనుమంతుని సత్కరించి స్వాగత మిచ్చి కుశలప్రిశ్న లడుగు చుండిరి ఆ వచ్చిన వానరవీరు లయిన అంగదుడు మొదలగు వారిని హనుమంతుడు గూడఁ దిరిగి గౌరవించి యిట్లు చెప్పఁ దొడగెను

౩౨౪-౩౩-౩౪-౩౫౪ ఏమి చెప్పునో యని తహతహలాడు వానరుల మనస్సులు కుదుటబడుటకుఁ జూచితి సీత నని రెండుమాటలలో సారాంశము చెప్పి పిదప విస్తరించి చెప్పుచుండెను వానరులారా! అశోకవనమధ్యమునందు భయంకరరాక్షసస్త్రీలచే రక్షింప బడు చున్న సీతను రామానుగ్రిహముచేతను మీ పెద్దల యాశీర్వలము చేతను సందర్శించుటయే కాక గొప్ప గొప్ప బంగారు మేడలతోఁ గూడియున్న లంక నంతను గూడ గాల్చి వచ్చితినని చెప్పెను వానరులారా! ఇంతియే కాక రావణునకుఁ బ్రియమైన అశోక వన మంతయు సమూలముగఁ బెల్లగించి పారవేసితిని. ఆ సమయమున నా కడ్డము వచ్చిన కోట్లకొలది రక్కసులను హత మార్చితిని రావ ణుని కుమారుడయిన అక్షకుమారుని జంపితిని ఇంతియే కాదు. రావణునితోఁగూడ సభాస్థలమునసే మాట్లాడితిని ఇట్లు సంక్షేప ముగ హనుమంతుడు వానరులతోఁ జెప్పి పిదప దాను బయలు దేరినది మొదలు తిరిగి తాను వానరులను గలియు వరకు జరిగిన వృత్తాంతము నంతను విశేషముగ నానుపూర్వికముగా వానరులకుఁ జెప్పెను.

ఏవ ముాహ కపీ న్దృష్ట్వా ద్ధనూమా న్వానరో త్తమాః
స్వభావా దేవ తన్వంగీ భూమిజాద్య విశేషతః
తద్వియోగా త్కృశాత్యంతం రామసందర్శనోత్సుకా
సదా శోకపరాధీనా స్థితాఽశోకవనేఽధునా
యదతోఽనంతరం కార్యం భవద్భి రవసాద్యతామ్. ౩౬-౩౭౪

తచ్ఛ్రుత్వా వచనం కపీన్ద్రితి వచః ప్రోహోథ తా నంగద
స్సీతాదర్శనకృ త్సమీరణసుతం త్వేకం వినా వానరాః
శ్రీరామాంతిక మద్య వానరచయ స్త్వైతస్య సర్వస్య నో
యుక్తా తత్ర గతి స్త్వితి ధ్రువమహం మన్యేఽద్య సంచింతితే.
౩౮౪

కించై తేన హనూమతా వినిహతా ఏవాశరాః కోటిశో
యత్కార్యం తదశేష మవ్యయ మలం కృత్వాఽఽగతో
మారుతిః, దృష్టా భూమిసుతా పరం తు మహిజాఽఽ
సీతా సచాభూదితి, శ్రీరామాయ నివేదనం నహిపరం
యుక్తంతు సంచింతితే.

విక్రాంతౌ ప్లవనేపి వాఽత్ర భవతాం తుల్యాస్తు కశ్చిద్ధ్రువం
నో దేవే ష్వసురేషు వా కపివరా స్సంచింతితే దృశ్యతే
తస్మా దాశుగతా వయం కతిచన ప్రాజ్యాం మహీజాం ద్రుతం
చాదాయాథ పరంవ్రజేమ నికటం శ్రీరామచంద్రప్రభోః.
౩౯-౪౦౪

౩౬-౩౭. పిదప హనుమంతుడు వానరులతో సీతను గూర్చి యిట్లు చెప్పఁ దొడగెను సీతాదేవి స్వభావముచేతనే కృశాంగియై యుండెను. భర్తృవియోగముచే నిపుడు మఱింతఁ గృశించినదై రామచంద్రమూర్తి నెప్పుడు చూతునా యని కుతూహలముతో నుండినను బహుదుఃఖముతో నశోకవనమునందు రక్కసులచే బాధపెట్టబడు చుండెను. ముందు జరుగవలసిన పనిని మీరే యాలోచించి చెప్పు డనియెను.

౩౮. ఆ హనుమంతుని వచనములను విని యంగదుడు పిదప వానరులతో నిటులఁ బలికెను. సీతను సందర్శించి వచ్చిన హనుమంతు డొకడు తప్ప మిగిలిన వానరసమూహ మంతయు రామచంద్రమూర్తి సమీపమునకు వెళ్ళుట యంత మంచిది కాదని నేను దలంచుచుంటిని.

౩౯-౪౦. ఇదియుంగాక యొక పక్షమున మన మందరము రామచంద్రమూర్తియొద్దకు వెళ్ళుపక్షమున నా కొక యాలోచనము పొడగట్టుచుండెను. (అది యేదనగా) మన హనుమంతుడు లంకలోని రక్కసులలో గోట్లకొలది రక్కసులను హతమార్చియే వచ్చెను. గావునను లంకను దగుల బెట్టుట మొదలగు చేయదగిన పనులలో జాల మట్టుకు మన హనుమంతుడే చక్కబెట్టి వచ్చినందువలనను, సీతను జూచి మట్టుకు వచ్చినాముగాని తీసికొని రాలేదని రామునితోఁ జెప్పుట యుక్తముగా గనపడనందువలనను, బరాక్రమములో గాని, యెగిరి వెళ్ళుటలోగాని మీతో సమానుడు దేవదానవులలో గూడ లేనందువలనను, మనలో గట్టి వారలము కొందఱము తిరిగి లంకకు వెళ్ళి సీతను దీసికొనివచ్చి పిమ్మట రామచంద్రమూర్తి యొద్ద కేగుదమని నా యభిప్రాయము. మీ యభిప్రాయములనుగూడ జెప్పు డనియెను.

తచ్ఛ్రుత్వా జాంబవా నాహ వాలిపుత్త్ర మిదం వచః
యదుక్తం భవతా నూనం సమ్యగేవాస్తి చాంగద
పరంతు రామనికటం ద్రుతం గత్వాఽఖిలం పునః
ఉక్త్వాచ రాఘవం తస్య మత మాశ్రిత్య వానరైః
క్రియతాం భావికార్యంచే త్యువాచ వచనం హితమ్
తచ్ఛ్రుత్వా వచనం సర్వే వానరా స్సాధు సాధ్వితి
వదంతో గమనాయాశు మతిం చక్రు ర్మహాబలాః.
౪౧-౪౨-౪౩-౪౪

ఆశ్చర్య రామాయణే సుందరకాండే
ఏకాదశ స్సర్గ స్సమాప్తః

## ద్వాదశ స్సర్గః

పశ్చా ద్వాయుసుతః కపీన్ప్రతి వచ స్సంతుష్టచిత్తోఽఖిలా
న్యుష్మాభి ర్మధు సేవ్యతాం మధువనేఽభీష్టం యథావానరాః
యుష్మాకం పరిపంథిన స్త్వహ మలం సంతాడయిష్యా మ్యరం
తచ్ఛ్రుత్వా వచనం తు సాధునినదం చక్రు శ్చ తే వానరాః. ౧

పశ్చా ద్వాలిసుతోఽపి తా న్కపివరా న్ప్రాహ ప్రసన్నో వచో
వాక్యం కార్యకృత స్సమీరణసుత స్యావశ్యకార్యం యతః
నిర్గచ్ఛంతు తతో ద్రుతం మధువనం సర్వే భవంత స్త్వితి
ప్రోక్తాస్తేన ముదాన్వితాః కపివరా స్సర్వే వనం నిర్గతాః. ౨

౪౧-౪౨-౪౩-౪౪ ఆ యంగదునిమాటలను విని జాంబవంతుడు లేచి యిట్లు చెప్పెను. ఓ యంగదా ! నీవు చెప్పిన దంతయును బాగుగనే యున్నది కాని, రామచంద్రమూర్తి యొద్ద కేగి జరిగిన వృత్తాంతము నంతను వారికిఁ జెప్పి యాయన యొక్క సమ్మతిమీదను జరుగ వలసిన పనిని వానరులు చేయుట మంచిదని నాయభిప్రాయము. మనము స్వతంత్రించి సీతను దీసికొనిపోయినచో సీతను జూచి రమ్మని చెప్పితిని కాని తీసికొని రమ్మని చెప్పితినా యని యను నేమో ? కాన ముందుగ రామునియొద్ద కేగుటయే మంచిదని జాంబవంతుడు చెప్పెను. జాంబవంతునిమాటలను వానరులు విని బాగుబాగని సాధువాదములను జేయుచు రామచంద్రమూర్తి సన్నిధికి వెళ్ళుటకే నిశ్చయించిరి.

ఆశ్చర్య రామాయణమున సుందరకాండమున

పదునొకటవసర్గము సమాప్తము.

---

## పండ్రెండవసర్గ ప్రారంభము

౧ పిదప హనుమంతుడు సంతోషముతో గూడిన మనస్సు గలవాడై వానరులతో నిటులఁ బలికెను. ఓ వానరులారా ! మీరలు మధువన మున కేఁగి యచ్చటు మీ యిష్టము వచ్చునట్లు మద్యమును సేవింపుడు. మీకు వనపాలకులుగా నుండువార లెవ్వరయిన నడ్డువచ్చినచో నేను వారలను జచ్చునట్లు కొట్టెదను, అని హనుమంతుడు చెప్పగా వానరు లందరును సాధునివాదములను (బాగుబాగని కేకలను) జేసిరి.

౨ పిమ్మట వాలిపుత్రుడగు నంగదుడు కూడ ప్రసన్నుడై వానరులతో నిటులఁ బలికెను. వానరులారా ! రామకార్యమును జక్కపెట్టిన హనుమంతుని వచనమును మన మవశ్య మంగీకరింపవలసి యుండును గాన మీరలందరు వెంటనే హనుమంతుడు చెప్పినట్లు మధువనము నకు బయలుడేరుడని యువరాజయిన అంగదుడుకూడ జెప్పి వెంటనే వానరు లందరును సంతోషముతో మధువనమునకు బయలుదేరిరి.

ప్లవంతో నినదంత శ్చ వానరా స్తే మహాబలాః
ద్రుతం మధువనం ప్రావ్య సాలా నాక్రమ్య సంస్థితాః
పీత్వా మధూని రసవత్ఫలాన్యపి చ భుంజతే. ౩

పశ్చా త్తద్వనపాలకాం స్తు కపయ స్త్వాత్మాపరోధాచరా
న్సంతాడ్యాశు మధూని పాణిభి రలం తే ద్రోణమాత్రాణి చ
ఆదాయాశు నిపీయ తన్మధుమదవ్యాప్తా స్ఖలంతోఽవనౌ
విస్మృత్యాత్మ పతంతి కేచన మిథో నిందంతి గర్జంతి చ. ౪

పశ్చా త్తత్సూర్యజమాతులో దధిముఖ స్త్వాగత్య తా న్వానరా
న్క్రుద్ధ స్స న్నవరుధ్య తై రభిహతో నిష్పిష్టసర్వాంగకః
ముక్త స్తై రతికష్టతో ద్రుతగతి స్స్వైయై ర్యయౌఽథావ్రజ
ద్యత్రాసీ త్కపిరాజసూర్యతనయ స్తద్రాఘవాభ్యాంయుతః౫

ఆగత్యాంజలి మాచర న్దధిముఖో నత్వాఽర్కజం ప్రాహ
తమ్, రాజంస్తే మధునామకం వన మహాపైతామహం
వానరైః, సర్వం నాశిత మద్య దక్షిణదిశం యే ప్రవ్రజు
ర్వానరాః, వీరై స్తై ర్వనపాలకా శ్చ నిహతా స్స్వామీరి
ముఖ్యైః ర్భృశమ్. ౬

తచ్ఛ్రుత్వా వచనం తస్య సుగ్రీవః ప్రాహ రాఘవౌ
వచో దధిముఖస్యేదం యువాభ్యాం చ శ్రుతం ఖలు. ౭

౩ ఇట్లు వానరులు బయలుదేరి గంతులు వేయుచు కేకలు పెట్టుచుఁ గడు శీఘ్రముగ మధువనమును ప్రవేశించి చెట్ల నాక్రమించి యిష్టము వచ్చినట్లు మద్యమును ద్రావి మధురములయిన ఫలములను భుజించు చుండిరి.

౪ పిమ్మట వనపాలకులుగా నుండువారలు వచ్చి యడ్డగింపగా వార లను జావ చితగ గొట్టి కుంచెడు కుంచెడు మద్యమును జేతులతో తీసికొని త్రాగుచు మధుమదముచే నొడలు తెలియక తొట్రుపడుచు నేలఁ బడుచుఁ గొందరు పరస్పరము (ఒకరి నొకరు) దూషించు కొనుచు గర్జించుచునుండిరి.

౫ పిమ్మట సుగ్రీవుని మేనమామ యగు దధిముఖు డను వనపాలకాధ్య క్షుడు పరుగు లిడుచు వచ్చి వానరులను గోపించుచు నడ్డగింపగా వానరులు దధిముఖునిమీద గలియబడి శరీర మంతయుఁ జూర్ణము చూర్ణముగ నలుగకొట్టి యెట్టకేలకు నతి కష్టముచే నతనిని విడచి పెట్టగా వనపాలకులలో గూడ బరుగు లిడుచు రామలక్ష్మణ సుగ్రీవు లున్న ప్రస్రవణ పర్వతమునకు వచ్చెను.

౬ ఇట్లు దధిముఖుడు వచ్చి యంజలి ఘటించి సుగ్రీవునకు నమస్కరించి యిటుల నతనితో విన్నవించెను రాజోత్తమా ! నీ పితృ పితామహుల నాటినుండి సంరక్షింప బడుచున్న నీ మధువనము నేటితో వానరులచేత నాశనము చేయబడినది ఆ వానరు లెవ్వరన, సీతాన్వేషణమునకయి దక్షిణ దిక్కునకు వెళ్ళిన హనుమదాదులయి యుండిరి. అంగదుడు మొదలగు వానరవీరులు మధువనమును బాడుచేయుటయే గాక వనపాలకులుగా నున్న వీరి నందరినిఁ జావ జితగ గొట్టిరి.

౭ ఇట్లు దధిముఖుడు చెప్పగా విని సుగ్రీవుడు రామలక్ష్మణులతో నిటులఁ బలికెను. ఓ రామలక్ష్మణులారా ! దధిముఖుడు చెప్పిన మాటలను మీరుకూడ వినియుంటిరి కదా ? (దక్షిణ దిక్కుకు వెళ్ళిన వానరు లింకను రాలేదని మన మింతదనుక విచారించు చుంటిమి.) వానరులు వచ్చినట్లు వీని మాటలచేఁ దెలిసెను గదా యని భావము...

నూనం తే కృతకృత్యతా ముపగతా ఏవాగతా స్తద్వనం
నోచే దీదృగుపక్రమో న భవితా తేషాం కపీనాం ధ్రువం
సంప్రాప్తం చ యదా వనం మమ పున స్తద్వానరేంద్రై స్తదా
కార్యం సాధిత మేవ భూమితనయా దృష్టా చ తద్వానరైః ౮

దృష్టా భూమిసుతా ధ్రువం పవనజే నైవాత్ర నో ద్వాపరః
కార్యం త్వేత దసాధ్యమేవ మరుతస్సూనుం వినాన్యై ర్యతః
ఇత్యుక్త్వార్కసుతోఽవద ద్దధిముఖం చాథో కపీ న్సత్వరం
గత్వా ప్రేషయ తా న్భవా న్దధిముఖ! ప్రోక్త్వా మదాజ్ఞావచః
౯

తేషాం తు కృతకృత్యానాం చేష్టితం రోచతే మమ
కృతార్థా న్వానరా న్ద్రష్టుం సమీహా మమ జాయతే
ద్రుతం గత్వా భవా న్సర్వా న్వానరా న్ప్రేషయే త్కపే
ఇత్యుక్తోఽర్కసుతేనాఽథ నత్వా దధిముఖస్తు తమ్
రాఘవాభ్యాం నమస్కృత్య యయా వనుచరై ర్వనమ్
౧౦-౧౧

ఆబధ్యాంజలి మాహ సోఽంగదముఖా న్శాఖామృగేంద్రా
న్పునః, క్రోధం సంత్యజతాద్య మయ్యనుచరే సర్వేఽ
నుకంపాం మయి, కుర్వం త్వజ్ఞతయా మయా పున రమీ
సర్వే నిషిద్ధాఃపురా, సుగ్రీవోఽపి నిశమ్య చేష్టిత మిదం
తుష్టో న రుష్ట స్త్వభూత్. ౧౨

౮ నిశ్చయముగా నా వానరులు కార్యమును జక్క పెట్టుకొనియే మధు వనమునకు వచ్చియుందురు. వారలు మీ కార్యమును జక్క పెట్టక పోయినచో నింత ధైర్యముతో నిట్లుపక్రమింపరు. ఎవ్వరును బ్రవే శింపకుండగ రక్షింపబడుచున్న నా మధువనమునఁ బ్రవేశించి యల్ల కల్లోలము చేసినారంటే మన కార్యమును వారలు సాధించివచ్చినా రనుట నిక్కము. సీతను వానరులు తప్పక చూచివచ్చి యుండుట నిశ్చయము.

౯ ఆ వానరులలో గూడ హనుమంతుడే సీతను సందర్శించిన వాడయి యుండును. ఇందులకు సందియము లేదు. హనుమంతుడు తప్ప నిత రుల కీ కార్యము సాధ్యము గాదు. అని యిట్లు సుగ్రీవుడు రామ లక్ష్మణులతో జెప్పి పిదప దధిముఖునితో నిటులఁ జెప్పెను. దధిముఖా! నీవు వెళ్ళి నేను జెప్పితినని నా యాజ్ఞావచనమును వానరులకుఁ జెప్పి వెంటనే వారల నిచటకు నీవు పంపుము.

౧౦-౧౧ వానరులు కృతకృత్యులయి వచ్చి మధువనమును నష్టపరచిన కార ణమున వానరుల చేష్టలు నాకు సమ్మతములే. వారలను శిక్షింప నే నంగీకరింపను. కార్యసాధకులయిన యా వానరులను జూచుటకుఁ గోరికగా నుండుట వలన నీవు తొందరగ వెళ్ళి వారలను వెంటనే పంపవలయునని సుగ్రీవుడు చెప్పగా విస్మితుఁ జేయునది లేక సుగ్రీ వునకు నమస్కరించి పిదప రామలక్ష్మణులకుఁ గూడ నమస్కరించి వారల యనుజ్ఞ నొంది దన యనుచరులతోఁ గూడ మధువనమునకు దధిముఖుడు వాయువేగమున వెళ్ళెను.

౧౨ దధిముఖుడు వెళ్ళి చేతులు జోడించి యంగదుడు మొదలగు వాన రోత్తములతో నిటులఁ జెప్పెను. ఓ వానరోత్తములారా! నాయందు మీరలు కోపమును విడిచిపెట్టుడు. మీరలు సేవకుడైన నాయందుఁ బూర్ణమయిన దయారసమును జూపవలయును. నే నజ్ఞానముచే మిమ్ములను నిషేధించితిని. మీ చేష్టలను గురించి నేను వెళ్ళి సుగ్రీ వునితోఁ జెప్పితిని. కాని సుగ్రీవుడు విని సంతోషించెను గాని మీ విషయమున రోషావేశము గలవాడు కాకపోయెను.

రామలక్ష్మణయో రేవం సుగ్రీవో ప్యాహ వానరాః
కార్యంతు హరయోఽకృత్వా మదీయం తే వనం పునః
ప్రవేష్టుం న యతం తేహి దృష్టా సీతేతి నిశ్చితం
ఇత్యుక్త్వా తా వథో ప్రాహ సుగ్రీవో మా మనిందితః
౧౩-౧౪

సామీరిప్రముఖా న్సర్వా న్కథయ త్వం మమాజ్ఞయా
అన్వీక్షితుం సమీహం తే రామలక్ష్మణ సూర్యజాః
యుష్మా నతీవ తే నూనం త్వారయం తీత్యువాచ సః ౧౫-౧౬

తచ్ఛ్రుత్వా ముదితా స్సర్వే తథే త్యంబరమార్గతః
పురస్కృత్య హనూమంతం వాలిపుత్రం చ తే గతాః
రామలక్ష్మణసుగ్రీవ సన్నిధా వపత న్భువి. ౧౭

ప్రణమ్య రాఘవం ప్రాహ దృష్టా సీతేతి మారుతిః
కుశలం ప్రాహ సీతా వాం రాఘవౌ సా శుగన్వితా
అశోకవనమధ్యే సా లంకాయాం జానకీ శుభా
నిరీక్షితా రాక్షసీభి ర్వృతా దీనా కృశా మయా
నిరాహారాచ శోచంతీ రామరామేతి సర్వదా
మర్తవ్యకృతసన్నాహా భూమిజాఽఽశ్వాసితా మయా
౧౮-౧౯-౨౦

ప్రథమం వృక్షశాఖానా మంతరే సూక్ష్మరూపతః
సంస్థితస్తే కథాం సర్వాం దండకాగమనం తథా
రావణే నాపహరణం సీతాయాశ్చ తతఃపరమ్

౧౩-౧౪ ఓ వానరులారా! రామలక్ష్మణులకు సుగ్రీవుడు చెప్పిన విషయ మును గూడ చెప్పెదను వినుడు. ఓ రామలక్ష్మణులారా! వానరులు కార్యమును సాధించియే నా మధువనమును బ్రవేశించి యుందురు; కాని మన కార్యమును జేయకుండగఁ బ్రవేశించి యుండరు. కావున సీత చూడబడుట నిశ్చయము. ఇట్లు సుగ్రీవుడు రామలక్ష్మణులతోఁ జెప్పి పిదప నాతో నివ్విధముగ జెప్పెను.

౧౫-౧౬ ఓ దధిముఖా! హనుమంతుడు మొదలగు వానరు లందరితో రామలక్ష్మణ సుగ్రీవులు మిమ్ములను జూచుటకుఁ గుతూహల పడుచుండిరనియు మిమ్ములను త్వరపెట్టు చుండిరనియు, నేను జెప్పి నట్లు చెప్పుమని సుగ్రీవుడు నాతోఁ జెప్పియుండెను.

౧౩½ దధిముఖుఁడు చెప్పిన మాటలను వానరులు విని యిక నిచ్చట నుండుట బాగుండదని తలంచి హనుమంతుని నంగదుని ముందుంచుకొని గగనమార్గముగ వేగముగ బోయి రామలక్ష్మణ సుగ్రీవు లున్న చోటున భూమి మీదను గగనమునుండి పడిరి. (దిగిరి)

౧౮-౧౯-౨౦ పిమ్మట హనుమంతుడు రామచంద్రమూర్తికిఁ బ్రణమిల్లి చూచితి సీత నని సంక్షిప్తముగఁ జెప్పి పిదప సవిస్తరముగ నిట్లు చెప్పదొడంగెను. రామచంద్రప్రభూ! మీ యిరువురికి గుశలమును సీత చెప్పు మనెను. సీతాదేవి లంకలో అశ్శోకవనము నందు నాచేఁ జూడబడెను. ఆమె రాక్షస స్త్రీలచేఁ జుట్టుకొనబడి యుండెను. దీనురాలయి కృశించియు నిరాహారులయి యెప్పుడును 'రామా రామా' యని నిన్నే పలవించుచుండెను. నేను వెళ్ళు సమయమున రక్కసుల బాధలకు తాళజాలక మృతినొంద వలయునను ప్రయత్నములో నుండెను. ఇట్టి సీతను నేను జూచి యోదార్చితిని.

౨౧-౨౨-౨౩½ మొదట నేను వెళ్ళి చెట్టుకొమ్మల చాటున సూక్ష్మరూపముతో దాగియుండి యచ్చట నెవరు లేకుండ జూచి రామచంద్రా! నీకథ నంతను జననము మొదలుకొని యామెకు వినబడునట్లు మెల్లగ సంక్షిప్తముగ జెప్పి నీవు దండకారణ్యమునకు వచ్చుటయు, రావణుడు

సుగ్రీవేణ సమం మైత్రీం వాలిసంహరణం తథా
సీతాన్వేషణకార్యార్థం కపీనాం ప్రేషణం తథా
సుగ్రీవసచివత్వం మే రామదాసత్వ మప్యథో
ప్రోక్త్వా నస్మ్యహం తస్యై భూమిజాయై క్రమాద్విభో.
—౨౧—౨౨—౨౩

భాగ్యా దవనిజా దృష్టా ప్రియాస స్సఫలో౽ద్య మే
ఇత్యుదీరిత మాకర్ణ్య భూమిజా విస్మయాన్వితా
కోను శ్రావితవా సద్య కర్ణామృత మిదం వచః
యద్యేత త్సత్య మేవ స్యా ద్దర్శనం మే దదాతు సః
ఇతి తస్యా వచ శ్శ్రుత్వా తతో౽హం వానరాకృతిః
గత్వా తాం జానకీం నత్వా సంస్థితో౽హం విదూరతః
—౨౪-౨౫-౨౬

క స్త్వమి త్యాదికం సర్వ మహం భూమిజయా తతః
పరిపృష్టో విశేషేణ క్రమాత్సర్వ మవేదయమ్. ౨౭

త్వదీయ ముద్రికా దత్తా తతో దేవ్యై మయా విభో
తేన విశ్వాసనీయోహం భూమిజాయా స్తతో౽భవమ్ ౨౮

తతో మా మవద త్సీతా యథా దృష్టా స్త్వయాహం కపే
పీడ్యమానా దివారాత్రిం రాక్షసీనాం చ తర్జనైః
తదేత త్సర్వ మప్యార్యం కథయ త్వం తు రాఘవమ్
మాసమాత్రావధిం బ్రూహి మమ దత్తం దురాత్మనా
—౨౯—30

సీత నపహరించుటయు, బిదప సుగ్రీవునితో నీవు చెలిమి చేసికొను టయు, వాలిని నీవు సంహరించుటయు, సీతాన్వేషణమునకై సుగ్రీవుడు వానరులను నలుదిశలకుఁ బంపుటయు, నేను గూడ పంపబడిన వారలలో నొకడ నగుటయు, సుగ్రీవునకు మంత్రిగా నేనుండుటయు నీ దాసుడ నగుటయు, క్రమముగ నేను సీతకుఁ జెప్పితిని.

౨౪-౨౫-౨౬ రామచంద్రా! నా పూర్వపుణ్యము మంచిదిగాన నేను సీతను సందర్శింప గలిగితిని. నా ప్రయాస మిప్పుడు సఫల మయ్యెను. అని యిట్లు నేను చెట్టుమీదనుండి మెల్లగఁ జెప్పుచుండగా నేను జెప్పిన మాట లన్నియు సీత విని యాశ్చర్యపడి యిటువంటి కర్ణామృతము వంటి మాటలను వినిపించిన పుణ్యాత్ము డెవడై యుండును? ఇదియుం తయు కలగాక సత్యమే యయిన పక్షమున నిపుడు రామకథను విన్పించిన యాపుణ్యాత్ముడు నాకు గోచరించుగాక యని యామె పలుకగా, నావచనములను విని వానరాకారము గలిగిన నేను సీతకభిముఖముగ వెళ్ళి నమస్కరించి కొంచెము దూరముగ నిలవబడి యుంటిని.

౨౭ పిదప సీతాదేవి నీవెవడవు? ఏమి పనిమీద వచ్చితివి? ఈ మొదలగు ప్రశ్న లడుగగా, వాని కన్నిటికిని దగిన సమాధాన వచనములను క్రమముగఁ జెప్పితిని.

౨౮ పిదప నీవు నాకిచ్చిన ముద్రికను సీతాదేవి కిచ్చితిని. ఆ ముద్రిక నిచ్చుటచేతను సీత నన్నుఁ బూర్తిగ నమ్మిన దయ్యెను.

౨౯-30 పిదప సీత నాతో నిట్లులఁ జెప్పెను. ఆంజనేయా! రాక్షస స్త్రీలు నన్నుఁ దర్జనభర్జనములతో రాత్రిం బవళ్ళు బీడించుచున్న విషయ మంతను, మరియు, నీచేత నిపు డెట్లు చూడబడితినో, అట్టి నా స్థితివంతను రామచంద్రమూర్తికిఁ జెప్పి నా యందు దాయునకు దయ కలుగునట్లు నీవు చేయవలయును. ఎప్పుడో చేసిన లాభము లేదు. ఆ దుర్మార్గుడయిన రావణుడు నాకొక నెల మాత్రమే గడువు పెట్టెను. కాన వెంటనే నన్ను గాపాడుమని సీత చెప్పెను,

ఏవ ము క్తోఽవదం పశ్చా ద్దేవం భూమిసుతా మహం
రామచంద్రోఽనిశం దేవి త్వచ్చింతాపరినిష్ఠితః
త్వద్వృత్తాంతానభిజ్ఞానా దహోరాత్రం తు శోచతి
అద్యగత్వా స్థితిం తేఽహం బ్రువే రామాయ భూమిజే
శ్రీవణైనైవ సుగ్రీవలక్ష్మణాభ్యాం సమన్వితః
బహుకోటికపి శ్రేష్ఠై స్సమేష్యతి తవాంతికమ్

సకులం రావణం హత్వా ద్రుతం త్వాం నేష్యతి ధ్రువమ్
సంజ్ఞానం దేహి రామాయ విశ్వాసే ద్రాఘవో యథా.
౩౧–౩౨–౩౩–౩౪

ఇత్యుక్తా భూమిజా పశ్చా చ్ఛిరోరత్నం వితీర్య మే
చిత్రకూటే పురా రామ ప్రవృత్తం కాకవృత్తకం
తతో మనశ్శిలాయాస్తు తిలకం భవతా పురా
ప్రమృష్టం చ స్మరేత్యాహ రామచంద్ర! మహీసుతా.
౩౫–౩౬

పశ్చా ద్దేవ మవాదీ త్సా కుశలం వద రాఘవం
సౌమిత్రిం వద మే కించి ద్దురుక్తం భాషితం పురా
తత్క్షమ స్వేత్యుదీర్యాఽథ ప్రాహైవం భూమిజా పునః
యథా మాం తారయేద్రామ స్తథా కురు దయాన్వితః
ఇత్యుదీర్య రుదంతీ సా మయా ప్యాశ్వాసితా తదా
తదాజ్ఞాం ప్రాప్య రాజేంద్ర నిర్గతోఽశోకవాటికాం

౩౧-౩౨-౩౩-౩౪ ఇట్లు సీత నాకుఁ జెప్పగా నామెతో నేను పిదప నిట్లుఁ జెప్పితిని. తల్లీ! నీవలె రామచంద్రమూర్తియు రాత్రింబవళులు నీ విచారములో మునిగియుండెను. నీ సమాచారము తెలియక పోవుటవలన నహర్నిశము నిన్ను గూర్చి దుఃఖించుచుండెను. ఇప్పుడు నేను వెళ్ళి నీ స్థితిగతులను రామచంద్రమూర్తికిఁ జెప్పెదను. ఆయన వినుటతోడనే సుగ్రీవుని లక్ష్మణుని కోట్లకొలది వానరులను వెంటబెట్టుకొని లంకకు వచ్చి రావణుని సమూలముగాఁ దెగటార్చి నిన్నుఁ దన యయోధ్యాపురమునకుఁ దీసికొనిపోవును. రామచంద్రమూర్తి విశ్వసించునట్లు నా కొక యానవాలు నిమ్ము. అని నే నడిగితిని.

౩౫-౩౬ ఇట్లు నే నడిగిన పిమ్మట సీతాదేవి తన జడలో నున్న శిరోరత్నమును దీసి, నా కిచ్చి చిత్రకూటములోఁ గాకి తన వక్షఃస్థలమును జీరుటయుఁ బిదప తృణము నభిమంత్రించి కాకిమీద నీవు విడిచిపెట్టగా నది బ్రహ్మాస్త్రమై వెంట బడుటయు, ముల్లోకములలో శరణము లేక తిరిగి నిన్నే శరణు పొందుటయు నీవు రక్షించుటయు మొదలగు కాకాసురవృత్తాంతములు గూడ గుర్తుగా నీకుఁ జెప్పుమనియెను. పిదప నామె చిత్రకూటమునం దున్నపుడు తన ముఖము నందలి మణిశిలాతిలకమును నీవు తుడిచివేసిన సంగతి గూడా మాఁడవ యభిజ్ఞానముగా జెప్పుమనియె.

౩౭-౩౮-౩౯-౪౦ పిమ్మట నివ్విధముగ సీత చెప్పెను. ఆంజనేయా! రామచంద్రమూర్తికిఁ గుశల మడిగితి నని చెప్పుము. లక్ష్మణునితోఁ దనను గూర్చి నేను మాట్లాడిన దుర్భాషణములను క్షమింపుమని చెప్పుమనెను. మఱియు నిట్లు చెప్పెను. రామచంద్రమూర్తి నన్నీ దుఃఖసముద్రమునుండి తరింపఁ జేయునట్లు నీవు దయతోఁ జేయుమని నాతోఁ జెప్పుచు దుఃఖపడుచుండ నే నామె నోదార్చి యామె యనుజ్ఞ నొంది ఫలములను దినుటకై యశోకవనమును బొంది వనములోని చెట్ల నన్నిటిని సమూలముగఁ బెల్లగించి పారవేయు

సముత్పాట్య బహూన్హత్వా రాక్షసాంశ్చ క్షణా దహం
నిహత్య రావణసుతం రావణేనాభిభాష్య చ
దగ్ధ్వా చాశేషతో లంకా మిహాహం పున రాగతః
౩౭-౩౮-౩౯-౪౦

నిశమ్య హనుమద్వాక్యం విస్మితః ప్రాహ రాఘవః
వాతాత్మజః కథం లంకా దుర్ధర్షా త్రిదశై రపి
దగ్ధా మహాపురీ తస్మి న్రావణే సంస్థితే త్వయా
ఇతి తద్వచనం శ్రుత్వా వాయుసూను స్త మాహ సః
౪౧-౪౨

♦ పంక్త్యాస్య స్యస్య పురీపురా జనకజా నిశ్వాసమాత్రేణ సా
దగ్ధా రాఘవ! తేజసా తవ పున ర్దగ్ధా పురైవ ధ్రువమ్
తస్మా త్తద్దహనే నిమిత్త మభవ చ్ఛాఖామృగోయం పున
శ్శాఖాయాః పున రస్తి శక్తి రపరాం గంతుంతు శాఖాం
కపేః ౪౩

అబ్ధేర్లంఘున మప్యభూ త్తవ విభో మాహాత్మ్యతో మే ధ్రువం
శ్రీరామావనిజాప్రదత్త మతులం చూడామణిం పశ్య తాత్
ఇత్యుక్త్వాథ మరుత్సుతో జనకజాదత్తం తు చూడామణిం
దత్వారామవిభో స్సమీరణసుతః పశ్చాద్దదౌ ముద్రికామ్

హనుమతా తదా దత్తం చూడామణి మవేక్ష్య సః
బాష్పపూర్ణ ముఖః ప్రాహ సుగ్రీవంప్రతి రాఘవః ౪౪

---

♦ పరకీయః

చుండ రక్కసులు నామీదఁ గలియబడి వారి నందరిని హతమార్చితిని. పిదప రావణుని కొడుకయిన అక్షకుమారుడు నామీదికి యుద్ధమునకు రాగా వానినిఁ జంపితిని. పిదప రావణునితో సంభాషించితిని. తుదకు లంక నంతను దగ్ధము చేసి తిరిగి యిచటకు వచ్చితి ననెను.

౪౧-౪౨ హనుమంతుడు చెప్పినమాటలను విని రామచంద్రమూర్తి యాశ్చర్యపడి యిటులఁ బలికెను. అంజనేయా! దేవతలకుగూడ దుర్గమమయి యున్న లంకాపురిని రావణు డచ్చట నుండగ నీ వెట్లు గాల్చితివో చిత్రముగా నున్న దని రామచంద్రమూర్తి యనగా హనుమంతుడు రామచంద్రునితో నిట్లనెను.

౪౩ రామచంద్రప్రభూ! రావణుని రాజధానియగు లంకా మహాపురము సీతయొక్క వేడినిట్టూర్పును నగ్నిచే నింతకుఁ బూర్వమే దగ్ధమయ్యెను. మఱియు నీతేజస్సనియెడి యగ్నిచే నింతకుఁ బూర్వమే దగ్ధమయ్యెను. అందువలన లంకాదహనములో నీ కోతి నిమిత్తమాత్రమే. కోతికి నొక్క కొమ్మమీదినుండి యింకొక కొమ్మమీదికి గంతులు వేయుటలోనే పరాక్రమముగాని గొప్ప పనులు చేయుటలో శక్తి యెట్లుండును?

౪౪ రామచంద్రా! నేను శతయోజన విస్తీర్ణమయిన సముద్రమును దాటుట యనునదిగూడ నీ ప్రభావమేకాని, నాశక్తి కాదు. రామచంద్రా! సీతామహాదేవి యిచ్చిన యీ శిరోరత్నమును జూడుమని చెప్పి సీత తన కిచ్చిన యీ శిరోరత్నమును దీసి రామచంద్రమూర్తి కిచ్చి పిదప ముద్రికను గూడ నిచ్చెను.

౪౫ హనుమంతు డిచ్చిన యీ శిరోరత్నమును రామచంద్రమూర్తి చూచుచు దుఃఖపడి సుగ్రీవునితో రామచంద్రమూర్తి యిటులఁ బలికెను.

చూడామణి రయం నూనం త్రీ నేతా న్స్మారయిష్యతి
పితరం శ్వశురం సీతాం సూర్యాత్మజ ! నసంశయః
వివాహసమయే దేవ్యా శ్శ్వశురేణ పితుర్మమ
నికటే దత్త మేతద్వై శిరోరత్నం యత స్త్వభూత్
ఇత్యుక్త్వాథ త మాలింగ్య భూమిజాం ప్రీత్వా నివ
ముమోద రామచంద్రస్తు తచ్ఛిరోరత్నలాభవాన్.
౪౬-౪౭-౪౮

పశ్చాన్మరుత్సుతం ప్రాహ లంకాయాం కా కథా వద
ఇత్యుక్తః పావని శ్చైవ మువాచ రఘునందనం ౪౯

దేవ లంకాపురే నాస్తి గీతవాద్యాదికా కథా
నాస్తికుంభికథా తత్ర నచాస్త్యశ్వకథా తథా
నచ కౌతూహలకథా నచాప్యన్యకథా తథా
పలాయనకథైకైవ రక్షసాం త్వద్భయా దభూత్ ౫౦-౫౧

తచ్ఛ్రుత్వా రాఘవః ప్రాహ రక్షసాం కీదృశీ స్థితిః
ఇత్యుక్తః ప్రాహ వచనం రామచంద్రం సమీరజః
అగ్నిహోత్రాశ్చ వేదాశ్చ సంతి తత్ర గృహేగృహే
తచ్ఛ్రుత్వా ప్రాహ రామోపి తథాచే ద్విజయస్తు వః
సందిగ్ధఏవ భవితా సమీరణసుతే త్యథో
మరుత్సుత స్తమాహైవం తత్రదోషోఽస్తి తం శృణు
దయా సత్యం చ శౌచం చ నాస్తి తేషాం తు రక్షసామ్

౪౬-౪౭-౪౮ సుగ్రీవా! ఈ శిరోరత్నమును జూచుటవలన మా తండ్రి యయిన దశరథుడును, నా మామగారయిన జనకుడును, సీతయు నీ మువ్వురు స్మరణకు వచ్చుచుండిరి. ఎందువలన ననగా, నా వివాహ కాలములో నా భార్య యయిన సీతకు నామెతండ్రి యయిన జనక మహారాజు మా తండ్రిని దగ్గర నుంచుకొని కానుకగా నిచ్చెను. ఆ కారణముచే దీనిని జూచుటచే నా మువ్వురను జూచి నట్లున్నది, అని చెప్పి యా శిరోరత్నమును దన హృదయమున హత్తుకొని శిరోరత్నము తనకు లభించుట సీత తనకు దిరిగి లభించినట్లు సంతోషపడెను.

౪౯ పిమ్మట రామచంద్రమూర్తి హనుమంతునిగూర్చి యిటులఁ బలికెను. ఆంజనేయా! లంకలోని కథలను జెప్పుమని యడుగగా రామచంద్రమూర్తితో హనుమంతు డిట్లు పలికెను.

౫౦-౫౧ రామచంద్రప్రభూ! ప్రస్తుతము లంకలో గీతావాద్యాదికథలు గాని రథగజతురగ పదాతిరూప చతురంగబలకథగాని లేక యితర వేడుక కథలు గాని లేక మఱి యితర కథలుగాని యేమియు రాక్షసులలో గనుపింపవు. ఇక నేమనగా, నీ భయమువలన పలాయన కథ (ఎక్కడికి పారిపోవుటయా యను కథ) మాత్ర మొక్కటియే రక్కసులయందు లంకలో గన్పడు చుండెను.

౫౨-౫౩-౫౪-౫౫ ఆ హనుమంతుని వచనములను విని రామచంద్రమూర్తి హనుమంతునితో నిటులఁ దిరిగి పలికెను. ఆంజనేయా! రాక్షసుల స్థితి యెట్టిదియో చెప్పుమని యడుగుగా, హనుమంతుడు రామచంద్రమూర్తితో నిటులఁ జెప్పెను. రామచంద్రప్రభూ! రాక్షసుల గృహములలో నేచటజూచినను బ్రతి యింటను వేదఘోషయు నిత్యాగ్నిహోత్రములే జరుగుచుండునని చెప్ప రామచంద్రమూర్తి విని అటులుండినచో మనకు విజయము సందిగ్ధమే యని పలుకగా హనుమంతుడు తిరిగి యిట్లు చెప్పెను. రామచంద్రా! ఆ రక్కసుల యందున్న దోషమును గూడ చెప్పెదను వినుము. వారలకు దయా

ఇతి తద్వచనం శ్రుత్వా మారుతిం ప్రాహ రాఘవః
తేషా మభావే జేష్యామో రాక్షసా న్మారుతే వయమ్
౫౨-౫౩-౫౪-౫౫

పశ్చా త్ప్రాహ హనూమంత మేవం తం రఘునందనః
భూమిజాయాః స్థితిం బ్రూహి విశేషేణ మరుత్సుత
ఇత్యుక్తః పావనిశ్చాహ రాఘవం సాంజలి స్తదా. ౫౬
స్వభావాదేవ తన్వంగీ భూమిజా రాఘవ ధ్రువమ్
త్వద్వియోగా ద్విశేషేణ కృశీభూతాధునా విభో
భగవ జ్జానకీదేవ్యాః కార్శ్యం చే త్ప్రతిపత్కలా
స్థూలైవేతి మతిర్మేస్తి కించాహం వచ్మి తచ్ఛృణు. ౫౭-౫౮
భూమిజాతాశ్రుసంబంధి ప్రవాహ స్యాగ్రతో ధ్రువమ్
వార్ధిర ప్యల్పఏవ స్యా త్సంతాపాగ్నేఽనలో ప్యలం
భవే చ్ఛీతలప్రవాహో మయా కిం వర్ణ్యతే విభో
ప్రతిక్షణం త్వత్స్మృతి శ్చ సదా త్వద్గతమానసా
ధ్యాయంతీ త్వాం సదా సీతా వర్తతే రాఘవప్రభో.
౫౯-౬౦-౬౧

ఇతి తద్వచనం శ్రుత్వా రాఘవః ప్రాహ మారుతిం
మారుతే త్వత్కృతం కార్యం సురైరపి సుదుష్కరం
ఉపకారకృత స్తేఽద్యపునః ప్రత్యుపకారకం
నహి పశ్యామి లోకేస్మి న్దాతుం వాతాత్మజ ధ్రువమ్
మారుతే! తేప్రయచ్ఛామి మమ సర్వస్వ మద్య తు
ఇత్యుక్త్వా తం సమాకృష్య గాఢ మాలింగ్య మారుతిం

సత్య శౌచము లనునవి యే కోశమునందును గనపడవని చెప్ప రామచంద్రమూర్తి సంతోషపడి యిట్లనెను. దయా సత్య శౌచములు లేని పక్షమున రక్కసులను జయించుట సులభమే. వారలను జయింప గలమని చెప్పెను.

౧౬ పిమ్మట రామచంద్రమూర్తి హనుమంతునితో నీ క్రింది విధముగ పలికెను. ఆంజనేయా! సీతయొక్క పరిస్థితినిగూర్చి విశేషించి చెప్పుమని యడుగగా హనుమంతుడు రామచంద్రమూర్తిని గూర్చి చేతులు జోడించి యిట్లు విన్నవించెను.

౧౭-౧౮ రామచంద్రప్రభూ! సీత స్వభావముచేతనే కృశాంగియయి యుండెను. ఇప్పుడు నీ వియోగముచే విశేషముగాఁ గృశించిపోయినది. ఓ దేవా! సీతయొక్క కృశత్వమును వర్ణింపవలయు ననిన ప్రతిపత్తు నందలి చంద్రకల కూడ నామెకంటె స్థూలమే యని నాకు దోచుచున్నది. ఇంకను జెప్పెదను వినుము.

౧౯-౨౦-౨౧ సీతయొక్క కన్నీటి ప్రవాహముముందు నిశ్చయముగ సముద్రప్రవాహము కూడ నల్పమేమోయని నా యాశయము. మరియు నామెయొక్క సంతాపాగ్నిముందు లోకములోని యగ్నిహోత్రముగూడ శీతలమే యగును. ఇట్టిస్థితిలో నామెయొక్క పరిస్థితిని నేనేమి వర్ణింపగలను? ప్రతిక్షణమున నీస్మరణము తప్ప వేరుగ స్మరణమే యామెకు గనపడదు. నీ యందే మనస్సునుంచి నిన్నే సదా ధ్యానించుచు నా తల్లి యుండుచున్నది.

౨౨-౨౩-౨౪ ఇట్లు హనుమంతుడు చెప్పగా విని రామచంద్రమూర్తి హనుమంతుని గూర్చి యిటులఁ బలికెను. ఆంజనేయా! నీవు చేసిన యీ కార్యము దేవతలకు కూడఁ జేయ శక్యముకానిది. నీ యుపకారమునకుఁ బ్రత్యుపకారము చేయదగిన వస్తువు నిత్తు మనిన లోకములో నీ యుపకృతికి సమానమయిన వస్తువు లేదు. కాన నా స్వాధీనమైన యీ యాలింగనము నిచ్చెదను. అని చెప్పి హను

సాశ్రునేత్రో రఘుపతిః పరమాం ప్రీతి మాప్తవాన్.

౧౨-౧౩-౯౮

తదా మరుత్సుతః ప్రాహ రాఘవం వినయాన్వితః
నహి పీతోఽంబుధి ర్వాపి రామచంద్ర మయాఽథవా
దశాననపురీవాపి నహి చూర్ణీకృతా మయా
రావణస్యోత్తమాంగాని నానీతాని తవాంతికమ్
యద్వా భూమిసుతావాపి నానీతాఽభూ న్మయా విభో
తస్మాదహం త్వదాశ్లేషపాత్రభూతో నహి ధ్రువమ్
ఇత్యుక్తః ప్రాహ రామోఽపి మారుతిం భక్తవత్సలః.

౧౭-౧౧-౧౨-౧౪

పరిరంభో ధ్రువం లోకే దుర్లభో మే మరుత్సుత
యతస్త్వం మమ భక్తోఽసి తతస్త్వం ప్రాప్తవానిమమ్
ప్రియోఽసి త్వం యతస్తస్మా త్తవచిత్త సమున్నతిం
నివారయితు మేవాద్రా మునిరూపేణ దర్శనం
దత్తవాం స్తే ప్యహం నూనం మానః పాపకరో యతః

౧౯-౨౦౪

తచ్ఛ్రుత్వా వచనం ప్రాహ రాఘవం మరుదాత్మజః
యుత్పాదపద్మయుగళం యోగిన స్తులసీదళైః
సంపూజ్యతు తరంతిస్మ లీలయా భవసాగరం
తేనాద్య భవతాఽఽశ్లిష్టో ధన్యోఽహాం రఘునందన!
కృతపుణ్యః కృతార్థోఽహ మిత్యుక్త్వాఽఽనంద మాప నః.

మంతుని దగ్గరకుఁ దీసికొని గాఢముగ నాలింగనము చేసికొని యానందబాష్పములను విడుచుచుఁ బరమానందమును బొందెను.

౧౫-౧౬-౧౭-౧౮ అప్పుడు హనుమంతుడు వినేయతతో రామచంద్ర మూర్తిని గూర్చి యిటులఁ బలికెను. రామచంద్రప్రభూ! నీవు నన్నాలింగనము చేసికొనతగినంత గొప్ప ఘనకార్యమేమియు నేను జేసియుండలేదు. అగస్త్యునివలె సముద్రుని నాపోశనము పట్టితినా? లేదు. లేక రావణుని పదితలలు తెగగొట్టి తీసికొని వచ్చి నీ ముందు పెట్టితినా? అదియును లేదు పోనీ సీతను దీసికొని వచ్చితినా? అదియును లేదు. నేనేమి ఘనకార్యము చేసితి నని నీవాలింగనము చేసి కొంటివో తెలియకుండ నున్నది. నీ యాలింగనమునకు నేను పాత్రుడను గాను అని హనుమంతుడు చెప్పినపిదప భక్తవత్సలుడయిన రామచంద్రమూర్తి తిరిగి హనుమంతునితో నిటుల బలికెను.

౧౯-౨౦ ఆంజనేయా! నా యాలింగన భాగ్యము కడుదుర్లభము. నీవు నా కత్యంత హితుడవగుటవలనను భక్తుడవగుటవలనను నీవు నాయాలింగన భాగ్యముఁ బొందదగితివి. నీవు హితుడవును భక్తుడవు కాబట్టియే నీ మనమునందు గలిగిన దురహంకారమును దెలిసికొని భక్తునకు గర్వముండగూడదని తలచి నీకుఁ బర్వతముమీదను మనిరూపమున దర్శన మిచ్చి గర్వమును దొలగించితిని. గర్వము బహుపాపిష్ఠ మయినది. దానిని దరిజేరనీయ గూడదని చెప్పెను.

౨౧-౨౨-౨౩ రామచంద్రమూర్తి చెప్పిన వచనములను విని హనుమంతుడు తిరిగి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. ఏ నీ పాదపద్మము లను తులసీదళమాలికలచే యోగుల సయితము పూజించి యవలీలగ భవసాగరమును దాటగలుగుచుండిరో, అట్టి పరమాత్మ వగు నీవు నన్ను గౌగిలించుకొని గారవించితివి. నే నెంత ధన్యుడనో కదా! ఎంత కృతార్థుడనో కదా! నేనెంతి పుణ్యముచేసితినో గదా యని హనుమంతుడు చెప్పుచుఁ బరమానందములో మునిగెను.

పశ్చాత్తే వానరా స్సర్వే సాక్షా ద్భగవతా స్వయం
రామేణాలింగిత స్యాస్య మారుతే ర్భాగ్య ముత్తమమ్
శ్లాఘయంతిస్మ బహుధా మానయంతిస్మ తేఽథ తమ్. ౭౮౫

ఆశ్చర్య రామాయణే సుందరకాండే
ద్వాదశస్సర్గస్సమాప్తః.

---

శ్లో॥ యదక్షరపద భ్రష్టం మాత్రాహీనంచ యద్భవేత్
తత్సర్వం క్షమ్యతాం దేవ! రామచంద్ర నమోఽస్తు తే.

—♦ గద్య ♦—

ఇతి శ్రీరామచంద్ర చరణకమల సేవాసమాసాదిత కవితా
విలాసేన రామాయణకేసరీత్యాది బిరుదాంకితేన
విశ్వామిత్రగోత్రజేన లక్కావఝులవంశ ముక్తాఫలేన
సుబ్బమాంబా సుబ్రహ్మణ్య సిద్ధాంతి తనూ
ద్భవేన వేంకటకృష్ణశాస్త్రిణా విరచితే
ఆశ్చర్యరామాయణే సుందరకాండ
స్సమాప్తః.

(శ్రీ) భద్రాచల రామార్పణమస్తు.

౭౮౫ పిదప వానరు లందరును సాక్షాత్పరమాత్ముఁడగు రామచంద్రమూర్తిచే నాలింగితుఁడైన హనుమంతుని యదృష్టము వేనోళ్ళఁ గొనియాడిరి. మఱియు వానరులు గూడ హనుమంతుని గౌరవించిరి.

ఆశ్చర్యరామాయణే సుందర కాండమున
పండ్రెండవ సర్గ ముగిసెను.

---

. రామచంద్రా! అక్షరలోపముగాని మాత్రలోపముగాని ఇతర లోపములుగాని యేమి యున్నను వానినన్నిటిని క్షమింప వేడెదను. నీకు నమస్కారము.

—♦ గద్య ♦—

ఇట్లు శ్రీరామచంద్ర చరణకమలసేవచే సంప్రాప్తమైన కవితా విలాసము
గలవాడును, రామాయణకేసరీత్యాది బిరుదాంకితుడును విశ్వామిత్ర
గోత్రజుడును లక్కావఝ్ఝుల వంశ ముక్తాఫలభూతుడును
సుబ్బమాంబా సుబ్రహ్మణ్య సిద్ధాంతులకుఁ బుత్రుడు
నగు వేంకటకృష్ణశాస్త్రిచే రచింపబడిన
ఆశ్చర్యరామాయణమున
సుందరకాండము

సమాప్తము.

ఇయ్యది శ్రీ భద్రాచల రామార్పణ మగుగాక.

—♦ మంగళం ♦—

శ్లో॥ మంగళం కోసలేంద్రాయ మహనీయ గుణాత్మనే
చక్రవర్తి తనూజాయ సార్వభౌమాయ మంగళమ్॥ ౧

శ్లో॥ శ్రీరామచంద్ర శ్శ్రితపారిజాతః
సమస్త కల్యాణగుణాభిరామః
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు.

ఫలశ్రుతి.

తత్త్వసంగ్రహరామాయణే

శ్లో॥ శ్రుత్వాతు పఞ్చమం కాణ్డం హనూమద్విజయాజ్కితమ్
ఆంజనేయప్రసాదేన బ్రహ్మలోకం స గచ్ఛతి
సీతాసందర్శనం శ్రుత్వా వీతశోకో భవిష్యతి
శ్రుత్వా తు త్రిజటాస్వప్నం దుస్స్వప్నం నశ్యతి ధ్రువమ్
శ్రీరామముద్రికాదానం యే శ్రుణ్వంత్యాదరేణ తు
నిర్జిత్య శత్రూన్సంగ్రామే స్థిరం రాజ్యం వ్రజంతి తే
లంకాదాహా ద్యనుశ్రుత్వా తాపత్రయహాతి ర్భవేత్

ఇతి—

ఓం తత్సత్

## మంగళము

౧ కోసలదేశమునకుఁ బ్రభువును, షడ్గుణైశ్వర్యసంపన్నుడును, చక్రవర్తి పుత్రుడును, సార్వభౌముడు నగు రామచంద్ర ప్రభువునకు మంగళమగుగాక.

౨ ఆశ్రితులకుఁ బారిజాతవృక్షమువంటి వాడును, సమస్త కల్యాణ గుణములచే నొప్పువాడును, సీతాదేవియొక్క ముఖ మను కమలమునకు భ్రమరమువంటివాడు నగు శ్రీ రామచంద్రప్రభువు నిరంతరము మంగళమును గలుగజేయుగాక!

ఫలశ్రుతి:—"తత్త్వసంగ్రహ రామాయణమున" హనూమద్విజయాత్మకమయిన పంచమ కాండమయిన సుందరకాండము నెవరు వినియెదరో వారలు హనుమదనుగ్రహముచే బ్రహ్మలోకమును బొందుదురు. హనుమంతుడు సీతను సందర్శించిన కథాభాగము నెవరు వినియెదరో వారలు శోకవిముక్తు లగుదురు. త్రిజటయొక్క స్వప్న వృత్తాంతమును వినిన వారికి దుస్స్వప్నదోషము నశించును. ముద్రిక నిచ్చిన కథాభాగమును వినిన వారికి శత్రువిజయముఁ గలిగి రాజ్యప్రాప్తికూడ గలుగును. లంకాదహన్ కథను వినిన వారలకు సాంసారిక తాపత్రయ శాంతి కలుగును.

ఓం తత్సత్.